సమావేశము – IX
వాల్యూం – II
నెం. 3

వెల : రూ. 99–00
24 మార్చి, 2018
శనివారం,
(శక సం. 1940,
చైత్రం – 3)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)	...	1
2.	నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు (అనుబంధం–2)	...	19
3.	సభా కార్యక్రమము: వాయిదా తీర్మానాల అనుమతి గురించి	...	76
4.	2017–18 సం.నికి అనుబంధ వ్యయ అంచనాల సమర్పణ (ప్రతిపాదించబడినది)	...	76
5.	2018–2019 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు	...	76
6.	కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం–3)	...	76
7.	2018– 2019 సం.పు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) పై – సాధారణ చర్చ (ఆరవ రోజు)	...	78
8.	2018–2019 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) (అనుబంధం–4)	...	121
9.	ప్రభుత్వ బిల్లులు:	...	123

తెలంగాణ అసైను చేయబడిన భూముల (అంతరణాల నిషేధ) (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ. బిల్లు నెం.1/2018)

తెలంగాణ పోలీసు (పోలీసు డైరెక్టరు జనరలు (పోలీసు బలగం అధిపతి) ఎంపిక మరియు నియామకముల) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.5/2018)

తెలంగాణ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.2/2018)

తెలంగాణ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.3/2018)

తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.4/2018)

తెలంగాణ (పాఠశాలల్లో తెలుగుభాష బోధన మరియు అధ్యయనమును నిర్బంధన చేయు) బిల్లు 2018 (ఎల్.ఎ. బిల్లు నెం.6/2018) (ఆమోదించబడినవి)

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూదనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్
		శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్
		శ్రీమతి కొండ సురేఖ
కార్యదర్శి	:	డా.వి. నరసింహాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీమతి అలివేలు
		శ్రీ ఎం. కృపాకర్ రావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము – తొమ్మిదవ రోజు)

శనివారం, మార్చి 24, 2018

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR. SPEAKER:- Please resume your seats. Now Question Hour.

ప్రభుత్వేతర సంస్థల నుండి విద్యుత్ కొనుగోలు

*ప్రశ్న నెం.71 (3143)

శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట), డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్), సర్వశ్రీ చింతల రామచంద్రా రెడ్డి (ఖైరతాబాదు), ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్)ః– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) మన రాష్ట్రఅవసరాలను తీర్చడానికి ప్రభుత్వేతర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుండి కొనుగోలు చేస్తున్న విద్యుత్ ధర ఎంత;

(ఆ) దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే సదరు ధర ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఈ) దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ నష్టాలు అధికంగా ఉన్నాయని ప్రభుత్వం గుర్తించిందా;

(ఉ) అయితే, సదరు నష్టాలను తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి):– అ) తెలంగాణ రాష్ట్రఅవసరాలను తీర్చడానికి ప్రభుత్వేతర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుండి కొనుగోలు చేస్తున్న విద్యుత్ ధర ఈ క్రింది విధంగా ఉంది.

వరుస సంఖ్య	విద్యుత్ కొనుగోలు చేయబడుతున్న ప్రభుత్వేతర సంస్థలు	పిపిఏ/పిఓలో రేటు (యూ/కెడబ్ల్యుహెచ్)
1	సెంట్‌కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్	4.15
2	సోలార్ డెవలపర్స్ (214,2015&2016 ల టెండర్లు)	4.66&6.45

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) లేదండీ వాస్తవానికి 2017–18 (2018, జనవరి వరకు) ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ డిస్కంల పంపిణీ నష్టాలు 10.03 శాతంగా ఉన్నాయి. ఇది దేశంలోనే అత్యంత తక్కువ నష్టాలు వున్న డిస్కంలలో ఒకటి.

ఉ) నష్టాలను మరింతగా తగ్గించడానికి ప్రభుత్వం డిస్కంలను నిశితంగా పర్యవేక్షిస్తున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః– అధ్యక్షా, సోలార్ పవర్ కొనుగోలు విషయంలో ప్రభుత్వంలో కొన్ని పొరబాట్లు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం విద్యుత్‌ని కొనుగోలు చేస్తుందని చాలా మంది యువత స్వయం ఉపాధి క్రింద రెండు, ఐదు మెగా వాట్ల సామర్థ్యం కలిగిన చిన్న, చిన్న సోలార్ యూనిట్లు పెట్టుకున్నారు. మన రాష్ట్రంలో విద్యుత్ యూనిట్స్‌ని పెట్టాలని మంత్రులు ఎన్.ఆర్.ఐలని కోరిన తరువాత వారు మన దగ్గర స్మాల్ సోలార్ యూనిట్స్‌ని పెట్టడం జరిగింది. కానీ, వీరి దగ్గర నుంచి ప్రభుత్వం విద్యుత్‌ని కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నందున కొందరు విద్యుత్‌ని ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటుండగా, మరికొంత మంది ఉచితంగానే విద్యుత్ ఇస్తున్న పరిస్థితి ఉన్నది. ఏ, ఏ కంపెనీల నుంచి ఏ, ఏ రేట్లకు సోలార్ విద్యుత్‌ని కొనుగోలు చేశారనే విషయాలను సభ ముందు పెట్టగల్గుతారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నేటి వరకు రాష్ట్రంలో మొత్తం ఎంతవిద్యుత్‌ని మనం ఏ, ఏ రేట్ల ప్రకారం కొనుగోలు చేశాము? ఇతర రాష్ట్రాలకు, ఇతర సంస్థలకు, ఇప్పటి వరకు ఎంత పేమెంట్ చేశాము, ఇంకా ఎంత బకాయి ఉందనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాక ముందు మన దగ్గర పంపిణి నష్టాలు ఏవిధంగా ఉన్నాయి, తెలంగాణ వచ్చిన తరువాత పంపిణి నష్టాలు తగ్గించడంలో ఏవిధంగా మెరుగు అయ్యామనే విషయాలని తెలియజేయాలని కోరుతున్నాను.

డా.కె.లక్ష్మణ్:– అధ్యక్షా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గారు on 12th June, 2017 India became power supply country in three years' span of NDA rule అని చెబుతూ One nation, one grid and one price అని అన్నారు. కోపరేటివ్ ఫెడరలిజమ్‌లో భాగంగా ఒకే దేశం అన్నప్పుడు పవర్ ఫర్ ఆల్ అనే నినాదంతో అన్ని రాష్ట్రాలకు ఒకే ధరకల్పించాలి అని చెప్పారు. 29 రాష్ట్రాల్లో మెజారిటి రాష్ట్రాలు ఈ మూడు సంవత్సరాల కాలంలో సర్‌ప్లస్ స్టేట్స్‌గా పరిగణనలోకి రావడంతోబాటు వాటిలో తెలంగాణ కూడా ఒకటి కావడం సంతోషకరం. మెజారిటి రాష్ట్రాల్లో 24 గంటల పాటు కరెంటు సరఫరాను ఇస్తున్నప్పటికీ, తెలంగాణలో 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాము. Slowly it is becoming a liability to supply power for 24 hours అని సభలో కొంత మంది సభ్యులు నిన్న మాట్లాడడం జరిగింది.

2.45 రూపాయలకు యూనిట్ చొప్పున సోలార్ పవర్, 3.46 రూపాయలకు యూనిట్ చొప్పున విండ్ పవర్ మార్కెట్‌లో అందుబాటులో ఉందని తెలుస్తోంది. ఛత్తీస్‌ఘడ్‌తో మన ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం ఎక్కువ ధరకు కొనుగోలు చేశామని వచ్చే ఆరోపణలని స్పష్టం చేయాలని కోరుతున్నాను. డిస్కం ద్వారా కన్నా ఓపెన్ మార్కెట్ ద్వారానే పరిశ్రమలు అధిక విద్యుత్ కొనుగోలు చేస్తున్నారనేది నిజమేనా? వివిధ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ పాలసీ తీసుకువచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వ ధర కన్నా ఓపెన్ మార్కెట్‌లో తక్కువ ధరకు విద్యుత్ లభ్యం కావడం వల్ల పరిశ్రమలు అధిక భాగం విద్యుత్‌ని ఓపెన్ మార్కెట్ నుంచే కొనుగోలు చేస్తున్నారు. కావున, ఈ అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని కోరుతున్నాను. పంపిణి నష్టాలను 10 శాతం వరకు తగ్గించామని ఇంకా తగ్గించడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు.

ఇ.ఆర్.సి. అవార్డు ప్రకారం మన ప్రభుత్వం ఈ విద్యుత్ సంస్థలకు ఏమేరకు సబ్సిడీ ఇస్తున్నారనే విషయాలపై శ్వేతపత్రాన్ని ఇవ్వగల్గుతారా అని అడుగుతున్నాను. వచ్చే సంవత్సరం ఎలక్షన్ ఇయర్ అయినందున వినియోగదారుడిపై భారం పడకుండా చూడటమనేది సాధారణం. అప్పులు పెరుగుతున్నందున ఈ సంస్థలు క్రమేణ నష్టాల ఊబిలోకి నెట్టబడుతున్నాయి. Unfortunately, it is becoming undisclosed liability for the Government. ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయంగా వీటిని నష్టాల నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వం ఏ మేరకు బకాయిలు చెల్లిస్తోందనే విషయాలని తెలియజేయాలని కోరుతున్నాను. వినియోగదారుడు కరెంటు బిల్లు కట్టడం ఒక రోజు ఆలస్యమైతే వెంటనే మీరు కనెక్షన్‌ని తొలిగిస్తారు. కానీ, ఇంత పెద్ద మొత్తంలో బకాయిల్ని ప్రభుత్వమే ఆయా సంస్థలకు కట్టకపోతే ఆ సంస్థలు ఏవిధంగా కొనసాగుతాయనే విషయాలపై దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న సంస్కరణల్లో భాగంగా బొగ్గు అధికంగా ఉత్పత్తి కావడం జరుగుతోంది. గత 70 సంవత్సరాలుగా విద్యుద్ధీకరణకు నోచుకోని 16 వేల గ్రామాలకు మూడు సంవత్సరాల్లోనే యుద్ధప్రాతిపదికన విద్యుత్‌ని అందించడం జరిగింది. కావున, అటువంటి లక్ష్యాలతో మన ప్రభుత్వం కూడా తగు చర్యలు చేపట్టి, ఓపెన్ మార్కెట్ కన్నా ప్రభుత్వం ద్వారానే పరిశ్రమలు అధికంగా విద్యుత్ కొనుగోలు చేసేలా తక్కువ ధరను నిర్ణయిస్తుందా అనే విషయాలని తెలియజేయాలని కోరుతున్నాను.

10.10 ఉ. **శ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి :–** అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సెంబ్‌కార్ప్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా రూ.4.15పైసలకు ఒక యూనిట్ విద్యుత్తును కొంటున్నామని చెప్పడం జరిగింది. సోలార్ ద్వారా 2014, 2015, 2016 సంవత్సరాల్లో రూ.4.66పైసల నుండి రూ6.45పైసల వరకు కొనుగోలు చేశారు. ఇంత వ్యత్యాసంతో ఎందుకు కొనుగోలు చేయాల్సి వచ్చింది? రూ.4.15పైసలకు ఇచ్చే సెబ్ కార్ప్ వంటి కంపెనీలు లేవా? కేంద్ర ప్రభుత్వం సబ్సిడి ఇచ్చి ఇతర దేశాల నుండి లోన్ తీసుకుని సోలార్ ఎనర్జీని వాడుకోడానికి వెసులుబాటు కల్పించినప్పుడు ఇంతరేటు పెట్టికొనాల్సిన అవసరం ఉందా? 10.03 శాతం డిస్కం అంటే, ఇది దేశంలోనే అత్యంత తక్కువ రాష్ట్రాల్లో ఉన్న డిస్కంల్లో ఒకటి అన్నారు. దేశంలో ఉన్నటువంటి మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేస్తే మన రాష్ట్రం ఏ నెంబర్‌లో ఉన్నది? అదే రకంగా, ఉదయ్ పథకంలో మనం చేరిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుండి మనకు లాభం ఏమైనా చేకూరిందా? ఉన్నటువంటి వడ్డీల్లో రాయితీ ఏమైనా కల్పిస్తున్నామా? డిస్కంలో ఉన్నటువంటి నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులేమైనా మనకు కేటాయించారా? రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్ వంటి వాటి విషయంలో, మొత్తం ఖర్చు మనమే భరించుకునే పరిస్థితి ఉందా? దేశంలో ఉన్నటువంటి 29 రాష్ట్రాల్లో సర్‌ప్లస్ కరెంట్ ఉందని, కేంద్ర ప్రభుత్వం ఒకవిధానంతో ఉందని మనం అనుకుంటున్నాము. సర్‌ప్లస్‌లో మన రాష్ట్రం ఏ నెంబర్‌లో ఉందనే విషయాలు మంత్రి గారు సభకు తెలియపరచాల్సిందిగా కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Janab Syed Ahmed Pasha Quadri): یہ سوال برقی کی خریدی سے متعلق ہے اور یہ بھی سنا جارہا ہے کہ ریاست کے بہت سارے حصوں میں برقی پر کافی حد تک حکومت نے قابو پایا ہے اور بہت سارے علاقوں میں بلا وقفہ برقی سربراہ ہو رہی ہے۔ میں صرف آپ کے ذریعہ منسٹر صاحب کو یاد دلانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں، خصوصاً South Zone میں اس سلسلہ میں بہت بڑے problems ہیں۔ سی ایم صاحب نے پرسوں ایوان میں متعلقہ منسٹر صاحب کو ہدایت بھی دی ۔ اگر حیدرآباد کے اراکین اسمبلی کی فوری ایک میٹنگ طلب کرتے ہوئے اس مسئلہ کی یکسوئی کریں تو بہتر ہوگا۔ لوگ بہت تکلیف میں ہیں، اس تعلق سے منسٹر صاحب جلد ایک میٹنگ طلب کریں تو مناسب ہوگا۔

శ్రీ జి. జగదీష్ రెడ్డి– అధ్యక్షా, జనవరి 2018 వరకు 48,486 మిలియన్ యూనిట్ల విద్యుత్తును కొనుగోలు చేశాము. అందుకు గాను 20,585కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని పెద్దలు కిషన్ రెడ్డిగారికితెలియజేస్తున్నాను. జెన్‌కో ద్వారా 13,784 మిలియన్ యూనిట్లు, సి.జి.ఎస్. ద్వారా 8,516 మిలియన్ యూనిట్లు, సింగరేణి ద్వారా 7,477 మెగా వాట్లు, ఛత్తీస్‌ఘడ్ ద్వారా 4242మిలియన్ యూనిట్లు, సెంబ్‌కార్ప్ ద్వారా 5,400 మిలియన్ యూనిట్లు, సోలార్ మరియు ఇతరుల ద్వారా 9067 మిలియన్ యూనిట్లు కొనుగోలు చేశాము. సోలార్ యూనిట్ల ద్వారా కొన్నవి గాని, ఎక్సైజ్ ద్వారా తీసుకున్న వివరాలు కావాలంటే నేను త్వరలోనే పంపిస్తాను. విద్యుత్తు కొనుగోలుకి సంబంధించి, ఆంధ్రప్రదేశ్‌లో రూ.4.56 పైసలు, తెలంగాణలో రూ.4.54పైసలు ఉంటే, తమిళనాడులో రూ.4.72 పైసలు, కర్ణాటకలో రూ.4.59పైసలు, అస్సాంలో రూ.4.84పైసలుగా రేట్లు ఉన్నాయి. పాత ఉత్పత్తి సంస్థల ద్వారా, గతంలోనే ఒప్పందం చేసుకున్న కొన్ని రాష్ట్రాలు ఉన్నాయి. ఫిక్స్‌డ్ రేటు రోజు రోజుకు తగ్గిపోతుంది. కాబట్టి, వాళ్లకు తక్కువకు వచ్చే అవకాశం ఉంది.

మన సంస్థలు కొత్తవి కాబట్టి, కొంత ఫిక్స్‌డ్ కాస్ట్ ఎక్కువ ఉండి, ధర ఎక్కువ ఉండే అవకాశం ఉంటుంది. ప్రైవేటు వారి వద్ద తీసుకున్న విద్యుత్తు కంటే, ప్రభుత్వ సంస్థలైన ఎన్.టి.పి.సి. వంటి సంస్థల ద్వారా తీసుకున్న విద్యుత్తుకే కొంత ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎందుకుంటే, వాళ్లఫిక్స్‌డ్ కాస్ట్ ఎక్కువ ఉంది. ఈ ధరలను నిర్ణయించేటప్పుడు, మనం టెండర్ల ద్వారా వెళ్లినప్పటికీ, ఇ.ఆర్.సి.నే ఫైనల్ చేయాల్సిన అవసరం ఉంటుంది. వాస్తవానికి మన యావరేజ్‌కి ఇంకా తక్కువ ఉండాల్సి ఉంది. కానీ, మనం ఎన్.టి.పి.సి. నుండి కొనుకోలు చేస్తున్న వాటికి పాత అగ్రిమెంట్ల ప్రకారం ఎక్కువ ధర చెల్లిస్తున్నాము. ఎన్.టి.పి.సి. వెల్లూరుకు రూ.5.42పైసలు చెల్లిస్తున్నాము. ఎన్.టి.పి.సి. కుడిగికి రూ.5.46పైసలు చెల్లిస్తున్నాము. సెంబ్‌కార్ప్ ప్రైవేటు సంస్థ అయినప్పటికీ, రూ.4.12పైసలు మాత్రమే చెల్లిస్తున్నాము. అంటే అంతకు ముందు ఉన్న ఎమ్.ఒ.యు. ద్వారా మన రాష్ట్రం వచ్చిన వెంటనే విద్యుత్తును సరి చేసే విధానంలో భాగంగా, తీసుకోవాల్సి వచ్చినప్పుడు అంతకుముందు ఉన్న ఎమ్.ఒ.యులను బట్టి, తీసుకున్నాము.

ఈ మధ్య కాలంలో కుడిగి వద్ద ఎక్కువ ధర ఉన్నందున మేము తీసుకోలేదు. మాకు అవకాశం ఇస్తే వేరే దగ్గర తక్కువ ధరకు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం కూడా వ్రాయడం జరిగింది. గత సభలో కూడా నేను అదే విషయాన్ని చెప్పాను. కానీ, సభ్యులు కొంత వేరే రకంగా అర్థం చేసుకుని అపార్థం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ప్రైవేటు వ్యాపార సంస్థల లాగా కొన్ని సందర్భాల్లో వ్యవహరిస్తున్నాయి. ఆనాడు మన రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో వ్యవసాయాన్ని కాపాడుకోడానికి, దేశంలో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ విద్యుత్తు దొరికినా తీసుకురండి, రైతాంగానికి ఒక్క ఎకరం భూమి కూడా ఎండిపోడానికి వీలు లేదు, అరవై ఏళ్ల నుండి పడిన కష్టాలు చాలు, రైతులు నష్టపోనివ్వడానికి వీలు లేదు, ఎంత ఖర్చయినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. కూడంకళం ఎన్.టి.పి.సి. వారి వద్ద కొంత విద్యుత్తు అందుబాటులో ఉంది. అప్పటికే జడ్జర్ ఎన్.టి.పి.సి. వారు యూనిట్ విద్యుత్తును రూ.6.85 పైసలకు మాత్రమే ఇస్తామంటే, తప్పని పరిస్థితిలో కొద్ది కాలానికి విద్యుత్తును తీసుకున్నాము. తరువాత కూడంకళం వారి వద్ద విద్యుత్తును అడిగితే యూనిట్ ధర రూ.10లతో పాటు, మూడు నెలల అడ్వాన్స్ ఇస్తేనే ఇస్తామని అన్నారు. దేశం మొత్తం మీద ఎక్కడా అడ్వాన్స్ ఇవ్వడమనేది జరగలేదు. ఏ ప్రైవేటు సంస్థలు కూడా అడ్వాన్సు అడగలేదు. ఎన్.టి.పి.సి. కూడంకళం ప్రభుత్వ రంగసంస్థ అయి ఉండి, ఆ విధంగా అడగడం జరిగింది.

ఆ పరిస్థితుల్లో ఓపెన్ టెండర్లకు పోయినప్పుడు ప్రస్తుత సెంబ్‌కార్ప్ అప్పుడు థర్మల్ పవర్ టెక్ అనే పేరుతో ఉండేది. ఓపెన్ టెండర్లో వారు రూ.4.12పైసలకు ఇచ్చారు. ఈ విషయమంతా ఎందుకు చెప్తున్నానంటే, ప్రభుత్వ రంగ సంస్థల నుండి వస్తే తక్కువ ధరకు వచ్చేదేమో అనే అనుమానం గౌరవ సభ్యులకు ఉన్నట్టున్నది. ఆ విధంగా జరగడంలేదు. పవర్ పర్చేజ్ చేయాలన్నా, ప్రతి దాంట్లో కేంద్ర ప్రభుత్వ సంస్థ వారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారమే మనం పోవాలి. వారు చెప్పిన పద్ధతుల్లోనే మనం టెండర్ డాక్యుమెంట్లు కూడా తయారు చేయాలి. కాబట్టి, తప్పకుండా ప్రతిది పూర్తి పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం పోతున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

లైన్ లాసెస్‌కి సంబంధించి దేశ యావరేజ్ కంటే మనం చాలా తక్కువలో ఉన్నాము. నేషనల్ యావరేజ్ 23 శాతం ఉంటే, మనం 10 శాతం మాత్రమే ఉన్నాము. ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు 23 నుండి 30 శాతం నష్టాల్లో ఉన్నాయి. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ప్రారంభంలో మనం కూడా 12.8శాతం నష్టాల్లో ఉండేవాళ్లం.

10.20 ఉ. గౌరవ ముఖ్యమంత్రి గారి నిరంతర పర్యవేక్షణ మూలాన, నష్టాలను తగ్గించడం కొరకు డిస్కమ్‌లు తీసుకొన్న చర్యల మూలంగా, ఉద్యోగులందరి సహకారంతో కేవలం మూడు సంవత్సరాల్లో దాదాపు రెండు శాతం పైగా నష్టాలను తగ్గించుకోగలిగాము. ఇప్పుడు సుమారు 10 శాతం నష్టాల్లోకి

వచ్చాము. ఇంకా దాన్ని తగ్గించడానికి ముఖ్యమంత్రిగారు నిరంతరం ప్రతి సమీక్షలో గైడెన్స్ ఇస్తుంటారు. దాని ప్రకారం మనం ఇంకా నష్టాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఇండస్ట్రీస్ ఓపెన్ మార్కెట్‌లో కొనడం ద్వారా మనకు ఇబ్బంది అవుతుందని లక్ష్మణ్ గారు చెప్పిన మాట వాస్తవం. దాన్ని మనం డిస్కరేజ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండస్ట్రీస్ వాళ్లు క్యాప్టివ్ జనరేషన్ పెట్టుకోవచ్చు, లేక వాళ్లు వేరే వాళ్లు ఉత్పత్తి చేస్తే ఓపెన్ ఆక్షన్‌లో ఇండస్ట్రీస్ కొనుక్కోవచ్చు. ఎవరో ఒకరు ఉత్పత్తి చేసి ఇండస్ట్రీలకు అమ్ముకుంటే వాళ్లు కొనుక్కోవచ్చనే నిబంధనలను గత ప్రభుత్వాల వారు తెచ్చారు. గత ప్రభుత్వాలు ఏ విధంగా ఆలోచన చేసి తెచ్చారో మాకు తెలియదు కానీ, దీని ద్వారా డిస్కమ్‌లు నిర్వీర్యం అవుతాయి. డిస్కమ్స్ ద్వారా సాధారణ ప్రజానీకానికి, గృహ వినియోగాలకు ఎంత వీలైతే అంత సేవ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ కూడా తీసుకుంటూ సేవలు అందిస్తాయి. ఇండస్ట్రీస్ ద్వారానే కొంత ఆదాయం వస్తుందని వారికి కూడా తెలుసు. దాన్ని ఇతరులు చిన్నవర్గాలు, పేదవారు ఉపయోగించుకునే పద్ధతిలో ఆ డిస్కమ్‌లు సర్వీస్ చేస్తాయి. గత ప్రభుత్వాలు పెట్టిన నిబంధనల ద్వారా డిస్కమ్‌లు నష్టపోయే వరిస్థితి వచ్చింది. మన రాష్ట్రంలో దాన్ని ఎంకరేజ్ చేయడం లేదు. ఇప్పుడు ఏ ఒక్కటిని కూడా ఓపెన్ ఆక్షన్, క్యాప్టివ్ జనరేషన్ ద్వారా ఎంకరేజ్ చేయడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభంలోనే ఈ ఇబ్బందిని గమనించి ఆదేశాలు ఇచ్చారు. దాని ప్రకారం మనం దాన్ని డిస్కరేజ్ చేస్తున్నామని వారికి తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ బకాయిలకు సంబంధించి పెద్దలు లక్ష్మణ్ గారు అడిగారు. కొన్ని సంవత్సరాలు నుంచి ప్రభుత్వ బకాయిలు ఉన్న మాట వాస్తవం. గత ప్రభుత్వంలో చాలా ఎక్కువ బకాయిలు ఉండేవి, వీలైనంత మేరకు ఇప్పుడు పే చేస్తున్నాము. నేను కూడా గౌరవ మంత్రులతో మాట్లాడి వారి, వారి శాఖలకు సంబంధించి వీలైనంత వరకు పే చేయించాలని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా సమీక్షలో చెప్పడం జరిగింది. విద్యుత్ శాఖ కలెక్టర్ ఆఫీసును జప్తు చేసిందని గత ప్రభుత్వంలో నేను గమనించాను. బహుశ 2010–11వ సంవత్సరంలో కరీంనగర్‌లో కలెక్టర్ ఆఫీసును కోర్టు ఉత్తర్వుల ప్రకారం విద్యుత్‌శాఖ జప్తు చేయడం జరిగింది. అంటే, ప్రభుత్వ కార్యాలయాలు కూడ ఎక్కువ రోజులుగా పే చేయకపోవడం వల్ల ఇబ్బంది ఉండేది. ఒక సమీక్షలో ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి రాగానే వారు సీరీయస్‌గా అన్ని ప్రభుత్వ శాఖలు కూడా వెంటనే బాకాయిలను చెల్లించాలని చెప్పడం జరిగింది. విద్యుత్ ఛార్జీలు వసూలు చేసే విషయంలో దేశంలో ముందున్న రాష్ట్రాల్లో మనం కూడా ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పెద్దలు రామచంద్రారెడ్డిగారు సెంబ్‌కార్ప్ అనే కంపెనీ విద్యుత్‌ను యూనిట్ రూ.4.12పైసలకు ఇస్తున్నందున, సోలార్ పవర్‌కు రూ.4.66పైసలు నుంచి రూ.6.45పైసల వరకు ఎందుకు కొన్నారని చింతల రామచంద్రారెడ్డిగారు అడిగారు. థర్మల్ వేరు సోలార్ వేరు. సోలార్‌ను తప్పకుండా ప్రొత్సహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అది గ్రీన్ పవర్ కాబట్టి తప్పకుండా ప్రతి రాష్ట్రంలో ఉత్పత్తి కాబడే విద్యుత్‌లో ఇంత శాతం ఎట్టి పరిస్థితిలో సోలార్ ఉండాలనే నిబంధన ఉన్నది. గౌరవ ప్రధానమంత్రి గారు కూడా ప్రతి సందర్భంలో జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో ప్రస్తావిస్తున్న నంగతి మీఅందరికి తెలుసు. వారి గైడ్‌లైన్స్ ప్రకారమే మనం తీసుకోవడం జరుగుతున్నది. ఇందులో సంతోషకరమైన విషయం ఏమంటే, భారతదేశంలో సోలార్ ధరలను మొట్టమొదట తగ్గించింది మన రాష్ట్రమే అది మన ముఖ్యమంత్రిగారి నిర్ణయమే అనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. అంతకు ముందు వరకు ఒక యూనిట్‌కు రూ.6, రూ.7, రూ.8, రూ.17 వరకు కూడా చెల్లించేవారు. గతంలో చేసిన ఒప్పందాల వల్ల రూ.17 ఇప్పుడు కూడా కొన్నింటికి చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నది. మనం మొదటిసారిగా కేవలం సోలార్ పార్క్ అనే కాన్‌సెప్ట్ అని మాత్రమే కాకుండా డిస్ట్రిబ్యూటరీ విధానం ద్వారా ఎక్కడ సబ్‌స్టేషన్ ఉంటే అక్కడే సోలార్ ప్లాంట్ పెడితే, సబ్‌స్టేషన్ ఎంత కెపాసిటీ తీసుకోగలదో 33/11, 133,220,400 సబ్‌స్టేషన్ కావచ్చు, దానికి అందుబాటులో ఎంత తీసుకునే కెపాసిటీ ఉంటుందో ఆ పద్ధతుల్లో తీసుకుంటే బాగుంటుంది. ఇది శాస్త్రీయంగా ఉంటుంది, లైన్ లాసెస్ తగ్గించే అవకాశం ఉంటుంది. ఒకేచోట వెయ్యి మెగావాట్లు పెడితే ఆ ప్రాంతం మబ్బులు కమ్ముకున్న ముసురున్న రెండు మూడు రోజులు సోలార్ పవర్ ఉత్పత్తికాదు కాబట్టి, ఎక్కడికి అక్కడ లోకలైజ్ చేస్తే బాగుంటుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం దేశంలో అతి తక్కువ ధరకు మొట్టమొదటిసారిగా రూ.5.15పైసలుకే సోలార్‌ను తీసుకొని రాగలిగాము. 18, 20మోగావాట్లు ఉన్న సోలార్ విద్యుత్‌ను కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే 3262మోగావాట్లతో దేశంలోనే నెం.1రాష్ట్రంగా తెలంగాణ ఉన్నదని తెలియజేస్తున్నాను.

ఉదయ్ స్కీమ్‌కు సంబంధించిన లాభాలు ఏమిటని సభ్యులు అడిగారు. ఉదయ్ పథకానికి సంబంధించి ఇప్పటివరకు లాభం ఏమి రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పింది. దాని ప్రకారమే అందులో చేరాము. దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌ల భారాన్ని రూ. 8వేలకోట్లు తీసుకున్నది. కేంద్రం ఉదయ్ పథకం ద్వారా కొత్తగా ఎక్టెండ్ అయ్యే కాలనీలకు ఇతర విషయాల కొరకు డబ్బులు ఇస్తున్నది. రూ.1100కోట్ల కొరకు మనం ఇండెంట్ పంపడం జరిగింది. అది శాంక్షన్ అయి వస్తే దాంట్లో 60శాతం గ్రాంట్‌గా వచ్చే అవకాశం ఉంది. త్వరలోనే తప్పకుండా వస్తుందని ఆశిస్తున్నాను.

ఉచిత కరెంటుకు సంబంధించి కేంద్రం నుంచి ఏమైనా సహాయం వస్తుందా అని సభ్యులు అడగడం జరిగింది. ఏమి సహాయం లేదు. రైతాంగానికి ఇచ్చే ఉచిత కరెంటుకు మొత్తం కూడా రాష్ట్రప్రభుత్వమే పూర్తి స్థాయిలో సబ్సిడీ చెల్లిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ సహాయం లేదని తెలియజేస్తున్నాను. మిగులు రాష్ట్రాల్లో మన స్థానమేమిటని పెద్దలు రామచంద్రారెడ్డి గారు అడిగారు. మనది ఇంకా మిగులు రాష్ట్రం కాలేదు. 2024 వరకు మిగులు రాష్ట్రంగా కావాలని మన ఉద్దేశం. దానికి తగ్గట్టుగానే ప్రణాళికలు చేసుకున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 6700 మెగావాట్లు పీక్ డిమాండ్ ఉంటే , ప్రస్తుతం 10,300 మోగావాట్లకు చేరుకున్నాము. ఇది రికార్డు, మన ప్రక్కనున్న రాష్ట్రాలు, మనకంటే పెద్దరాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల కంటే కూడా మన డిమాండ్ ఎక్కువగా ఉన్నది. ఇంత డిమాండ్ ఉన్నప్పటికి కూడా ఒక్కసెకండ్ కూడా ఎక్కడా విద్యుత్ కొరత లేకుండా, విద్యుత్ కోత లేకుండా విద్యుత్ను అందిస్తున్నాము. మనం వివిధ పద్ధతుల ద్వారా విద్యుత్ను తీసుకోవడం వల్ల అందిస్తున్నాము. మన అవసరాలకు సరిపోను, డిమాండ్కు సరిపోను, సప్లై చేసిన తర్వాత ఇంకా ఏదైనా మిగులు ఇతరులకు ఇచ్చే పరిస్థితి వచ్చిన నాడు దాన్ని మిగులు రాష్ట్రం అంటారు. ఇంకా ఇప్పుడు మిగులు రాష్ట్రంలో లేము. మన అవసరాల కొరకు విద్యుత్ను తీసుకుంటున్నాము.

మనం వీలైనంత మేరకు ప్రభుత్వ రంగం నుంచే విద్యుత్ను ఉత్పత్తి చేసుకోవాలి. ఇతరులపై ఆధారపడితే ఏమవుతుందో గౌరవ సభ్యులందరికి తెలుసు. ఒక్కొక్కసారి ప్రైవేటు వారి మీద పూర్తిగా ఆధారపడినప్పుడు మార్జిన్ ఫ్లక్చ్యువేషన్స్ వస్తే ఇంతకు ముందు చెప్పిన పద్ధతుల్లో ఒక రోజు రెండు రూపాయలు కొన్న దాన్ని తెల్లారే ఎక్స్ఛేంజ్లో రూ.10 లు కూడా చేస్తారు. ఇతరుల మీద ఆధారపడి ఉండడం సరైనది కాదని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం పూర్తి స్థాయిలో ఎంత వీలైతే అంతే మనమే సెల్ఫ్ సఫీషియంట్గా, అది కూడా థర్మల్లో కూడా వీలైనంత మేరకు పెంచుకోవాలి. ఎందుకంటే అది డిపెండబుల్ పవర్ మాత్రమే. సోలార్ మరియు ఇతర పద్ధతుల ద్వారా వచ్చే విద్యుత్ను కొన్ని సార్లు మనం నమ్మలేము. ఎందుకంటే కొన్ని సార్లు సోలార్ పవర్ కేవలం 5,6గంటలు మాత్రమే వస్తుంది, మిగతా సందర్భాల్లో రాదు. ఇబ్బంది కూడా ఉంటుంది. సోలార్కు సంబంధించి కూడా ఏదైనా కొత్త టెక్నాలజీ వస్తుందేమో, దీన్ని ఛార్జ్ చేసి నిల్వ ఉంచగలిగిన బ్యాటరీ సామర్థ్యాలు ఏమైనా పెరిగితే అప్పుడు దాన్ని ఇంకా ఎంకరేజ్ చేయవచ్చనే మాటను గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు.

దేశంలో మనం మాత్రమే, మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే పద్ధతుల్లో పవర్ ప్లాంట్ల నిర్మాణాల విషయంలో, పవర్ కొనుగోలు విషయంలో, అన్ని విషయాల్లో అన్నింటికి మించి మొత్తం దేశ రైతాంగానికే ఊరట నిచ్చే పద్ధతుల్లో రైతులకు ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పెద్దలు ఖాద్రీ గారు పాతనగరంలో కొంత ఇబ్బంది ఉందని చెబుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విషయంలో చాలా చర్యలు తీసుకొన్నాము. 9 సబ్స్టేషన్ల నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చాము. ఇంకో మూడు నిర్మాణం కాబోతున్నాయి. ఆ విషయంలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ఎం.ఐ.ఎం సభ్యులతో పర్సనల్గా మాట్లాడుతాను. అవసరమైతే ముఖ్యమంత్రి గారే పాతనగరానికి వస్తానని ఇటీవల చెప్పడం జరిగింది. సమయం తీసుకొని నేను కూడా అక్కడకు వస్తాను. ఆ సమస్యను కూడా పరిష్కారం చేసుకుందామని తెలియజేస్తున్నాను.

వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రమం

*ప్రశ్న నెం.72 (3374)

సర్వశ్రీ అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), మాధవరం కృష్ణారావు (కూకట్పల్లి), కె.పి. వివేకానంద్ (కుత్బుల్లాపూర్):– గౌరవనీయులైన సమాచార, సాంకేతికవిజ్ఞాన, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నగరంలో వ్యూహాత్మక రోడ్డు అభివృద్ధి కార్యక్రము స్థితి ఏమిటి;

(ఆ) ఆ వివరాలేమిటి;

(ఇ) ఎస్ఆర్డిపి క్రింద వివిధ ప్రాజెక్టుల కోసం నిర్ణయించిన నిర్దిష్టకాల పరిమితి ఏమిటి;

(ఈ) అయ్యప్ప సొసైటీ వద్ద మొదటి ఎస్ఆర్డిపి ప్రాజెక్టును ప్రారంభించిన తర్వాత ప్రయాణికుల నుండి అందిన ఫీడ్ బ్యాక్ ఏమిటి?

సమాచార, సాంకేతిక విజ్ఞాన, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె.తారకరామారావు):– అ) & ఆ) ఎస్ఆర్డిపి క్రింద రూ.26459.81 కోట్ల అంచనా వ్యయంతో 5 దశలలో మొత్తం 52 పనులను చేపట్టడమయింది. 16 పనులు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. మిగిలిన వాటిలో పనులను తర్వలోనే చేపట్టడమవుతున్నది.

(ఇ) వివిధ ఎస్ఆర్డిపి పనులను పూర్తి చేయడం కోసం నిర్దిష్ట కాలపరిమితి తెలియజేసే వివరణను సభ సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) 3–1–2018 తేదీ నుండి ట్రాఫిక్కు అనుమతించబడిన ఎస్ఆర్డిపి క్రింద చేపట్టిన అయ్యప్ప సొసైటీ అండర్పాస్ ద్వారా

వెళ్లే ప్రయాణికుల ఫీడ్ బ్యాక్ కోరుతూ జిహెచ్ఎంసి సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో ద్విచక్రవాహనదారులకు, త్రిచక్ర వాహనదారులు, నాలుగు చక్రాల వాహనదారులకు వర్తింపు చేయడమయింది. అయ్యప్ప సొసైటీ వద్ద అండర్‌పాస్ నిర్మాణం గురించి ప్రయాణికులందరు వారి సంతృప్తి, సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ అండర్‌పాస్ వల్ల కనీసం 30నిమిషాల నుండి 45 నిమిషాల వరకు వారి ప్రయాణ సమయం తగ్గుతుందని ప్రయాణికులు తెలియజేశారు. భవిష్యత్‌లో మరికొన్ని అట్టి ప్రాజెక్టులు జిహెచ్ఎంసి చేపట్టాలని కూడా వారు కోరారు. సిగ్నల్ రహిత జంక్షన్లను చేయడం ద్వారా ఉపయుక్తమయ్యే అట్టి ప్రాజెక్టులు చేపడుతున్నందుకు ప్రయాణికులందరు జిహెచ్ఎంసికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తానసభ ప్రశ్న నెం.3974 (సి) ఖండానికి సంబంధించి వివిధ ఎన్ఆర్‌డిపి పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట కాలపరిమితి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

వరుస సంఖ్య	పని పేరు	పూర్తి చేయడానికి తాత్కాలిక తేదీ
	బయో డైవర్సిటీ - జెఎన్‌టీయు కారిడార్ - రూ. 379 కోట్లు	
1.	మైండ్ స్పేస్ అండర్ పాస్	2018, మార్చి
2.	మైండ్ స్పేస్ ఫ్లైఓవర్	2018, జూన్
3.	బయో డైవర్సిటీ ఫ్లైఓవర్	2019, మార్చి
4.	రాజీవ్‌గాంధీ విగ్రహ ఫ్లైఓవర్	2018, డిసెంబరు
	ఎల్.బి.నగర్ కారిడార్ - రూ.448 కోట్లు	
5.	చింతల్‌కుంట అండర్‌పాస్	2018, మార్చి
6.	కామినేని ఎలివేటెడ్ ఫ్లైఓవర్	2018, జూన్
7.	ఎల్.బి.నగర్ ఎలివేటెడ్ ఫ్లైఓవర్	2018, సెప్టెంబరు
8.	ఎల్.బి.నగర్ ఎలివేటెడ్ అండర్‌పాస్	2018, డిసెంబరు
9.	ధైరాబాద్‌గూడ ఎలివేటెడ్ ఫ్లైఓవర్	2019, మార్చి
10.	ఎల్.బి.నగర్ అర్వేటెడ్ ఫ్లైఓవర్	2019, మార్చి
11.	కామినేని ఆర్వేటెడ్ ఫ్లైఓవర్	2019, మార్చి
12.	దుర్గం చెరువు కేబుల్ స్టేయర్ బ్రిడ్జ్ - రూ. 184 కోట్లు	2019, మార్చి
13.	రోడ్డు నెం.45 ఎలివేటెడ్ కారిడార్ - రూ. 150 కోట్లు	2019, మార్చి
14.	స్కైవేపేట్ ఎలివేటెడ్ కారిడార్ - రూ. 333.55 కోట్లు	2019, డిసెంబరు
15.	కొత్తగూడ గ్రేడర్ సెపరేటర్స్ - రూ. 263.09 కోట్లు	2019, డిసెంబరు
16.	బాలానగర్ గ్రేడ్ సెపరేటర్ - రూ. 387 కోట్లు	2019, డిసెంబరు
17.	ఓవైసీ ఆసుపత్రి, జూబ్లీహిల్స్ - రూ. 132 కోట్లు	2019, డిసెంబరు
18.	లంబర్‌పేట 6 నెం. ఫ్లైఓవర్ - రూ. 270 కోట్లు	2019, డిసెంబరు
	మంజూరు క్రింద వున్న పనులు	
1.	ఇందిరాపార్కు నుండి విఎన్‌ఐ ఎలివేటెడ్ కారిడార్ - రూ.426 కోట్లు	
2.	సైబర్ టవర్స్ ఎలివేటెడ్ రోటరీ - రూ. 225 కోట్లు	
3.	రేతిబౌలి నావల్‌నగర్ ఫ్లైఓవర్ - రూ. 175 కోట్లు	
4.	శిల్పా లే-అవుట్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ - రూ. 330 కోట్లు	
5.	భాగ్యనగర్ టన్నల్, ఎలివేటెడ్ కారిడార్ - రూ. 1500 కోట్లు	
6.	నల్గొండ 'X' రోడ్డు నుండి ఓవైసీ ఆసుపత్రి ఎలివేటెడ్ కారిడార్-రూ.523.37 కోట్లు	
7.	జూపార్క్ నుండి ఆరాంఘర్ ఎలివేటెడ్ కారిడార్ - రూ. 636.80 కోట్లు	
8.	చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ ఎక్స్‌టెన్షన్ - రూ. 37.00 కోట్లు	

10.30 ఉ. **శ్రీ అరికెపూడి గాంధీ:–** అధ్యక్షా, వ్యూహాత్మకమైన రోడ్ల విషయంలో మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక ప్రజానీకం, విస్తీర్ణం, ఒక పక్క ఐ.టి. రంగం, మరో పక్క ఇండస్ట్రీయల్ రంగం ఉండడంతో రోడ్ల రద్దీ ఎక్కువగా ఉండి ట్రాఫిక్ జామ్ అవుతున్న విషయం మనందరికీ తెలుసు. ప్రతిరోజు మనం చూస్తున్న రద్దీనీ దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్.ఆర్.డి.పి. క్రింద మొట్టమొదటి ఫలాన్ని అయ్యప్ప సోసైటీలో అండర్ బ్రిడ్జ్ ద్వారా అందుకున్నాము. ప్రయాణీకుల ప్రయాణ సమయం 25 నుంచి 35 నిమిషాల వరకు తగ్గి, త్వరగా వెళ్లడానికి చాలా మంచి అవకాశం ఇచ్చారని మంత్రిగారి సమక్షంలోనే ప్రజలందరూ అభినందనలు తెలపడం మేము చూడడం జరిగింది.

అదే విధంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంత్రిగారు ఒక విజన్‌తో ముందుకుపోతున్న పరిస్థితులున్నాయి. ఈ సంవత్సరంలో చాలా చోట్ల ఐ.టి. కంపెనీల్లో లక్ష ఉద్యోగాలు ఇస్తున్నామని చెబుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధిక ప్రజానీకం ఉన్న నియోజకవర్గంలో లక్ష ఉద్యోగాలు అధికంగా ఐ.టి. రంగంలో వస్తున్న పరిస్థితి ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఆర్.డి.పి. క్రింద రోడ్లు, ఫ్లైఓవర్లు, స్కైవర్ల విస్తరణను మొదలుపెట్టిన విషయం వాస్తవమని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, అంతర్గతంగా ఉన్న రోడ్లను చాలావరకు ఉన్నవాటినే వెడల్పు చేసుకుని ముందుకు వెళ్లే కార్యక్రమం చేస్తున్నాము. రెండవది భూసేకరణ చేయాలంటే సమయం ఎక్కువ పడుతోంది కాబట్టి 132 కె.వి, 220 కె.వి లైన్ల క్రింద కూడా రోడ్లు వేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అలాగే, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ఫైనాన్సియల్ జిల్లాకు అన్ని ప్రాంతాల నుండి ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రయాణం చేస్తున్నారు. పీక్ సమయంలో ట్రాఫిక్ వలన తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అలాగే గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు, మైండ్‌స్పేస్ దగ్గర మంత్రిగారు శంకుస్థాపన చేయడానికి వచ్చారు. అప్పుడు మా హోంమినిస్టర్, ఎక్సైజ్ మినిస్టర్, ఫిషరీస్ మంత్రి గారు, అందరూ కొండాపూర్ ఫ్లైఓవర్ నిమిత్తం ఒక ప్రపోజల్ పెట్టారు. ఆనాడు నేను అపోజిషన్ పార్టీలో ఉన్నానని ఆలోచించకుండా, గ్రౌండ్ రియాలిటి చూసుకుని, ఉన్న వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని అతిపెద్ద ఫ్లైఓవర్ 3.3 కిలోమీటర్ కొత్త నిర్మాణానికి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా సుమారుగా రెండు వందల అరవై మూడు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది.

అంతేగాకా, దుర్గం చెరువు దగ్గర, సైబర్ టవర్స్, శిల్పా అవుట్‌లెట్ నుండి గచ్చిబౌలి వరకు, ఖాజాగూడ దగ్గర రోడ్డు వెడల్పు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. టెండర్ల ద్వారా కొన్ని పనులు నడుస్తుండగా, కొన్ని చేయాల్సి ఉన్నది. అంతేగాకా మిగిలిన ప్రాంతాల్లో ఐ.టి. రంగంలో చాలావరకు ఫ్లైఓవర్లు, స్కైఓవర్లు, రోడ్లు వెడల్పు పనులు జరుగుతుండగా, ఇంకా కొన్ని రోడ్లులున్నాయి. ఎప్పటికప్పుడు బి.హెచ్.ఇ.ఎల్. ప్రాంతం నుంచి పగలు, రాత్రి తేడా లేకుండా గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. అలాగే, మియాపూర్ సిగ్నల్స్ నుంచి రింగ్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేయాలని కోరుతున్నాను.

శేరిలింగంపల్లి నియోజకవర్గం అత్యధిక ప్రజానీకం ఉన్న ప్రాంతం. మంత్రిగారిని కోరగా మియాపూర్ నుండి బాచుపల్లి రోడ్డులో ఒక బస్టాండ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం తొమ్మిదిన్నర నుంచి రాత్రి పన్నెండున్నర వరకు బస్సులు, ద్విచక్రవాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. మియాపూర్ నుండి బాచుపల్లి రోడ్డును 200 ఫీట్ల వరకు వెడల్పు చేసి ఆ రద్దీని తగ్గించే కార్యక్రమానికి నాంది పలకవల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతే గాకా నిజాంపేట, ఉషాముళ్లపూడి రోడ్లను వెడల్పు చేయడం కోసం గతంలో పదమూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి తిరిగి కాన్సెల్ చేయడం జరిగింది. మంత్రి గారు, కమీషనర్ గారు అధికారులందరూ బస్సు ప్రయాణం కూడా చేశారు. వివిధ ఇండస్ట్రీలకు వెళాల్సిన ప్రజలందరూ కూడా గంటల తరబడి ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. వీటి మీద ప్రత్యేక దృష్టిపెట్టి ఇప్పటికే ప్రారంభించిన పనులను ఎప్పటి లోపు పూర్తి చేస్తారని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజానీకం విపరీతంగా పెరగడం జరుగుతోంది. చాలా చోట్ల మంత్రి, కమిషనర్, అధికారులు రావడం, గ్రౌండ్ రియాలిటీలో అప్పటికప్పుడు అనుమతులు ఇచ్చినప్పటికి ఇంకా ఇబ్బందులను తొలగించే కార్యక్రమంలో ముందు జాగ్రత్తలు తీసుకుని సమయాన్ని కేటాయించి ప్రత్యేక శ్రద్ధపెట్టి నిధులిచ్చి సహకరిస్తున్నందుకు అభినందనలు తెలుపుతున్నాను. ఈ విధంగా చేసుకుంటు పోతున్నప్పటికి ప్రతిపక్ష సభ్యులు కొన్ని, కొన్ని విషయాల్లో కూడా అడ్డు తగిలి కార్యక్రమాలు పూర్తి కానివ్వకుండా చేస్తున్నారు. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ మాధవరం కృష్ణారావు:– అధ్యక్షా, గత 30 సంవత్సరాల నుండి బ్రిడ్జ్ కావాలని కూకట్‌పల్లి ప్రజల తరపున మంత్రిగారిని కోరగా పిల్లర్ వేయడం మొదలైంది. అదే విధంగా, హైదరాబాద్ నగరంలో ఉన్న కెపి.హెచ్.బి. కాలనీకి ఐదారు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు ఉదయం ఎనిమిది గంటల నుండి రెండున్నర గంటల వరకు విపరీతంగా వస్తుంటారు. అక్కడి బ్రిడ్జ్ రెండు, మూడు నెలల్లో పూర్తవుతుందని చెబుతున్నారు. అక్కడ ఐదారు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు వచ్చిపోతుంటారు కాబట్టి వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జె.ఎన్.టి.యు నుండి ఫోర్‌లేన్ అండర్‌పాస్ రోడ్డు తీసుకోవాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, ఖైత్లాపూర్ నుండి అయ్యప్ప సోసైటీ వరకు రైల్వేట్రాక్ మీదుగా ఒక బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరడం జరిగింది. ఆ విధంగా బ్రిడ్జ్ ఏర్పాటు చేయడం వల్ల బాలానగర్, కొత్తపేట, ఎల్‌బినగర్ నుండి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ తగ్గే అవకాశముంటుంది. దయచేసి ఈ బ్రిడ్జ్‌ను మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, ఖైత్లాపూర్ నుంచి హైటెక్ సిటీ వరకు రోడ్డు వేసినా, ఇంకా మూడొందల మీటర్ల రోడ్డు పెండింగ్‌లో ఉండడం వల్ల ఇప్పటివరకు దాదాపు ఇరవై మంది ప్రజలు చనిపోయారు. ఐ.డి.యల్. వారు అది మఠం ల్యాండ్ అని, కోర్టు కేసు ఉందని ఆపడం జరిగింది. ఆ రోడ్డు వేయడం వల్ల ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఆ రోడ్డు వేయకపోవడం వల్ల ప్రజల నుండి ఒత్తిడి వస్తోంది. దయచేసి ఈ అంశాన్ని మీరు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

ముసాపేట్ రోడ్డు నిర్మాణానికి నిధులిచ్చినా కొంత బిట్టు ఆగి ఉన్నది కాబట్టి దానిని డిమాలిష్ చేయకుండా పూర్తి చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మరియు ఫతేనగర్‌లో అండర్‌పాస్ రావాల్సిన అవసరముంది. అది కూడా చేయవల్సిందిగా మంత్రిగారిని విజ్ఞప్తి చేయడం జరిగింది. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని రోడ్లు మంత్రి గారి దయవలన చాలా వరకు పూర్తయ్యాయి. అదే విధంగా, ట్రాఫిక్ వ్యవస్థ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. మంత్రి గారి వల్ల మా నియోజకవర్గంలోని ప్రజలకు చాలా మేలు జరిగింది. బాలానగర్‌లో రూ.400 కోట్లతో వంతెన నిర్మాణాల పనులు మొదలవడమనేది చాలా సంతోషకరమైన విషయం. ఆ నిర్మాణ పనులు మంత్రి కేటీఆర్ గారిచే జరుగుతున్నాయని తెలియపరుస్తూ, ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:– అధ్యక్షా, ఎస్.ఆర్.డి.పి. అప్రాక్సిమెట్లీ రూ.26,459 కోట్లతో ఐదు దశల్లో పని జరుగుతున్నది. బాలానగర్ నుంచి గండిమైసమ్మ వరకు స్కైవేను ప్లాన్ చేయడం జరిగింది. అది సెకండ్ ఫేజా, థర్డ్ ఫేజా అనేది చెబితే అక్కడి ప్రజలు కూడా వైడెనింగ్ విషయంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలుసుకునే అవకాశముంటుంది. సికింద్రాబాద్ ప్యాట్నీ నుంచి ఉత్తర తెలంగాణకు వెళ్లడానికి బొయిన్‌పల్లి వరకు స్కైవే ఎలివేటడ్ కారిడార్

ప్రణాళికలో ఉన్నది అది కూడా ఏ ఫేజ్‌లో ఉందో తెలపాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

10.40 ఉ. సుచిత్ర జంక్షన్ NHAI క్రింద వుంది. ఆ జంక్షన్ అభివృద్ధి మాత్రం GHMC ద్వారా చేస్తున్నాము. రైల్వే ద్వారా నాలుగు Flyoverలు నిర్మిస్తామని NHAI వారు చెబుతున్నారు. దాన్ని కూడా పర్సనల్‌గా పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ రద్దీ బాగా పెరిగింది కాబట్టి దాని నిర్మాణం పూర్తి చేయాలని మేము కోరడం కూడా జరిగింది. అదేవిధంగా SRDP క్రింద ఇంతకుముందు కూకట్‌పల్లి ఎమ్మెల్యే గారు చెప్పినట్లుగా నాలుగు వందల కోట్ల రూపాయలతో జరుగబోయే బాలానగర్ ఫ్లై ఓవర్‌కి ఈ రోజే మొదటి పిల్లర్‌కి కెటీఆర్ గారు శంకుస్థాపన చేసి వచ్చినందున మాకు చాలా సంతోషంగా ఉంది. అక్కడి ప్రజలందరూ కూడా చాలా ఆనందంగా ఉన్నారు. అదేవిధంగా HRDCL కింద సుమారు ముప్పై కోట్ల రూపాయలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మంజూరయ్యాయి. ఉషాముళ్లపూడి నుంచి రామారం మీదుగా కూకట్‌పల్లి వెళ్లే దారి పని ప్రారంభమైయింది. అయితే HRDCL క్రింద ఇంకా రెండు రోడ్లు కుత్బుల్లాపూర్ సర్కిల్ నుంచి సుచిత్ర సర్కిల్ వరకు తీసుకోవల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నగర విస్తరణ చెందుతున్నందున IDPL క్రాస్ రోడ్డు నుంచి జగద్గిరి గుట్ట మీదుగా ఉషాముళ్లపూడి వరకు, బస్ ఫ్లయింగ్ రూట్స్‌ని విస్తరించాలి. నీళ్లు ఇస్తున్నాము, కరెంట్ బ్రహ్మాండంగా ఇస్తున్నాము కాబట్టి ప్రజలు ఇక్కడికి ఏదైనా పని చేసుకోవడానికి వస్తారు. పాప్యులేషన్ అంతా కూడా అవుట్‌స్కర్ట్స్‌లోనే ఉంది. బాచుపల్లి నుండి ప్రగతి నగర్, నిజాంపేట్ నుంచి నిజాం పేట్ క్రాస్ రోడ్డు వరకు బస్సులో వెళ్లడానికి అరగంట సమయం పట్టింది. అక్కడ నుండి అసెంబ్లీకి త్వరగా వచ్చాము. కానీ, ఆ యొక్క స్ట్రెచ్ జీహెచ్‌ఎంసి పరిధిలో ఉంది. కావునా, ఆరోడ్డును కూడా వైండనింగ్ చేస్తే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నాను. అయితే ఈ యొక్క రోడ్డు 2013 Land Acquisition Act ప్రకారం మనం ల్యాండ్ పైనా, ప్రాపర్టీపైనా రెండింతలు ఇస్తున్నాము. ల్యాండ్ అక్విజిషన్ క్రింద గ్రామ కంఠం క్రింద ఉన్నవారికి ఒక్కటే సింగిల్ పేమెంట్ ఇస్తున్నప్పటికీ వారు, డబుల్ పేమెంట్ ఇవ్వమంటున్నారు. అసలు ప్రాపర్ హ్యాబిటేషన్లలోనే గ్రామాలు, పొలాలు ఉన్నవారికి ప్లాట్లు ఉన్నవారికి డబుల్ ప్రైస్ ఇస్తున్నప్పుడు, గ్రామ కంఠం వారికి ఇవ్వడం లేదు. 2013 యాక్ట్ ప్రకారం ఏ విధంగా అందరికి రెండింతల పరిహారం ఇస్తున్నారో గ్రామ కంఠం వారికి కూడా అదే విధంగా పరిహారం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యమైనది ఐడిపిఎల్ ఫ్యాక్టరీ మీదుగా జగద్గిరిగుట్ట నుంచి కుకట్‌పల్లి వెళ్లడానికి దారి ఉండేది. ఈ విషయమై గతంలో కూడా జీహెచ్‌ఎంసీ కమీషనర్‌ను రిక్వెస్ట్ చేసినాను. ఐడిపిఎల్ యాజమాన్యంతో మాట్లాడి ఆ రోడ్డుకు డబ్బులు కట్టిస్తే మనకు దారి చాలా దగ్గర అవుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, ఈ రోజు SRDP ప్రాజెక్టు క్రింద పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతి ప్రాజెక్టుకు ఏ నెలలో ఎంత పని పూర్తికావాలో ఎక్కడా లేదు. ఒక టైం షెడ్యూల్ ఫిక్స్ చేయడం వల్ల కార్యక్రమం పూర్తి అవుతుంది. SRDP ప్రాజెక్టుకు సంబంధించి అయకట్టు ప్రాజెక్టు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని 22వ తేది మొదటి పేజీలో వచ్చింది. నాణ్యత డొల్ల వల్ల, యాభై మీటర్ల రోడ్డు మొత్తం పగులుబట్టింది అనే విషయాలను మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. సుమారు 44కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన రోడ్డు రెండు నెలలకే ఏ విధంగా పగిలిందోనని మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. కాబట్టి మనం ఎన్ని కోట్లు ఖర్చుపెడుతున్నామనే కాకుండా ఎంత నాణ్యతగా చేస్తున్నామనే విషయాలను కూడా చూడాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. అధికారులకు accountability పెట్టడం, కఠినంగా కాంట్రాక్టర్లకు టైమ్ షెడ్యూల్ పెట్టడం వల్ల అనుకున్న లక్ష్యాలను చేరుకుంటాము. కఠినమైన అకౌంటబిలిటి తేకపోతే 100 మంది కేటిఆర్‌లు వచ్చినా హైదరాబాద్ బాగుపడదు మరియు హైదరాబాద్‌ను రక్షించే పరిస్థితిలేదు.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آپ نے مجھے بات کرنے کا موقع دیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں، اور میں SRDP (Strategic Road Development Programme) کے کاموں پر وزیر بلدیہ کو مبارک باد دیتا ہوں، کیونکہ اگر یہ SRDP مکمل ہو جائے گا تو بے شک حیدرآباد کی خوبصورتی بڑھ جائے گی۔ اس میں 52 کام ہیں جو 26,459.81 کروڑ روپے کے ہیں۔ اس میں آپ نے کہا کہ Shaikpet Elevated Corridor اور Owaisi Hospital and Bahadurpura، یہ جو آپ نے ڈسمبر 2019 تک مکمل کرنے کی بات کی ہے، میں آپ سے خواہش کرتا ہوں کہ یہ کام اس وقت تک مکمل ہو جانے چاہئیں۔ اس کے لئے آپ کیا کرتے ہیں، کیسے اقدامات کرتے ہیں، ان پر توجہ دیجئے۔ اور آخر میں میں کہوں گا کہ جو کام منظور نہیں ہوئے ہیں، ان میں بعض کام بہت اہم ہیں۔ میں نے ہماری پارٹی کی جانب سے کئی مرتبہ اس مسئلہ کو اٹھایا۔ ریتی باؤلی، نالہ نگر کا جو فلائی اوور ہے، اس کا بھی اگر آپ immediate sanction دیں تو بہتر ہوگا، کیونکہ یہاں پر ضرورت ہے۔ اگر آپ شام میں کسی وقت جا کر دیکھیں گے تو آپ کو خود پتہ چل جائے گا کہ وہاں پر ٹریفک کا کیا مسئلہ ہے۔ اسی طرح نلگنڈہ کراس روڈ سے اویسی دواخانہ، یہ بھی elevated corridor ہے، اس کو بھی sanction دیجئے۔ ایسے ہی زو پارک سے آرام گھر، یہ بھی elevated corridor ہے۔ اگر آج آپ زو پارک سے آرام گھر دے دیں گے تو میں سمجھتا ہوں کہ ایرپورٹ کے لئے بھی بہترین access ہو جائے گا۔ اور اسی طرح چنورائن گڑہ فلائی اوور کا extension کرنا ہے صرف 37 کروڑ روپے ہیں، اس کو بھی اگر فوری کر دیں گے تو میں سمجھتا ہوں کہ یہ تمام کام یکساں ہو جائیں گے۔ یہ جو کام آپ شروع کر رہے ہیں، میں اس کے لئے آپ کو خاص طور پر مبارک باد دیتا ہوں۔ جتنے کام pending ہیں، ان کو آپ جلد سے جلد کروا دیجئے۔

Thank you so much Sir.

శ్రీ కె.తారక రామారావు:– అధ్యక్షా, హైదరాబాద్ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులకు హైదరాబాద్ రోడ్లు, వాటి బాగోగుల విషయంలో వారికి ప్రత్యేక ఆసక్తి ఉండడం సహజమే. ట్రాఫిక్ సమస్య బాగా పెరుగుతున్నందున వారి ఆందోళన సమర్థనీయం. సభ్యులు గాంధీ గారు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది కాబట్టి రోడ్ల విస్తరణ జరగాలని వారు కోరారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, R&B Department

మరియు Hyderabad Metropolitan Water Supply and Sewerage Board వారితోపాటుగా Electricity Department అందరం కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమంలో సమన్వయంతో పని చేస్తేనే సకాలంలో పనులు పూర్తవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, convergence మీటింగ్‌లు కూడా ప్రతినెలా ఏర్పాటు చేసుకుంటున్నాం. ఇంతకు ముందు మీకు నివేదించినట్లు 52 పనులకు పరిపాలనా అనుమతులిస్తే దాదాపు 18 పనులు శరవేగంగా ముందుకు పోతున్నాయి. సభ్యులు గాంధీ గారు చెప్పినటువంటి మియాపూర్ నుంచి యల్లమ్మబండ వరకు రోడ్డుకు 15 కోట్ల రూపాయలతో పనులు పురోగతిలో ఉన్నాయి. అదేవిధంగా రాఘవేంద్ర నగర్ హెచ్‌టి లైనుకు సంబంధించి 6 కోట్ల రూపాయల పనులు పురోగతిలో ఉన్నాయి. మియాపూర్ – బాచుపల్లి ఆర్ & బి రోడ్డు కావునా, ఆర్ & బి మంత్రిగారితో సమయం తీసుకొని త్వరలో ఆర్ & బి మంత్రిగారు, నేను సంయుక్త సమావేశం నిర్వహిస్తాము. ఆర్ యు బి, ఆర్ ఓ బిల విషయంలో రైల్వేవారితో కూడా చాలా సమస్యలు ఉన్నాయి. కాబట్టి వారితో ఆర్ &బి మంత్రిగారు సంయుక్త సమావేశం నిర్వహించి దీనికి కూడా పరిష్కారం వెతుకుతాము. ఉప్పల్ ముళ్లపూడి రోడ్డు గురించి చెప్పారు. అక్కడ ప్రాపర్టీ acquisition ఇప్పటికే స్టార్ట్ చేశాము. అది కూడా పూర్తి చేస్తామని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రగతినగర్ రోడ్డు దగ్గర చిన్న సమస్య ఉంది. దానికి కూడా ఆల్టర్నేట్ రోడ్డు తయారు చేస్తున్నామని గౌరవ సభ్యులు గాంధీ గారికి తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కృష్ణారావు గారు ఎంఎంటీయస్ అండర్ పాస్ గురించి మాట్లాడడం జరిగింది. ఖైత్లాపూర్ ఆర్‌వోబి గురించి కూడా చెప్పారు ఈ రెండు చోట్లా ఇంతకు ముందు నేను చెప్పినట్లు రైల్వే శాఖ దగ్గర డిజైన్‌లు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా ఫతేనగర్ అండర్ పాస్ సాధ్యాసాధ్యాలు జీహెచ్ఎంసి ద్వారా పరిశీలించి తప్పకుండా ఒకనిర్ణయం తీసుకుంటాము. రైల్వేస్, ఆర్&బి మరియు మేము అందరం కలిసి కూర్చొని సంయుక్తంగా ఒక నిర్ణయం తీసుకుంటాము. గౌరవసభ్యులు వివేకానంద్ గారు మాట్లాడుతూ, బాలానగర్ నుంచి ఓఆర్ఆర్ వరకు ఉన్న స్కైవే గురించి మాట్లాడారు. దీని డిపిఆర్ మొత్తం కూడా ఆర్ & బి దగ్గర ఉంది. ఇంతకుముందు తమరికినివేదించినట్లు ఆర్& బి సంయుక్తంగా సమావేశం నిర్వహించి దీన్ని టేకప్ చేస్తాము. ప్యారడైజ్ నుంచి కొంపల్లి వరకు చెప్పిన విషయాల్లో గౌరవసభ్యులు కిషన్ రెడ్డిగారు, లక్ష్మణ్ గారు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న వారి పలుకుబడిని వినియోగించి మాకు కొంత సహకరించాల్సిందిగా కోరుతున్నాను. ప్రధానమైన రెండు మార్గాల్లో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌వారు నిజంగా కుడా కొన్ని ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయాన్ని కౌన్సిల్‌లో కూడా నివేదించాను. కంటోన్మెంట్ ప్రాంతంలో ముఖ్యంగా రోడ్లు మూసివేయాలన్నప్పుడు నోటీసులు ఇవ్వాలి, కొంత సమయం ఇవ్వాలి అని సంబంధించిన చట్టంలో కూడా క్లియర్‌గా ఉన్నపటికీ అలాంటివేమి చేయకుండానే ఏకపక్షంగా కొంత వ్యవహారం జరుగుతుంది.

10.50 ఉ. ఆ విషయంలో డిఫెన్స్ వారితో మేము సంప్రదించడం జరిగింది. కాని కాంటోన్మెంట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా దాన్ని మీరు టేకప్ చేయాలని కోరుకుంటున్నాను. ప్యారడైజ్ నుంచి కొంపల్లి వెళ్లే మార్గం, లేదా జూబ్లీ బస్ స్టేషన్ నుంచి షామీర్‌పేట్ వెళ్లే మార్గం గురించి కేంద్ర ప్రభుత్వం తరపున మూడు సార్లు రక్షణ మంత్రి గారు వస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు, నేను వెళ్లి కలిశాము. గౌరవ ముఖ్యమంత్రి గారు పలుమార్లు సంప్రదింపులు జరిపారు. 100 ఎకరాల రక్షణ స్థలానికిగాను 600 ఎకరాల స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. కానీ, వాళ్లు చాలా unreasonbleగా ఆ స్థలంలో ఏదైనా కట్టి ఉంటే, ప్రతి సంవత్సరం రూ.30 కోట్లు ప్రాపర్టీ ట్యాక్స్ ఏదైతే వచ్చేదో, దాన్ని మాకు పెరినియల్‌గా ఇవ్వాలని, వాళ్లు పెట్టిన కండీషన్ వల్ల ఈ రెండు అగిపోయాయి. హెచ్.యం.డి.ఏలో అ రెండు వర్క్స్ టేకప్ చేయడానికి రూ.2500 కోట్లు ప్రొవిజన్ పెట్టుకొని రెడీగా ఉన్నా, కేవలం రక్షణ శాఖ పెడుతున్న ఇబ్బందుల వల్లనే ఇది ఆగిపోయిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సుచిత్ర జంక్షన్ గురించి వారు ఏదైతే మాట్లాడారో, దాన్ని ఆర్ అండ్ బి శాఖ, జి.హెచ్.ఎమ్.సి కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేస్తుంది. తప్పకుండా దాన్ని కూడా పరిశీలిస్తాము. గౌరవ సభ్యులు కె.పి.వివేకానంద్ గారు గ్రామకంఠం భూముల ఎక్స్‌గ్రేషియా గురించి మాట్లాడారు. వాటిలో ఉన్న చట్టాలను అనుకూలంగా చేస్తున్నాము. భవిష్యత్తులో ఏమైనా మార్పులు, చేర్పులు చేయాలంటే అవి మున్సిపల్ ఏరియాగా అవతరించిన తరువాత వాటిని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ, నాణ్యత పాటించండి, నాణ్యత లేకుండా ఎన్ని వర్క్ చేసినా కూడా మంచిది కాదని అన్నారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. అయ్యప్ప సోసైటీ విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తే, వాటిని రెక్టిఫై చేయడం జరిగింది. కానీ, దానితోపాటు కాంట్రాక్టర్‌కి, పి.యం.సికి ఇద్దరికి షోకాజ్ నోటిసులిచ్చి, యాక్షన్ కూడా తీసుకుంటాము. అలాగే, రాబోయే యస్.ఆర్.డి.పి పనుల్లో నాణ్యత పాటించే విషయంలో చర్యలు తీసుకుంటాము. సభ్యులు సభ దృష్టికి ఈ అంశాన్ని తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, రేతిబౌలి, నాలాల్‌నగర్ గురించి అడిగారు. రేతిబౌలి, నాలాల్‌నగర్ కాకుండా ఇంకా చాలా చోట్ల అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌ను ఇవ్వడం జరిగింది. పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. క్యాలెండర్ ఇంత వరకు పబ్లిష్

చేయలేదని కిషన్ రెడ్డి గారన్నారు. అది సత్యదూరం. నేను పత్రికా ముఖంగా ఏ పని ఎప్పుడు పూర్తవుతుంది, ఏ మాసంలో పూర్తవుతుందని క్యాలెండర్‌ను కూడా విడుదల చేసాను. కిషన్ రెడ్డి గారికి మరియు మిగతా హైదరాబాద్ శాసనసభ్యులకు ఆ సమాచారాన్ని మా డిపార్ట్‌మెంట్ ద్వారా అధికారికంగానే అందజేస్తామని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భర్తీ

*ప్రశ్న నెం. 73(3413)

సర్వశ్రీ సోలిపేట రామలింగా రెడ్డి(దుబ్బాక), ఆరూరి రమేష్ (వర్ధన్నపేట), అంజయ్య యెల్గనమోని (షాద్‌నగర్):– గౌరవనీయులైన ఇంధనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) 2014 సంవత్సరంతో పోల్చగా ఇప్పటివరకు రాష్ట్రంలో తీర్చిన విద్యుత్ డిమాండు పరిమాణం ఎంత;

(ఆ) రాష్ట్రంలో ఏమేని విద్యుత్తు కోతలను విధించడమయిందా;

(ఇ) రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్మించిన కొత్త సబ్‌స్టేషన్లు/లైన్ల సంఖ్య ఎంత;

(ఈ) ఆ వివరాలేమిటి?

ఇంధనశాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):– అ) రాష్ట్రగ్రిడ్ 8-3-2018 తేదీనాటికి 10,284 M.W అధిక విద్యుత్తు డిమాండును తీర్చింది. కాగా 2014 సంవత్సరంలో 6-6-2014 తేదీనాటికి తీర్చిన అధిక విద్యుత్తు డిమాండు 5,661 M.W.

ఆ) లేదండీ.

ఇ) రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ క్రింది కొత్త సబ్‌స్టేషన్లు/లైన్లను ఏర్పాటు చేయడమయింది.

సబ్‌స్టేషన్లు	సంఖ్య	లైన్లు	పొడవు
400 కెవి	5	ఇహెచ్‌టి లైన్లు	4, 559 సర్క్యూట్ కెఎం
220 కెవి	23		
132 కెవి	47	పంపిణీ లైన్లు	35, 094 కె ఎం
33/11 కెవి	550		

ఈ) వివరాలను పట్టిక రూపంలో సభాసమక్షంలో ఉంచడమయింది.

శాసన సభ ప్రశ్న నెం. 3413 డి ఖండం ద్వారా పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్మించిన కొత్త సబ్‌స్టేషన్లు/లైన్ల వివరాలు :

సబ్‌స్టేషన్లు :

వోల్టేజీ స్థాయి	2-6-2014 తేది నాటికి	2-6-2014 తేదీ తర్వాత ప్రారంభమైనవి	28-2-2018 తేదీనాటికి మొత్తం
400 కెవి	6	5	11
220 కెవి	51	23	74
132 కెవి	176	47	223
33/11కెవి	2178	550	2728
	2411	625	3036

ఇహెచ్‌టి & పంపిణీ లైన్లు :

వోల్టేజీ స్థాయి	2-6-2014తేదీ నాటికి	2-6-2014 తేదీ తర్వాత ప్రారంభమైనవి	28-2-2018 తేదీనాటికి మొత్తం
లైను పొడవు (సికెఎం)			
400 కెవి	2303	1549	3852
220 కెవి	5559	1406	6965
132 కెవి	9137	1604	10741
మొత్తం లైన్ల పొడవు	16999	4559	21558
పంపిణీ లైన్లు (కెఎం)			
33 కెవి	17748	4447	22195
11 కెవి	12611	24530	150647
ఎల్‌టికెవి	306718	6117	312835
డిస్కంల మొత్తం లైను పొడవు	450583	35094	485677

శ్రీ ఎస్. రావులింగా రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రానికి సంబంధించి అసెంబ్లీ చాలా ముఖ్యమైనది. మన మంత్రిగారి సమాధానంలో ఉన్నప్పటికి కొన్ని విషయాలు నివృత్తి చేసుకోవలసి ఉన్నది. రాష్ట్రంలో కోతలు లేని కరెంటంటే గతంలో గుజరాత్‌లో ఇచ్చినట్టు ఒకటి లేదా రెండు టౌన్లల్లో ఇచ్చి రాష్ట్రమంతా ఇస్తున్నామని చెప్పుతున్నామా? లేదా ప్రతి మారుమూల గ్రామానికి, గుడిసె, గుడిసెకి కూడా కోతలు లేని కరెంటు ఇస్తున్నామా? అదే విధంగా సబ్‌స్టేషన్ వివరాలు ఇచ్చారు. గతంతో పోలిస్తే ఎక్కువ సబ్‌స్టేషన్లలు ఇచ్చారు కానీ, రాష్ట్రఅవసరాల దృష్ట్యా అవి సరిపోతాయా, లేదా ఇంకా పెంచవలసి ఉందా? టెక్నికల్ అంశం కాబట్టి దాన్ని కూడా నివృత్తి చేయాలని కోరుతున్నాను. గతంలో రాత్రి ఒంటి గంటకు కరెంటు ఇచ్చే పరిస్థితి ఉండేది. రాత్రి కరెంటు పెట్టడానికి పోతే నక్సలైట్ అనుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని పోలీసులు కాల్చి చంపిన దుర్మార్గమైన సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకున్నది. వాస్తవంగా ఈ రోజు ఆ పరిస్థితి లేదు. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని గ్రామాలకూ 24 గంటలపాటు కరెంటు ఇవ్వాల్సిన అవసరమున్నది. 24 గంటలపాటు కరెంటు ఇచ్చినా మూడవ లైన్ ప్రాబ్లమ్ వల్ల కొన్ని గ్రామాల్లో 24 గంటలపాటు బల్బులు వెలుగుతున్నాయి. అలాగే లూజ్‌లైన్స్ కూడా కొన్ని చోట్ల ఉన్నాయి. పొలాలకు వెళ్లే వారికి గడ్డి మోపు తీసుకెళ్తుంటే తలకి తగిలి ప్రమాదం జరుగుతున్నది. అలాగే ట్రాక్టర్ కూడా పోలేని పరిస్థితి ఉన్నది. వాటికి పరిష్కారం చెప్పాలి. సమైక్య రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డి గారు తెలంగాణ వస్తే కరెంటే ఉండదని చెప్పడం జరిగింది. ''ముఖ్యమంత్రి గారూ, ఒకవేళ మీరు 24 గంటలపాటు కరెంటు ఇస్తే నేను నా పదవికి రాజీనామా చేసి టి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తగా ప్రచారం చేస్తానని'' మన జానా రెడ్డి గారు సవాలు చేసారు. జానా రెడ్డి గారంతటి సినీయర్ రాజకీయ నాయకుడు సవాలు చేసారు కాబట్టి 24 గంటలపాటు అన్ని గ్రామాలకు కరెంటు ఇస్తున్నామని సభా ముఖంగా ప్రజలకు తెలియజేయవలసి ఉన్నది. గతంతో పోలిస్తే మనం కరెంటు బిల్లులు పెంచామా? ఇప్పుడు పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా? వాస్తవంగా ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి? రైతాంగంలో ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి? ఎస్సీ, ఎస్టీ ఆదివాసులకు కరెంటు బిల్లులు మాఫీ చేసే ఆలోచన ఏమైనా ఉందా? మంత్రిగారు చెప్పాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆరూరి రవేష్:– అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో పూర్తి సమాచారమిచ్చినా, ఒకరెండు విషయాలు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకుపోవాలని అనుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు విద్యుత్ శాఖ మంత్రి గారు పట్టుదలతో అధికారులను సమీకరించుకొని తెలంగాణ రాష్ట్రం విద్యుత్తు కోతలు లేని రాష్ట్రంగా చేశారు. ఈ ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అంధకారంలో ఉంటుందని గతంలో ఉన్న ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ ఈనాడు వ్యవసాయానికి ఉచిత కరెంటు, గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల పాటు కరెంటు అందించిన ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. నా నియోజకవర్గంలో రెండు సమస్యలున్నాయి. ఇప్పటికే గౌరవ మంత్రిగారు అడిగినన్ని సబ్‌స్టేషన్లను ఇవ్వడం జరిగింది. ఇంకా 132/11 k.vలు రెండు కావాలని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఏనుగల్లు గ్రామం కోసం మేము పంపించిన ప్రపోజల్‌ని త్వరగా మంజూరు చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వర్ధన్నపేట నియోజకవర్గంలో వ్యవసాయ బావుల వద్ద లూజ్ కనెక్షన్‌లు ఉన్నవి. వీలైనంత వరకు మిడిల్ పోల్స్ వచ్చినందున, లైన్స్ క్లియర్ అయ్యాయి. ఇంకా అదనంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి లూజ్ పోల్స్, మిడిల్‌పోల్స్ అందించే విధంగా గౌరవ మంత్రిగారు మన అధికారులను ఆదేశించాలని కోరుకుంటూ, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలపాటు కరెంటు ఇవ్వాలని కోరుకుంటున్నాను.

11.00 ఉ. **మిస్టర్ స్పీకర్:–** మంత్రి గారు చెప్పే సమాధానం మీరే చెబుతున్నారు.

శ్రీ ఆరూరి రమేష్:– అధ్యక్షా, మేము మండల సభలు పెట్టుకున్నాము. మండల సభల్లో మమ్మల్ని అడుగుతున్నారు. ఎంఎల్ఏ గారూ, గౌరవ ముఖ్యమంత్రి గారు అన్న మాట ప్రకారం 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారు, చాలా సంతోషం, కాని, బోరు బావులు ఎండిపోతున్నాయని మా దృష్టికి తీసుకొస్తున్నారని తమరి ద్వారా మంత్రి గారికి ఈ విషయాన్ని విన్నవించుకుంటున్నాను.

శ్రీ వై. అంజయ్య:– అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో 33/11 కె.వి సబ్‌స్టేషన్స్ విషయం గురించి చెప్పారు. మా షాద్‌నగర్ ప్రాంతంలో వాటి అవసరం చాలా ఉంది. ఏరియాస్‌ని బట్టి, అవసరాలను బట్టి సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరుతున్నాను. శాంక్షన్ చేసిన సబ్‌స్టేషన్లపని సత్వరమకు నడుస్తోంది. ఆ పని వేగవంతం చెయ్యాలి. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కి సంబంధించి ఏ డిస్ట్రిబ్యూషన్‌కి ఎంత ఖర్చు అవుతుంది? ఏబి స్విచ్చులు ఎందుకు బిగించడం లేదు? ఏబి స్విచ్చులు బిగిస్తే చాలా మంది ప్రాణాలను కాపాడినవారమవుతాము. ఏబి స్విచ్చులు లేనందున చాలా ఇబ్బంది జరుగుతోంది. ఇంట్లో కరెంట్ పోయినప్పుడు, బావుల దగ్గర కరెంట్ పోయినప్పుడు, సబ్‌స్టేషన్ వరకూ వెళ్లాలి కాబట్టి అక్కడికి పోలేక చాలా మంది యువకులు కరెంట్ గురించి, కరెంట్ పోల్స్ ఎక్కి చనిపోతున్నారు. వారికి ఇంతవరకూ ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వలేదు. ఎక్స్‌గ్రేషియాను విడుదల చెయ్యాలని కోరుతున్నాను. ఏబి

స్విచ్చులను తప్పకుండా బిగించాలని కోరుతున్నాను. మా ఏరియాలో మొన్ననే బాగా వర్షం కురిసింది. మాకు 24 గంటల కరెంట్ అవసరం లేదు కాబట్టి సబ్‌స్టేషన్ల కింద ఉన్న రైతులు ఏది కోరుకుంటే అది, ఎట్లా కోరుకుంటే అట్లా చేస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

12.40 మ. **శ్రీ వువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం):-** అధ్యక్షా, ఈ రోజు ప్రవేశపెట్టబడిన డిమాండ్స్‌లో ప్రధానంగా ఇండస్ట్రీస్, కామర్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజికి సంబంధించిన పద్దుకు సంబంధించి కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఎర్పడినప్పుడు పారిశ్రామికంగా చిన్న, మధ్య తరహా మరియు భారీ పరిశ్రమలు అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఐదు సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సమయంలో విపరీతమైన పవర్‌కట్స్ ఎదుర్కొంటు వారానికి రెండు రోజులు పరిశ్రమలు పవర్ హాలిడేస్ ప్రకటించుకొని అత్యధికకేటగిరిలో పవర్ బిల్స్ పే చేసుకుంటూ సాక్షాత్తు నగరం నడిబోడ్డున పారిశ్రామికవేత్తలు పవర్‌కట్స్‌ని తగ్గించాలని చెప్పి ధర్నాలు చేసిన పరిస్థితి నుంచి ఈ రోజు ఎక్కడా కోసం జనరేటర్ సౌండ్స్ లేదా పవర్ కట్‌లు అయినట్లు వినపడని పరిస్థితిలో తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు ముందుకు వెళ్లడానికి మంచి వాతావరణం ఏర్పడింది.

పరిశ్రమలు, వాణిజ్యం రెండు కూడా కులల లాంటి వ్యవహారం. ఎక్కడైతే సుస్థిరమైన ప్రభుత్వం ఉండి దాని ద్వారా విధానాలు, ఆర్థిక విధానాలు పరిపుష్టిగా ఉంటాయో ఆ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పారిశ్రామికవేత్తలు రావడానికిమొగ్గు చూపుతారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న పోరాటంలో, తెలంగాణ రాష్ట్రం వచ్చేటప్పుడు తెలంగాణ వద్దు అనుకున్నవాళ్లు ప్రధానంగా రెండు అంశాలు చెప్పారు. తెలంగాణ ఇస్తే మీకు కరెంటు ఏక్కడ నుంచి వస్తుంది, రెండవది మీ రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోతారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కూడా ఇదే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నం చేస్తే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ గారు పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడానికి ఒక అద్భుతమైన టిఎస్- ఐపాస్ విధానాన్ని తీసుకువచ్చిన సంగతి మనందరికి తెలుసు. ఇదే శాసన సభలో నవంబర్ 24, 2014 నాడు "Telangana State Industrial Project Approval and Self Certification system" ను అమల్లోకి తీసుకువచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల కోసం అప్లై చేసుకునే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సింగిల్ విండో ఏజెంట్ గ్రిల్స్ అనే విధానాన్ని

తీసుకువచ్చినందున పారిశ్రామికవేత్తలందరు, ఒక అనువైన వాతావరణంలోకి, అనువైన రాష్ట్రానికివచ్చినట్లుగా ఫీల్ అవుతున్నారు. ఈ నూతన పారిశ్రామిక పాలసీ విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఆగష్టు 2017 వరకు నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 1,01,722 కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తరలి రావడం జరిగింది. ఈ విధానం ద్వారా దాదాపు 4,118 పరిశ్రమలు అనుమతి పొందాయి. వీటి ద్వారా దాదాపు రెండు లక్షల యాభైవేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. టిఎస్ ఐపాస్ విధానాన్ని అవలంభించడం ద్వారా దాదాపు 150కి పైగా జీ.వో.లు, మెమోలు మరియు సర్కులర్‌లు జారీ చేసి పరిశ్రమలు సజావుగా నడవడానికి, అలాగే రెడ్‌టేపిజం తగ్గించడానికి, లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరణం చేయడానికి కేటీఆర్ గారి ఆధ్వర్యంలో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారు. వారు పారిశ్రామిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంస్కరణలు తీసుకురావడం వల్ల పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల అనుమతులు పొందడంలో, రెన్యూవల్స్ పొందడంలో, పొల్యూషన్ కంట్రోల్ సంబంధించిన విషయాల్లోగాని, ఇతరత్రా విషయాల్లో చాలా సరళమైన విధానాన్ని ప్రవేశపెట్టారు. Telangana State Industrial Project Approval and Self Certification (TS-iPASS) విధానం ద్వారా కొత్త చిన్న రాష్ట్రమైనా కూడా 13,14 వ స్థానంలో నుంచి మనం సాధించిన విజయాల వల్ల కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో 'Ease of doing business' లో మనం దేశంలోనే నెం.1 స్థానాన్ని సాధించాము. ముఖ్యమంత్రిగారు చేప్పే విధంగా తెలంగాణ యొక్క గరిమాను జాతీయ స్థాయిలో చాటుకోవడం జరిగింది.

ఇప్పుడున్న వృద్ధి రేటు జాతీయ వృద్ధి రేటు కన్నా ఎక్కువగా ఉందంటే దానికికారణం, అన్ని రంగాలతో పాటుగా పారిశ్రామిక, వాణిజ్య, ఐటీ రంగంలో సాధించిన ప్రగతి వల్లనే మనం ఈ రోజున జాతీయ సగటు కన్నా వృద్ధి రేటు ఎక్కువగా సాధించాము. పారిశ్రామిక, వాణిజ్య, ఐటీ విధానం ఈ మూడు అత్యుత్తమంగా ఉంటేనే ధనిక రాష్ట్రంగా పేరు పొందుతాము. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనువైన విధానాల వల్ల ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలో, ఐటీ ఇండస్ట్రీలో, ఫార్మా ఇండస్ట్రీలో, పవర్ ఇండస్ట్రీలో, ప్లాస్టిక్ ఇంజనీరింగ్ ఆగ్రో బేసిక్, గ్రానైట్ స్టోన్ క్రషింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, పేపర్ ప్రింటింగ్, టెక్స్‌టైల్, సిమెంట్ మరియు ఏరో స్పేస్ రంగాల్లో మనం అనేకపరిశ్రమలను తెలంగాణ రాష్ట్రంలోకి తెచ్చుకోగలిగాము. మనం ఈ మధ్య కాలంలోనే అమెరికాలో తయారయ్యే అపాచీ హెలికాప్టర్లకి క్యాబిన్‌లు తయారు చేసే బ్రహ్మాండమైన ఇండస్ట్రీని కూడా టాటా కంపెనీ వారి ఆధ్వర్యంలో జిఇ మరియు టాటా వాళ్లు కలిసి తెలంగాణ రాష్ట్రంలో శంకుస్థాపన చేసి, శంకుస్థాపన చేసిన ప్లాంటుని కేవలం 17 నెలల్లో ప్రారంభించుకుని ప్రొడక్షన్ కూడా చేసుకున్నాం. మన రాష్ట్ర ప్రతిష్ట జాతీయంగా, అంతర్జాతీయంగా ఏ మేరకు పెరిగిందనేది ప్రజలందరు గమనిస్తున్నారు. ఒక ప్రక్కన కొత్త, చిన్న రాష్ట్రమైనా కూడా ఎంతో పెద్ద టాస్క్ తీసుకొని 'Global Entrepreneurship Summit' సదస్సును గొప్పగా కండక్ట్ చేసుకున్నాము. సాక్షాత్తు ప్రధానమంత్రి మోది గారు, ట్రంప్ గారి కుమార్తె ఇవాంక ట్రంప్ గారు వచ్చి, మూడు రోజుల పాటు ఈ సదుస్సును నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ గారి మరియు కేటీఆర్ గారి అధ్వర్యంలో నడుస్తున్న ఈ పారిశ్రామికవిధానం అంతర్జాతీయంగా మనకు గొప్ప గుర్తింపు తెచ్చింది. ప్రతి ఒక్క తెలంగాణ వాసి కూడా తప్పకుండా తలెత్తుకునే విధంగా 'జీఇఎస్' సదస్సును మన రాష్ట్రం నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 160 దేశాల నుంచి 1500 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలతోపాటు మూడు వేల మంది డెలిగేట్స్‌లు పాల్గొన్నారు. చాలా చక్కగా అనేక డెలిబరేషన్స్ జరిగినాయి. ఇవాంక ట్రంప్ గారు అమెరికా వెళ్లిన తర్వాత కూడా మన ఆతిథ్యాన్ని, మనం నిర్వహించిన 'జీఇఎస్' సదస్సు తీరును ప్రశంసిస్తూ లేఖ పంపిన విషయం మనందరికి తెలుసు. దీనంతటికి కారణం మనం అనుసరించబోయో లేదా అనుసరిస్తున్న విధానాలు. ఉదాహరణకు చెబుతున్నాను పలు మల్టీ నేషనల్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాయి. దాదాపు అరువందల కోట్ల రూపాయాలు పెట్టుబడితో ఐకియా సంస్థ పర్నిచర్, టెక్స్‌టైల్ రంగానికి సంబంధించిన యూనిట్‌ను ప్రారంభించింది. Coca Cola కంపెనీ 1000కోట్ల రూపాయల పెట్టుబడితో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చింది. చైనాకు చెందిన హాంగ్ కాంగ్ ఎలక్ట్రిక్ కార్పోరేషన్ దాదాపు 1000 మెగావాట్ల విద్యుత్‌ప్లాంట్‌ని పెట్టడానికిముందుకు వచ్చింది. ప్రోక్టర్ అండ్‌గ్యాంబుల్‌కంపెనీ 900 కోట్ల రూపాయలతో, 'Jhonson and Jhonson' కంపెనీ 400 కోట్ల రూపాయలతో పరిశ్రమలు ప్రారంభిస్తున్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో ఇన్సుమన్ కంపెనీ 500 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు పెట్టడానికి ముందుకు వచ్చిందంటే మనం సాధించిన ప్రగతే దీనికి కారణమని తేలియజేస్తున్నాను.

గత ఐదు సంవత్సరాల కాలంలో మనం పెట్టుబడుల ఆకర్షణలో దేశ వ్యాప్త సగటు వృద్ధి రేటు 20.8శాతం వుంటే, తెలంగాణ ఏకంగా 79శాతం వృద్ధి రేటును సాధించింది. కేవలం ఈ మూడు సంవత్సరాల్లోనే దాదాపుగా సాధించిన వృద్ధి రేటు 68.5 శాతం. ఈ రాష్ట్రంలో వచ్చిన మొత్తం పెట్టుబడులు 5.9 లక్షల కోట్లకు పెరిగింది. ఇదంతా ఎవరో చెప్పిన కథకాదు Associated Chambers of Commerce and Industry of India (ASSOCHAM) వారి అధ్యయన నివేదికలోనే మన తెలంగాణ రాష్ట్రం యొక్క విజయగాధని తెలియపరిచారు. ఐటీ శాఖకి 2016-2017లో 254 కోట్ల

రూపాయలు కేటాయిస్తే 2017-2018లో 252 కోట్ల రూపాయలు దాదాపు అంతే కేటాయింపులు ఇప్పుడు కూడా కేటాయించడం జరిగింది. కానీ, ఐటీ రంగంలో మనం సాంధించిన ప్రగతి ఇవాల్టి రోజున దేశం మొత్తం మన వైపు చూసే విధంగా ఉంది. 2014లో 50వేల కోట్ల రూపాయలు వున్న మన ఐటీ ఎగుమతులు ఇవాళ దాదాపు 80వేల కోట్ల రూపాయలకి పెరిగిందంటే తెలంగాణ రాష్ట్రం, ప్రత్యేకించి హైదరాబాద్ మన దేశానికే ఒక సిలికాన్ వ్యాలీగా అవతరించుతున్నదని, మనం అతి త్వరలోనే బెంగళూరుని కూడా అధిగమించి జాతీయ టెక్నాలజీ మరియు ఐటీ రంగానికి హైదరాబాద్ నగరం త్వరలోనే క్యాపిటల్‌గా కేటీఆర్ గారి అధ్వర్యంలో అవుతోందని ఆశిస్తున్నాను.

12.50 మ. ఐ.టిలో కూడా ప్రధానమైన విజయాలను సాధించడానికి కొత్త స్టార్టప్ కంపెనీలను, న్యూ ఎంట్రప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించడం కోసం కే.టీ.ఆర్ గారు టి-హబ్ అనే కార్యక్రమాన్ని తీసుకొని స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం కల్పించిన పరిస్థితిని మనం చూశాం. టి-హబ్-1 విజయాలను దృష్టిలో పెట్టుకొని టి-హబ్-2 కూడా సార్ట్ చేస్తున్నాం. ఈ మధ్యనే ఐ.టి మంత్రి గారు టి-హబ్ విజయాల దృష్ట్యా మనం సాధించిన విజయాలు చెబుతూ ఎన్ని స్టార్టప్ కంపెనీలు, ఆసోసియేట్ స్టార్టప్ కంపెనీలు, లేదా మనం ఎంత మందిని మెంటర్ చేయగలుగుతున్నాం అనే పరిస్థితిని చూస్తే ఐ.టి రంగంలో గోవా, దిల్లీ వంటి రాష్ట్రాలు కూడా హైదరాబాదుకు వచ్చి మనం సాధిస్తున్న ప్రగతిని అధ్యయనం చేసి, ఈ టి-హబ్ విజయాలను, ప్రోత్సహించి వాళ్ల రాష్ట్రాలకు తీసుకువెళ్లడానికి మన వంటి చిన్న రాష్ట్రాన్ని కోరుతున్నారంటే, చిన్న, కొత్త రాష్ట్రం సాధించిన ప్రగతిని మనం తెలుసుకోవచ్చు.

డిజిటల్ తెలంగాణ, జీ-సాట్, ఐ.టి ఇన్‌క్యూబేటర్స్, ఐ.టి పాలసీ, టి.హబ్, టి.బ్రిడ్జ్ ప్రోగ్రామ్స్, లేదా TIER-2 సిటీస్‌లో మనం తీసుకుంటున్న ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో ఐ.టి.హబ్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ''తెలంగాణ ఎకాడామి ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్'' ద్వారా కానీ, ఈ రాష్ట్రంలో కొత్తపారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు, ఐ.టి రంగం రావాలని, మనం చేసిన అనేక కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని యావత్తు యువత కూడా వాళ్ల ఇంజనీరింగ్ కోర్సులు లేదా ఇతర కోర్సులు చదివిన తరువాత, సరైన వాతావరణంలో తర్ఫీదు పొందడానికి ''తెలంగాణ ఎకాడమి ఆఫ్ స్కిల్ ఆండ్ నాలెడ్జ్'' ద్వారా నిరుద్యోగ యువతకు తర్ఫీదు ఇచ్చి మంచి సంస్థల్లో ప్లేస్‌మెంట్స్‌ని ఇచ్చే కార్యక్రమం కూడా మన కేటీఆర్ గారి ఆధ్వర్యంలో జరుగుతోంది. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నప్పుడు, ఈ ప్రగతి కేవలం హైదరాబాదుకి మాత్రమే పరిమితం కాకూడదని TIER-2 సిటీలకి వెళ్లాలనే ఉద్దేశంతో మొట్టమొదటి చర్యగా ఖమ్మంలో ఐ.టి.హబ్ నిర్మాణానికి మంత్రివర్యులు కే.టీ.ఆర్ గారు మేము అడిగిందే తడువుగా నిర్మాణానికి 25,000 స్క్వేర్ ఫీట్ మొదటి దశలో, 25,000 స్క్వేర్‌ఫీట్ రెండవ దశలో దాదాపు 50,000 స్క్వేర్‌ఫీట్ దాదాపు 25 కోట్ల రూపాయలతో ఐ.టి.హబ్ నిర్మాణానికి రెండు దశల్లో మాకు అనుమతినిచ్చారు. నిర్మాణం కూడా జరుగుతోంది. దసరా లోపు మొదటి దశ పనులు పూర్తి చేసి, కొత్తగా ఏర్పాటు చేయబోయే కంపెనీలను ప్రారంభించాలని మేము భావిస్తున్నాము. The pace of today's IT Industries and Commerce remains with our dynamic Minister, KTR garu. కేటీఆర్ గారు ఇచ్చిన సుస్థిరత, దార్శనికతతో ముందుకు పోతున్న ఐ.టి ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ విభాగం రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు పొందాలని కోరుకుంటూ మీ ద్వారా చిన్న సూచనలు.

మేము TIER-2 సిటీల్లో ఐ.టి రంగంలో IT-Hubను ఏర్పాటు చేస్తున్నప్పుడు గవర్నమెంట్ సైడ్ నుంచి టి.సి.ఎస్, విప్రో వంటి పెద్దకంపెనీలకి గవర్నమెంట్ వర్క్స్, ప్రాజెక్టులు ఇస్తున్నాము. వాటిని కొన్ని ఈ TIER-2 సిటీస్‌లో ఏర్పాటు చేసే చిన్న, చిన్న కంపెనీలకు సబ్ వర్క్ుగానీ ఇవ్వగలిగితే, అక్కడ కూడా ఎక్కువ కంపెనీలు రావడానికి అవకాశం ఉంటుందని తెలియజేసుకుంటున్నాను. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఐ.టి రంగంలో గానీ, పారిశ్రామిక రంగంలో గానీ సాధించిన విజయాలకు ముఖ్యమంత్రి గారికి, కేటీఆర్ గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ డి. వినయ భాస్కర్(వరంగల్ వెస్ట్): తెలంగాణ సంస్కృతి, పర్యాటక వారసత్వ సంపద గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మనం ఏ చరిత్ర చూసినా కానీ, ఒక జాతిని పూర్తిగా నాశనం చేయాలంటే జాతి చరిత్రను, సంస్కృతిని నాశనం చేస్తే చాలు. అందులో భాగంగానే మన సమైక్య రాష్ట్రంలో కూడా తెలంగాణలో ఉన్న తెలంగాణ జాతి, సంస్కృతి, శిలా సంపద, శాసనాలు, కట్టడాలు, కట్టుబాట్లు, వారసత్వ సంపద, కవులు, రచనలు, కట్టుబొట్టు, బోనం, బతుకమ్మ వంటి వాటి పైన ఒక కుట్ర పూరితమైన దాడి జరిగింది. ఈ దాడి జరిగిన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమం ఏర్పడింది. ఆనాటి ఉద్యమ నేత, ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో యావత్తు తెలంగాణ ప్రజానీకమంతా కూడా పెద్ద ఎత్తున కులాలకు, మతాలకు, సంఘాలకు అతీతంగా ఒకే మాట పై నిలబడి, మహిళా లోకం కూడా బోనాలతోని, బతుకమ్మలతోని పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆనాటి ఉద్యమ నేత,

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మన గౌరవనీయులు కేసీఆర్ గారు కావడం నిజంగా తెలంగాణ ప్రజల అదృష్టంగా నేను భావిస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రి గారు బతుకమ్మ, బోనాలని రాష్ట్రపండుగలుగా గుర్తించారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణలో తప్ప ఎక్కడా జరుగదు. కేవలం మన రాష్ట్రంలో మన మహిళా లోకం అక్కలు, చెల్లెలు, తల్లులు అందరూ కూడా ప్రకృతిని పూజిస్తూ, ప్రకృతిలో లభిస్తున్న పువ్వులతోని, ఆకులతోని జరుపుకుంటున్న పండుగ బతుకమ్మ. సమైఖ్య రాష్ట్రంలో కునుమరుగవుతున్న సందర్భంలో మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రప్రభుత్వం చొరవతోని ఈ పండుగను దేశ, విదేశాలలో జరుపుకునే విధంగా, ఎల్.బి స్టేడియంలో ప్రభుత్వపరంగా వేలాది మంది మహిళలతో రికార్డ్ సృష్టించిన ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బోనాల పండుగను మనమంతా ఘనంగా నిర్వహించుకోవాలని రాష్ట్రపండగల్లో చేర్చిన ఘనత మన రాష్ట్రముఖ్యమంత్రి గారికే దక్కింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆది మానవుల కాలం నుండి నిజాం కాలం వరకు ఎన్నో చారిత్రక ఆనవాళ్లను గుళ్లను, గడీల వివరాలను సేకరించి తెలంగాణ పూర్వ చరిత్రను పునఃనిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. ఈ క్రమంలో నా నియోజకవర్గంలో ఉన్న అగిలేగుట్ట పైన చరిత్ర కారులు చెప్పిన విధంగా 2000 సంవత్సరాల క్రితం జైనులు సంచరించినట్లు శాసనాలు ఉన్నాయి. అంత గొప్ప చరిత్ర ఉన్నటువంటి దాన్ని సమైఖ్యరాష్ట్రంలో కునుమరుగు చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జైన మతానికి సంబంధించిన శాసనాలను పునరుద్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి ముప్పై లక్షల రూపాయలు కేటాయించింది. ఉమ్మడి రాష్ట్రంలో వారసత్వ కట్టడాలు 138 ఉంటే తెలంగాణకు చెందినవి కేవలం 7 ఉండడం చాలా బాధకరం. అవి కూడా హైదరాబాదుకు పరిమితమై చార్మినార్, సాలర్‌జంగ్ మ్యూజియంలను చూపిస్తున్నాము. కానీ, మన తెలంగాణ రాష్ట్రంలో అనేక చారిత్రాత్మక కట్టడాలు, గుళ్లు, గోపురాలు ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మన మనుగడకు ఆధారంగా ఉన్న కట్టడాలను కాపాడుకోవడం, పరిరక్షించుకోవడం మన బాధ్యత అని భావించి మన గౌరవ ముఖ్యమంత్రి గారు విశేషమైన కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు వారసత్వ కట్టడాలు హైదరాబాదుకు పరిమితమైన సందర్భంలో అనేక ప్రాంతాల్లో ఉన్న కట్టడాలను రాష్ట్ర ఆర్కియాలజీ శాఖ వారు పరిశోధించి గుర్తించడం జరిగింది. అందులో ఉదాహరణకు అగిలేగుట్ట, వరంగల్ నగరంలో ఖిలా వరంగల్ పక్కన ఉన్న కాకతీయుల నాటి మెట్లబావి.

1.00 ము. సుమారు 900 ఏళ్ల చరిత్ర దీనికి ఉంది. సమైఖ్య రాష్ట్రంలో అది పూడుకుపోయింది. చరిత్రకారుడైన అరవింద్ అనే విద్యార్థి, రాష్ట్ర ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ సహకారంతో, దానిని గుర్తించి, పరిరక్షించాడు. ఈరోజు అది పిక్నిక్ స్పాట్ అయ్యింది. వందలాది మంది విద్యార్థులు సందర్శిస్తున్నారు. రాణి రుద్రమ్మ దేవి శిలా శాసనాలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి. ఈ విధంగా మన చరిత్రను కాపాడుతూ దానిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యతను గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించి నిధులు కేటాయించారు. మన వారసత్వాన్ని, కట్టడాలను, ఆలయాలను కాపాడాలని, వీటిని ప్రపంచం గుర్తించే విధంగా పరిరక్షించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ హెరిటేజ్ బిల్లును 2015 నుండి అమలుచేస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈ బిల్లును తీసుకొచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒకప్పుడు మనకు చారిత్రాత్మక ప్రదేశాలలో తవ్వకాలు, ఆధారాల సేకరణ వంటివి జరపాలంటే కేంద్రం చుట్టూ తిరగవలసి వచ్చేది. హెరిటేజ్ బిల్ ద్వారా కేవలం కేంద్రం నుండి అనుమతి లభిస్తే చాలు బడ్జెట్ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. 2015లో ఈ బిల్లును రూపొందించడం జరిగింది. మొన్న బడ్జెట్‌లో దీనికికొన్ని నిధులు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ బిల్లు ద్వారా బాహ్య ప్రపంచానికి తెలియని అనేకకొత్త చారిత్రాత్మక ప్రాంతాలు వెలుగులోకి వచ్చాయి. వాటిలో కరీంనగర్ జలపాతం సమీపంలోని గుహలో ఉన్న చిత్రలేఖనాలు, మహబూబ్‌నగర్ జిల్లాలో గుహలో ఉన్న చిత్రాలు, దొంగల గుట్ట మధ్యలో కొత్త రాతి గుహలో ఉన్న వస్తువులు, నల్గొండ జిల్లాలోని ఆదిమానవులు నిషించినట్లు చిత్రలేఖనాలు, భూపాల్‌పల్లి జిల్లాలో 1400 సంవత్సరాల క్రితం నాటి దేవుని గుట్టను కనుగొనడం జరిగింది. తాడ్వాయి సమీపంలో ఆదిమానవులకు సంబంధించిన సమాధులను గుర్తించడం జరిగింది. జనగాం జిల్లాలో బుద్ధ స్థూపం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. తెలంగాణ వచ్చిన తరువాత వీటిని బాహ్య ప్రపంచం గుర్తించడం జరిగింది. ఇవే కాక అనేక ప్రాచీన వస్తువులు బయట పడ్డాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు పురాతన చరిత్రపరిరక్షణపై దృఢసంకల్పంతో ఉన్నట్లు మనకు అర్థం అవుతుంది. అందుకే ఇటువంటి కట్టడాలను పరిరక్షించాలని వారు, మెట్రో రైలు మార్గం మ్యాప్‌ను మార్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. మోజంజాహి మార్కెట్, గన్‌పార్క్, సిటీకాలేజ్, సాలార్‌జంగ్ మ్యూజియం, అసెంబ్లీతోపాటు, సుల్తాన్‌బజార్ మార్కెట్‌ను పరిరక్షించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మెట్రో రైల్ మార్గాన్ని మార్చారు. ఈ తీరుగా అనేక కట్టడాలను పరిక్షిస్తూ ప్రపంచ దృష్టికి తీసుకొచ్చే విధంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది.

కల్చర్ విషయానికొస్తే, అరవై సంవత్సరాల సమైఖ్య పాలనలో తెలంగాణ భాష, కవిత్వం, సాహిత్యం, కవులు, కళాకారులకు

సంబంధించి నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన విషయం మనకు తెలుసు. తెలంగాణ ఉద్యమం అప్పుడు, కవులు, కళాకారులు, సాహిత్యవేత్తలందరూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే మన బతుకులు బాగుంటాయి, మనకు ఆదరణ ఉంటుందని అనుకొని ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కవులను, కళాకారులను, భాషను రక్షించుకోడానికి మన ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ చూపి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా వృద్ధ కళాకారులకు ఒకొక్కరికినెలకు రూ.1500/- చొప్పున2400 మందికి పెన్షన్ ఇస్తున్నారు. ఇదే కాకుండా, కొంతమందికి ప్రత్యేకపరిస్థితులలో పది వేల రూపాయల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతోంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రింద తెలంగాణ సరస్వతి పరిషత్‌కి సంవత్సరానికి పది లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. పోతన విజ్ఞాన పీఠానికి అయిదు లక్షలు రూపాయలు, తెలంగాణ సాహిత్య అకాడమికీ అయిదు కోట్ల రూపాయలు వెచ్చించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. తెలంగాణ సంస్కృతి సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో 550 మంది కళాకారులకు నెలకు రు.24,500/- చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఇందులో అన్ని వర్గాల వారూ ఉన్నారు. ఓసి, బీసి, ఎస్సీ, ఎస్టీ ఈ విధంగా అన్ని వర్గాల వారిని కలుపుకొని, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన వారందరికీ గౌరవప్రదమైన వేతనం ఇచ్చి వారిని గౌరవించడం జరిగింది. పూర్వపు తెలంగాణలో పటం కథలని 15 రకాలగా ఉండేవి. వీటి ద్వారా ఆ కుల చరిత్రను చెప్పేవారు. అవన్నీ కుమురుగపుతున్న సందర్భంలో తెలంగాణ భాషా, సాంస్కృతికశాఖ వారు పటం కథలను ప్రచురించడం జరిగింది. వీటిలో అనేక కులాలకున్నటువంటి చరిత్రను చెప్పడం జరిగింది. అడ్డపటం కథ అని, నాయిబ్రాహ్మణుల కథ, ఏసూటి పటం కథ అని గొడ పురాణం, డక్కలి పటం కథ అని, జాంబవ పురాణం అదే విధంగా గొడజుటిల పటం కథ, గుర్రపు పటం కథ అని మాల చెన్నయ పురాణం అని ఈ తీరుగా అన్ని కులాలపైన కథలు రూపొందించి, తెలంగాణ సాంస్కృతికభాషా శాఖ వారు పటం కథలను పుస్తకాలుగా ప్రచురించారు. అనేక సబ్బండ వర్గాల గురించి తెలియజేసే కథలున్నాయి. వీటిలో చెంచు యక్షగానం, కళా తెలంగాణ అని చెప్పి, సబ్బండవర్గాల వారి గురించి చెప్పడం జరిగింది. వీటిలో సుమారు 27 కథలున్నాయి. అందులో బైండ్ల కథ, భిక్షుకకుంట్ల కథ, చెక్కబొమ్మలాట, చిందు యక్షగానం, డప్పు, గుసాడి, కడ్డితాంత్రిక కథ, కోలాటం, ఒగ్గుకథ అని ఈ తీరుగా 27 కథల గురించి కళాతెలంగాణ పుస్తకం ప్రచురించడం జరిగింది. ఈ తీరుగా మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను, కళ్లకు కట్టినట్లుగా చూపడం జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా వారికి నిధులు కేటాయించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. 130 మంది తెలంగాణ వైతాళికుల చరిత్రను కూడా తెలంగాణ తేజోమూర్తుల పేరుతో ప్రచురించడం జరిగింది. స్వాతంత్ర్య సమరంలో మనకు స్ఫూర్తినిచ్చిన జైహింద్ అనే నినాదం ఉంది. ఈ నినాదాన్ని సుభాష్‌చంద్రబోస్ గారికి అందించిన మహనీయులు మన తెలంగాణ బిడ్డ, అధ్యక్షా. వారి పేరు ఆబిద్ హసన్ సాఫ్రాని. ఇంత గొప్ప త్యాగమూర్తులు తెలంగాణ ప్రాంతంలో ఉన్నారు. సమైక్య రాష్ట్రంలో వారిని విస్మరించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వీళ్లను గౌరవిస్తూ, వీళ్లను గుర్తిస్తూ, అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "హరితహారం" కార్యక్రమంపై ఆకుపచ్చ, పొద్దుపొడుపు అని మన కవులు ఒక సంపుటిని రాయడం జరిగింది. ఈ తీరుగా, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు సాధించిన తెలంగాణకు సంబంధించి, బంగారు తెలంగాణ నిర్మాణంలో క్రియాశీలక పాత్రను పోషించడం జరుగుతోంది. ఇవే కాకుండా, భక్తరామదాసు జయంతి వేడుకలను, నేలకొండ పల్లి గ్రామంలో నాలుగు రోజుల పాటు అంటే జనవరి 31 నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. అన్నమయ్య జయంతిని జరుపుకోవడం గతంలో చూసాము. భక్తరాందాసు గురించి సమైక్య రాష్ట్రంలో ఎన్నడూ ప్రస్తావించలేదు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో జరుపుకోవడం నిజంగా సంతోషం. తెలంగాణ నేల ఎన్నెన్నో కళలకి కాణాచి, కళారూపాలకి పుట్టినిల్లు. అనాది కాలం నుండీ భౌగోళిక పరంగా, సాంస్కృతిక పరంగా తెలంగాణాకు అద్భుతమైన చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అనేక వేదికల ద్వారా వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి మన వారిని గౌరవిస్తూ అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం జరిగింది.

1.10 మ. సమైక్య రాష్ట్రంలో సినీ రంగానికి గుర్తింపు ఏర్పడకపోవడం వల్ల అనేకమంది చాలా సందర్భాల్లో మనస్తాపానికి గురైన విషయాన్ని ఈ నందర్భంగా తెలియజేస్తున్నాను. మనకు సినీ రంగంలో ఎటువంటి అవకాశం రాకపోవడం వల్ల తెలంగాణ యాసను, భాషను, జీవన విధానాన్ని కించపరిచిన విధానాన్ని చూసి మనం బాధపడడం జరిగింది. కానీ మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పైడి జయరాజు అనే గొప్ప కూకారుడు మన భారతదేశంలో దాదాసాహెబ్ ఫాల్కె అవార్డును అందుకున్న గొప్ప వ్యక్తి. అటువంటి వ్యక్తిని ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు గుర్తించలేదు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, గత 25 సంవత్సరాల నుండి తెరవనటువంటి రవీంద్ర భారతి ప్రక్కన ఉన్న మినీ థియేటర్‌ను వారి పేరిట ప్రారంభించడం

చాలా సంతోషదాయకమైన విషయమని తెలియజేస్తున్నాను. మినీ (పివి) థియేటర్ ద్వారా తెలంగాణ సంస్కృత భాషా శాఖ సారథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించి ఎంతోమంది యువ దర్శకులకు, యువకులకు ఎన్నో సినిమాల ద్వారా స్థానం లభించేట్లు చేసినందుకు తెలంగాణ యువ కళాకారులందరూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

అదే విధంగా, టూరిజం విషయానికోస్తే, టూరిజంపైన అనేక దేశాలు ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు టూరిజంపై ప్రత్యేక శ్రద్ధపెట్టి, సుమారు రూ.100 కోట్లు నిధులు కేటాయించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించుకుంటుంటే దేశ, విదేశాల నుండి కైట్ ప్లేయర్స్ పాల్గొనడం జరిగింది. ఈ ఫెస్టివల్ కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితం కాకుండా, వివిధ జిల్లాల్లో ప్రదర్శించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి, ఐటి శాఖామంత్రి కేటీఆర్ గారి దృష్టికి తీసుకెళ్లగా, వారు గత సంవత్సరం వరంగల్ జిల్లాలో ప్రదర్శించినప్పుడు సుమారు 20 విదేశాల నుంచి కైట్ ప్లేయర్స్ రావడం వల్ల అక్కడ కూడా టూరిజం బాగా అభివృద్ధి చెందింది. ఒక్క టూరిస్టు వెనక ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ దాదాపు 10,15 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. కాబట్టి తెలంగాణ రాష్ట్రం టూరిజాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉన్నది. కాబట్టి ఈ సంవత్సరం కైట్ ఫెస్టివల్‌తోబాటుగా, స్వీట్ ఫెస్టివల్ పెట్టడం వల్ల దేశ, విదేశాల నుంచి చాలా మంది పాల్గొనడం చాలా సంతోషం కల్గింది.

ఇవేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ ఆధ్వర్యంలో గొలుసుకట్టు చెరువులన్నీ ధ్వంసమయితే వాటన్నింటిని తిరిగి పునరుద్ధరించడం జరిగింది. కాబట్టి తమరి ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే లేక్ టూరిజం అని పెట్టినట్లైతే టూరిస్ట్‌లు ఎక్కవ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి లేక్ టూరిజంపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే, తెలంగాణ ప్రాంతంలో అనేక గుహలు, గుట్టలు ఉన్నాయి. వీటిపై అడ్వెంచర్ స్పోర్ట్స్ పెట్టినట్లైతే దేశ, విదేశాల నుండి పర్యాటకులు వచ్చే ఆస్కారం ఉన్నది. మా నియోజకవర్గంలో బ్రహ్మాండమైన ఐదు గుట్టలున్నాయి. గుట్టల్లో రాక్‌క్లైంబింగ్‌గా ఉన్న గుట్టలలో రోప్‌వే పెట్టాలని తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధంగా టూరిజానికి తెలంగాణ రాష్ట్రంలో మంచి స్కోప్ ఉన్నందున దానిపై దృష్టి పెట్టి ప్రత్యేక కార్యక్రమాలతో టూరిస్ట్‌లను దేశ, విదేశాల నుండి వచ్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రైగ్యులరైజ్ చేయడమే కాకుండా, కొంతమందికి వేతనాలు కూడా పెంచడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తూ, టూరిజం శాఖలో గత 20,30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులను టర్మినెట్ చేశారనే విషయం మా దృష్టికి వచ్చింది. వారు గత 20,30 సంవత్సరాల నుంచి టూరిస్ట్ డిపార్ట్‌మెంట్‌ను నమ్ముకొని పనిచేస్తున్నందున అలాంటి వారిని తిరిగి విధుల్లో చేర్చుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే, రాచకొండ గుట్టలు ఉన్నాయి. ఇక్కడకూడా టూరిజం అభివృద్ధి చెందే విధంగా, రాక్ క్లైంబింగ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తమరి ద్వారా గౌరవమంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తూ, టూరిజం డిపార్ట్‌మెంట్‌లో టర్మినేట్ చేసిన 30,40 ఉద్యోగులను తిరిగి విధుల్లో చేర్చుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు)ః– అధ్యక్షా, ఈనాడు పద్దుల విషయంలో హోంశాఖ మరియు లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన విషయాల గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ రాష్ట్రాన్ని "బంగారు తెలంగాణ"గా మార్చే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాము. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్ష మనలో ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారి సంకల్పం ప్రకారం ఈ రెండు లక్ష్యాల సాధనకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి, శాంతి భద్రతలకు విడదీయలేని సంబంధం ఉంటుంది. శాంతిభద్రత బాగా ఉంటేనే, అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయం అందరికీ తెలుసు. అదే విధంగా, ప్రతి శాఖ పనితీరు ఆశించిన స్థాయికంటే సాంకేతికంగా చక్కగా ఉండాలి. ప్రభుత్వ సేవలు ప్రజలకు అత్యంత అందుబాటులో ఉండాలి. ఇవి సాధ్యపడాలంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే ఈ దిశగా ఆలోచించారు. కాబట్టే మన ప్రభుత్వం హోంశాఖ పరిధిలో ఉన్న అనేక శాఖల పటిష్టత, ముఖ్యంగా పోలీస్ శాఖ పటిష్టతకు, ఆధునీకరణకు అనేక చర్యలు మొదలు పెట్టినందుకు చాలా సంతోషంగా ఉన్నది.

అలాగే, మన గౌరవ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా పోలీస్ వ్యవస్థను ఆధునీకరించడానికి కొన్ని వందల,వేల కోట్ల రూపాయలను మంజూరు చేశారు. అదే విధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే పోలీస్ శాఖ మొబిలిటీ కొరకు మూడు వందల కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించి ఆధునిక ఉపకరణాలతో కూడిన వాహనాలు, బ్లూకోల్ట్ మోటారు సైకిళ్లను సమకూర్చడం జరిగింది.

అదే విధంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను ఏర్పాటుచేసి వారికి కావల్సిన వాహనాలను ఇచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏమిటని కొందరు ఇప్పటికి కూడా టీజ్ చేస్తుంటారు. గతంలో ఏ కార్యాలయానికి వెళ్లినా, రెవెన్యూ ఆఫీస్, పంచాయతీరాజ్ ఆఫీస్, కలెక్టరెట్ ఆఫీస్ అని చెప్పుకునేవాళ్లము. ఈనాడు పోలీస్ స్టేషన్ అనే పదం పోయింది. పోలీస్ కార్యాలయం అనే దిశగా వ్యవస్థ నడుస్తోంది. పోలీస్ కార్యాలయానికి వచ్చిన వారికి కౌన్సిలింగ్, రిసీవింగ్, తద్వారా నేరాలను తగ్గించే ప్రయత్నం పోలీస్ శాఖ చాలా ముమ్మరంగా నిర్వహిస్తోంది. దీనికికావాల్సిన ట్రైనింగ్‌ను కూడా పోలీస్ శాఖ అధికారులకు అందిచడం జరుగుతోంది. అదే విధంగా మౌలికసదుపాయాలను కల్పిస్తున్నారు. రిసెప్షన్ కౌంటర్, వెయిటింగ్ హాల్స్, ముఖ్యంగా మహిళలకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారి సమస్యలు చెప్పుకోవాలన్నా, కంప్లైంట్ ఇవ్వాలన్నా వారికి రెస్ట్ రూంలను ఏర్పాటు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నది. ఈ సందర్భంగా మంత్రిగారిని నేను ఒక మాట అడగదలచుకున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 125 మండలాలు ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి ఈ మండలాలకు పోలీస్ హౌజ్‌కు కావల్సిన మౌలికసదుపాయాలను కల్పిస్తున్నారా లేదా? అలాగే, వాటికి కావల్సిన అన్ని రకాల నిధులు, బ్యారెక్ నిర్మాణాలకు కావల్సిన ప్లాన్ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరుగుతుందా అని గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

అదే విధంగా మహిళా భద్రతా విషయానికి సంబంధించి ఒక మహిళగా నేను చాలా సంతోషపడుతున్నాను. మహిళలకు భద్రతా అనేది చాలా అత్యంత ఆవశ్యకమైన అంశం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఉన్నత స్థాయి కమిటిని వేయడం జరిగింది. ఆ కమిటీ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తోన్న విధానాలను స్టడీ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కమిటీకి తెలియజేశారు. ఆ నివేదిక ఆధారంగా హైదరాబాద్, సైబరాబాద్ ప్రాంతాల్లో "షీ టీమ్స్‌ను" ఏర్పాటు చేసుకునే విధంగా తద్వారా వారు బాలికల నుండి మొదలుకుని మహిళల వరకు భరోసా కల్పించడాని షీ టీమ్స్ తీసుకురావడం జరిగింది. ఈ మధ్యనే రాచకొండ కమీషనరేట్‌కు కూడా "షీ టీమ్స్‌ని" విస్తరించడం జరిగింది.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

1.20 ము. ఇతర పట్టణాలకు కూడా "షీ" టీములను విస్తరిస్తున్నారా అనే విషయాలని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. "షీ" టీముల ద్వారా మహిళలకు మంచి భరోసా ఇచ్చినందున ఇతర నగరాలకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి పోలీసు స్టేషన్‌లో కూడా మహిళల కోసం మౌలికసదుపాయాలు కల్పిస్తున్నారు. సివిల్ పోలీసు రిక్రూట్‌మెంట్‌లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కలిపిస్తున్నందుకు మహిళగా, శాసనసభ్యురాలిగా ముఖ్యమంత్రి గారికి, హోం శాఖామాత్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డిః– అధ్యక్షా, మంత్రి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ ఇస్తే బాగుండేది.

శ్రీమతి జి.సునీతాః– కిషన్ అన్న గారూ, ఆ రిజర్వేషన్ కూడా వస్తుంది. నేను విప్‌గా, పద్మక్క గారు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నాము. అన్ని దేశాల కన్నా హైదరాబాదు నగరాన్ని గొప్పగా తీర్చిదిద్దాలనే ప్రయత్నం జరుగుతోంది. కమాండ్ కంట్రోల్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పోలీసు బిల్డింగ్స్ ఏర్పాటు చేసే గొప్ప నిర్ణయాన్ని హోంశాఖ తీసుకోవడం జరిగింది. నగరంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని పోలీసు స్టేషన్లకి అనుసంధానిస్తూ ఎప్పటికప్పుడు పోలీసులకి సమాచారాన్ని చేరవేస్తున్నారు. ఈ సి.సి. కెమెరాలను కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌కి అనుసంధానం చేస్తున్నారా, లేదా అనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. సి.సి.కెమెరాల కొనుగోలుకు అధిక నిధులు అందించి ప్రతి జంక్షన్‌లో మరియు సున్నితమైన, అతి సున్నితమైన ప్రాంతాల్లో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేస్తున్నందున నేరాలు తగ్గుతాయని భావిస్తున్నాను. నేరాలు చేసిన వారిని పట్టుకుని పనిష్ చేస్తున్నారనే కాకుండా, పోలీసు శాఖ నేరాలను తగ్గించే ప్రయత్నం చేయడం కూడా సంతోషకరం. ప్రతి జోనల్ డి.జి.పి. ఆఫీసు పరిధిలోని అన్ని మండల్లాల్లో, గ్రామాల్లో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.

నా ఆలేరు నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాల్లోనూ సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకున్నాము. ఆలేరు మండలంలోని మొత్తం 20 గ్రామాలకు సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకున్నాము. ఈ మంచి నిర్ణయం వల్ల నేరాలు తగ్గే అవకాశం ఉందని మేము భావిస్తున్న విధంగానే తప్పకుండా నేరాలు తగ్గుతాయి. సి.సి.కెమెరాల ఏర్పాటు వల్ల నేరస్థులని కూడా ఈజీగా కనుక్కునే అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ వ్యవస్థకు, ఇతర ఎమర్జెన్సీ సర్వీసులకు సి.సి కెమెరాలను అనుసంధానం చేయడం వల్ల అనేక ఉపయోగాలు ఉంటాయని భావిస్తున్నాను. సి.సి.టి.విలను పోలీసు స్టేషన్లకే కాకుండా జోనల్ డి.జి.పి ఆఫీసులకి కూడా అనుసంధానం చేసినట్లైతే నేరాలను అరికట్టే అవకాశం ఉంటుంది.

గతంలో ఎవరైన కంప్లైంటు చేయడానికి పోలీస్టు స్టేషన్లకు వెళ్లినట్లైతే, కంప్లైంట్ నమోదు చేసుకునేందుకు కావాల్సిన స్టేషనరి ఫండ్ కూడా పోలీసు స్టేషన్స్‌కి ఉండకపోయేది. తప్పనిపరిస్థితిలో పోలీసు అధికారులు కంప్లైంట్ చేసేందుకు వెళ్లిన వారినే పేపర్లను

కొనుక్కుని రావాలని, జిరాక్స్‌లు తీసుకుని రావాలని చెప్పే పరిస్థితి ఉండేది. కానీ, ముఖ్యమంత్రి గారు ఈరోజు అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రెండ్లీ పోలీసు అని చెబుతూ, సిటి పోలీసు స్టేషన్స్‌కి ఖర్చుల కోసం నెలకు రూ.75 వేలు, అర్బన్ పోలీసు స్టేషన్స్‌కి రూ.50వేలు, రూరల్‌పోలీసు స్టేషన్లకి 25వేల రూపాయలు మంజూరు ఇస్తూ పోలీసు స్టేషన్స్‌కి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచి వసతులు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ రోజు పోలీసు స్టేషన్స్‌ని పోలీసు స్టేషన్స్ అనకుండా పోలీసు కార్యాలయాలు అని చెప్పాలి. కంప్లైంట్ చేసేందుకు ఈరోజు ఏ పోలీసు కార్యాలయానికి వెళ్లినా పోలీసులు సత్వరమే స్పందించడంతోబాటు వచ్చే వారికి ఉపశమనం కలిగించే విధంగా మంచి చర్యలు తీసుకుంటున్నారు. సంఘ విద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవడం, నేర నిరోధానికి చర్యలు తీసుకోవడం, శాంతి భద్రతలకై ప్రత్యేక చర్యలు తీసుకోవడమనేది హర్షించదగినది.

పంజాగుట్ట సిటీ పోలీసు స్టేషన్‌కి దేశంలోనే రెండవ బెస్ట్ పోలీసు స్టేషనుగా కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడమనేది మనందరికి గర్వ కారణము. మన రాష్ట్రంలో పోలీసు శాఖ చేపట్టే సంస్కరణలు, ఆధునికీకరణలు ఎంత బాగా ఉన్నాయనే దానికి ఈ అవార్డు ఒక గొప్ప ఉదాహరణ అని అందరికి తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10,500 మంది కానిస్టేబుల్స్‌ని, 539 ఎస్సై పోస్టులని భర్తీ చేసుకున్నాము. కొత్తపోలీసు స్టేషన్లు వచ్చినందున వాటికికూడా త్వరలోనే పోలీసులని నియామకం చేస్తారని ఆశిస్తున్నాను. గతంలో హోమ్‌గార్డు రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు రిజర్వేషన్స్ ఇచ్చిన విధంగానే భవిష్యత్తులో చేపట్టే పోలీసు కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు రిజర్వేషన్స్ కలిపించే ఆలోచన ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉగ్రవాద, తీవ్రవాద చర్యలు, అసాంఘిక శక్తుల చర్యలు ఎక్కడ కూడా జరగలేదు. కానీ, ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఉన్నట్లైతే గాయపడిన పోలీసులకు, నష్టపోయిన సాధారణ పౌరుల కుటుంబాల పౌరులకు ఏమైనా ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామా? ఉగ్రవాద, తీవ్రవాద చర్యల్లో నష్టపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ప్రకటించనట్లు గతంలో వినడం జరిగింది. కావున హోమ్‌గార్డులకి, ఇతరులకు ఏవిధంగా ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నామనే పూర్తి వివరాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

హోమ్‌గార్డులకి ఇస్తున్న భత్యాన్ని ప్రభుత్వం గణనీయంగా పెంచడం సంతోకరం. ఏ పని లేని వారు బడి పంతులుగా పని చేసే వారని గతంలో అనే వారు కానీ ఈరోజు ఏ పని లేని వారు హోమ్‌గార్డు ఉద్యోగానికి వస్తున్నారని అనే మాటలని వింటున్నాము. హోమ్ గార్డులకి గతంలో తొమ్మిది వేల రూపాయల గౌరవవేతనం మాత్రమే ఇచ్చేవారు. ఈ తొమ్మిది వేల రూపాయలు వారికి ఏమాత్రం సరిపోయేవి కావు. కానీ, మన ప్రభుత్వం వచ్చిన తరువాత హోమ్‌గార్డులకి 12వేల రూపాయలు చెల్లించడంతోబాటు కలిపిస్తున్న ఇతర సదుపాయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ విభాగంలో పని చేసే పోలీసులకు దుమ్ము, దూళి సోకివారికి ఆరోగ్యం దెబ్బతినడం, లంగ్స్ ఇన్‌ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉన్నందున వారికి ఎలాంటి రిలీఫ్ ఇస్తున్నారనే విషయాలని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ప్రమాదవశాత్తు మరణించే హోమ్‌గార్డులకి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా అందించడం మంచి కార్యక్రమం. హోమ్ గార్డులకి, ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్న పోలీసులకి అందించే అలవెన్సుల గురించి స్పష్టంగా తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. పోలీసులకి అనేకసంక్షేమ వథకాలని అందిస్తు, పోలీసు శాఖను ఆధునికీకరణ చేస్తున్నందున పోలీసులు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్నారు. మన రాష్ట్రంలోని పోలీసు స్టేషన్ల పని తీరుని ఇతర రాష్ట్రాల వారు గమనించి, వారి రాష్ట్రాల్లో కూడా మన సిస్టమ్‌ని అడాప్ట్ చేసుకునే విధంగా పోలీసు శాఖ ముందుకు వెళ్లడం చాలా హర్షణీయము.

వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, సిద్ధిపేట, రామగుండంలో కొత్త పోలీసు కమిషనరేట్‌లను ఏర్పాటు చేసుకున్నాము. అవసరాల దృష్ట్యా సైబరాబాద్ కమిషనరేట్‌ని సైబరాబాద్, రాచకొండ అనే రెండు కమిషనరేట్స్‌గా విభజించుకుని కావాల్సిన అన్ని మౌలికసదుపాయాలను, ఐ.టి. టెక్నాలజీని ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. పోలీసు శాఖలో రిక్రూట్ అవుతున్న ఉన్న ప్రతి ఒక్కరికి ట్రైనింగ్ ఇప్పించడమే కాకుండా, ఆధునిక టెక్నాలజీ పట్ల ఎప్పటికప్పుడూ హోం శాఖ శిక్షణ అందించడం హర్షణీయము.

1.30 మ. అదే విధంగా ఫైర్ స్టేషన్ల విషయానికి వస్తే, ఇంకా కొన్ని కొత్త ఫైర్ స్టేషన్లు అవసరమున్నాయి. ప్రస్తుతం ఉన్న ఫైర్ స్టేషన్లను కూడా అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరముందని భావిస్తున్నాను. జనాభా పెరుగుతున్నప్పుడు, జనాభా పెరుగుదలకు తగ్గట్టుగా అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉంటుంది. అదేవిధంగా ఆధునికీకరణ పద్ధతులు కూడా అవలంబించాల్సిన అవసరం ఉంది. కొన్ని చోట్ల ఆధునిక పద్ధతుల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంకా కొన్ని చోట్ల సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కొన్ని ఫైర్ స్టేషన్లు మంజూరైనా గాని, వాటిని గ్రౌండ్ చేయడంలో జాప్యం జరుగుతోంది. మంజూరైన వాటిని త్వరిత గతిన ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. జాతీయ రహదారి 163 ని ఆనుకుని నా నియోజక వర్గం ఉంటుంది. నా నియోజక వర్గంలో ఒక ఫైర్ స్టేషన్ కావాలని

కోరాం. గౌరవ మంత్రి గారు మంజూరు చేశారు. కానీ, ఇప్పటి వరకు గ్రౌండ్‌కాలేదు. దీనికికావాల్సినస్థలాన్ని కూడా కేటాయించడం జరిగింది. కాబట్టి, వెంటనే గ్రౌండ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంటు శాఖ విషయానికి వస్తే, చాలా గొప్పగా అనిపిస్తుంది. గతంలో భవన నిర్మాణ కార్మికుడు కేవలం రూ.50 డిపాజిట్ మొత్తం, రూ.60 ఇన్సూరెన్సు ప్రీమియం కట్టి ఒక్కసారి రిజిస్ట్రేషన్ చేసుకుని ఉంటే, ఐదు సంవత్సరాల వరకు ఈ బీమా పథకం వర్తిస్తుంది. కానీ, ఇప్పుడు మేము గొప్పగా చెప్పుకోవాల్సింది ఏమంటే, గతంలో భవన నిర్మాణ కార్మికుడు యాక్సిడెంటల్‌గా చనిపోతే సంబంధీకులకు రూ.2 లక్షలు ఇచ్చేవారు. ఈరోజు గౌరవ మంత్రిగారు ముఖ్యమంత్రి గారితో చర్చించి, ఆ భవన నిర్మాణ కార్మికుడు చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలనే ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవన నిర్మాణ కార్మికులంటే కేవలం తాపీ మేస్త్రీలు, ఇటుకలు అందించేవారు, సిమెంటు కలిపేవారనే ఒకఆలోచన ఉంటుంది. కానీ, టైల్స్ వేసేవారు, ఫ్లోరింగ్ పని చేసేవారు, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఈ విధంగా ఒక భవనాన్ని నిర్మించడానికి కావాల్సిన ప్రతి కార్మికుడ్ని ఆదుకునే విధంగా ఈ బీమా పథకాన్ని తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా కార్మికుని లేక కార్మికుడి ఇద్దరి బిడ్డల పెళ్లి ఖర్చులకు 30 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం చాలా హర్షించదగ్గ విషయం. కళ్యాణ లక్ష్మి పథకం తీసుకొచ్చినా, అదనంగా భవన నిర్మాణ కార్మికుని ఇద్దరు ఆడపిల్లలకు రూ.30 వేలు అందించడానికి అవకాశం ఉంది. అదే విధంగా ఆ ఆడపిల్లలు కాన్పుకికూడా రూ.30 వేలు అందిస్తున్నారు. ఇది చాలా గొప్ప నిర్ణయం. గతంలో భవన నిర్మాణ కార్మికుని సహజ మరణానికి రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకునేవారు. ఆ మొత్తాన్ని పెంచే అవకాశం ఏమైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. యాక్సిడెంటల్ డెత్ అయిన వారికి రూ.2లక్షల నుండి రూ.6లక్షలకు పెంచారు. ఒకవేళ అంగవైకల్యం ఏర్పడి కార్మికుడు పని చేయలేని పరిస్థితిలో ఉంటే రూ.5లక్షల రూపాయలు ఇస్తామనే మంచి నిర్ణయాన్ని ప్రకటించి అమలు చేస్తున్నారు. సహజ మరణం చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా రూ.50వేలు ఉన్నందున వారి విషయంలో ఏమైనా వెసులుబాటు కల్పించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

బాల కార్మికులను రక్షించుకోవడం కోసం, వారికి పునర్నివాసం ఏర్పాటు చేసేందుకు చాలా చర్యలు తీసుకుంటున్నారు. వాటిని ఇంకా విస్తరించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఎక్కడెక్కడైతే ఐ.టి.ఐ. కాలేజీలు ఉన్నాయో వాటిని బలోపేతం చేయడం కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యంగా ఈరోజుల్లో పిల్లలు ఐ.టి.ఐ. చేసి, పై చదువులు చదవలేక ఇంట్లో ఉండిపోవడం చూస్తున్నాము. కాబట్టి, మన ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న పిల్లలకు క్యాంపస్ సెలక్షన్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎంప్లాయ్‌మెంటు శాఖ కూడా మీ వద్దే ఉంది కాబట్టి, తమరి ద్వారా ఐ.టి.ఐ. కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా చేస్తూ, అప్రెంటిస్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆ పిల్లలకు తమరి ద్వారా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను.

ట్రాన్స్‌పోర్ట్ అండ్ నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లకు, వర్కింగ్ జనరస్ బీమా పథకాలను తీసుకొచ్చారు. ఆటో డ్రైవర్ కావచ్చు, లారీ డ్రైవర్ కావచ్చు, ఒక డ్రైవింగ్ లైసెన్సు ఉంటే చాలు, యాక్సిడెంటల్ డెత్ అయిన కుటుంబాలకు రూ.5లక్షల బీమా పథకం ఇవ్వడమనేది, మామూలు విషయం కాదు. ఒక్కరూపాయి కూడా బీమా రుసుము కట్టకుండానే, కేవలం డ్రైవింగ్ లైసెన్సు ద్వారా వాళ్లకు రూ. 5లక్షల బీమా పథకం ద్వారా డబ్బు అందించడం చాలా గొప్ప విషయం. అటు హోంగార్డులకు కావచ్చు, ఇటు వర్కింగ్ జర్నలిస్టులకు కావచ్చు, ఇంత మంచి పథకాలు తీసుకొచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలను మీ శాఖ ద్వారా ఇంకా వేరెవరికైనా ఇంటర్‌డ్యూస్ చేస్తున్నారా అని అడుగుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు 9 పద్దుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎక్కడైతే మహిళలు పూజించబడతారో, అక్కడి ప్రాంతాలు సకల సంపదలతో వర్ధిల్లుతాయని, శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కానీ, ఈనాడు మహిళలపై దాడులు ఏరకంగా జరుగుతున్నాయనేది చూసినట్లైతే, ఎన్.సి.ఆర్.బి. రిపోర్టు ప్రకారం ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటే, హైదరాబాదు రెండవ స్థానంలో ఉంది. ఈ సంవత్సరం మహిళల సంబందించి 2,419 కేసులు బుక్ అయితే, అందులో మహిళలను అతి క్రూరంగా హింసించిన కేసులు 1,311 బుక్కయ్యాయని ఎన్.సి.ఆర్.బి. రిపోర్టు ద్వారా మనకు తెలుస్తుంది. ఇన్ని రకాల షి-టీములను ఏర్పాటు చేసి, పోలీసు వ్యవస్థను పటిష్ట పరచడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలతోపాటు, పోలీసు స్టేషన్లకు కావాల్సిన అన్ని వసతులు కల్పించిన తరువాత కూడా మహిళలపై ఇన్ని రకాల క్రూర హింసలు జరుగుతున్నప్పుడు ఎందుకు అరికట్టలేకపోతున్నామనే విషయాన్ని ఈ ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి.

అత్యాచారాలు, లైంగిక వేదింపులు, గృహ హింస దాడులు ఏవీ తగ్గడంలేదు. ఇటువంటి కేసుల్లో దేశం మొత్తంలో మనం నాలుగో

స్థానంలో ఉన్నాము. ఇది నేను చెప్తున్నది కాదు. ఎన్.సి.ఆర్.బి. రిపోర్టు చెప్తున్నది. పటిష్టమైన పోలీసు వ్యవస్థ, అనుభవం ఉన్నటువంటి అధికారులు ఉండి, ప్రభుత్వం కావాల్సిన ఫెసిలిటీలు ఇచ్చినా కూడా ఇన్ని సంఘటనలు జరుగుతున్నాయంటే, ఈ విషయమై తగు జాగ్రతలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను. ఎన్.సి.ఆర్.బి. రిపోర్టు ప్రకారం 2,312 కిడ్నాప్ కేసులు జరిగాయి. ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే మనమేమో శాంతి భద్రతలు బాగున్నాయని మనం గొప్పలు చెప్పుకుంటున్నాము, జబ్బలు చరుచుకుంటున్నాము. కానీ, చూస్తుంటే కేసులు పెరిగిపోతున్నాయి. వీటిని ఏ రకంగా అరికట్టగలమో మంత్రి గారు దయచేసి చెప్పాలి.

అదేవిధంగా, సెక్స్ రాకెట్ మీద కఠినాతి, కఠినమైన చర్యలు తీసుకోవాలి. హైదరాబాదు నగరంలో సెక్స్ రాకెట్ విపరీతంగా పెరిగిపోతూ, అమ్మాయిల మీద హత్యాచారాలు చేయించడానికి పని చేస్తున్న, ఏజెంట్ల మీద పి.డి. యాక్టు పెట్టాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. నేను డిమాండ్ కూడా చేస్తున్నాను. ఎక్కడా లేనన్ని మత్తు మందులు హైదరాబాదులో దొరుకుతున్నాయని రోజు పేపర్లో చూస్తున్నాము. గత సంవత్సరం చివరి మాసాల్లో ముద్దాయిల విషయంలో మొత్తం టీవీలన్నీ, లైవ్ టెలికాస్ట్ ఇచ్చారు. వాళ్లు ఏమి బ్రేక్‌ఫాస్ట్ చేశారో కూడా టీవీల్లో చెప్పారు. వాళ్లను ఇంట్రాగేషన్ చేసిన తర్వాత, మళ్లీ ఇంటికి పోయే వరకు వది రోజులు రాత్రింబవళ్లు లైవ్‌లో చూపించారు. ఆనాడు ఉపరాష్ట్రపతిని కూడా తీసుకెళ్లి ఈ మత్తు మందులను నిషేధించాలి, నిరోధించాలి, దీని నుండి యువకులందరు బయట పడాలని కె.బి.ఆర్. పార్కు వద్ద అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించడం కూడా మరువ కూడదు.

1.40 మ. ఆ విషయంలో ఇప్పటివరకు ఏమి చేశారు? ఎన్ని కేసులు బుక్ చేసి, ఎంత మందిని అరెస్ట్ చేసి జైలులో పెట్టారో తెలియాలి. ఈనాడు కళాశాల, స్కూల్ విద్యార్థులు కూడా మత్తు మందుకు అలవాటయ్యారనే విషయాన్ని మనం పత్రికల్లో చూశాము. దీన్ని అరికట్టాలి. మనం అన్ని విధాలుగా ప్రచారం చేసినా కూడా, ఇలాంటివి జరుగుతున్నాయి. మత్తుమందులో ఇన్వాల్వ్ అయిన వాళ్లమీద ఎన్ని కేసులు పెట్టారు, ఏమి చేశారనే విషయాన్ని ప్రభుత్వం చెప్పాలి. దీనిపైన స్పష్టమైన సమాధానం మంత్రిగారు మనముందు ఉంచాలని మీ ద్వారా కోరుతున్నాను.

నయీం ఏ రకంగా ఎన్‌కౌంటర్ చేయబడ్డాడో మనమందరం పేపర్లో చూశాము. అతనితో కుమ్మక్కు అయిన అధికారులను సస్పెండ్ చేశారు. ప్రముఖ రాజకీయ నాయకులతో కూడా అతనికి సంబంధం ఉందని పేపర్లలో వచ్చింది. అతనిపైన సుమారు 500 కంప్లైంట్స్ ఉన్నాయని చెప్పారు. సుమారు 249 ఛార్జ్‌షీట్‌లు ఫైల్ అయ్యాయి. ఇంకా 150 పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తున్నది. ఎంత మంది రాజకీయ నాయకులను పట్టుకున్నారు? ఎంత మంది పెద్దవాళ్లు ఇందులో దొరికారు? యాదగిరి గుట్టలో ఉన్న లక్ష్మీనారాయణ హౌసింగ్ సొసైటీలో ఆనాడు ప్లాట్లు అమ్మినటువంటి బాల్‌రెడ్డి అనే వ్యక్తిపై ఎన్ని కేసులు పెట్టారు? నయీం చరిత్ర పది, పన్నెండు రోజులు పేపర్లలో, ఎలక్ట్రానిక్ మీడియాలో విపరీతంగా వచ్చింది. కానీ ఈనాడు ఆ విషయం నీరు కారిపోయింది. ఈ విషయంలో ఏమి జరిగింది, ఏమి జరుగుతున్నదనే విషయాన్ని ప్రభుత్వం తెలియజేయాలి.

నక్సలైట్స్‌ల ఉనికి మళ్లీ పెరిగినట్లు కనిపిస్తున్నది. కొంత మంది పోలీసులు నక్సలైట్ల దాడుల్లో అమరులయ్యారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌లను పెంచి, అమరులైన పోలీసు వారి కుటుంబాలకు అధికంగా ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కిషన్ రెడ్డిగారు హోంగార్డుల వెల్ఫేర్ కమిటీకి అధ్యక్షులుగా ఉండి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుంచి కూడా వాళ్ల జీతభత్యాలు పెంచాలని, వారికి ఉద్యోగభద్రత కల్పించాలని వాళ్లందరిని పర్మినెంట్ చేయాలని ఆనాటి నుంచి పోరాటం చేస్తూ వస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు దయతో హోంగార్డులకు రూ.20 వేలకు పెంచారు. చాలా సంతోషం. కానీ వారికి ఉద్యోగభద్రత లేదు. సుమారు 15, 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న హోంగార్డులకు, పోలీసు వారికి పెరిగిన జీతభత్యాలకు సమానంగా జీతాలు పెరగకుండా రూ.20వేలతో వాళ్లు ఏ రకంగా జీవనం గడుపుతారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి. పోలీసు రెక్రూట్‌మెంట్‌లో ఏజ్ ఏలిజబులిటీ ఉన్న వాళ్లకు రిలాక్సేషన్ చేసి వాళ్లను పర్మినెంట్ చేయడానకి కోర్టులు అడ్డం వస్తున్నాయని ముఖ్యమంత్రిగారు, హోం మినిష్టర్ గారు సభలో చెప్పడం జరిగింది. దానికి అతీతంగా వీళ్లను ఏ రకంగా పర్మినెంట్ చేయాలని అధికారులు కానీ, ముఖ్యంగా డి.జి.పిగారు మంచి మనస్సున్నటువంటి వ్యక్తి కాబట్టి, వీళ్లను ఏ రకంగా పర్మినేంట్ చేయాలన్నది అన్ని కోణాల నుంచి ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నది. గ్రేటర్ హైదరాబాద్‌లో కోటి వరకు జనాభా పెరిగింది. హైదరాబాద్‌లో సిగ్నల్ సెంటర్లను పెంచారు కానీ, రోడ్లు వెడల్పు చేయడం లేదు. ట్రాఫిక్ సెన్స్‌ను పబ్లిక్‌లో తీసుకొని రావడానికి ప్రభుత్వం ప్రచార సాధనాల ద్వారా ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా? లా అండ్ ఆర్డర్‌కు డి.ఐ.జి స్థాయిలో ఉన్న కమిషనర్‌గారు ఏరకంగా ఉన్నారో ఈ ట్రాఫిక్‌కు కూడా అదే రకంగా ఒక కమీషనరేట్‌ను ఏర్పాటు చేసి లా అండ్

ఆర్డర్‌తో సరిసమానంగా ఉన్న వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడే హైదరాబాద్ ట్రాఫిక్‌ను కంట్రోల్‌లోకి తీసుకొని రావడానికి అవకాశం ఉంటుంది. 15సంవత్సరాలు అయినా మెట్రోరైలు పూర్తి స్థాయిలో కంప్లీట్ కాలేదు. భవిష్యత్‌లో మెట్రోరైలు వచ్చినా మళ్లీ అప్పటికి పాపులేషన్ పెరిగిపోతుంది. వాహనాలు కూడా పెరుగుతాయి. ఈ ట్రాఫిక్ మీద ప్రత్యేమైన శ్రద్ధ ప్రభుత్వం వహించాలని, దీనికి కమీషనరేట్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుకున్న వారితో చలాన్లను కట్టిస్తూ, వారిని కౌన్సిలింగ్ చేస్తున్నారు. చాలా సంతోషం, కానీ పత్రికల ద్వారా ఎలక్ట్రానిక్‌మీడియా ద్వారా ఇంకా ఎక్కువ ప్రచారం చేయాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా యువతీ, యువకులు ఎక్కువగా మద్యానికి బానిసలౌతున్నారు. ఇటీవల జూబ్లిహిల్స్‌లో ఒక అమ్మాయి ఏ రకంగా కానిస్టేబుల్ మీద అఘాయిత్యం చేసిందో మనం టీవీలల్లో కూడా చూశాము. ఇలాంటి వాటిని దయచేసి వెంటనే చాలా సీరియస్‌గా తీసుకోవాలి. దీన్ని మోటివేట్ చేయాలి. పబ్లిక్‌లో చైతన్యం తీసుకొని రావాలి. చలాన్లతో రాత్రిపూట పట్టుకున్నంత మాత్రాన నియంత్రణ జరగదు. వాళ్లు తాగి నడపకూడదని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని కోరుతున్నాను.

జైళ్లలో ఉన్న ఖైదీలకు నాణ్యమైన ఆహారం, నాణ్యమైన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తూ అక్కడ జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి. ముఖ్యంగా సెల్‌ఫోన్ గురించి అవుట్‌సైడ్ ఉన్న కమ్యూనికేషన్ సిస్టమ్, ములాఖాత్‌ల పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

ఒక్కొక్క అసెంబ్లీ సెగ్‌మెంట్‌కు ఒక్కొక్క ఫైర్ సర్వీసు స్టేషన్ ఉండేలాగా చూడాలి. నా నియోజకవర్గంలో జూబ్లిహిల్స్‌లో ఉన్న ఫైర్ స్టేషన్, ఎక్కడ ఏ చిన్న ఇనిసిడెంట్ జరిగినా, చెట్టు కూలిపోయినా వాళ్లు వెంటనే వచ్చి దాన్ని తొలగించడం లాంటివి చేస్తున్నారు. ప్రతినియోజవర్గంలో ఒక్కొక్కఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

బంగారు తెలంగాణ వచ్చి మూడు, నాలుగు సంవత్సరాలు అవుతున్నది. కానీ, కార్మికుల కనీసవేతనాలు పెంచే జి.ఓ. తీసుకొని రాలేదు. కార్మికశాఖ మంత్రివర్యులు గత 45సంవత్సరాల కాలంలో కార్మికశాఖలో, ట్రేడ్ యూనియన్‌లో ఇంకా చాలా చోట్ల నాతో కలసి పని చేశారు. వారు ప్రస్తుతం కార్మికశాఖమంత్రి అయినా కూడా కార్మికులకు మేలు జరగకుండా ఉందంటే, కనీస వేతనాలు అమలు జరగడం లేదంటే, ఇది ఎంత బాధాకరమో ఒకసారి ఆలోచించాలి. మూడు రోజల క్రింద కార్మిక కోర్టులో ఉన్న జడ్జిగారే అవినీతికి పాల్పడ్డారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన కోర్టు యొక్క జడ్జిగారే అవినీతికి పాల్పడి జైలులో ఉన్నాడంటే, కార్మికులకు ఏ రకంగా న్యాయం జరుగుతుందో ఆలోచించాలి. కార్మిక చట్టాలను పటిష్టంగా తీసుకొని రావాలి. కేంద్ర ప్రభుత్వం ఈనాడు ఏరకంగా బోనస్ పెంచిందో మనకు తెలుసు. అదే విధంగా మినిమమ్ వేజెస్ కోసం కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్ పాస్ చేసిందనే విషయాన్ని కూడా మనం గమనించాలి. ఆనాటికేంద్రకార్మికశాఖామాత్యులు బండారు దత్తాత్రేయగారు హైదరాబాద్‌లో ఉన్న ఇ.ఎస్.ఐ ఆసుపత్రిలో ఒక మెడికల్ కాలేజీని తీసుకొని వచ్చి, ఆ మెడికల్ కాలేజీలో ఉన్న 100మెడికల్ సీట్లలో, 50శాతం కార్మికుల పిల్లలకు సీట్లు అందుబాటులో ఉండే ఒక ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఆ విషయాన్ని ఈనాడు పరిగణనలోకి తీసుకోవాలి. మా కిషన్‌రెడ్డిగారి నియోజకవర్గంలో ఒక ఇంట్లో పని చేసే మహిళ కూతురికి మెడికల్ కాలేజీలో సీటు వచ్చిందంటే, వారు పెట్టిన కాలేజీ ఏ రకంగా ఉన్నదో ఒకసారి ఆలోచన చేయాలి. కార్మికులకు కావాల్సిన ఫెసిలిటీలు, క్యాంటీన్, జీతభత్యాలు, పి.ఎఫ్, గ్రాట్యూటీ, ఉద్యోగభద్రత విషయం గురించి ఆలోచన చేయాలి. బొల్లారం ఇండస్ట్రీయల్ ఏరియాలో సుమారు 300 ఫ్యాక్టరీలు ఉన్నాయి. అక్కడ కూడా కనీస వేతనాలు చెల్లించడం లేదు. అక్కడ 33శాతం మహిళలు పని చేస్తున్నారు. సుమారు మూడు నాలుగువేల మంది మహిళలు అక్కడ చాలా తక్కువ జీతాలకు బీహార్, యూ.పి., ఒరిస్సా వంటి రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్నారు. అలాంటి ప్రాంతాల్లో కూడా మినిమమ్ వేజెస్ వచ్చేటట్లు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

1.50 మ. అధ్యక్షా, మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు దేవాదాయ, ధర్మాదాయశాఖకు సంబంధించి దేశంలో ఉన్న దేవాలయాల యొక్కపూర్వ వైభవాన్ని తీసుకొచ్చి టూరిజాన్ని అభివృద్ధి పరచినందున విదేశీ మారకద్రవ్యం ఎక్కువగా రావడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు యాదాద్రి, భద్రాది, ధర్మపురి, వేములవాడ వంటి దేవాలయాలకు నిధులు మంజూరు చేసినందుకు చాలా సంతోషంతో స్వాగతిస్తున్నాము. కానీ, పాత పది జిల్లాల్లో దాదాపుగా 77,322.34 గుంటల ఎకరాల దేవాలయాల భూములు అన్యాక్రాంతమై ఉన్న లిస్టును తమరి ద్వారా మంత్రిగారికి పంపమని కోరుతున్నాను.

మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, పెద్దమందడి, గట్టుఖానాపూర్, ఆలంపూర్, రంగాపూరం, పెంట్లపల్లి, దౌదూర్‌పల్లి, పగిడిపల్లిలో 24 వేల 130 ఎకరాల 22 గుంటలు, రంగారెడ్డి జిల్లాలో 7 వేల 8 వందల 63 ఎకరాలు, హైదరాబాద్ నగరంలో మూడు వేల ఎకరాలు, మెదక్ జిల్లాలో 3 వేల 791 ఎకరాలు, నిజామాబాద్ జిల్లాలో 2 వేల 138 ఎకరాలు, వరంగల్‌లో జిల్లాలో 4 వేల 2 వందల 91 ఎకరాలు, కరీంనగర్ జిల్లాలో 2 వేల 264, ఎకరాల దేవాదాయ

భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఇందులో ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయం యొక్క రెండెకరాల స్థలంలో టూరిజం డిపార్ట్‌మెంట్‌వారు గెస్ట్‌హౌస్‌పై కట్టి అక్కడున్న ఈఓ గారికి నెలకు ఇరవై రోజులో, పదిరోజులో ఇవ్వడానికి ఒక ఒప్పందం చేసుకున్నారు. దేవునికి దాతలిచ్చిన మాన్యాలను ఈ విధంగా వాడుకోవడంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలి. అన్యాక్రాంతమైన భూముల్లో ఎస్సీ, ఎస్టీలు, బీసీల భూములు కూడా ఉన్నాయి. వారికి వ్యవసాయ ఆధారితమైన నాణ్యమైన మూడెకరాల భూమిస్తామని చెప్పడం జరిగింది. వారున్నచోట ఇలాంటి భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి దేవాదాయ, ధర్మాదాయ శాఖకు డబ్బులు కట్టడానికి అవకాశం ఉంటుందా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. 77 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయ్యిందంటే సామాన్యమైన విషయం కాదని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే, పరిశ్రమలు, వ్యాపారాల విషయానికొస్తే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడకముందు ఎన్నికల మేనిఫెస్టోలో టీఆర్ఎస్ పార్టీలోని చాలామంది నాయకులు మూతపడిన 6,500 చిన్న పరిశ్రమల కోసం ఆరువందల కోట్ల రూపాయలను కేటాయించి తిరిగి ఈ పరిశ్రమలను తెరిపిస్తామని చెప్పడం జరిగింది. మనకు కొత్త పరిశ్రమలు వస్తున్నాయి కానీ, మూతపడిన 6,500 పాత పరిశ్రమల్లో ఏమైనా తెరిపించామా? ఎన్నికల మేనిఫేస్టోలో చెప్పిన విధంగా రూ.600 కోట్ల నిధులను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేటాయించి పరిశ్రమలను తెరిపించారా అనే విషయాన్ని గౌరవ మంత్రిగారు సభకు తెలియపరచాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్‌ఇన్ ఇండియా వంటి వాటికి కేంద్రం నుండి రాష్ట్రప్రభుత్వం అనుకూలంగా నిధులను రాబట్టి వీటికి పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదా? గత సమావేశంలో ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి ఇప్పుడు నడపడానికి ఏ మాత్రం వయబులిటీ లేనందున ఆ ఫ్యాక్టరీని తెరిపించడం వీలు కాదని సభకు ఖరాఖండిగా తెలియపరచడం జరిగింది. శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తరువాత వరంగల్ జిల్లాలోని ర్యాన్ ఫ్యాక్టరీలోని ప్రజలు పాలాభిషేకం చేశారు. ఆ ఫ్యాక్టరీ కుర్వియల్ ట్యాక్స్ కూడా కట్టలేని స్థితిలో ఉన్నందున కావాల్సిన నిధులిచ్చి ఆదుకోవడానికి ఏమైన ప్రయత్నం చేస్తున్నామా? వర్కర్లు రూ.5,000 అడ్వాన్స్ అడిగితే ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న యాజమాన్యానికి రాష్ట్రప్రభుత్వంలో ఉన్న అధికారులు ట్యాక్స్ కట్టాలని నోటిసులిచ్చి అక్కడున్న సీటీఓ గారిని ఎన్నో రకాల ఇబ్బందులు పెడుతున్నారు. దయచేసి గౌరవ మంత్రిగారు దీనిపై స్పందించి వారికి ఎగ్జంప్షనిచ్చి ఆదుకోవాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మూడు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలను శాంక్షన్ చేయడం జరిగింది. ఒక్కొక్కటి రూ.110 కోట్లు అయితే రూ.55 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు ఇవ్వడం జరిగింది. నిజామాబాద్, మహబూబ్‌నగర్ రెండు జిల్లాల్లో కూడా ప్రైవేట్ కంపెనీలు రాగా, ఖమ్మం జిల్లాలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ద్వారా ఫ్యాక్టరీ నడపడానికి భూమి పూజ చేయాలి. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీలకు నిధులు మంజూరు చేసి మొదలుపెట్టడం జరిగిందా? కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.55 కోట్లను సద్వినియోగం చేసుకుని ఖమ్మం జిల్లాలో ఉన్న తెలంగాణ ప్రజలకు ఉద్యోగాలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నామా? మూడు ఫ్యాక్టరీలకు కలిపి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.165 కోట్లు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా, ముచర్ల గ్రామంలో 19 వేల ఎకరాలలో ఫార్మాసిటీ పెట్టాలని అనుకుంటున్నందుకు చాలా సంతోషం. ఈ పొల్యూషన్ కారణంగా ఫార్మాసిటీని పెట్టడానికి భారతీయ జనతా పార్టీ అపోజ్ చేస్తున్నది. ప్రపంచం మొత్తంలో సముద్రాల ప్రక్కన పెట్టాల్సిన బల్క్‌డ్రగ్ కెమికల్ ఫ్యాక్టరీలను ముచర్ల గ్రామంలో పెడతామని అంటున్నారు. ఇదివరకే పరవాడ, వైజాగ్‌లో పెట్టినటువంటి దానిని ఆనాడు అక్కడి ప్రజలందరూ వ్యతిరేకించారు. అయినా, ప్రభుత్వాలు మొండిగా పెడితే సముద్రం నుండి ముప్పై కిలో మీటర్ల దూరంలో ఉండే పొల్యూషన్‌ను పైప్‌లైన్ ద్వారా తీసుకెళ్లాల్సిన అవసరమున్నా, ఆ ప్రయత్నం చేయకుండా ఈనాటి వరకు అక్కడి ప్రజలు పొల్యూషన్‌తోనే ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర మంత్రి గారిని తీసుకొచ్చి మొదలు పెట్టాలని అనుకుంటున్నారు కానీ, మేము బల్క్ కెమికల్ ఇండస్ట్రీలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాము. మేము కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మీద కూడా బల్క్ కెమికల్ ఇండస్ట్రీలను మొదలు పెట్టకుండా ఒత్తిడి తీసుకొస్తాము. అలాగే స్థానికులందరూ కూడా దానిని అపోజ్ చేస్తున్నారు. ఏ విధంగా పటాన్‌చెరువు, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియాలు పొల్యూషన్‌తో నిండిపోయి ఉన్నాయో, జవహర్‌నగర్‌లో గార్బేజ్‌ను తీసుకెళ్లి భూమిలో కలిపితే అక్కడ బోర్ వేస్తే కలుషితమైన నీళ్లు వచ్చి స్థానిక ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు. పరిశ్రమలు రావాలి. కానీ ప్రపంచమంతా కూడా పొల్యూషన్ వచ్చే పరిశ్రమలను వ్యతిరేకిస్తున్నాయి. ఈ విషయాన్ని మళ్లి పునరాలోచించాలి. ఫార్మాసిటీ కంపెనీలు పెట్టడం వల్ల స్థానికంగా ఉండే ప్రజలకు, వారు

పండించే పంట పొలాలకు ఇబ్బందులు ఏర్పడతాయి. కాబట్టి ఫార్మాసిటీ కంపెనీలను పెట్టకూడదని భాజాపా డిమాండ్ చేస్తుంది.

2.00 మ. బల్క్ డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం మరొక్కసారి పునరాలోచిస్తే బాగుంటుంది. అక్కడ పండించే పంట పొలాలకు, ప్రజలకు ఏ విధంగా ఇబ్బందులు వస్తాయో, అలోచన చేయాలని కోరుతున్నాను. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ మొదలైన వాటిని పెట్టినట్లయితే, మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఫార్మా కంపెనీలను స్థాపించవద్దనేది భారతీయ జనతా పార్టీ యొక్క డిమాండ్.

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. పారిశ్రామిక వేత్తలకు ఫ్యాక్టరీలు పెట్టుకోవడానికి ఇవ్వాల్సిన సబ్సిడిని, టిఎస్-ఐపాస్ ద్వారా ఎంత మందికి ప్రొవిజన్స్, లైసెన్స్ కల్పించాము? వారికి కావల్సిన సబ్సిడి విషయంలో మనం అలోచించి ఇంత వరకు 40శాతం ఎస్సీలకు, 20 శాతం బి.సిలకు ఇచ్చి చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం మన పాలసీలో ఉన్నది. అందులో ముఖ్యంగా రిలీజ్ ఆఫ్ ఇండస్ట్రీయల్ ఇన్సెంటివ్స్ ఎమైనా ఇచ్చామా? దాదాపు 1,500 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నదనే విషయం మాకు తెలిసినది. కాబట్టి, ఎంత పెండింగ్‌లో ఉన్నదో మంత్రిగారు సభకు తెలియజేయాలని కోరుతున్నాను.

ఇండస్ట్రీయల్ గ్రోత్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగా తగ్గిందనేది ఈనాడు మనకు తెలుస్తుంది. ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడి, పవర్ సబ్సిడి, పావలా వడ్డీ, వ్యాట్ రియింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఎంత ఉన్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఎక్స్‌పాన్షన్ చేసిన ఐ.టీ కంపెనీలు కాకుండా, కొత్త ఐ.టీ కంపెనీలు హైదరాబాద్‌కు ఎన్ని వచ్చాయి, వాటిలో ఎన్ని ఉద్యోగాలు కల్పించగలిగాము, ఎంత మంది మన తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయో గౌరవ మంత్రిగారు సభకు తెలియజేయాలని కోరుతున్నాను. చిన్న పరిశ్రమలలో తయారయ్యి, రాష్ట్రప్రభుత్వ అవసరాలకు వాడుకునే వస్తువులకు ఇచ్చిన జి.వో 51ను తుంగలో తొక్కి ప్రైవేట్ టెండర్స్ ద్వారా బయటి వారికి ఇస్తున్నారు. వాస్తవంగా తెలంగాణ వారు పది శాతం టెండర్ ఎక్కువ వేసినా గానీ, బయటి వారు టెండర్స్ వేస్తే వారికే ఇస్తునట్లు మాకు తెల్సింది. ఒక వేళ ఇస్తున్నట్లైతే మంత్రిగారు తెలియజేయాలని అలాగే జి.వో నెం. 51ను అమలు పరచాలని తమరి ద్వారా కోరుతున్నాను.

గత సంవత్సరంలో జరిపిన హరితాహారాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, ప్రభుత్వేతర సంస్థలు స్వాగతించిచారు. రూ.1,116 కోట్లు గత సారి బడ్జెట్‌లో హరితహారానికి కేటాయించామని ఈ సారి బడ్జెట్‌లో మన అర్థిక శాఖ మాత్యులు తెలిపారు. రాబోవు సంవత్సరానికి హరితహారానికి బడ్జెట్ ఏమైన కేటాయించారా? కేటాయించలేదనేది ఇందులో స్పష్టంగా కనబడుతున్నది. కాబట్టి ఏ విధంగా హరితహారాన్ని ముందుకు తీసుకువెళ్లి అటవీ సంపదను పెంచే అవకాశమున్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఈనాడు అటవీ సంపద ఇరవై నాలుగు శాతం ఉందని చెబుతున్నారు. స్వయాన గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో పది శాతం కూడా మించలేదని చెప్పారు. అటవీ సంపదను 33 శాతానికి పెంచాలి. అడవులను అన్యాక్రాంతం చేసుకొని పంటలు పండించుకొని గిరిజనులు, గోండులు, కోయలు, చెంచులు అటవి సంపద మీద జీవనాన్ని కొనసాగిస్తున్నారు. చింత చెట్టు, మామిడి చెట్టు, సీతాఫలం చెట్టు, అల్ల నేరెడు చెట్టు, జీనా, మేడి మొదలైన పండ్ల చెట్లను మనం పెంచినట్లైతే వారు అడవులను ఎందుకు నరుకుతారు? గిరిజనులు అడవుల్లో ఉన్న చెట్ల సంపద పైననే అధారపడి బ్రతుకుతున్నారు. కోతులు కూడా హైదరాబాద్ వస్తున్నాయిని స్వయానా గౌరవ ముఖ్యమంత్రి, సభ్యులు బాలకిషన్ గారు చెప్పారు, కారణం కోతులకు కావాల్సిన పండ్లు అడువులలో లేవు. నా నియోజకవర్గంలో కూడా కిటికిల్లోనుంచి ఫ్రిజ్‌లో ఉన్న పండ్లను తీసుకుంటున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విల్సన్ అనే వ్యక్తి కోతుల్ని, కుక్కల్ని పడుతుంటాడు. అతనికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా దొరకడం లేదు, అలాగే వాటిని పట్టుకుంటే మళ్లీ తిరిగి వస్తున్నాయి. కోతుల్ని చంపడానికి వీలు లేదు. ఈనాడు మనం హరితాహారం క్రింద పెంచే మొక్కల్లో పండ్ల మొక్కల్ని పెంచినట్లైతే అడవులను నరకకుండా ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి గిరిజనులకు పనికి వచ్చే పండ్ల చెట్లు నాటాలని తమరి ద్వారా కోరుతున్నాను. అర్థికంగా పరిపుష్టిగా ఉన్నప్పుడే ఈ పోడు వ్యవసాయం చేస్తున్న వారు మానడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం శత జయంతి ఉత్సవాల్లో మనం జరపాల్సిన ఇండియన్ సైన్స్ ఎందుకు హైదరాబాద్ నుండి మణిపూర్‌కు వెళ్లిందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. దానికి ప్రధాని నరేంద్ర మోదీగారు రావాల్సి ఉన్నది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫార్మాస్యుటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ కోసం మూడు వందల కోట్ల రూపాయల నిధులను మనకు కేటాయించారు. ఈనాడు హైదరాబాద్ డిఫెన్స్ టెక్నాలజీ ద్వారా చేయాల్సిన విషయాల్లో డిఆర్‌డీయల్, బిడిఎల్ వంటి సంస్థల్లో సైంటిఫిక్‌గా పెంచాల్సిన వాటికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల నిధులు ఇస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీగారు ఇతర దేశాలకు ఎక్కడికి వెళ్లినా అక్కడున్న రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్‌కు వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను గమనించిన దాఖలాలు కూడా మనం చూశాము. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారిస్తుందా అనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా టూరిజంను అభివృద్ధి చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయి కనుక యాదిగిరి గుట్ట సమీపంలో ఉన్న జైన్ క్షేత్రాన్ని, కొలనుపాకను అభివృద్ధి పరచాలి. జైన్ క్షేత్రాన్ని అభివృద్ధి పరచేందుకు 50 కోట్ల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు. ఇంకా ఎక్కువ కేటాయించి దాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి పరచాలని తమరి ద్వారా ఎండోమెంట్ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా మహబూబ్‌నగరలో తొమ్మిది ఎకరాలలో ఒకటే చెట్టుగా పాకి ప్రపంచంలో పేరు తెచ్చుకున్న పిల్లలమర్రి చెట్టును పెంచాలి.

2.10 మ. ఏదైతే తొమ్మిది పద్దులు ఉన్నాయో, ఆ తొమ్మిది శాఖలు కూడా రాష్ట్రానికి ఆదాయం వచ్చే శాఖలు. హోం, లేబర్, అటవీ, పర్యావరణం, ఇండస్ట్రీస్, కామర్స్, టూరిజం వీటిని అభివృద్ధి చేయాలంటే వీటికి కేటాయించిన నిధులు సరిపోవు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుంటేనే ప్రపంచ స్థాయి ఇండస్ట్రియలిస్టులు వచ్చి మన దగ్గర పెట్టుబడులను పెట్టడానికి అవకాశముంటుంది. కాబట్టి వీటికి నిధులు పెంచి, శాఖ స్థాయిని పెంచుతూ, ఉద్యోగులను ఎక్కువగా రిక్రూట్ చేసి వారికి కావల్సిన సౌకర్యాలు కల్పిస్తే, బంగారు తెలంగాణ దిశగా ఆలోచించే హైదరాబాదు నగరం ఉంటుంది కాబట్టి తమరి ద్వారా ఆర్థిక శాఖమంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని వీటికి ఇంకా ఎక్కువ నిధులు పెంచాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్యఃఁ సి.హెచ్. రామచంద్రా రెడ్డి గారు మాట్లాడిన విషయాలుకాకుండా కొన్ని విషయాలను గురించి మాట్లాడదలచాను. ప్రధానంగా హోం శాఖకు సంబంధించి కేంద్ర స్థాయిలోనే వి.ఐ.పి, బుగ్గ కారుల కల్చర్, హారన్ కొట్టే సంస్కృతి తగ్గాలని చెప్పి ప్రధానమంత్రి నుంచి మొదలు మంత్రులందరూ కూడా ఆదర్శవంతంగా ఉంటున్నారు. కానీ, మన తెలంగాణ విషయానికి వచ్చే సరికి పోలీస్ శాఖకు శాంతి భద్రతలు కాపాడటానికి మనం అత్యంత విలువైన వాహనాలను అందజేసినందుకు సంతోషం. కానీ అవి దేనికి ఉపయోగపడుతున్నాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరమున్నది. మనం వ్యవస్థను నాశనం చేయకూడదు. నేను 1994వ సంవత్సరం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నాను. కానీ, ఎప్పుడు కూడా ఎమ్మెల్యేకు ఎస్కార్టు ఇవ్వడానికి రెండు వాహనాలు, కార్పొరేషన్ ఛైర్మన్‌కు ఎస్కార్టు వాహనాలు, ఏ కార్యక్రమానికి వెళ్లిన ఎస్కార్టు ఇవ్వడం, మనం చేసేది ప్రభుత్వ కార్యక్రమమా కాదా అని ఆలోచించకుండా ఎస్కార్ట్ ఇవ్వడం, కేంద్ర ప్రభుత్వం హారన్ కొట్టవద్దని చెప్పినా, హారన్ కొట్టుకుంటూ తిరగటం అనే సంస్కృతి ఏ విధంగా మనకు మంచిది? గతంలో ఎప్పుడైనా ఈ కల్చర్ మన రాష్ట్రంలో ఉన్నదా అని ఆలోచించుకోవాల్సిన అవసరమున్నది. మన వ్యవస్థను కాపాడాలి. ఒక కేబినెట్ మంత్రి, లేదా అత్యుత్తమమైన ప్రోటోకాల్ ఉన్న వ్యక్తులు వచ్చినప్పుడు ఎస్కార్ట్ ఇవ్వడం ఆనవాయితీ, ఒక సాంప్రదాయం, కాని దీనికి భిన్నమైన పరిస్థితులు జిల్లాలో జరుగుతున్నాయి. అధికారికంగా ఉత్తర్వులిచ్చి జరుపుతున్నారా లేదా అనధికారికంగా జరుగుతున్నాయా? తెలిసి జరుగుతుందా లేదా? హోం శాఖ దీని మీద స్పష్టమైన సమాధానం చెప్పాల్సి ఉన్నది. కారణం మనం ప్రజా జీవితంలో ప్రజలతో ఉండాలి కానీ, పోలీసుల యొక్క హారన్‌తోనో, లేదా ఆడంబరాలతోనో మనం ప్రజా నాయకులం కాలేము. ఈ వి.ఐ.పి కల్చర్‌ను మనం ఎందుకు తగ్గించుకోలేకపోతున్నాం? తెలంగాణ వచ్చిన తరువాత గతంలో లేని విధంగా ఈ వి.ఐ.పి కల్చర్ ఎందుకు పెరిగింది? ప్రోటోకాల్ ఉన్న వ్యక్తులకు ఇస్తున్నామా? ప్రోటోకాల్ లేని వ్యక్తులకు కూడా ఇస్తున్నామా? ఏ విధంగా మనం ఇస్తున్నాం? ఏదైనా ఒక ప్రభుత్వ కార్యక్రమం చేస్తే దానికి వారం రోజుల పాటు పోవడం ఆనవాయితి. కానీ మేము వెళ్లినప్పటి నుండి ఇంటికి వచ్చే వరకు అదే పరిస్థితి ఉన్నది. దీన్ని హోం శాఖ ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరముందని నేను కోరుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం వల్ల వాటి మౌలిక సదుపాయాలు మీద కూడా దృష్టి పెట్టవల్సిన అవసరమున్నది. కొత్తగా మనం ఇచ్చిన కమీషనరేట్‌లో సిబ్బంది మరియు సౌకర్యాలను పెంచాలి. ట్రాఫిక్‌ను ఏ విధంగా అదుపు చేయాలో చూడాలి. సి.సి కెమెరాలు పెట్టడం వల్ల నేరాలు తగ్గుతున్నాయి కనుక మండల, మున్సిపాలిటీ స్థాయిలో కూడా సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలి. పబ్ కల్చర్‌ను పెంచడం ద్వారా అవి అర్ధరాత్రి వరకు నడుస్తున్నాయి. మనమే 24 గంటలు తాగమని బారులకు పర్మిషన్ ఇచ్చి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెడుతున్నాం. కాబట్టి ఈ రెండు శాఖలను సమన్వయం చేసుకోని ఒక టైం పెట్టాలి. దేశ చిత్ర పటంలోనే హైదరాబాద్ ఒక ముఖ్యమైన నగరం కనుక పబ్ కల్చర్‌ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

టెలికం శాఖ, కె.టి.పి.యస్, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు మనం హోంగార్డ్స్‌ను ఇస్తున్నాము. వాళ్లు అక్కడికి వెళ్లినప్పుడు జిల్లాలో పని చేస్తున్న హోంగార్డ్స్‌కు మాత్రమే పోలీస్ శాఖ నుంచి బడ్జెట్ విడుదల చేస్తున్నాం. కానీ వాళ్లను తిరిగి పంపించినప్పుడు వీరిని లెక్కించక పోవడం వల్ల ఖమ్మం జిల్లాలో 85 మంది, మహబూబ్‌నగర్ జిల్లాలో 90 మంది, నల్గొండ జిల్లాలో 80 మంది, హైదరాబాదులో 250 మంది మొత్తం దాదాపు 500 మంది హోంగార్డులకు బడ్జెట్

మంజూరు లేకసంవత్సరంలో ఒకనెల పాటు వారికి జీతాలివ్వకుండా ఆపుతున్నాం. దయచేసి హోం శాఖామాత్యులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. అవసరమునప్పుడు వారికి జీతాలిచ్చి అవసరం లేనప్పుడు ఒక నెల రోజులు వారికి విధులు ఇవ్వకుండా ఆపుతున్నాం. ఈ విషయం అధికారుల దృష్టిలో కూడా ఉన్నది. ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలో ఎవరికైతే డ్యూటీస్ ఇవ్వకుండా, జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారో వారిని వెయిటింగ్ లిస్టులో ఉంచకుండా రెగ్యులర్‌గా జీతాలు ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. హోంగార్డ్స్‌కు సంబంధించిన కేసు హైకోర్టులో ఉన్నందున వారిని పర్మనెంట్ చేయాటానికి న్యాయపరమైన చిక్కులున్నాయని చెబుతున్నారు. కానీ, వారిని పర్మనెంట్ చేసే విధంగా చూడాల్సిన అవసరముందని హోం శాఖామాత్యులను కోరుతున్నాను. కానిస్టేబుల్స్‌కు కూడా ప్రమోషన్ ఇవ్వడానికినిర్ణయం తీసుకోవడం జరిగింది. 1990వసంవత్సరం నుంచి ఖమ్మం జిల్లాలో 210 మంది కానిస్టేబుల్స్ ప్రమోషన్స్ లేక ఉన్నారు. వరంగల్, అదిలాబాద్ జిల్లాల్లో ప్రమోషన్స్ ఇచ్చాము. కానీ, ఖమ్మం జిల్లాలో 28 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కానిస్టేబుల్స్‌కు మాత్రం ప్రమోషన్స్ ఇవ్వలేదు. కాబట్టి వారికి కూడా ప్రమోషనిచ్చి న్యాయం చేయాల్సి ఉన్నది. అదేవిధంగా కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత "order to serve" క్రింద ఏ.ఆర్‌లో కొంత మందిని పంపించాము. అనారోగ్యం పేరు మీదనో, రకరకాల కారణాలతోని గైడ్‌లైన్స్ ఇచ్చి అందరిని తీసుకురాకుండా ఇబ్బంది పెడుతున్నట్టు వాళ్లు చెబుతున్నారు. కావున, వారి విజ్ఞాపనలను తమరి ద్వారా హోంశాఖమాత్యుల వారికి పంపిస్తున్నాను. "order to serve" క్రింద ఎవరైతే ఇతర జిల్లాల్లో ఉన్నారో వారిని కూడా సొంత జిల్లాలకు పంపించే విషయంలో దృష్టిపెట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా కార్మికశాఖకు సంబంధించి కాలం చెల్లిన చట్టాలను మార్చడానికి దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది. కోటి మందికి పైగా కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. కాబట్టి కాలం చెల్లిన జి.ఓలను సవరించాల్సిన అవసరమున్నది. వివిధ పథకాల క్రింద వర్కర్స్‌గా పని చేస్తున్న వారికి కనీస వేతనం 18,000 రూపాయలు కావాలని వారు అడుగుతున్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కార్మికులు, అలాగే అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. కార్మికశాఖకు సంబంధించి బిల్డింగ్ వర్కర్లు, తాపీ మేస్త్రీ ఇతరత్రా వారికి సంబంధించి ఐదు సంవత్సరాలకొకసారి రెన్యువల్ చేసే విధానాన్ని మనం ప్రవేశ పెట్టడం జరిగింది. ఐదు సంవత్సరాలు పూర్తైయిన తరువాత వారిని సకాలంలో రెన్యువల్ చేయకపోతే కార్మికశాఖలో నమోదవ్వడం కోసం ఇబ్బంది కలుగుతోంది. వారికి సంబంధించి కొంత రిలాక్సేషన్ ఇచ్చే విధంగా చూడాలని, వారికి హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, 60 సంవత్సరాలలోపు వయస్సు ఉండి ఇబ్బంది పడుతున్న వారికి కూడా పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని, సహజ మరణం పొందిన కార్మికులకు రూ.2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.8 లక్షలు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే జిల్లా కేంద్రంలో ఇ.ఎస్.ఐ ఆస్పత్రులు పెట్టాలని, భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులను కార్మిక శాఖ చూడడమే కాకుండా, ఉపాధి కల్పన కార్యాలయాల్లో నిరుద్యోగులుగా నమోదు చేసుకున్నవారికి ట్రైనింగ్ ఇచ్చి, జాబ్ మేళా నిర్వహించే విధంగా చూడాల్సిన అవసరముందని తమరి ద్వారా నేను హోం శాఖామాత్యులని కోరుతున్నాను.

రాష్ట్రంలో భారీ, మధ్యతరహా పరిశ్రములు మూతపడుతున్నాయి కనుక వాటిని తెరిపించడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరమున్నది.

2.20 మ. అదే విధంగా స్మాల్‌స్కేల్ రంగానికి సంబంధించి గ్రానైట్ పరిశ్రమను ఆదుకోడానికి ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ప్రధానంగా, వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలలో గ్రానైట్ పరిశ్రమ బాగుంటుంది . ఖమ్మం హబ్‌గా ఉంది. గ్రానైట్ హబ్‌గా ఖమ్మంను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రత్యేకమైన కారిడార్‌ను కూడా గ్రానైట్‌కోసం ఏర్పాటు చేసి, ప్రోత్సాహకాలు, సబ్సిడీలివ్వాలి. పావలా వడ్డీ, ఎలక్ట్రిసిటీసబ్సిడీ, అదే విధంగా ఇతర ప్రోత్సాహకాలనిచ్చి గ్రానైట్ పరిశ్రమను ఆదుకోడానికి ముందుకు రావాలి. ఎస్సీ, ఎస్టీ యూనిట్స్‌కినంబంధించి ఖమ్మం జిల్లాలో 270 మంది లబ్దిదారులకు ఇంకా రూ.21 కోట్లు సబ్సిడీ రావలసి ఉంది. ఎస్టీలకు సంబంధించి రూ.14 కోట్లు, బీసి, ఓసీలకు సంబంధించి రూ.5 కోట్లు, కరెంట్ సబ్సిడీ రూ. 11 కోట్లు, సేల్స్ ట్యాక్స్ ద్వారా రావలసిన ప్రోత్సాహకాలు రెండు కోట్లు, ఈ విధంగా ఖమ్మం జిల్లాలోనే స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌కి సంబంధించినవారికిరావలసిన అవసరం ఉంది. వాటికిసంబంధించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టాలి. కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల క్రితం మన హైదరాబాదుకి ఐటీఐఆర్ ప్రాజెక్టును ఇస్తామన్నారు. మూడు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకూ రూ.3000 కోట్లు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఆ విషయంలో స్పష్టత లేదు. ఐటీఐఆర్ ద్వారా హైదరాబాద్ సిలికాన్‌వ్యాలీగా మారే పరిస్థితి ఉంది. ఐటీ రంగానికి సంబంధించి ప్రపంచ చిత్ర పటంలో మనకు మంచి పేరు రావడం జరిగింది. ఖమ్మంలో ప్రత్యేకంగా ఐటీకి సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించారు. ఖమ్మంలో శంఖుస్థాపన చేశారు. ఆల్‌రెడీ నిర్మాణం జరుగుతోంది. సంతోషం. ఎవరైతే అగ్రిమెంట్ చేసుకున్నారో, ఆయా సంస్థలు వచ్చే విధంగా చూడాలి. ఫుడ్‌పార్క్‌ను మా సత్తుపల్లి ప్రాంతంలో ప్రారంభించారు.

పనులు మొదలయ్యాయి. సత్తుపల్లిలో ఉన్న ఫుడ్‌పార్క్‌కి సంబంధించి ప్రధానంగా అనుకున్న లక్ష్యం మేరకు, ఏ ఇండస్ట్రీస్ అయితే రావాలో, వాటిని తీసుకురావడానికి, ఆ ఫుడ్‌పార్క్‌లో త్వరగా పనులు ప్రారంభమై, అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలి. నలభై సంవత్సరాల క్రితమే ఖమ్మం జిల్లాని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా అని అన్నారు. ఫుడ్ పార్క్‌టౌన్ మధ్యలో ఉంది. అందుకని ఊరి చివరి ప్రాంతంలోకి దాన్ని తీసుకొచ్చే విధంగా, ప్రత్యేకంగా ఖమ్మం కేంద్రానికి ఒక ఫుడ్‌పార్క్‌ని ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ రోజు కొంతమంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, దానికి సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించుకోవడం జరిగింది. అది ఊరికి చివరిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఖమ్మం మీదుగా అటు మచిలీపట్నం, కాకినాడ పోర్ట్‌కి వెళ్లే ప్రధాన రహదారులున్నాయి. కాబట్టి ఖమ్మం జిల్లాలో డ్రైపోర్ట్ వచ్చే విధంగా చూడాలని ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను. దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సంబంధించి అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను కాపాడే విధంగా చూడడమే కాకుండా, చాలా మంది దేవాలయాల నిర్మాణం కోసం గ్రామాలకు సంబంధించిన కమిటీలు కొంత డబ్బును డిపాజిట్ చేయడం జరిగింది. వాటిని సకాలంలో విడుదల చేసే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. భద్రాచలంకి సంబంధించి మాస్టర్‌ప్లాన్‌ని రూపొందించడం జరిగింది. అది త్వరగా అమలయ్యే విధంగా చూడాలి. తెలంగాణలో జమలాపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం ఎర్రపాలెంలో ఉంది. దానికి సంబంధించి ప్రత్యేక నిధులిచ్చి, ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న స్తంభాద్రి దేవాలయం అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి రాష్ట్రంలో నలభై శాతం ఫారెస్ట్ కవరేజ్‌ను తీసుకొచ్చే విధంగా 242 కోట్లు మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇప్పటివరకూ ఎన్ని మొక్కలు నాటాము? నాటిన వాటిపై దృష్టికాకుండా, నాటిన మొక్కల్ని బతికించే విధంగా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నాము? ఇన్ని కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నాము. వాటిని లెక్కించే యంత్రాంగం లేదు. ఈ విషయమై చొరవ తీసుకోవాలి.

గిరిజనులకు సంబంధించి 1/70 ఏరియాలో పోడు భూములకు సంబంధించిన సమస్య ఉంది. దాన్ని పరిష్కరించాలి. లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఆ సమస్యలను పరిష్కరించాలి. గిరిజనులకు సంబంధించిన హక్కుల విషయంలో స్పష్టమైన వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. ఫారెస్ట్, రెవెన్యూకి సంబంధించి భూవివాదాలున్నాయి. వాటిని కూడా సత్వరమే పరిష్కరించాలి. టూరిజం డిపార్ట్‌మెంట్‌లో 261 మంది, తెలంగాణకు సంబంధించిన వారు కాంట్రాక్ట్ పద్ధతిలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ రకంగా జీతాలున్నాయో, ఇప్పుడు కూడా ఆ రకంగానే ఉన్నాయి. అన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు పెంచారు. వీళ్లకు మాత్రం పెంచలేదు. రెండు కోట్ల రూపాయలకు పైగా మనం కోర్టులో కేసులకి సంబంధించి ఖర్చుపెట్టాము. వాళ్ల జీతాలను పెంచడానికి మాత్రం టూరిజం శాఖ ముందుకు రావడం లేదు. టూరిజం శాఖకు సంబంధించి గతంలో సమర్థవంతమైన ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లుండేవారు. టూరిజాన్ని ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రత్యేకమైన దృష్టిపెట్టి సమర్థవంతమైన అధికారులను వేయడంతోపాటు, 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచి, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను. హోం డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి వీఐపి కల్చర్‌ని తగ్గించండి. ప్రొటోకాల్ కలిగిన వ్యక్తులకు మనం వెహికిల్స్ ఇవ్వాలి. కాని ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడడంకోసం ఒక్కొక్క నాయకుడికి రెండు, మూడు వెహికిల్స్ ఇస్తున్నారు. అన్ని జిల్లాలలో ఇస్తున్నారు. అసలు మనం ఎవరికిస్తున్నాము? ఏమిటి, వీటిని ఏ పర్పస్ కోసం వాడాలి, అధికారికంగా దీనికి ఉత్తర్వులిచ్చామా? జిల్లా ఎస్పీలు చేస్తున్నారా? మీకు తెలుసా లేదా అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలి. ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో అత్యంత ఆధునికవాహనాలను ఎక్కడలేని విధంగా తెలంగాణ పోలీస్ శాఖకు సమకూర్చడం జరిగింది. శాంతి భద్రతలు కాపాడాలి కాని ఈ రకమైన వద్ధతి మంచిది కాదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి):– అధ్యక్షా, మొజాంఖాన్‌గారు, గొంగిడి సునీతగారు, రామచంద్రారెడ్డి గారు, సండ్ర వెంకట వీరయ్య గారు వారి అభిప్రాయాలను తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినతరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి సమర్థ నాయకత్వంలో, మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచారు. అంతే కాకుండా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. అత్యంత ఉదారత్వంగా వ్యవహరిస్తూ దేశం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ అనేక సంస్కరణలు తీసుకొస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటూ ముందుకు వెళ్తున్నారు. తెలంగాణ పోలీసు శాఖ, దేశంలోనే మంచి పేరు సాధించింది. ఇది మన గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశం, పోలీసు ఉన్నతాధికారుల కృషి మరియు పై నుండీ కానిస్టేబుల్స్, హోమ్‌గార్డుల స్థాయి వరకూ అధికారులు సిబ్బంది శ్రమ వల్ల సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా అందరినీ అభినందిస్తున్నాను. ఏ ప్రాంతమైన వివిధ రంగాలలో అభివృద్ధి సాధించాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలి. భద్రతపరంగా సురక్షితమైన విశ్వాసం కలిగిన ఉద్దేశ్యం ఉంటేనే విదేశ పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయి. ఈ ఉద్దేశ్యంతో పోలీసు శాఖ ఆధునికీకరణకు, పటిష్టతకు అనేక చర్యలు తీసుకున్నాము.

2.30 ప.మ. ప్రపంచ స్థాయి పోలీస్ సేవలు అందించడానికి హైదరాబాదు సేఫ్ అండ్ స్మార్ట్ సీటిగా మార్చడానికి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో బతుకమ్మ, వినాయకచవితి, బక్రీద్, రంజాన్ వంటి పండుగలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా బ్రహ్మాండంగా పోలీస్ శాఖ ద్వారా శాంతి భద్రతలు కాపాడడంలో సక్సెస్‌ను సాధించాము. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై పీడీ యాక్టులు పెట్టి వారిని జైళ్లలో పెట్టడం జరిగింది. మొబిలిటీ కోసం పోలీస్‌శాఖకు అనేక కొత్త వాహనాలనివ్వడం జరిగింది. ఇప్పుడే సభ్యులు సండ్ర వెంకట వీరయ్యగారు అన్ని వాహనాలను ఎందుకు కేటాయించారని ప్రశ్నించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రతీ పోలీస్ స్టేషన్‌కు మొబిలిటీ కొరకు, శాంతి భద్రతలను కాపాడడం కోసం కొత్తవాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా అధికారులకు కూడా వాహనాలను అందివ్వడం జరిగింది. ఇవే కాకుండా పెట్రోలింగ్ వాహనాలు, ఇన్నోవా వెహికిల్స్ ఇచ్చాము. ఈ ఇన్నోవా వెహికిల్స్ వలన వాహనం మీద ఉండే లైటింగ్ జిమ్ జిమ్ అని లైట్లు వస్తుంటే, గుండాలు, రౌడీలందరూ గుబులు చెంది ఎవరూ శాంతి భద్రతలకు విఘాతం కల్గించే ప్రయత్నం చేయడం లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి దయాదాక్షిణ్యాల వల్ల మా శాఖకు నిధులిచ్చి, మొబిలిటీ కొరకు వాహనాలను అందివ్వడం జరిగింది.

అలాగే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత శాంతి భద్రతలు కాపాడాలంటే, పోలీసులు ప్రజలతో మమేకమై, పోలీసులు, ప్రజలు కలిసి పనిచేసినట్లయితే ఫ్రెండ్లీ పోలీసింగ్ అవుతుందని చెప్పారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో, అన్ని ప్రాంతాలతోబాటు హైదరాబాద్‌లో కూడా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను బ్రహ్మాండంగా నడిపిస్తున్నాము. మా అధికారులు యువకులతో స్పోర్ట్స్ కార్యక్రమాలు, ఇంకా ఇతర కార్యక్రమాలను నిర్వహించి ఫ్రెండ్లీ పోలీస్ చేస్తున్నాము. గతంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే, కొడతారోనానే భయం ఉండేది. ఇప్పుడు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు ప్రజలు వెళ్లి ఫిర్యాదులిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక రిసెప్షనిస్టును అపాయింట్ చేయడం జరిగింది. రిసెప్షనిస్టు వెళ్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు కంప్లైంట్ ఇస్తే, ఆ పిటీషన్ ఆన్‌లైన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ నుండి డీజీపీ వరకు వెళ్లడం జరుగుతోంది. దీని ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నాము. పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగింది. పోలీస్‌శాఖలో 11 వేల మందిని ఈ మధ్య కాలంలోనే అపాయింట్ చేశాము. ఇంకా 14వేల మందిని అపాయింట్ చేయాలని ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ నగరంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేసి రాష్ట్రంలో ఉన్న 31 జిల్లాలకు కనెక్టివిటీ చేసి, సీసీ కెమెరాల ద్వారా ఒక్క నిమిషంలోనే ఏ మూలన ఏ సంఘటన జరిగినా ఈ కమాండ్ అండ్ కంట్రోల్‌కు సమాచారం అందే విధంగా అనుసంధానం చేయడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టం లేదు. కేవలం మన రాష్ట్రంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా శాంతిభద్రతలు కంట్రోల్‌లో ఉండే అవకాశం ఉన్నది.

అదే విధంగా, నూతన భవనాలు ఏర్పాటు చేసి పీఎస్‌లకు, డిఎస్పీలకు, సీసీఎస్‌ల కోసం ప్రతి జిల్లాలో ట్రైనింగ్‌కాలేజీలను ఏర్పాటు చేసి పోలీసులకు ట్రైనింగ్ ఇస్తున్నాము. పోలీసులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తించాలి, కేసులను ఏ విధంగా పరిష్కరించాలనే విషయమై జిల్లా హెడ్‌క్వార్టర్లలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక సీసీ కెమెరా ద్వారా వంద మంది కానిస్టేబుళ్లను కంట్రోల్ చేసే కెపాసిటీ ఉన్నది. సీసీ కెమెరాలకు ప్రభుత్వం నుండే కాకుండా పబ్లిక్ నుంచి కూడా బాగా డిమాండ్ వస్తున్నది. ఎవరి కాలనీలో వారు ఫండ్ పెట్టుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. సీసీ కెమెరాల ద్వారా దొంగతనం చేసినవారు 24 గంటలలోపే పట్టుబడుతున్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనం చేసుకొని పోయేవారు. ఇప్పుడు సీసీ కెమెరాల ద్వారా పట్టుబడతామని బయపడుతున్నందున మన రాష్ట్రంలో క్రైంరేటు తగ్గిందని తెలియజేస్తున్నాను.

ట్రాఫిక్ పోలీసులు కూడా ట్రాఫిక్‌ను చాలా చక్కగా మేనేజ్ చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులకు బాడీ కెమెరాలను అందజేశాము. ఎందుకంటే ట్రాఫిక్‌లో ఎవరైనా వాహనదారుడు ట్రాఫిక్ పోలీసులను దుర్భాషలాడితే రికార్డు అవుతుంది. లేదంటే ట్రాఫిక్ పోలీసు కూడా వాహనదారులను ఇష్టమొచ్చినట్లు మాట్లాడి దురుసుగా ప్రవర్తిస్తే కూడా బాడీ కెమెరాలలో రికార్డు అవుతుంది. కాబట్టే ఇ-ఛలాన్స్‌ను బంద్ చేశాము. గతంలో రిసీట్లు తీసుకొని ఛలాన్స్ ఇచ్చేవారు. ఇప్పుడది బంద్ చేశాము. ఇప్పుడు అందుబాటులో ఉన్న బాడీ కెమెరాలలో రికార్డయిన దానిని బేస్ చేసుకొని వారికి ఛలాన్స్ ఇస్తే వారు కోర్టుకు వెళ్లి ఛలాన్స్ కట్టే విధానాన్ని అమలులోకి తేవడం జరిగింది. ట్రాఫిక్‌లో పనిచేసే పోలీసులకు గానీ హోంగార్డులకు గానీ 30 శాతం అలవెన్స్ కూడా ఇచ్చాము. ఇలాంటి సిస్టం భారతదేశంలో ఎక్కడా లేదు. మహారాష్ట్రలో పోలీసు అధికారులు వారికి కూడా 30శాతం ట్రాఫిక్ అలవెన్స్ ఇవ్వాలని ధర్నాలు చేస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌కి సంబంధించి క్లబ్బులు, పబ్బులలో తాగమన్నారు గానీ తాగి వాహనాలు నడపమని చెప్పలేదు. తాగి మంచిగా ఇంట్లో రెస్టు తీసుకోవాలి గానీ వాహనం నడిపించి ఇంకొకరి ప్రాణం తీస్తానంటే మాత్రం ఈ ప్రభుత్వం సహించదు. అందుకే ప్రభుత్వం డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట చెకింగులను ముమ్మరం చేసింది.

ఇప్పుడు బార్ యజమానులే తాగిన వారికి వాహనం ఏర్పాటుచేసి ఇంటికి పంపిస్తున్నందున మంచి ఫలితాలు వస్తున్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌ని అరికట్టడం వలన ప్రమాదాలు తగ్గుతున్నాయి. అదే విధంగా పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ కోసం కూడా నిధులు కేటాయిస్తున్నాము. ఈ భారతదేశంలో ఎక్కడ కూడా పోలీస్ స్టేషన్‌ల నిర్వహణ కోసం నిధులు కేటాయించడం లేదు. హైదరాబాదు నగరంలోని ఏ–1 పోలీస్‌స్టేషన్‌కి రూ.75వేలు, జిల్లాలలోని పోలీస్ స్టేషన్‌లకు రూ.50వేలు, గ్రామాలలోని పోలీస్ స్టేషన్‌లకు రూ.25వేలు ప్రతినెలా ఇస్తున్నాము. గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్‌కి ఏదైనా పనిమీద వెళితే కలం లావ్, పేపర్ లావ్ అనేవారు.

అదే విధంగా ఐ.టిని బాగా వినియోగించి ఎవరైనా నేరం చేస్తే అటువంటి వారిని వెంటనే గుర్తించడానికి ఒక మెషినరీని అందుబాటులోకి తెచ్చాము. ఈ మెషినరీ ద్వారా ఎవరైనా ఒకనేరస్తుడు దానిముందు నిలబడితే అతను చేసిన నేరాల చిట్టా మొత్తం బయటపడే అధునాతనమైన మెషినరీని అందుబాటులోకి తెచ్చి మన పోలీస్ స్టేషన్‌లలో పెట్టాము. ఈ మెషినరీ కూడా చాలా వరకు నేరాలను అరికట్టడానికి ఉపయోగపడుతున్నది. ఇవే కాకుండా ఆధునీకరణ కోసం కొత్తగా 8 కమీషనరేట్లను ఏర్పాటు చేశాము. గతంలో నేరస్తులు నేరాలుచేసి గ్రామాలలో షెల్టర్ తీసుకునేవారు. కాబట్టి ఇప్పుడు సైబరాబాద్, రాచకొండ, వరంగల్, సిద్ధిపేట వంటి 8 చోట్ల కమీషనరేట్లు ఏర్పాటు చేసినందున పోలీసులు నేరాలను అరికట్టి మంచి పరిపాలనను అందించేందుకు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం 8 కమీషనరేట్లతోబాటు షీటీమ్స్‌ను కూడా ఏర్పాటు చేశాము.

2.40 మ. సభ్యులు శ్రీ చింతల రామ చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ ఆడపిల్లలపై లైంగిక దాడులు, వేధింపులు పెరిగాయని తెలియజేశారు. హైదరాబాదులో 100 "షీ" టీములు, 31 జిల్లాల్లో మరో 100 "షీ" టీములు పని చేస్తున్నాయి. ఇంకా "షీ" టీములను పెంచేందుకు కూడా ప్రయత్నిస్తున్నాము. ప్రతి "షీ" టీములో ఒక వీడియో కెమెరా, ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక లేడీ కానిస్టేబుల్, ఐదుగురు కానిస్టేబుల్స్ ఉంటారు.

ఎక్కడైనా ఆడపిల్లలను వేధిస్తున్నట్లుగా సమాచారం వచ్చిన వెంటనే "షీ" టీము అక్కడికి వెళ్లి ఆ సంఘటనను కెమెరాలో చిత్రీకరించి వేధించే వారిని పట్టుకుని, మేము పోలీసులము అని చెబుతూ గుర్తింపు కార్డుని చూపి అమ్మాయిలను వేధిస్తున్నందునకు నిన్ను పట్టుకున్నామని చెప్పి పోలీసు స్టేషనకు తీసుకువెళ్లి, అతడి తల్లిదండ్రులను, స్నేహితులను పిలిపించి మొదటిసారిగా ఆడపిల్లలను వేధిస్తున్నందున హెచ్చరించి విడిచిపెడుతున్నామని, మరలా ఇదే విధంగా చేసినట్లైతే చర్లపల్లి జైలుకిపంపిస్తామని హెచ్చరించి పంపిచడం జరుగుతుంది. ఈ రోజు ఆడపిల్లలను వేధించడానికి ఎవరూ సాహసం చేయడం లేదని, అమ్మాయిలపై వేధింపులు పూర్తిగా తగ్గాయని తెలియజేస్తున్నాను.

భారతదేశంలోనే మొదటిసారిగా పోలీసు రిక్రూట్‌మెంట్‌లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్స్ ఇచ్చాము. ఈ మధ్యనే శిక్షణ పూర్తి చేసుకున్న 735 కానిస్టేబుల్స్ ఔట్ పరేడ్‌కి వెళ్లి గౌరవ వందనం స్వీకరించి వచ్చాను.

జిల్లాల పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా కొత్త సర్కిల్స్, కొత్త సబ్‌డివిజన్స్ రావడంతోబాటు కొత్త మండలాలకు కొత్త పోలీసు స్టేషన్స్‌ని కూడా ఏర్పాటు చేశాము. గతంలో పాస్‌పోర్ట్‌కు సంబంధించి పోలీసు వెరిఫికేషన్‌కి 50 రోజుల సమయం పట్టగా నేడు ఐదు రోజుల్లోనే వెరిఫికేషన్ పూర్తి చేసి నివేదిక అందిస్తున్నాము. ప్రజలకు సులభతరంగా ఉండేందుకు అనేక చర్యలు చేపడుతున్నాము. పోలీసు సంక్షేమానికి బ్రహ్మాండంగా నిధులు కేటాయిస్తున్నాము. రెండు కోట్ల రూపాయలకి ఖర్చు తక్కువ కాకుండా కొత్తగా పోలీసు స్టేషన్స్‌ని నిర్మిస్తున్నాము. పోలీసు స్టేషన్స్‌లో జిమ్, రెస్ట్ రూమ్ ఏర్పాటు చేస్తున్నాము. పోలీసులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వారిని మంచిగా చూస్తున్నాము.

ట్రాఫిక్ పోలీసులకు 30 శాతం అలవెన్సు ఇస్తున్నాము. హోమ్‌గార్డులకు ఈ రాష్ట్రం ఇస్తున్న విధంగా దేశంలోని మరే రాష్ట్రాల్లోనూ జీతాలు ఇవ్వడం లేదు. తెలంగాణ వచ్చిన కొత్తలో హోమ్‌గార్డులకు తొమ్మిది వేల రూపాయలు చెల్లిస్తున్నారని ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేయగా దానిని పన్నెండు వేలకు పెంచారు. హోమ్ గార్డులతో వెట్టిచాకిరి చేయించ కూడదని, వీరిని పర్మినెంట్ చేయాలని హోమ్ సెక్రటరి, డీ.జీ.గారితో కమిటి వేసి నాలుగు నెలల పాటు చర్చించాము. "హోమ్‌గార్డులని అపాయింట్‌మెంట్ చేసే సమయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌ని పాటించకుండా ఎవరినిపడితే వారిని అపాయింట్‌మెంట్ చేసుకున్నందున వీరిని పర్మినెంట్ చేయడానికి వీలు లేదని సుప్రీమ్ కోర్టు ఈ కేసుని కొట్టివేస్తూ వీరికి అలవెన్సులు, జీతాలు పెంచాలని తీర్పు ఇవ్వడం జరిగింది." కానిస్టేబుల్స్ పర్మినెంట్ అయితే వారికి నెలకు 19వేల రూపాయలు వస్తాయి కానీ ముఖ్యమంత్రి గారు ఈరోజు హోమ్‌గార్డులకి నెలకు 20వేల రూపాయలుగా చేస్తూ, సంవత్సరానికి వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్‌ని ఇస్తున్నారు. ఈ సంవత్సరంలో నెలకు 20,200 రూపాయలు వస్తే వచ్చే సంవత్సరం 21,200 రూపాయలు, ఇలా సంవత్సరానికి వెయ్యి రూపాయల చొప్పున వీరికి ఇంక్రిమెంట్ లభిస్తుంది. పోలీసులకు కూడా ఈవిధమైన ఇంక్రిమెంట్స్ లేవు. ఇబ్బందుల్లో ఉన్నారని, వీరికి న్యాయం జరగాలని, వీరు పోలీసులకు సహాయకారిగా పని చేస్తున్నారని ఈ విధంగా వీరికి మంచి చేశాము.

హోమ్‌గార్డులకి ముఖ్యమంత్రి గారు దేవుడు అని చెప్పాలి. హోమ్‌గార్డుల పిల్లలు ముఖ్యమంత్రి గారిని ఎప్పుడు గుర్తుకు పెట్టుకుంటారు. ఇతర పార్టీల మిత్రులకు సరైన సమాచారం లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు. కానీ, ఈరోజు హోమ్‌గార్డులు చాలా సంతోషంగా ఉన్నారు. పోలీసులకు ఇచ్చే విధంగానే హోమ్‌గార్డులకి అన్నే జతల యూనిఫామ్స్‌ని అందిస్తున్నాము. హోమ్‌గార్డుల వైద్యానికి మందులు ఇస్తారు. హోమ్‌గార్డులకు, జర్నలిస్టులకు, ఆటో, లారీ డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద బీమా చేశాము. అన్ని సౌకర్యాలు కల్పించి హోమ్‌గార్డులకి న్యాయం చేశామని చెబుతున్నాను.

అదే విధంగా అవసరమైన చోట్ల కొత్తగా జైళ్లను ఏర్పాటు చేస్తున్నాము. చిన్న చిన్న జైళ్లల్లో ఖైదీలు తక్కువ ఉన్న వాటిని మార్చి అవూల్గమేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాము. 6 జైళ్లని తీసువేస్తామంటే జైళ్లను తీసేయకూడదని ఎమ్మెల్యేందరూ పోరాటం చేయగా వాటిని నిలుపుదల చేశాము. ఈ అసెంబ్లీ సమయంలో శాసనసభ్యులతో మాట్లాడి ఆ విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటాము. గత సంవత్సరం 2,051 మంది ఖైదీలను విడిచి పెట్టాము. హోమ్ సెక్రటరి, లా సెక్రటరీ మొత్తం ముగ్గురి సభ్యులతో కమిటీ వేశాము. ఈ కమిటి నివేదిక ఇచ్చిన తరువాత మరి కొంత మంది ఖైదీలను విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. జైళ్లల్లో ఖైదీలకు మంచి భోజనం, వసతి ఏర్పాటు చేస్తున్నాము.

గతంలో ఖైదీలకు పెరోల్ ఇచ్చేవారు కాదు. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఖచ్చితంగా ప్రతి రెండు నెలలకు ఒక సారి ఖైదీకి పెరోల్ ఇస్తున్నాము. సంవత్సరాల తరబడి కుటుంబానికి వారు దూరంగా ఉంటున్నందున మొదటగా ఒక నెల తరువాత పది హేను రోజుల చొప్పున రెండు సార్లు పెరోల్ ఇస్తాము. తీవ్రమైన జబ్బులు ఉన్న వారికి మరో నెల కూడా అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ఖైదీలను చాలా మంచిగా చూస్తున్నాము. ఐ.జీ, డి.జీ. గారు పెట్రోలు పంపులు ఏర్పాటు చేసి జైలు నుంచి విడుదల అయిన ఖైదీలకు నెలకు 12వేల రూపాయలతో ఉద్యోగావకాశాలు కలిపించి మరలా జైలుకు రాకుండా, మరో నేరం చేయకుండా ఉండేందుకు తగు కార్యక్రమాలు చేపడుతున్నాము.

ఖైదీలు జైలుకు వచ్చే సమయానికి కనీసం సంతకం చేయడం కూడా రాదు. కానీ జైలు నుంచి బయటకు వెళ్లే సమయానికి సంతకం చేయడం, పత్రికలు చదివే స్థాయికి తీసుకు వస్తున్నాము. యోగా, వ్యాయామం చేయిస్తున్నాము. ఇతర రాష్ట్రాల అధికారులు మన జైళ్లను చూసి బెస్ట్ జైల్స్‌గా మనకు సర్టిఫికేట్స్ ఇచ్చారు.

ఫైర్ స్టేషన్స్‌లు లేనటువంటి సుమారు 25 నియోజకవర్గాలకు మొదటి ప్రిఫరెన్స్‌గా ఫైర్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. బడ్జెట్ రాగానే ఫైర్ స్టేషన్ ఇచ్చేందుకు చూస్తాము. సభ్యులు సున్నం రాజయ్య గారు నిన్ననే ఫైర్ స్టేషన్ కావాలని దరఖాస్తు ఇచ్చి ఫైర్ స్టేషన్ లేనందుకు ఈరోజు కట్‌మోషన్ పెట్టారు. ఒక్క రోజులోనే ఏవిధంగా ఫైర్ స్టేషన్ వస్తుంది? ఈవిధంగా చేయడం న్యాయం కాదు. నియోజకవర్గాల్లో నూతన ఫైర్ స్టేషన్స్‌కి మంజూరు చేస్తున్నాము. 16 ఔట్‌పోస్టు ఫైర్‌స్టేషన్స్‌ని పూర్తిస్థాయి ఫైర్ స్టేషన్స్‌గా అప్‌గ్రేడ్ చేశాము. అదేవిధంగా ఫైర్ మోటార్ సైకిల్స్‌ని ఏర్పాటు చేశాము. ఎస్.పి.ఎస్. ట్రైనింగ్ అకాడమిని కూడా ఏర్పాటు చేశాము. సైనిక సంక్షేమం కోసం బ్రహ్మాండంగా కార్యక్రమాలు చేస్తున్నాము.

గౌరవ ముఖ్యమంత్రి గారి కలైన బంగారు తెలంగాణ సాధన కోసం కార్మిక శాఖ తన వంతు పాత్రను పోషిస్తోంది. కార్మిక శాఖ మొత్తం 26 చట్టాలను అమలు చేస్తుంది. రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి నెలకొల్పడంలో, కార్మిక వేతనాల రక్షణ, సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వం కార్మికశాఖ ద్వారా ట్రాన్స్‌పోర్ట్ మరియు నాన్ ట్రాన్స్‌పోర్స్ డ్రైవర్లకు, హోమ్‌గార్డులకు, వర్కింగ్ జర్నలిస్టులకు, ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని కూడా అమలు చేయడం జరిగింది.

2.50 మ. రాష్ట్రంలోని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కార్మిక శాఖ ప్రథమ స్థానం వహించిందని మనవి చేస్తున్నాను.

2017 సంవత్సరంలో సి.సి.ఎస్., ఇ-గవర్నెన్స్ అవార్డు కూడా కార్మిక శాఖకు రావడం చాలా సంతోషించదగ్గ విషయం. భవన మరియు ఇతర కార్మికులకు బోర్డు మరియు ఇతర పథకాలు ఆర్థిక సాయం మూడు రెట్లకు పెంచడం జరిగింది. ఇంతకు ముందు 16 ఉపాధి కల్పనా కేంద్రాలు ఉన్నాయి. ఈ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి 584 జాబ్‌మేళాలు నిర్వహించాము. 3913 మందికి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించడం జరిగింది. రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐ.టి.ఐ.లు మరియు 229 ప్రైవేటు ఐ.టి.ఐ.ల ద్వారా మొత్తం 7230 మందికి ఐ.టి.ఐ. ట్రైనింగ్‌లు పూర్తి చేయిస్తున్నాము. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలెప్‌మెంట్ సెంట్రల్ అకాడమి ఏర్పాటు చేసి టొయెటొ, మారుతి, సుజికి, హ్యాండ్లూమ్, హుండయ్, మహేంద్ర మహేంద్ర, మిధాని, బి.డి.ఎల్., బెల్ వంటి పెద్ద పెద్ద కంపెనీల సహకారంతో 11 ఐ.టి.ఐ.ల ద్వారా నైపుణ్య శిక్షణను ఇచ్చి, ప్లేస్‌మెంట్ల కోసం ఒప్పందాలు కూడా చేసుకోవడం జరిగింది. ఈ కంపెనీలు 7,40,00,000 రూపాయలు కార్పస్ ఫండ్ కింద ప్రభుత్వ ఐ.టి.ఐ.లను అభివృద్ధి చేయడం జరుగుతుంది. తెలంగాణ యువతను దళారుల బారి నుండి రక్షించుకోడానికి, విదేశీ ఉద్యోగాల కల్పన గురించి తెలంగాణ ఓవర్‌సీస్ బ్యాంకు ఏర్పాటు చేసింది. మొత్తం 92మందికి కథార్, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌది అరేబియాల్లో ఉద్యోగాలు కల్పించడం కూడా జరిగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో 14,80,407 ఇన్సూర్డ్ వర్కర్లు ఉన్నారు. వారికి పూర్తి స్థాయి వైద్య సేవలు అందిస్తున్నాము. గొంగిడి సునీత గారు అడిగిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రూపాయలు ఇచ్చేది. అది న్యాయంగా లేదని 6లక్షల రూపాయలకు పెంచాము. ఎవరికైనా కాళ్లు చేతులు పోతే 5లక్షల రూపాయలు ఇస్తున్నాము. పార్షియల్‌గా పోతే 4 లక్షల రూపాయలు ఇస్తున్నాము. భవన నిర్మాణ కార్మికుని ఇద్దరి ఆడపిల్లలకు 30 వేల రూపాయల చొప్పును ఇస్తున్నాము. చావు ఖర్చులు కూడా ఇస్తున్నాము. ఎవరైనా ఆసుపత్రి పాలైతే వారికి 45 రోజుల పాటు సిక్ కింద పరిగణించి జీతాలు ఇస్తున్నాము. ఈ విధంగా అన్ని విధాలా కార్మికులను ఆదుకోడానికి ప్రయత్నిస్తున్నాము. నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ శాఖ ద్వారా, తగిన శిక్షణను ఇప్పించి, జాబ్ మేళా ద్వారా వారికి ఉద్యోగాల కల్పన ప్రయత్నం చేస్తున్నాము.

సభ్యులు మొజాం ఖాన్ గారు ఎన్.ఆర్.ఐ. డిపార్టుమెంటును ఏర్పాటు చేయమన్నారు. ఇప్పటికే ప్రవాస భారతీయుల కొరకు ఎన్.ఆర్.ఐ. విభాగం ఏర్పాటు చేశారు. అందుకు గాను 100కోట్ల రూపాయలు అనౌన్స్ చేశామని ఐ.టి. మంత్రి గారు చెప్పారు. ఆ విధంగా ప్రవాస భారతీయులకు కూడా న్యాయం చేసే విధంగా చూస్తున్నాము. హైదరాబాదు నగరంలో లైంగిక దాడులు పెరిగాయని రామచంద్రా రెడ్డి గారు చెప్పారు. అయ్యా మన సమాజం ఏ విధంగా ఉంది? నా వద్దకు ఈ విషయమై రోజుకు దాదాపు ఏడెనిమిది మంది వస్తారు. నా పిల్లను పెళ్లి చేసుకుని అల్లుడు అమెరికాకు వెళ్లిపోయాడు. వాడిని పిలిపించు లేకపోతే నా పిల్లకు న్యాయం చేయమని అంటాడు. దానికి నేనేమి చేయాలి? వాడు ఇక్కడ పెళ్లి చేసుకుని అమెరికాకు వెళ్లిపోయాడు అక్కడ మరో పెళ్లి చేసుకుంటాడు.

ఇటువంటి రుగ్మతలు మన దగ్గర చాలా ఉన్నాయి. ఇటువంటివి చాలా జరుగుతున్నాయి. కానీ, చాలా వరకు మా పోలీసు డిపార్ట్‌మెంటు ఈ మూడున్నర సంవత్సరాల్లో క్రైమ్ రేటును, లైంగిక దాడులను, కిడ్నాప్ కేసులను కూడా తగ్గించింది. చైన్ స్నాచింగ్ కేసులు రోజుకు 10 నుండి 20 ఉండేవి. వాళ్లందరిని తీసుకెళ్లి పి.డి. యాక్టు కింద జైల్లో పెట్టాము. ఇప్పుడు ఒక్క ఏరియాలో కూడా చైన్ స్నాచింగ్‌లు జరగడం లేదు. నిన్న కాక మొన్న ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులు గంజాయి తాగి చైన్ స్నాచింగ్ చేశారు. ఆ తెల్లవారే ఆ ముగ్గురు విద్యార్థులను పట్టుకుని జైల్‌కు పంపించాము. ఎవ్వరినీ వదిలెపెట్టేది లేదు. కాబట్టి, దయ చేసి కమిషన్స్ అన్ని విత్‌డ్రా చేసుకుని, మా పోలీసు డిపార్ట్‌మెంటు సేవలను అభినందించి యునానిమస్‌గా ఈ డిమాండ్లను పాస్ చేయాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(దేవాదాయ శాఖ):- అధ్యక్షా, దేవాదాయ శాఖకు సంబంధించిన 2018-19 డిమాండ్‌పై గౌరవ శాసన సభ్యులు చర్చ కొనసాగించడం జరిగింది. చర్చలో పాల్గొన్నటువంటి మొజాం ఖాన్‌గారు, వువ్వాడ అజయ్ కుమార్ గారు, వినయ్ భాస్కర్ గారు, శ్రీమతి గొంగిడి సునీత గారు, చింతల రామచంద్రా రెడ్డి గారు, సండ్ర వెంకట వీరయ్య గారు దేవాదాయ శాఖపై ఎన్నో ప్రశంసలు మరియు సూచనలు చేయడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దేవాలయాలకు గుర్తింపు లేకపోవడాన్ని మనం చూడడం జరిగింది. దేవాలయాలు ఆంధ్ర ప్రాంతంలోనే ఉన్నాయి తప్ప తెలంగాణ ప్రాంతంలో ఒక్క దేవాలయానికి ప్రాధాన్యత ఉందని చెప్పుకోలేకపోయాము. మన గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా దైవభక్తి పరుడు. వారు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని, తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దాలని కంకణబద్ధులైనారు. ఆ నిర్మాణం కొనసాగించిన తర్వాత తెలంగాణలోని దేవాలయాల పట్ల ముఖ్యమంత్రిగారికి ఉన్న ఆసక్తిని అందరు గమనించారు.

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామివారి గుడి ఒక్కటే కాకుండా, వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికికూడా దాదాపు 400 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ సంవత్సర బడ్జెట్‌లో యాదగిరి గుట్టకు, రూ.250 కోట్లు, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి రూ.100 కోట్లు కేటాయించారు. అదే విధంగా 26వ తేదీన రాముల వారి కళ్యాణం ఉంది. భద్రాచలక్షేత్రాన్ని కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. బాసర పుణ్యక్షేత్రానికి కూడా రూ.50 కోట్లు కేటాయించడం జరిగింది. ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికికూడా రూ.50కోట్లు, కాళేశ్వరానికి రూ.25 కోట్లు కేటాయించాము. ఈ విధంగా ప్రసిద్ధి చెందిన దేవాలయాన్నింటిని పునరుద్ధరించి భక్తులకు సౌకర్యం కల్పించే విధంగా ముఖ్యమంత్రి గారు చేస్తున్న ప్రయత్నం సఫలీకృత-మౌతుందని తెలియజేయడం జరుగుతుంది.

గోదావరి పుష్కరాలు ఒక చరిత్రను సృష్టించాయి. గతంలో పుష్కరాలంటే రాజమండ్రి అనే పేరు చెప్పేవారు. పుష్కరాలంటే బాసర నుండి, నిజామాబాదు జిల్లా కందకూరు నుండి మొదలై భద్రాచలం వరకు గోదావరి నదిలో భక్తులు బ్రహ్మాండమైన పుష్కర స్నానం చేసి, మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్క అధికారి శ్రద్ధ చూంచి గోదావరి పుష్కరాలను విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. అదే విధంగా కృష్ణా పుష్కరాల విషయంలో కూడా ప్రతి ఒక్కరు ప్రశంసించడం జరిగింది. గిరిజనులకు ఆరాధ్య దైవాలైనటువంటి సమ్మక్కసారక్క జాతరకు దాదాపు కోటి ఇరవై ఐదు

లక్షల మంది భక్తులు రావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా, తెలంగాణ వస్తే దేవతలకు బెల్లం నమర్పించుకుంటానని చెప్పిన విధంగా మొక్కు చెల్లించుకోవడం జరిగింది.

3.00 మ. గౌరవ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు కూడా రావడం జరిగింది. చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి రావంత్ సింగ్ గారు కూడా రావడం జరిగింది. రెండు జాతరలను బ్రహ్మాండంగా నిర్వహించుకున్నాము. ఇప్పటికి 12,302 దేవాలయాలు ప్రభుత్వపరంగా నమోదయ్యాయి. రికార్డుల ప్రకారం ఇప్పుడున్న దేవాలయాలకు సంబంధించిన భూమి 87,230 ఎకరాలు ఉన్నది. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా భూసర్వే చేసి దాదాపు 75వేల ఎకరాల భూమిని దేవాలయాలకు రాయడం జరిగింది. రాబోయే రోజుల్లో ఆ పట్టాదారు పుస్తకాలను ఇచ్చే ప్రయత్నం చేస్తాము. మన ఆధీనంలో ఉన్నవి కాకుండా ఆధీనంలో లేని భూములకు ఎండోమెంట్ ట్రైబ్యునల్‌లో కేసులు జరుగుతున్నాయి. ఆ భూములన్నీ స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది. దాదాపు 1146కేసులు ఎండోమెంట్ ట్రైబ్యునల్‌లో జరుగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం కానీ, ఇంకా దేనికోసమైనా ఎండోమెంట్ స్థలాలను ఉపయోగించుకోవాలంటే కోర్టు పర్మిషన్ తీసుకోవాలని ఆదేశాలు కూడా ఇచ్చాము. పెద్ద దేవాలయాలు కాకుండా చిన్న, చిన్న దేవాలయాలు, గ్రామాల్లో ఉన్న దేవాలయాలకు, ఇప్పటికి వెయ్యి దేవాలయాలకు కామన్ గుడ్‌ఫండ్ క్రింద నిధులు మంజూరు చేయడం జరిగింది. గతంలో 33శాతం కాంట్రిబ్యూషన్ ఉంటే, తెలంగాణలో కాంట్రిబ్యుషన్ తక్కువ కడుతారు, ఎక్కువ డబ్బుల ఉండవని చెప్పి, 20శాతం కాంట్రిబ్యూషన్‌కు తగ్గించి, దాదాపు రూ.200కోట్లతో వెయ్యి దేవాలయాలు పునరుద్ధరణ చేయాలనే కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

గతంలో వీకర్ సెక్షన్ కాలనీలో రూ.3లక్షలతోనే ఒక దేవాలయం నిర్మించాలనే నిబంధన ఉండెను. దాన్ని సడలింపు చేసి రూ.10లక్షలతో ఒకదేవాలయం నిర్మించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. చాలా దేవాలయాల కోసం నిధులు మంజూరు కూడా చేయడం జరిగింది. చాలీచాలని జీతభత్యాలతో అర్చకులు పొట్టచేతపట్టుకొని మాకు దక్షిణ తప్ప, జీతాలు రావడం లేదని గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎన్నోసార్లు విన్నవించుకుంటే ముఖ్యమంత్రి గారు వారితో సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 6500 మంది అర్చకులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చకులకు కూడా జీతభత్యాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పిన తర్వాత, ప్రస్తుతం 4770మంది అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలనే నిర్ణయం జరిగింది. నెల లోపల దాదాపు 5000మందికి జీతభత్యాలను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వచ్చే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ట్రెజరీ ద్వారా 010 పద్దు క్రింద అది పాజిబుల్‌కాదు, రోస్టర్ సిస్టమ్ రిజర్వేషన్‌లో వాళ్లు సెలక్ట్ కాలేదు కాబట్టి ఆపద్ధతి ద్వారా మనం చేయలేమని అధికారుల ద్వారా ఎన్నోసార్లు లీగల్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

గతంలో 1805 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాల క్రింద రూ.2500లు ఇచ్చేవారు. పూజారికి రూ.1500, రూ.1,000 ధూప, దీప, నైవేద్యానికి ఇచ్చేవారు. ధూప, దీప నైవేద్యాలు తీసుకుంటున్న పూజారులతో ముఖ్యమంత్రిగారు మాట్లాడి, రూ.6000 ధూప, దీప, నైవేద్యం కోసం ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొత్తం రూ.6,000ల్లో రూ.2,000లు ధూప, దీప, నైవేద్యానికి, రూ.4,000లు పూజారికి ఇచ్చే విధంగా పొందుపర్చడం జరిగింది. 1805 దేవాలయాలకే కాకుండా కమిటీ సభ్యులందరితో నిర్ణయం జరిగిన విధంగా మూడు వేల దేవాలయాలను కూడా ధూప, దీప, నైవేద్యం క్రిందకు తీసుకురావాలని ఇచ్చిన ధరఖాస్తులన్ని కూడా కాల్‌ఫర్ చేయడం జరిగింది. మొత్తం 5500 దేవాలయాలకు సంబంధించిన అప్లికేషన్లు రావడం జరిగింది. వాటిని వెరిఫై చేసి, హైదరాబాద్ మినహాయించి, మిగిలిన పాత తొమ్మిది జిల్లాలకు ధూప, దీప, నైవేద్య స్కీమ్ వర్తించే విధంగా ప్రయత్నం జరుగుతున్నది. రానున్న రెండు నెలల్లో దాదాపు 5వేల మంది అర్చకులకు, సుమారు పదివేల దేవాలయాలకు ఆ విధంగా ప్రతి గుడిలో కనీసం ఒక్కరికైనా ప్రభుత్వ పరంగా సహాయం చేస్తున్నాము. గతంలో ఎప్పుడూ ఇటువంటి వైభవం లేకుండెను. మన గౌరవ ముఖ్యమంత్రి ద్వారానే ఈ వైభవం రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని పూజారులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా కార్యక్రమాలను చేస్తున్నదని వారు అంటున్నారు. పండుగ సందర్భంగా ఏ దేవాలయానికివెళ్లినా కానీ భక్తులు పెద్దయెత్తున రావడం జరుగుతున్నది. వాళ్ల సౌకర్యార్థం ఇంకా ఎన్ని చేసినా తక్కువే అనే విధంగా ప్రభుత్వం కూడా సహకరిస్తున్నది. భక్తులు కూడా అదేవిధంగా సహకరిస్తున్నారు.

రామచంద్రారెడ్డిగారు కొన్ని విషయాలను ప్రస్తావించారు. దేవాలయాల భూములను ఎస్‌సి, ఎస్‌టిలకు ఇవ్వాలని సభ్యులు సూచించారు. కోర్టుపర్మిషన్ ఇస్తే తప్ప మేము ఎస్‌సి, ఎస్‌టిలకు ఆ భూములు ఇవ్వడానికివీలులేదు. దీనిగురించి ఏదైన ప్రతిపాదన ఉన్నట్లయితే మేము పంపడం జరుగుతుంది. 75వేల ఎకరాల భూమిలో ఎన్నో మంచి కార్యక్రమాలను చేయడానికి అవకాశం ఉంటుంది. అర్కియాలజీ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్న కొలనుపాక దేవాలయం, జైన్ మరియు ఇతర శివాలయ దేవాలయాల వాటి

గురించి వారు ప్రస్తావన చేయడం జరిగింది. అర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న వాటిని మనం ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తీసుకోలేదు కాబట్టి కేంద్రప్రభుత్వం ద్వారా వాటికి నిధులు వచ్చే విధంగా మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంటుంది. సంద్ర వెంకటవీరయ్యగారు భద్రాచలం దేవాలయ అభివృద్ధి గురించి అడిగారు. దాని కోసం ఇప్పటికే రూ.100 కోట్లతో ప్రణాళికలు రూపొందించుకున్నాము. ముఖ్యమంత్రిగారు, చినజియర్ స్వామిగారు వాటిని చూసి ఆమోదించారు కాబట్టి, త్వరలోనే ఆ కార్యక్రమాన్ని మొదలుపెడతాము.

ఖమ్మంలోని జములాపూర్ వెంకటేశ్వరస్వామి దేవాలయం, ఇతర దేవాలయాలకు సంబంధించిన భూములు ఎక్కువగా గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి. గిరిజనుల ఆధీనంలో భూములున్నాయని కలెక్టర్‌కు కూడా చెప్పడం జరిగింది. ఆభూములన్నీ కూడా ప్రతిసంవత్సరం లీజుకు ఇచ్చినట్లయితే, ఆ దేవాలయాలు ఆర్థికంగా బలపడే విధంగా ఉంటాయని సభాముఖంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరు అడిగిన ప్రశ్నలకు సంతృప్తిగా సమాధానం ఇవ్వడం జరిగింది కాబట్టి దేవాదాయశాఖ ప్రవేశ పెట్టిన రూ.1,59,29,38,000 పద్దుకు గౌరసభ్యులు మీ ద్వారా ఆమోదం తెలపాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న(అటవీ శాఖ మంత్రి):– అధ్యక్షా, గౌరసభ్యులు రామచంద్రారెడ్డిగారు హరితహారం ప్రేమికులు. వారు చాలా ఉత్తమమైన ఉపన్యాసం ఇచ్చారు. హరితహారం కార్యక్రమానికి వారు గతం నుంచి కూడా పెద్దమొత్తంలో సహకరిస్తున్నారు. వారికి ముందుగా ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసుకుంటున్నాను. వారు కొన్ని సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. అటవీ ప్రాంతంలోని అటవీ సంపదతోనే ఆదివాసులు, గిరిజనుల జీవన విధానం దానిపైనే కొనసాగుతున్నది. మళ్లీ పాత విధానాన్ని పునరావృతం చేయడానికి అడవుల్లో ఖాళీగా ఉన్న భూముల్లో పండ్లు, ఫలాల చెట్లను పెంచాలని వారు సలహా ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం నుంచే ప్రతి నియోజకవర్గంలో, ప్రతి జిల్లాలో ఖాళీగా ఉన్న అటవీ ప్రదేశాన్ని గుర్తించి పండ్లు, ఫలాల చెట్లను పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం ఇంకా పెద్దమొత్తంలో ఆ కార్యక్రమం చేయబోతున్నాము. ఆ చెట్లు పెరిగి ఫలాలు వచ్చేంతవరకు కూడా కోతుల విషయంలో చాలా ఇబ్బంది ఉంటున్నది. సభ్యులు కోతుల విషయంలో కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది. నిర్మల్ జిల్లాలోని చించోలిలో కోతులకు పునరావాస కేంద్రాలను ఒకకోటి యాభై లక్షల రూపాయలతో నిర్మాణం చేయడం జరిగింది. 2018వ సంవత్సరం మే నాటికి దానిని ప్రారంభిస్తాము. కోతుల విషయంలో ప్రజలు ఫిర్యాదులకు అనుగుణంగా ఇటువంటి కార్యక్రమాలను తీసుకుంటున్నాము.

3.10 మ. అధ్యక్షా, దానిలో భాగంగానే ప్రీ అండ్ పోస్ట్ ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా, యానిమల్ ప్రీ స్టోర్ బిల్డింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, చించోలిలో కోతుల బెడదను నివారించడం కోసం గృహాలను ఏర్పాటు చేయడంతోబాటు ఒక రీసెర్చ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ నగరంలో ల్యాక్సోరస్ అనే సంస్థ ద్వారా కోతుల బెడదను ఏ విధంగా అరికట్టాలని కెమికల్ స్టెరిలైజేషన్ కొరకు రూ.150 కోట్లతో ప్రపోజల్ తయారు చేయడం జరిగింది. కోతుల బెడద వలన రైతుల పంటలు నాశనమవుతున్నాయి. రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లు ఇండ్లలో భోజనాలు చేయడానికి కూడా ఇబ్బందిగా ఉన్నదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇవన్నీ ఏర్పాటు చేసుకున్నప్పటికీ, ఈ సమస్య ఏక్కడైతే ఉధృతంగా ఉన్నదో అక్కడ మా అటవీ శాఖ అనుమతితో లోకల్ బాడీస్ ద్వారా కోతులను పట్టుకోవడానికి అనుమతులివ్వడం జరుగుతోంది. ఈ విధంగా కోతుల బెడదను నివారించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము. ఆ విధంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపైన సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా ఇప్పటికే ఆరెండు డిపార్ట్‌మెంట్లకు ఫండ్ ఇచ్చి, రీసర్చ్ చేయడం జరుగుతోంది. అతిత్వరలోనే ఆ సంస్థ ద్వారా నివేదికలు వచ్చిన తరువాత తగు చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

సభ్యులు వెంకట వీరయ్యగారు హరతహారం ద్వారా ఎన్ని మొక్కలు నాటారని అడిగారు. మూడు సంవత్సరాల్లో 81 కోటి 62 వేల మొక్కలను నాటడం జరిగింది. వాటి సంరక్షణ విషయంలో 30 కోట్ల మొక్కలకు జియోట్యాగింగ్ చేయడం జరిగింది. అటవీ శాఖకు సంబంధించిన సర్వైవల్ రేట్ 70 శాతం, ఇతర శాఖలకు 60 శాతం ఉన్నది. దానితోబాటు రైతులకు ఫారెస్ట్ అండ్ రెవెన్యూ విషయంలో కూడా కొన్ని సమస్యలున్నాయి. పార్ట్–బిలో భూ ప్రక్షాళన కార్యక్రమం ద్వారా ఈ సమస్యను తీసుకోవడం జరుగుతోంది. ఆర్.ఒ.ఎఫ్.ఆర్. విషయంలో గౌరవ వెంకట వీరయ్య గారు అడిగినట్లుగా కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారంగానే ఆర్.ఒ.ఎఫ్.ఆర్. పట్టాలివ్వడం జరుగుతోంది. దానితో ఫారెస్ట్ శాఖకు సంబంధం ఉండదు. ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు మాత్రమే సంబంధం ఉంటుంది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారమే జరుగుతున్నాయని తెలియజేసుకుంటున్నాను.

ఈ తరం నష్టపోయినా భవిష్యత్ తరాలవారు నష్టపోకూడదని మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచనతో గౌరవ శాసన సభ్యులందరి నియోజకవర్గాల్లో 4,200 నర్సరీలను ఏర్పాటు చేయడం

జరిగింది. కాబట్టి, నియోజకవర్గంలో తిరిగినప్పుడు మా ఫారెస్ట్ నర్సరీలను ఇన్స్పెక్షన్ చేసి అక్కడ ఇంకా మొక్కలు నాటే అవసరముండి ప్రజలు డిమాండ్ చేస్తే, ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకుని వస్తే, ప్రజలు కోరుకున్న మొక్కలను సరఫరా చేయడానికి అవకాశముంటుంది. కాబట్టి, గౌరవ శాసనసభ్యులందరూ మీ, మీ నియోజకవర్గాల్లో పెట్టిన మొక్కల సంరక్షణతోబాటు రాబోయే సంవత్సరంలో ఇంకా పెద్దఎత్తున ఫారెస్ట్లో కూడా మొక్కలు పెట్టడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గౌరవ సభ్యులు సూచించిన అన్ని కార్యక్రమాలు రాబోయో రోజుల్లో చేస్తామని తెలియజేసుకుంటూ, డిమాండ్ నెంబర్.29 పర్యావరణ అడవులు మరియు శాస్త్ర సాంకేతిక పద్దును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్ చేనేత జౌళి శాఖ పద్దు మీద గౌరవ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి గారు, అజయ్ గారు, సండ్ర వెంకట వీరయ్యగారు, ఇంకా చాలామంది సభ్యులు ప్రసంగించడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పారిశ్రామికీకరణ పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి తెలంగాణ రాష్ట్రఏర్పాటు ప్రాతిపదికన నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఉన్నది. నియామకాలు, ఉపాధి కల్పన అనేవి ప్రభుత్వ రంగంలో ఎంత చేసినా పరిమితంగానే ఉంటుంది. కాబట్టి, ప్రైవేట్ రంగం ద్వారా పెట్టుబడులను ప్రొత్సహించడం, ఉపాధి కల్పన పెద్దఎత్తున జరగడం, తద్వారా తెలంగాణ యువతకు ఉపాధి కల్పనా అవకాశాలు పెరగాలనే సదాశయంతో ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించి, భారతదేశం మొత్తంలో ప్రపంచంలో ప్రసంశిస్తున్న తెలంగాణ టీఎస్ఐపాస్ విధానాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో తీసుకురావడం జరిగింది. టీఎస్ఐపాస్. విధానం ద్వారా కేవలం పరిశ్రమలను ఆకర్షించడమే కాకుండా ఈనాడు కేంద్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు కలిపి ప్రతిసంవత్సరం రాష్ట్రాలకు ర్యాంకింగ్ను ఇస్తున్నాయి. సరళ తర వ్యాపార నిర్వహణ అంటే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజ్నెస్లో భాగంగా ర్యాంకింగ్లు ఇస్తారు. ఆ ర్యాంకింగ్లో కూడా మన తెలంగాణ ప్రభుత్వం కొత్తరాష్ట్రం, కొత్త ప్రభుత్వమైనప్పటికీ, చాలా బ్రహ్మాండంగా తీసుకొచ్చిన సమూలమైన సంస్కరణల వల్ల నెంబర్వన్ స్థానాన్ని తెలంగాణ రాష్ట్రం సాధించిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కేవలం పెద్ద పారిశ్రామికవేత్తలకే కాకుండా, చిన్న సూక్ష్మ తరహా పారిశ్రామిక వేత్తల పరిశ్రమలకు పెద్ద పీటవేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ఉపాధి కల్పనపై దృష్టిపెట్టి ముందుకు దూసుకుపోతున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. టీఎస్ఐపాస్.లో భాగంగా స్థానికంగా పరిశ్రమలు స్థాపించే వారికి పెద్దఎత్తున రాయితీలివ్వడం జరుగుతోంది. అందులో క్యాపిటల్ సబ్సిడీ, విద్యుత్ వాడకం మరియు అమ్మకం పన్ను పైన రాయితీ ఉంటుంది. పావలా వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమం, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా అదనంగా పదిశాతం పెట్టుబడి రాయితీని, దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి చాలా పెద్ద మొత్తంలో రాయితీలివ్వడం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు ఎన్ని రాయితీలిచ్చారని కొంతమంది గౌరవ సభ్యులు అడిగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు 10,198 పరిశ్రమలకు రూ.1,658 కోట్ల 98 లక్షల రాయితీలను మంజూరు చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా టీ ప్రైడ్ అనే పథకం ద్వారా దళిత, గిరిజన మహిళా పారిశ్రామిక వేత్తలను, షెడ్యూల్డు కూలాలకు సంబంధించిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి 8,994 పరిశ్రమలకు ఇప్పటివరకు రూ.542 కోట్లు, 57వ షెడ్యూల్డు తెగలు, గిరిజన పారిశ్రామికవేత్తల కోసం 7,976 పరిశ్రమలకు గాను, రూ.343 కోట్ల 48 లక్షలు రాయితీ రూపంలో మంజూరు చేయడం జరిగింది.

అలాగే, కొంతమంది గౌరవసభ్యులు మాట్లాడుతూ, కొత్త పరిశ్రమలను మీరు ఆహ్వానిస్తున్నారు, పెట్టుబడులకు రాయితీలిస్తున్నారు, కానీ, మూతపడ్డ పరిశ్రమల పరిస్థితి ఏమిటని అడిగారు. సిరిపూర్ పేపర్ మిల్లు వల్ల ఆ పట్టణానికి కాగజ్ నగర్ అనే పేరు వచ్చింది. ఈ విషయంలో ప్రత్యేకంగా మన గౌరవ శాసనసభ్యులు కోనేరు కొనప్పగారి చొరవను మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఎందుకంటే, కాలికి బలపం కట్టుకుని ఒకఆఫీసు కాదు హైదారాబాదులో పరిశ్రమల శాఖ చుట్టూ సందర్భం వచ్చిన నాడు బెంగుళూరు, దిల్లీ, కోల్కత్తా వరకు వెళ్లి పునరుద్ధరణ పట్ల ఏ పారిశ్రామిక వేత్తలు ఆసక్తిగా ఉన్నారో, వారిని తీసుకొచ్చి మా పరిశ్రమ శాఖకు అప్పజెప్పి, మీరు తప్పకుండా ఈ పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని చెప్పి, ప్రత్యేకమైన చొరవ చూపించిన కోనప్ప గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈనాడు వారి కృషివల్ల ప్రభుత్వ ముద్దతు వల్ల సిరిపూర్ పేపర్ మిల్ తిరిగి ప్రారంభం కాబోతున్నదని సంతోషంగా, సగర్వంగా విన్నవించుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వారి కోసం ప్రత్యేకంగా రాయితీలిచ్చి మరొక ప్రత్యేమైన విధానాన్ని తీసుకొచ్చి మూతపడ్డ పరిశ్రమలను తెరిపించే ప్రయత్నం చేస్తున్నాము. సిరిపూర్ కేవలం మచ్చుకు మాత్రమే నల్గొండ జిల్లాలో ఉన్న మూతపడ్డభీమా సిమెంట్స్

పరిశ్రమకు ప్రత్యేకంగా రాయితీలిచ్చి తెరిపించాము. ఎమ్.ఎస్.ఎమ్.ఇ. అని కేంద్ర ప్రభుత్వ రంగంలో మధ్య మరియు సూక్ష్మ తరహా పారిశ్రామికవేత్తల కోసం ఒకప్రత్యేకమైన మినిస్ట్రీ ఉన్నది. గతంలో కలరాజ్ మిశ్రా అనే మంత్రిగారు ఉండేవారు. తెలంగాణ ప్రభుత్వం యొక్క కొత్త ఆలోచన విధానాన్ని వారి ముందుంచాము. భారతదేశంలో 29 రాష్ట్రాలుంటే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారిగా ఏ చిన్న సూక్ష్మ పరిశ్రమలు సిక్ అయ్యి వెంట, వెంటనే ఖాయిలా పడుతుంటాయో వాటిని పునరుద్ధరించడానికి ఇండస్ట్రీయల్ హెల్త్ క్లినిక్ పేరిట మొట్టమొదటిసారిగా విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వమని వారికి చెబితే మనస్ఫూర్తిగా అభినందించారు. కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని చెప్పినప్పటికీ, మాట మాత్రమే చెప్పారు కానీ ఇప్పటివరకు వారి నుంచి ఎటువంటి మద్దతు రాలేదు. దానిలో భాగంగా మాటలు కోటలు దాటుతాయి కానీ, చేతలు దాటవు. పారిశ్రామిక హెల్త్ క్లినిక్‌కు సంబంధించి ఇప్పటికీ బ్యాంకులతో స్టేట్‌లెవల్ మీటింగ్ పెట్టివారికి ప్రతి నెల, ప్రతి జల్లా కేంద్రంలో కలెక్టర్లతో సహా కలిపి టౌన్ హాల్ మీటింగ్ మాదిరిగా కండక్ట్ చేసి స్థానికంగా ఉండే పరిశ్రమలు చిన్న సూక్ష్మతరహా పరిశ్రమలకు చేయుతనిచ్చే విధంగా ఆదేశాలివ్వడం జరిగింది.

3.20 మ. ఇప్పటి వరకు మొత్తం 1,730 పరిశ్రమలు ఖాయిలా పడబోతున్నాయో వాటిని incipient sick అంటారు. ఇంకా సిక్ కాకుండా, సిక్ అయ్యే దశలో ఉన్నవాటిని తీసుకొని Techno Economic Viability Studies (TEVS) బ్యాంకులు చేయకుండా నిర్ధాక్షిణ్యంగా సర్ఫేస్ యాక్ట్ తీసుకొచ్చి వారు ఏ విధంగా Non Performing Assets (NPAS) ను డిక్లిర్ చేస్తున్నారో ఆ విధంగా చేయకుండా తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లీనిక్ ద్వారా ఇప్పటి వరకు 1730 బ్యాంకులతో సంయుక్తంగా వాటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నాము. వాటితో పాటుగా తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ కోసం 50కోట్ల రూపాయల కార్పస్ నిధిని కేటాయించి ప్రత్యేకంగా ఒక కంపెనీ పెట్టి వాటి ద్వారా చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలకు మద్దతు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. భారతీయ జనతా పార్టీ పాలనలో ఉన్న 21 రాష్ట్రల్లో ఎక్కడా ఈ విధంగా చేయలేదనే విషయాన్ని భారతీయ జనతా పార్టీ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. దీనిలో కేంద్ర ప్రభుత్వం యొక్కవాటా గానీ, సహాయంగానీ ఒక్కపైసా కూడా లేదని గుర్తు చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లాము, ఆర్‌బిఐ గవర్నర్ గారిని కలిసి మాట్లాడాము మీరు విజయ్ మాల్యా, నీరవ్ మోది లాంటి పెద్ద, పెద్ద వారు దేశాన్ని వదిలి పెట్టి పారిపోతుంటే పట్టించుకోరు కానీ, చిన్న, సూక్ష్మ పరిశ్రమల వారు కనీసం ఒకటి, రెండు నెలలు అప్పు కట్టకపోయిన నిర్ధాక్షిణ్యంగా సర్ఫేస్ యాక్ట్‌ను ప్రయోగించి బ్యాంకులు దుర్వినియోగం చేస్తున్నాయి. ఇది మంచిది కాదు. భారత దేశానికిఅన్నం పెడుతున్న రైతుకు రుణాలు మాఫీ చేస్తామంటే మీరు మద్దతు ఇవ్వలేదు. కనీసం దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్న చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలు పట్ల బ్యాంకుల వైఖరి మార్చుకొమ్మని చెప్పినా కూడా ఎలాంటి స్పందన లేదు. రఘురామ్ రాజన్ గారు ఉన్నప్పుడు కలిసి విజ్ఞప్తి చేశాము, తరువాత ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్ గారిని ప్రత్యేకంగా ముంబాయ్ వెళ్లి కలిసి విజ్ఞప్తి చేశాము. సర్ఫేస్ యాక్ట్ మంచిది కాదు, సర్ఫేస్ యాక్ట్‌ను బ్యాంకులు దుర్వినియోగం చేస్తున్నాయని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు రాంచంద్రారెడ్డి గారు మాట్లాడుతూ దాదాపు ఏడు వేలు చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయనేసంకేతమిచ్చారు. దీనికికారణం బ్యాంకు వారు రుణాలు ఇవ్వకుండా చిన్న పరిశ్రమల వారిని సతాయిస్తున్నారు.

స్టాండ్ అప్, స్టార్టప్ ఇండియా అన్నారు. SEBI మానిటరింగ్ చేస్తుందని అన్నారు. ఎక్కడా ఏమి జరగలేదు. దాన్ని మానిటరింగ్ చేసే వ్యవస్థ లేదు. ఆర్‌బిఐ పట్టించుకోదు, ఆర్‌బిఐ ఆదేశాలను బ్యాంకులు పట్టించుకోవు. సర్ఫేస్ యాక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలను కాపాడడం లేదు. రాష్ట్రాలు పోయి విన్నవించుకుంటే స్పందన లేదు. రాష్ట్రప్రభుత్వం మీద విమర్శలు చేయడం కాదు, ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో గమనించండి. కేంద్ర ప్రభుత్వం ఏం చేయాలో అలోచించండి. కేంద్ర ప్రభుత్వం ఏమి చేయడం లేదో గమనించండి. అధ్యయనం చేసి మాట్లాడాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో టిఎస్ఐపాస్ విధానం ద్వారా దాదాపు 6,200ల కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ, చాలా మంది ఈ దేశంలో పారిశ్రామిక సదస్సులు పెట్టడం, గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లను అన్ని రాష్ట్రాలు పెట్టడమనేది ఫ్యాషన్‌గా మారిపోయింది. ఆ సదస్సులో అన్ని లక్షల కోట్లు, ఇన్ని లక్షల కోట్ల ఒప్పందాలు కుదిరాయి అని తెల్లారి పత్రికల్లో వేస్తారు. మేము అలాంటి పబ్లిసిటీ మీద దృష్టి పెట్టలేదు. మన రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలను ఎప్పటిలోగా ప్రారంభించాలి, వాటికి తగినట్లుగా మానవ వనరులను ఏ విధంగా అందివ్వగలమనే విషయాలపైనా దృష్టిపెట్టి 6,200 యూనిట్లకు పర్మిషన్ ఇస్తే, ఇప్పటికే దాదాపు 3,000 యూనిట్లు తమ కార్యాకలాపాలను, ఆపరేషన్‌ను ప్రారంభించాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒప్పందాలు చేసుకొని రావడమే కాకుండా, వాటిలో ఎన్ని డెలివరీ అయ్యాయి, ఎన్ని గ్రౌండ్ అయ్యాయనే విషయం ముఖ్యమనే విషయాన్ని గమనించాలని గౌరవ

సభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వారు బిల్ట్, ఏపీ రేయాన్స్ గురించి చెప్పారు. గతంలో ఏపీ రేయాన్స్ అనేవారు ఇప్పుడు బల్లాపూర్ ఇండస్ట్రీస్‌వారు తాపర్ ఇండస్ట్రీస్‌వారు వరంగల్‌కేంద్రంగా నడుపుతున్న సంస్థ. ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తోందో ఒక ఉదాహరణ ద్వారా వివరిస్తాను. ఈ బిల్ట్ విషయంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు స్వయంగా తానే విజయవాడకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని కలిసి ఆ బిల్ట్ పరిశ్రమను పునఃప్రారంభించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధి ఇదని తెలియజేస్తున్నాను. మహబూబాబాద్ ఎంపి సీతారాం నాయక్ గారు, గౌరవ మంత్రి చందులాల్‌గారు పలు సందర్భాల్లో అటు గ్రాఫింగ్ వారితోను, పారిశ్రామిక వేత్తలతో, యాజమాన్యంతో మాట్లాడి ఐటిసి సంస్థలను కాకపోయిన, కనీసం పేపర్ పరిశ్రమలనైనా అక్కడ ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా బిల్ట్‌కార్మికులకు ఒకమాట ఇస్తున్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారు కెబినెట్‌లో మాకు ఆదేశాలు ఇచ్చారు. ఎలాగైతేసిరిపూర్ పేపర్ మిల్‌కోసం ప్రత్యేకమైన రాయితీలు ఇచ్చి దాన్ని పునఃప్రారంభించినారో అదే పద్ధతిలో బిల్ట్ మీద దృష్టి పెట్టమని చెప్పడం జరిగింది. సిర్పూర్ ప్రారంభించాము. ఇప్పుడు బిల్ట్‌మీద దృష్టిపెడతాము తప్పకుండా దానికిన్యాయం చేయిస్తామని గౌరవసభ్యులకు నేను మనవి చేస్తున్నాను. పరిశ్రమలు బ్రహ్మాండంగా వస్తున్నాయి. కానీ, గౌరవసభ్యులు మాట్లాడిన తీరు బాధకల్గించింది. హైదరాబాద్ మహానగరం బల్క్ డ్రగ్స్‌కి, లైఫ్ సైన్స్‌కి మరియు ఫార్మాస్యూటికల్స్‌కి, వ్యాక్సిన్స్‌కి భారతదేశంలోనే కాకుండా, ప్రపంచంలోనే ఒకపేరెన్నికగల నగరంగా ఎదిగి, ఒకస్థాయికి వచ్చింది. ఫార్మాస్యూటికల్ మరియు బల్క్ డ్రగ్స్ పరిశ్రమలను భవిష్యత్‌లో విస్తరించవద్దనే దిశగా మిత్రులు మట్లాడారు. అలా మాట్లాడడం మంచిది కాదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు సమస్యలు ఉన్న మాట వాస్తవమే. రాంచంద్రాపురంలోగాని, పటాన్ చెరువు ప్రాంతంలో, పాశమైలారంలో గాని, ఇంకా కొన్ని ప్రాంతాలలో పారిశ్రామికవాడలు గతంలో ఎక్కడైతే బల్క్‌డ్రగ్స్ ఇండస్ట్రీస్ ఉన్నాయో అక్కడ కొంత కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ఎలుకలు ఉన్నాయనీ ఇల్లు తగులబెట్టుకుంటామా? సమస్యలుంటే పరిష్కరించుకోవాలి. సమస్యలుంటే కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విజ్ఞానం వినియోగించుకొని ఏ విధంగా వాటిని పరిష్కరించుకోవాలనే ఆలోచన చేయాలి. ఎదుగుతున్న పరిశ్రమలను దెబ్బకొట్టే విధంగా చేయకూడదు. మీరు గౌరవమైన జాతీయ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ, అత్యున్నత వేదికైన చట్టసభల్లో ఉండి మాట్లాడుతున్నారు. అది మా విధానం కాదు. కేంద్ర ప్రభుత్వాన్ని కుడా మేము అడుగుతాం. పులిచర్ల ఫార్మాసీటీ ఆపుతాం అంటే ఇది ఏ విధంగా భావ్యమో దయచేసి మీరు ఆలోచించండి. ఏ విధమైన సందేశం ఇస్తున్నారు? ప్రభుత్వం కష్టపడి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించి మన పిల్లలకు ఉపాధి కల్పించడం కోసం ప్రయత్నం చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిశ్రమలు రాకుండా అపుతామంటే ఇది ఏ రకమైన సందేశం. ఈ తెలంగాణలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న పిల్లలకి, పెట్టుబడులతో వస్తున్న పరిశ్రమలకి ఏ విధంగా సందేశం ఇస్తున్నామో ఈ వేదిక ద్వారా అలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను. మన రాష్ట్రాన్ని మనమే చిన్న చూపు చూసుకునే విధంగా, కించపరిచే విధంగా ఎవరు మాట్లాడినా మంచిది కాదు. అందులో కూడా సమస్యలున్నాయి, నేను కాదనడంలేదు.

పర్యావరణం అనుమతుల విషయానికి వస్తే, కేంద్రంలో Ministry of Environment and Forests వారి ఆధ్వర్యంలో ఒక కమిటి ఉంది. ఆ కమిటి ఏ పరిశ్రమ పెట్టాలన్న వారి వద్దకు వెళుతుంది. పబ్లిక్ హియరింగ్ అయిన తరువాత అక్కడున్న సమాచారం క్రోడీకరించి ఆ సమాచారం మొత్తాన్ని ఢిల్లీకి పంపి, ఆ కమిటిలో వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్‌పర్ట్స్ అందరు కలిసి అలోచన చేసి నిర్ణయం తీసుకుంటారు. బాధాకరమైన విషయమేమంటే, వారు కూర్చున్నప్పుడు మా అధికారులందర్ని పిలిచి వారికున్న అనుమానాలను అడిగారు. పులిచర్ల ఫార్మా కాలుష్యానికి సంబంధించి చాలా ముఖ్యమైన విషయం ఇది. ఆ ప్రాంతంలో కాలుష్యం రాకుండా మీరు ఎం చేస్తారనే విషయాన్ని సభ్యులు లెవనేత్తారు. ఎందుకంటే మనం అనుకుంటున్న ఫార్మాసిటీ అంత ఆషామాషి కాదు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ కాబోతోంది. **19,333** ఎకరాల్లో అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచంలోనే అతి పెద్ద state of the art facility కాబోతోంది. కాబట్టి, మేము ప్రపంచంలోని అత్యున్నత ప్రమాణాలతో కట్టాలనుకున్నప్పుడు కాలుష్యం గురించి అలోచించకుండానే నిర్మిస్తామా? ప్రపంచంలోనే పేరెన్నికగల మాస్టర్ ప్లానర్స్ ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో అమెరికా, చైనా లాంటి దేశాల్లో, యూరప్ లాంటి ఖండంలో సైన్స్ సిటిలకు ఫార్మాసిటిలకు, అక్కడ ఏర్పడుతున్న పారిశ్రామిక పార్కులకు ప్లానింగ్ చేస్తున్న సుర్భాన జురాంగ్ అనే సింగపూర్ సంస్థను మాస్టర్ ప్లానింగ్‌కోసం పెట్టుకున్నాం. 19,000 ఎకరాలను వేరే ఆలోచనతో తీసుకోవడంలేదు. లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించే ఒక పార్కు. దానితోపాటుగా అందులో Research and development, manufacturing జరగాలి, ఇక్కడే మానవ వనరులు ఉండే విధంగా ఫార్మా యూనివర్సిటీలు రావాలి. దానితోపాటు బల్క్‌డ్రగ్స్, ఫార్మాస్యూటికల్ పాడైపోతాయనే భయం ఉండేదో, ఆ భయం లేకుండా, ఎవరైతే పరిశ్రమలలో సైంటిస్ట్‌లుగా పనిచేస్తారో, వారికి టౌన్‌షిప్స్, ఇల్లు కట్టుకునే విధంగా live, work, learn and play అనే concept తో వారి పిల్లలు

కూడా అందులో ఉండే విధంగా, వారికి స్కూల్స్ కూడా అందులోనే ఉండే విధంగా, వ్యాపార కార్యకలాపాలు కూడా అందులో ఉండే విధంగా 4లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు సృష్టించే విధంగా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

3.30 మ. దాని పట్ల చాలా లైట్‌గా, సింపుల్‌గా కేంద్ర ప్రభుత్వంతో అపమని చెబుతామంటే మంచిది కాదు కాబట్టి దయచేసి పునరాలోచించాలి, ఎందుకంటే జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ఫెసిలిటీ, అప్లుయెంట్ ట్రీట్‌మెంటు ప్లాంట్ నుంచి ఒక్క చుక్కకూడా భూమిలోకి రాకుండా జెడ్.ఎల్.డి పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్థానికంగా ప్రజలకు ఇబ్బంది కాకుండా, ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ఎక్కడెక్కడైతే ఫార్మా రంగంలో అత్యున్నత ప్రమాణాలతో పార్కులు నిర్మాణం చేస్తున్నారో ఆ 14 దేశాలకు (యూరప్, అమెరికా మొదలైనని) ప్రత్యేకంగా మా అధికారుల బృందాన్ని పంపించి అధ్యయనం చేయించాము. ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శిగా ఉన్న శాంతకుమారి గారు, అప్పుడున్న ఇండస్ట్రీస్ సెక్రటరీ అరవింద్ కుమార్ గారు, TSCISC MD నర్సింహారెడ్డి గార్లను ఒక బృందంగా పంపించాము.

ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలలో ఎవరైతే ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంటు ప్లాంట్ నిర్వాహణలో నిపుణులుగా ఉన్నారో వారిని పిలిపించి పెడుతున్నామే తప్ప, ఆషామాషీగా చేయడం కాదు. గతంలో 30 సంవత్సరాల క్రింద పటాన్‌చెరులో కట్టినట్టు, రాంచంద్రాపురంలో 40 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలు తిరిగి జరుగుతాయనే అనుమానం కానీ, ఇబ్బంది కానీ ప్రజలకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే, ఈ రకంగా మాట్లాడటం మంచిది కాదని పెద్దలకు మనవి చేస్తున్నాను.

ఫార్మాసిటీ నిర్మాణంలో ఏ కుటుంబాలైతే భూములు కొల్పోతున్నాయో తప్పకుండా అ కుటుంబంలోని వారి పిల్లలకు ఫార్మాసిటిలో స్కిల్డ్ ఉద్యోగం ఇస్తామనే హామీని ఈ ప్రభుత్వమిచ్చింది. చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వమైనా పారిశ్రామిక పార్కులు కట్టి ఉండచ్చు కానీ గతంలో ఏ ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకొని ఇంటింటికీ నష్టపరిహారంతోబాటుగా, అదే పార్కులో ఇంటికి ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిన దాఖలాలు లేవు. మీరు (బి.జె.పి) కూడా గుజరాత్‌లో అధికారంలో ఉన్నారు, ఇతర పారిశ్రామిక రంగంలో ముందున్న మహారాష్ట్రలో ఉన్నారు, ఎక్కడైనా పారిశ్రామిక పార్కు కట్టినప్పుడు భూనిర్వాసితుల కుటుంబాలకు, అదే పారిశ్రామిక పార్కులో ఉద్యోగాలు కల్పించిన చరిత్ర ఎక్కడైనా ఉందా అనేది ఒక్కసారి ఆలోచించాలని నేను కోరుతున్నాను. దయచేసి గుడ్డి వ్యతిరేకతతో కాకుండా ఆలోచనతో ముందుకు పోవాలని నేను మిత్రులను కోరుతున్నాను. అత్యున్నత ప్రమాణాలతో జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ఫెసిలిటి కట్టి, దీని కోసం విండ్ ప్లో స్టడీస్ కూడా చేశాము. కెమికల్ ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే విషవాయువుల ద్వారా ఇబ్బంది వస్తోందని బాచుపల్లి ప్రాంతంలో ఉన్న రెసిడెంట్స్ కంప్లెంట్ ఇచ్చారని మా ఎమ్మెల్యే వివేక్ గారు చెబుతుంటారు. బాచుపల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఇష్టారీతిన వ్యవహరిస్తున్న 13 ఫ్యాక్టరీలను మూత వేయించాము. ఎందుకంటే ఖచ్చితంగా పర్యావరణహితంగా పరిశ్రమలు ఉండాలే తప్ప, పర్యావరణానికి నష్టం చేస్తూ, మన భవిష్యత్తు తరాలకు, హైదరాబాదుకు నష్టం చేసే విధంగా ఏ పరిశ్రమ వస్తున్నా కూడా నెలకొల్పడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు. గతంలో కిరణ్ కూమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉండే కాలుష్యకారక పరిశ్రమలను బయటకు తరలించాలని జి.ఓ.యం.యస్.20 ఇచ్చారు. కానీ, అ జి.ఓ అమలు చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాబోయే మూడు నెలల్లోనే 100 పైచిలుకు పరిశ్రమలను బయటకు పంపబోతున్నాం. అల్టిమేట్‌గా హైదరాబాద్ నగరాన్ని ఇండస్ట్రియల్ పొల్యూషన్ లేని నగరంగా చూడాలని మన ముఖ్యమంత్రి గారి సంకల్పానికి అనుగుణంగా ముందుకు వెళ్లుతున్నాం. రాబోయే మూడు నెలల్లో 100 పరిశ్రమలను తరలిస్తాము.

మీరు సహకరించి కేంద్ర ప్రభుత్వానికి ఒక మంచి మాట చెబితే హైదరాబాద్ ఫార్మాసిటీకి అనుమతులు రాగానే, పరిశ్రమలకు పర్యావరణ అనుమతులు రాగానే మరో 400 బల్క్‌డ్రగ్ ఇండస్ట్రీస్‌ని రెడ్ మరియు ఆరెంజ్‌కేటగిరి పరిశ్రమలను ఫార్మాసిటీకి తరలిస్తాము. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే కిషన్‌రెడ్డి గారూ, లక్ష్మణ్ గారూ మీ పార్టీకి చెందిన శాసనసభ సభ్యులందరూ హైదరాబాదు నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హైదరాబాద్ పిల్లలకు ఉద్యోగాలు రావద్దన్నట్టు, హైదరాబాద్ నుంచి రెడ్ మరియు ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలు బయటకు ఫార్మాసిటికి పోవద్దన్నట్టు మాట్లాడ్డం ఎంత వరకు భావ్యమో ఆలోచించుకోండి. ఇండస్ట్రియల్ పొల్యూషన్ లేని నగరంగా హైదరాబాదు ఉండాలనీ, తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంటే దానికి మోకాలు అడ్డు పెట్టే విధంగా మాట్లాడ్డం మంచిది కాదని గౌరవ సభ్యులకు విన్నవిస్తూ దాన్ని సవరించుకోవాల్సిందిగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎంతసేపు నెగెటివ్ ధోరణితో కాకుండా, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను అభినందించే సంస్కారం గౌరవ సభ్యులకు ఉంటే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

మైనింగ్ రంగానికిసంబంధించి, 2014-15 సంవత్సరం నుంచి మొదలుపెడితే ఈ రోజు వరకు నాలుగేళ్ల స్వల్ప కాలంలో జరిగిన

విషయాలు చెప్పాను. రాష్ట్రం ఏర్పడ్డనాడు చాలా విచిత్రమైన పరిస్థితి ఉండేది. 2014-15 మైనింగ్ ద్వారా వచ్చిన ఆదాయం అన్ని రకాల మినరల్స్ కలిపి కేవలం రూ.1,968 కోట్లు. ఈ మూడున్నర సంవత్సరాల అతి స్వల్ప కాలంలోనే రూ.1,968 కోట్ల నుండి రూ.3,700 కోట్ల వరకు మైనింగ్ ఆదాయం చేరిందని సగర్వంగా చెబుతున్నాను. గతంలో లేని పురోగతి ఇప్పుడు ఎలా సాధ్యపడింది. 2007-08 నుంచి 2013-14 వరకు కేవలం 10 శాతం వృద్ధి రేటుంటే ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ మూడు సంవత్సరాల్లోనే 100 శాతం వృద్ధి రేటు సాధించిందని సగర్వంగా తెలియజేస్తున్నాను. సామాన్యంగా ఎన్నో సంస్కరణలు, మార్పులు, లోటుపాట్లను, లొసుగులను సరిదిద్దితే తప్ప ఆషామాషీగా అయ్యే పని కాదని మీరు గుర్తించాలి. ఎన్ని కఠినమైన నిబంధనలు తీసుకొచ్చామంటే గతంలో మైన్స్ ఇచ్చి, అందులో పని జరుగుతుందా, తీసుకున్న వాళ్లు పని చేస్తున్నారా, ప్రభుత్వానికి ఆదాయం వస్తోందా లేదా అని చూసి సమీక్షించే వారు లేరు. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంత సూక్ష్మంగా వెళ్లామంటే ఇప్పటి వరకు మొత్తం 833 నాన్ వర్కింగ్ మైన్స్ ప్రతిపాదనలు వస్తే వాటిని పరిశీలించి గతంలో కేటాయింపులు ఉన్న 477 మైన్స్‌ను రద్దుచేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. మిగతా 252 కూడా పరిశీలనలో ఉన్నాయి. వారు కూడా నష్యంగా పని చేయకపోతే వాటిని కూడా వెనక్కి తీసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. మైన్స్ అనేది జాతి సంపద. ప్రజల సొమ్మును కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు గుత్తాధిపత్యంగా అనుభవిస్తుంటే, గతంలో ఎవరూ పట్టించుకోకపోతే, ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ప్రైవేట్ వ్యక్తుల జేబులోకి పోతుంటే ఎవరూ మాట్లాడలేదు. కానీ, ఈ ప్రభుత్వం కఠినంగా, ఖచ్చితంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం ప్రభుత్వానికే రావాలని, ప్రజల సంపద, జాతి సంపద ప్రజలకే చెందాలనే ఆలోచనతో ముందుకు పోతున్నది. మైనింగ్ అంటే కేవలం మైనింగే చేస్తూ, పర్యావరణాన్ని దెబ్బ కొట్టడం మా ఆలోచన కాదు. పర్యావరణ హితంగా ఈ రోజు మైనింగ్ జరుగుతున్నది. ఈ మాట ఎందుకు అంటున్నానంటే, ఒక వైపు హైదరాబాదులో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఇండస్ట్రీస్ పెద్దఎత్తున వస్తున్నాయి, ఐ.టి కొత్త పుంతలు తొక్కుతుంది, కాబట్టి డిమాండ్ విపరీతంగా పెరుగుతుంది. కమర్షియల్ ఆఫీస్ స్పేస్ కానీ, ఇళ్లు కానీ, రియల్ ఎస్టేట్ రంగం కానీ కొత్త పుంతలు తొక్కుతూ బ్రహ్మాండంగా ముందుకు దూసుకుపోతున్నదనే విషయం ఎవరిని అడిగినా చెప్తారు. కాబట్టి హైదరాబాదులో నిర్మాణ రంగానికి మైనింగ్ శాఖ తరఫు నుంచి ఒక ఆదేశం ఇచ్చాము. రివర్ నుంచి వచ్చే ఇసుక మాత్రమే కాదు, రాక్ స్యాండ్, ఏదైతే ఈనాడు మనం మెటల్ క్రషింగ్‌కి గానీ, ఇతర గుట్టల నుంచి పొడిచేసి రాక్ స్యాండ్‌ని (దాన్ని కృత్రిమ ఇసుక అంటారు) వినియోగించుకోవాలంటే, హైదరాబాదులో ఈనాడు నిర్మాణ రంగంలో 50 శాతానికి పైగా ఈ కృత్రిమ ఇసుకను పర్యావరణానికి హితంగా మేము తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా వాడుతున్నాము.

భారతీయ జనతా పార్టీ సభ్యులు పరిశ్రమల గురించి, ఐ.టి గురించి మాట్లాడుతున్నారు. వారికినేను గుర్తు చేస్తున్నాను, ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఉక్కుపరిశ్రమను నెలకొల్పుతామని 2014 ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా చెప్పారు. మంత్రులు, స్టీల్ మినిష్టర్, మైన్స్ మినిష్టర్ అందరూ మారారు. మారిన ప్రతిఒక్కరిని కలిశాము. గతంలో సంతోష్ గంగ్వార్ ఉండేవారు, ఇప్పుడు బీరేంద్రసింగ్ గారు ఉన్నారు. నరేంద్రసింగ్ థోమర్ గారు ఉన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బైలడిల్లా అనే ప్రాంతం ఉంది. అ ప్రాంతం నుంచి ఈ రోజు ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్‌లో ఉండే విశాఖపట్నం ఎక్కడైతే ఒకనాడు అ ''విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు'' అనే ఉద్యమం జరిగిందో, ఏ ఉక్కు, ఏ ఇనుము లేని విశాఖలో ఉద్యమం మాత్రం జరిగింది. దానికిలింకేజ్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బైలడిల్లా అనే ప్రాంతం నుంచి వచ్చింది. 500 కి.మి దూరం నుంచి ఈ రోజు ఇనుమును తరలించి అక్కడ దాన్ని స్టీల్‌గా మార్చి, దాదాపు 15,000 మందికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన RINL ఉద్యోగాలు కల్పిస్తోంది.

3.40 మ. కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఎప్పుడు కలిసినా ఫీజిబిలిటీ, వయబిలిటీ అనే మాటలు మాట్లాడేవారు. మీరు అయిదు వందల కిలోమీటర్ల దూరంలో, ఒక రాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి ఇనుమును తరలించి, ఏమీ లేని దగ్గర స్టీల్ ఫ్యాక్టరీ పెట్టారు అని చెప్పాను. బైలదిల్ల నుండి 170 కి.మి దూరంలో బయ్యారం ఉంది, ఈ 170 కి.మి రైల్ లైన్ వేద్దాము, దానికి రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఆల్‌రెడీ రిపోర్ట్ కూడా తెప్పించాము, కేవలం రెండు వేల కోట్ల రూపాయలతో రైలు మార్గం పూర్తవుతోంది, మీరు ఎస్ఎమ్‌డీసికి చెప్పి లింకేజ్ ఇప్పించండి, వెంటనే స్టీల్ ఫ్యాక్టరీ పెట్టొచ్చు, వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ కంటే బ్రహ్మాండంగా లాభాలలో నడిపే అవకాశం ఉంది, గిరిజన ప్రాంతంలోని 10-15 వేల మంది యువకులకి ఉపాధి అవకాశాలు వస్తాయని చెబితే ఇప్పటివరకూ ఉలుకూపలుకూ లేదు, ఇప్పటివరకూ స్పందన లేదు. అందుకేనేను భారతీయ జనతా పార్టీ మిత్రులను అడుగుతున్నాను. అభివృద్ధి నిరోధకులుగా మారకుండా, రాష్ట్రప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలకు మోకాలడ్డే ప్రయత్నం చేయకుండా, కేంద్రప్రభుత్వ పెద్దల దగ్గరకు వెళ్లండి, ఏ.పి. పునర్విభజన చట్టంలో చెప్పినట్లు బయ్యారం ఉక్కు ప్లాంటును తీసుకురండి. మొత్తం క్రెడిట్ మీరే తీసుకోండి. మేమే అది తెచ్చామని చెప్పుకోండి. 10-12 వేల కోట్ల రూపాయల పెట్టుబడిని తీసుకొచ్చి ఇక్కడ పెట్టించండి. మొత్తం క్రెడిట్‌ని మీరే తీసుకోండి. మీ మంత్రులను,

ప్రధాన మంత్రి గారిని తీసుకొచ్చి కొబ్బరి కాయలు కొట్టించండి. మేము కాదన్నామా? చేసిన వాగ్దానాలు నెరవేర్చకుండా ఈ రకంగా మాట్లాడడం భావ్యం కాదని నేను మనవిచేస్తున్నాను.

ఐటీఐఆర్ అన్నారు అధ్యక్షా. నేను కేంద్ర ఐటీ మంత్రి అయిన రవిశంకర్ ప్రసాద్ గారిని ఇరవై సార్లు కలిశాను. దేశంలో ఐటీ బ్రహ్మాండంగా పుంజుకుంటున్న నగరాలలో బెంగుళూరు తరువాత మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. అత్యంత వేగంగా ఎదుగుతున్న నగరాలలో నంబర్ వన్ స్థానంలో మన నగరం ఉంది. ఐటీకి సంబంధించి జాతీయవ్యాప్తంగా తొమ్మిది శాతం మేర పెరుగుదల ఉంటే, మన రాష్ట్రంలో పధ్నాలుగు శాతం పెరుగుదలతో దూసుకుపోతున్నాము. ఐటీఐఆర్ లేకపోయినా దూసుకుపోతున్నాము. 20 సార్లు కేంద్ర మంత్రి గారిని కలిసాను. అయ్యా మీ వైఖరి ఏమిటో చెప్పండని అడిగాను. సండ్ర వెంకట వీరయ్యగారు మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం రూ.3650 కోట్లు ఇస్తానన్నారు, మీరేమి చెయ్యలేదన్నారు. ఐటీఐఆర్‌కి సంబంధించి రూ. 3650 కోట్లు కాదు అధ్యక్షా, 3650 పైసలు కూడా ఇవ్వలేదు. కాదంటే చెప్పమనండి. కేంద్రప్రభుత్వ బడ్జెట్ వివరాలు చూసుకోండి. ఐటీఐఆర్ ప్రాజెక్ట్ ఎక్కడైనా స్టార్ట్ అయ్యిందా? ఎక్కడైనా వారు ఒక్క పైసా అయినా ఇచ్చారా? ఎన్నిసార్లు అడిగినా, మేము ఆలోచిస్తాము, కేబినెట్‌లో పెడతాము, విధానం తీసుకొస్తామని ఒకే సమాధానం చెప్పారు, అధ్యక్షా. నాలుగేళ్లు అయిపోయింది. ఇంకెప్పుడు ఆలోచిస్తారో, ఎప్పుడు పెడతారో, ఎప్పుడేం చేస్తారో మాకైతే అర్థం కావడం లేదు. అడిగి, అడిగీ వదిలేసాము. మీ వల్ల కాదు, మేమే చేసుకుంటామన్నాము. బుద్వేల్ ప్రాంతంలో 362 ఎకరాల్లో కొత్త ఐటీ క్లస్టర్‌ని ఏర్పాటు చేయబోతున్నాము. లక్షా ఇరవై వేల మందికి అక్కడ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కంపెనీలను ఒప్పించాము. తొందరలో గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా దాన్ని కూడా ప్రారంభించబోతున్నాము. మైనింగ్, ఐటీ రంగంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఎప్పటికప్పుడు అభినందనలు వస్తున్నాయి. బ్రహ్మాండమైన లిప్ సింపతీ వస్తోంది. మీది విస్తృత పాలసీ, మీరు అందరికీ ఆదర్శం అని అన్ని రాష్ట్రాలకి కేంద్ర పెద్దలు ఉత్తరాలు రాసారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న విధానం గురించి ఎనిమిది రాష్ట్రాల నుండి అధికారులు వచ్చి చూసి వెళ్లారు. అవన్నీ బీజేపి పాలిత రాష్ట్రాలే. మహారాష్ట్రనుండి మొదలుపెడితే, గుజరాత్ వరకూ అన్ని రాష్ట్రాల అధికారులు వచ్చారు. ఇక్కడికి వచ్చి చూశారు, అధ్యయనం చేశారు. మీ మాదిరి మా దగ్గర కూడా మేము ఇంప్లిమెంట్ చేస్తామన్నారు. ఇది అత్యుత్తమ విధానమని కేంద్రప్రభుత్వం మనల్ని ప్రశంసిస్తోంది. మాట సాయం తప్ప పైసా సహాయం మాత్రం రావడం లేదు. అందుకే, మీ పలుకుబడిని ఉపయోగించండి. మీ ప్రతాపాన్ని వారి మీద చూపించండి. అక్కడ నుండి కొన్ని పైసలు వచ్చే విధంగా చేస్తే లాభం జరుగుతుందని మా భారతీయ జనతా పార్టీ మిత్రులకు చెబుతున్నాను.

అధ్యక్షా, పరిశ్రమల విషయానికి వస్తే, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఏపిఐఐసి అని ఉండేది. 1973లో ఏపిఐఐసి ప్రారంభమైతే, అప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విడిపోయేవరకూ, 147 పారిశ్రామికవాడలను తెలంగాణ ప్రాంతంలో నెలకొల్పడం జరిగింది. మొత్తం 28 వేల ఎకరాల్లో ఆ 147 పారిశ్రామిక పార్కులను నెలకొల్పడం జరిగింది. 1973–2014 వరకూ అంటే 41 సంవత్సరాలలో 28 వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏం చేసింది అధ్యక్షా? కేవలం ఈ మూడు సంవత్సరాలలోనే బ్రహ్మాండంగా 53 ఇండస్ట్రియల్ పార్కులను నలభై ఆరు వేల ఎకరాలలో చేపడుతున్నాము. ఇప్పటికే ఆ పార్కులకి సంబంధించి అన్ని అనుమతులు వచ్చాయి. 41 సంవత్సరాలలో 28 వేల ఎకరాలలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తే, ఈ మూడు సంవత్సరాలలోనే 46 వేల ఎకరాలలో పారిశ్రామిక పార్కులను మేము ఏర్పాటు చేశాము. వాళ్లు నలభై సంవత్సరాలలో చేసింది, మేము మూడు సంవత్సరాలలో చేశాము. ఈ విషయాన్ని దయచేసి గమనించాలని మిత్రులను కోరుతున్నాను. 2005 వ సంవత్సరం తరువాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2004 వ సంవత్సరం నాటి నుండి 2014 సంవత్సరం వరకూ ఒక్కసారి కూడా .....

(ఈ సందర్భంగా బీజేపి సభ్యుడైన శ్రీ చింతల రామచంద్రారెడ్డి తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

తప్పకుండా అవకాశం తీసుకోండి సార్. ఇబ్బంది ఏమి లేదు. వారికి ఇవ్వండి అధ్యక్షా, నన్ను కూర్చోమంటే నేను కూర్చుంటాను.

మేడమ్ డెప్యూటి స్పీకర్:– మంత్రి గారూ, మీరు కంటిన్యూ చేయండి.

శ్రీ కె. తారకరామా రావు:– అధ్యక్షా, 2005 వ సంవత్సరం నుండి .....

(ఈ సందర్భంగా బీజేపి సభ్యుడైన శ్రీ చింతల రామచంద్రారెడ్డిచే అంతరాయం)

రామచంద్రారెడ్డి గారూ, మీరు మాట్లాడినప్పుడు నేను సావధానంగా విన్నాను. మీరు అడిగిన వాటికి సమాధానం చెబుతున్నాను, వినే ఓపిక లేదా?

అధ్యక్షా, వారికి నిజాలు చెబుతుంటే చేదుగా అనిపిస్తోంది. వారికి ఇబ్బందిగా ఉంది. వారు చేసింది ఏమీ లేదు కాబట్టి, నిజాలు తట్టుకోలేకపోతున్నారు. వారికి అన్ని విషయాలు తెలియాలి. భారతదేశంలో అతి పెద్ద మెగా టెక్స్‌టైల్ పార్కును వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్నాము. ఏ వరంగల్ నుండి అయితే సూరత్,

సోలాపూర్, భివాండికినేతన్నలు వలస వెళ్లారో, వారందరికీ న్యాయం చేసే విధంగా, భవిష్యత్‌లో వారిని వెనక్కి తీసుకొచ్చే విధంగా, భారతదేశంలోనే 1200 ఎకరాల్లో అతి పెద్దదైన టెక్స్‌టైల్ పార్కును గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మేము ఏర్పాటు చేసుకున్నాము. రూ. 11,546 కోట్ల పెట్టుబడి వస్తోంది, లక్షా, పదమూడు వేల మందికి ఉద్యోగాలు వస్తాయని మేము టార్గెట్ పెట్టుకున్నాము. ఇప్పటికే 25 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాము. పనులు ప్రారంభమయ్యాయి. తొందరలోనే అక్కడ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. దీనికిసంబంధించి కూడా స్మృతి ఇరాని గారిని కలిశాము. భారతదేశంలోనే పెద్ద టెక్స్‌టైల్ పార్కును పెడుతున్నాము, దీనికి సపోర్ట్ కావాలి అన్నాము. మాకు టెక్స్‌టైల్ పాలసి లేదని అన్నారు. ఇది పెద్ద టెక్స్‌టైల్ పార్క్, చైనా వంటి ఇతర పెద్ద దేశాలతో పోటీ పడాలంటే స్కిల్ ఉండాలి అని చెబితే, తప్పకుండా చూస్తామన్నారు. రెండేళ్లయ్యింది. ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. టెక్స్‌టైల్, ఫార్మా రంగాలు కాదు అధ్యక్షా, ఎన్నో రంగాలలో ముందుకు వెళ్తున్నాము. ఒక వినూత్నమైన ఆలోచనలతో మెడికల్ డివైజెస్ పార్కును ఏర్పాటు చేసుకున్నాము. భారతదేశంలో అతి పెద్దదైన మెడికల్ డివైజెస్ పార్కుని అంటే స్టెంట్స్, సర్జికల్ ఎక్విప్‌మెంట్, హాస్పిటల్ ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి 70 శాతం దిగుమతి చేసుకుంటున్నాము. అవన్నీ మన దేశంలో తయారవ్వాలనే ఉద్దేశ్యంతో, సామాన్యునికి వైద్యపరికరాలు తక్కువ ఖర్చుతో అందించినట్లయితే వైద్య ఖర్చు తగ్గుతుందనే ఉద్దేశ్యంతో సంగారెడ్డి జిల్లాలోని నుల్తాన్‌పూర్‌లో వైద్య పరికరాల పార్కుని ఏర్పాటు చేసుకున్నాము. బయోటెక్నాలజీ రంగాన్ని బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళ్తున్నాము. శామీర్‌పేట ప్రాంతంలో ఉన్న జినోం వ్యాలీ ఇండస్ట్రీని, సిద్ధిపేట జిల్లా కరకుట్లలో మరొక రెండు వందల ఎకరాల్లో విస్తరించుకోబోతున్నాము. వస్తున్న డిమాండ్‌కి అనుగుణంగా మరొక ఎనిమిది వేల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించే విధంగా ముందుకు తీసుకెళ్తున్నాము. మిత్రులు ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గురించి మాట్లాడారు. నాలుగు మెగా ఫుడ్ పార్కుల గురించి కేంద్రప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్తున్నాము. నిజామాబాద్‌లో స్మార్ట్ ఆగ్రో ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తున్నాము. నాలుగు వందల ఎకరాలు గత ప్రభుత్వం ఇచ్చింది. అందులో కేవలం డెబ్భై ఎకరాల్లో కట్టారు. మిగతా భూమిని అమ్మే ప్రయత్నం చేశారు. మా నిజామాబాద్ ఎంపీ గారు స్వయంగా బాబా రాందేవ్ గారి దగ్గరకు హరిద్వార్‌కి వెళ్లారు. ఆయన్ని కలిసి, విజ్ఞప్తి చేశారు. పతంజలి అనే సంస్థను నిజామాబాద్‌కు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. నాలుగు వందల ఎకరాలల్లో రెండు వందల ఎకరాలు వెనక్కి తీసుకున్నాము. గత ప్రభుత్వాలు భూ కేటాయింపులు, భూ సంతర్పణలు చేసాయి. ఆ భూములు సద్వినియోగం అవుతున్నాయా, దుర్వినియోగం అవుతున్నాయా అనేది ఎప్పుడూ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనింగ్ లీజులు రద్దు చేయడం జరిగింది. 1035 ఎకరాల భూమి గతంలో మైనింగ్‌కు ఇవ్వబడింది, దాన్ని వెనక్కి తీసుకున్నాము. భూమి అనేది ప్రజలకు సంబంధించిన సంపద. బుగ్గపాడు, ఆలంపూర్, నారాయణ్‌ఖేడ్, నిజామాబాద్‌లో ఇండస్ట్రియల్ పార్కులు వచ్చాయి. ఇవి ప్రైవేట్ పార్కులు. కేంద్రప్రభుత్వం ప్రైవేట్ వాళ్లకు డబ్బులిస్తుంది. పెట్టుబడులు ఆకర్షించడానికివాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. ఒకే ఒక్క పార్కుమాత్రం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రప్రభుత్వం చేస్తుంది. అది ఖమ్మం జిల్లా బుగ్గపాడులో ఉంది. సత్తుపల్లి నియోజకవర్గంలో పెట్టాము. ప్రైవేట్ పార్కుల సంగతి మనకు సంబంధం లేదు కాబట్టి వాళ్ల ప్రయత్నాలు వాళ్లు చేస్తున్నారు. ప్రభుత్వ పార్క్‌కి సంబంధించి ఏ విధమైన ఖర్చు పెట్టారని అడిగారు. ఏం ఖర్చు పెట్టామో చెబుతాను. దానితోపాటు ఏమేమి వచ్చిందో చెబుతాను. బుగ్గపాడులోని పార్కుప్రాజెక్టు విలువ రూ.109.44 కోట్లు. దాన్ని అరవై ఎకరాల విస్తీర్ణంలో చేపట్టడం జరిగింది. అందులో మన వాటా ముప్పై కోట్లు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ యాభై కోట్ల రూపాయలు. అవి ఇంకా రాలేదు. వస్తుంది. నాబార్డ్ లోను ముప్పై కోట్ల రూపాయలు, అధ్యక్షా. ఇప్పటివరకూ అయిన ఖర్చు ముప్పై నాలుగు కోట్ల రూపాయలు అధ్యక్షా. మన ప్రభుత్వం పెట్టింది తొమ్మిది కోట్ల రూపాయలు. నాబార్డు లోను పది కోట్ల రూపాయలు. భారత ప్రభుత్వం ఇప్పటి దాకా పదిహేను కోట్ల రుపాయలు ఇచ్చింది. దీనికి సంబంధించి ఇప్పటికే ల్యాండ్ డెవలప్‌మెంట్ అయిపోయింది. కాంపౌండ్ వాల్ పెట్టాము. ఇంటర్నల్ రోడ్స్ అయిపోయాయి.

3.50 మ. ఇంకొక రెండు కంపెనీలు త్వరలోనే పనులు ప్రారంభించబోతున్నాయి. ప్రైవేట్ ఫుడ్ పార్కుల ఏర్పాటు గురించి కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా డబ్బులు ఇస్తుందో లేదో తెలియదు గానీ మన ప్రభుత్వం పెట్టుకున్న TSIIC పార్కు బ్రహ్మాండంగా ముందుకు పోతున్నది.ఆ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయంలో భాగంగా, గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులకు పెట్టుబడి కింద డబ్బులు ఇవ్వడం, ఇరిగేషన్ శాఖామాత్యులు గారి ఆధ్వర్యంలో ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం ద్వారా తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరు అందించి మరొక హరిత విప్లవానికి ఇదే ప్రభుత్వం ఖచ్చితంగా నాంది పలుకబోతున్నది. హరిత విప్లవం వచ్చిన తరువాత సహజంగానే ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ రావాలనే ఉద్దేశంతోనే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసి దానికి గౌరవ వ్యవసాయ శాఖామాత్యులను ఛైర్మన్‌గా నియమిస్తూ మమ్ములందరినీ సభ్యులుగా నియమించారు. రాష్ట్రంలోని అన్ని

నియోజకవర్గాలకు, అన్ని జిల్లాలకు అక్కడ ఉండే ఉత్పత్తులను బట్టి పార్కులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఉదాహరణకు నల్గొండ జిల్లాకు సంబంధించి అక్కడ బత్తాయిలు పండిస్తారు. కాబట్టి అక్కడ బత్తాయికి సంబంధించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రావాలి. నిజామాబాద్ జిల్లాలో పసుపు పంట ఎక్కువగా పండిస్తారు. కాబట్టి అక్కడ టర్మరిక్ బేస్డ్ ఇండస్ట్రీస్ రావాలి. ఖమ్మం జిల్లాలో మిరప పంట ఎక్కువగా పండిస్తారు కాబట్టి అక్కడ చిల్లీబేస్డ్ ఇండస్ట్రీ రావాలి. ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా ఒక సమూలమైన పారిశ్రామికీకరణ జరగాలి. పిల్లలకు ఎక్కడికక్కడ ఉపాధి అవకాశాలు రావాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము.

గౌరవ ముఖ్యమంత్రిగారు పశు సంవర్ధక శాఖను ప్రోత్సహించే క్రమంలో గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తానని లక్షలాదిగా లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్నారు. కాబట్టి మాంస ఉత్పత్తి కూడా అపారంగా జరగబోతున్నది. మాంస ఉత్పత్తికి సంబంధించి మీట్ ప్రాసెసింగ్ రంగం రాబోతున్నది. అందులో వచ్చే పరిశ్రమను పింక్ రెవల్యూషన్ అంటారు. పింక్ రెవల్యూషన్ అంటే మీట్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని ప్రమోట్ చేయడం. దానిని ప్రమోట్ చేయడం కోసం ఒకవైపు గ్రీన్ రెవల్యూషన్ మరొక వైపు పింక్ రెవల్యూషన్, ఫిషరీస్ ద్వారా బ్లూ రెవల్యూషన్, డెయిరీ ద్వారా వైట్ రెవల్యూషన్ అనే నాలుగింటి సమాహారంగా పారిశ్రామికీకరణ జరగాలి. ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలనే సమూలమైన ఆలోచనతో ముందుకు పోతున్నాం తప్ప ఆషామాషీగా నోటికొచ్చినట్లు మాట్లాడటానికో ఏదో ఒకటి చెప్పిపోవడానికో రాలేదు. మేం మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్రీ ఎందుకండీ?

(సభ్యులు చింతల రాంచంద్రారెడ్డి గారిని ఉద్దేశించి)

21 రాష్ట్రాలలో మా భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నదని జబ్బలు చరుచుకునేవారు ఏ ఒక్క రాష్ట్రంలోనైనా మన రాష్ట్రంలో చేస్తున్నంత అభివృద్ధి చేస్తున్నారా అని అడుగుతున్నాను. సభ్యులు రాంచంద్రారెడ్డి గారు మాట్లాడితే విమర్శిస్తారు. కిషన్‌రెడ్డి గారు విమర్శిస్తారు. లక్ష్మణ్ గారు విమర్శిస్తారు. కానీ కేంద్రం నుంచి మంత్రులు వచ్చినప్పుడు మాత్రం వారు మా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తారు. అంటే మన రాష్ట్ర బీజేపీ సభ్యుల ఆశల మీద నీళ్లుజల్లి పోతారు. మా ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయనిదే కేంద్ర మంత్రులు వచ్చి మమ్మల్ని ప్రశంసిస్తున్నారా? తెలంగాణలో పరిశ్రమలు అద్భుతంగా పనిచేస్తున్నాయని సురేష్ ప్రభు గారు చెబుతారు. ఇక్కడి సభ్యులేమో విమర్శ చేయాలి కాబట్టి విమర్శ చేస్తారు. తెల్లగోడ మీద చిన్న నల్లమచ్చ వెతికి విమర్శ చేయాలి కాబట్టి విమర్శ చేస్తారు. కేంద్రమంత్రులేమో తెలంగాణ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తున్నదని ప్రశంసలు ఇచ్చిపోతున్నారు. మీకు, మీ కేంద్ర మంత్రులకు మధ్య అవగాహన లేకపోతే మేం ఏం చేస్తాము. రామచంద్రారెడ్డి గారి నియోజకవర్గంలో ఉన్న జలమండలికి ఆనాడు వారు హైదరాబాదు నగరశాఖ అధ్యక్షుడిగా ఉండి కుండలు మోయించి తీసుకెళ్లేవారు. ఇప్పుడు అలాంటి సమస్యలు గానీ, చింతలు గానీ మా ప్రభుత్వం తీర్చలేదా? గౌరవ సభ్యులు ఆలోచించి మాట్లాడాలి గానీ విమర్శ కోసం విమర్శ చేయడం మంచిది కాదు. చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. నా చేతిలో చెప్పాల్సిన అంశాలకు సంబంధించిన కాగితాలు చాలా ఉన్నాయి. రాంచంద్రారెడ్డిగారేమో సగం ప్రసంగం కాకముందే ఆక్రోశిస్తున్నారు.

మధ్య, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఇండస్ట్రియలిస్ట్ ఫెడరేషన్ పేరుతో గౌరవనీయులు సుధీర్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో ఒక అద్భుతమైన సంఘం ఉన్నది. వారు తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా మాతో కలిసి పనిచేశారు. చాలా సందర్భాలలో చర్లపల్లి పారిశ్రామికవాడల్లో ఆనాడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం గానీ, ఆ ప్రాంతంలో స్వచ్ఛందంగా పనిచేయడం గానీ, చేయడమే కాకుండా వారందరితో కలిసి ఇప్పుడు మునుగోడు నియోజకవర్గంలోని దండు మల్కాపురం ప్రాంతంలో మొట్టమొదటిసారిగా కేవలం చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఒక గ్రీన్ పార్కును ఏర్పాటు చేసి సుమారు 20వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాము. మా ప్రభుత్వం పెద్ద వారికే పెద్దపీట వేయకుండా చిన్న వారికి కూడా ప్రోత్సాహాన్ని అందిస్తూ ముందుకు పోతున్నది. ఎల్ఇడి పార్కు, సీడ్స్ పార్కు, మూడు మహిళా పార్కులు, ఏరోస్పేస్ పార్కు వంటివి చాలా ఏర్పాటు చేయబోతున్నామని చెబితే రాంచంద్రారెడ్డి గారు చాలా ఇబ్బంది పడతారు.

ఐ.టి రంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సహకరించినా, సహకరించకపోయినా ఐ.టి హైదరాబాదు నగరంలో కూడా పెరుగుతున్నది. వరంగల్ నగరానికి ఎట్టి పరిస్థితులలో ఐ.టి పరిశ్రమ రావాలి, ఖచ్చితంగా అక్కడి విద్యార్థులకు అక్కడే ఉద్యోగావకాశాలు రావాలని మా గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు ఎప్పుడూ చెబుతుంటారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో టెక్ మహీంద్ర కంపెనీ పేరుతో 500 సీటర్లతో అక్కడ ఒక కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నారు. సెయింట్ అనే కంపెనీ వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు ఈ సంవత్సరం చివరి వరకు అక్కడే కల్పించబోతున్నది. ఇప్పటికే వారి కార్యకలాపాలు కూడా ప్రారంభమయ్యాయి. కేవలం వరంగల్లే కాకుండా ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ పట్టణాలలో ఇప్పటికే టియర్ టు టౌన్స్‌లో ఐ.టి హబ్‌లను ఈ సంవత్సరం చివరినాటికల్లా ఏర్పాటు చేసి తద్వారా అక్కడి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించే ప్రయత్నాలు చేస్తున్నాము.

చేనేత కార్మికులకు సంబంధించి చెప్పాలంటే నేను ప్రాతినిధ్యం వహించేది సిరిసిల్ల నియోజకవర్గం. 2009లో నేను శాసనసభ్యుడిగా ఆ ప్రాంతం నుంచి ఎంపికయ్యాను. నేను 2006 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రసమితిలో అడుగుపెట్టినప్పుడు సిరిసిల్ల ప్రాంతంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాటి ఉద్యమ నాయకుడిగా, అప్పటి ప్రభుత్వం స్పందించకపోతే రూ.50 లక్షలు టీఆర్ఎస్ పార్టీ తరఫున తీసుకొని అక్కడొక సూక్ష్మ నిధిని ఏర్పాటుచేసి కొన్ని కుటుంబాలకు సూక్ష్మ రుణాలిచ్చి ఆదుకునే ప్రయత్నం చేశారు. 2001–02వ సంవత్సరంలో భూదాన్ పోచంపల్లిలో ఏడు మంది చేనేత కార్మికులు చనిపోతే స్వయానా మన ముఖ్యమంత్రి గారు ఆనాటి ఉద్యమ నాయకుడిగా జోలెపట్టుకొని రూ.3,50,000 సేకరించి కుటుంబానికి రూ.50వేల చొప్పున ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసిన సంస్కారమైన ప్రభుత్వం మాది. వారి కష్టాలను కడతేర్చి వారి ముఖంలో చిరునవ్వు చూడాలనే ఉద్దేశంతో చరిత్రలో ఏనాడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా గత సంవత్సరం రూ.1200 కోట్లు , ఈ సంవత్సరం కూడా రూ.1270 కోట్లు చేనేత మరియు జౌళి రంగానికి కేటాయించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉండే చేనేత కార్మికులను ఆదుకోవడానికి అటు చేనేత గానీ ఇటు మరనేత గానీ, అంటే పవర్‌లూం గానీ ఈ ఇద్దరి కోసం రుణమాఫీ చేయడం జరిగింది.

ఈ మధ్యనే గౌరవ మంత్రి హరీష్‌రావు గారు, దుబ్బాక శాసనసభ్యులు రామలింగారెడ్డి గారు ఒక విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వారేమన్నారంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాటినుంచే అంటే తేది. 01.01.2014 నుంచి రుణమాఫీ చేశాము. కానీ నాలుగు సంవత్సరాల గ్యాప్ అంటే 2010 నుంచి 2014 వరకు గ్యాప్ ఉన్నదని సభ్యులు చింతా ప్రభాకర్ గారు కూడా ఈ విషయాన్ని పదే పదే మా దృష్టికి తీసుకొచ్చారు. ఈ నాలుగు సంవత్సరాల గ్యాప్‌లో కూడా చాలామంది చేనేత కార్మికులు రుణాలు తీసుకున్నారు, వారికి కూడా లాభం జరిగే విధంగా రుణమాఫీ చేయమని చెప్పారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి చెబితే ఒక్క క్షణం కూడా సంకోచించకుండా మరొక రూ.40వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేశాము. సాధారణంగా రుణమాఫీలో ఉండే విధానమేమిటంటే ఎవరైతే రుణం తిరిగి చెల్లించలేదో అలాంటి వారికే రుణమాఫీ చేస్తారు. ఆల్‌రెడీ రుణం చెల్లించినవారికేమో మాఫీ కాదు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం రుణం ఆల్‌రెడీ చెల్లించినవారికి, చెల్లించని వారికి ఇద్దరికీ రుణమాఫీ చేయడం జరిగింది. ఆల్‌రెడీ రుణాలు చెల్లించిన వారికేమో వారి ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరిగింది. చేనేత మిత్ర అనే పథకం ద్వారా నూలుమీద గానీ రసాయనాల మీద గానీ ఇచ్చే రాయితీ 50 శాతం కాగా అందులో కేంద్ర ప్రభుత్వం వాటా 10 శాతం రాష్ట్రప్రభుత్వం వాటా 40 శాతం.

4.00 సా. ఆ 50 శాతం రాయితీపై యార్న్, రంగులు, రసాయనాలను కూడా ఇచ్చే విధానం మన రాష్ట్రంలో తప్ప దేశంలో మరెక్కడా లేదని తెలియజేస్తూ, మరే ఇతర రాష్ట్రాల్లో అయినా ఇలాంటి విధానం ఉన్నట్లైతే తెలియజేయాలని సభ్యులని కోరుతున్నాను.

నేతన్నలు తయారు చేసే చేనేత వస్త్రాలను మనమే కొనుగోలు చేసి వారికి మార్కెటింగ్ భద్రత ఇచ్చి వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నాము. మా ఎమ్మెల్యే శ్రీమతి కొండా సురేఖా గారు వరంగల్ ఈస్ట్ కొత్తవాడలోని నేతన్నలు తయారు చేసిన కార్పెట్‌లు అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చిన మరుక్షణమే టెస్కో ద్వారా కార్పెట్‌లను కొనుగోలు చేయించడం జరిగింది. చేనేత కార్మికులు అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో ముందుకు పోతున్నామని, ఎక్కడైన సమస్య ఉన్నట్లుగా మా దృష్టికి వచ్చినట్లైతే తప్పకుండా మేము స్పందిస్తున్నాము. చేనేత మిత్రద్వారా రసాయనాలు, నూలు సబ్సిడీపై అందిస్తున్నాము. నేతన్నలకు 50 సంవత్సరాలకే పింఛను కూడా అందిస్తున్నాము. అదేవిధంగా నేతన్నకు చేయూత అనే కార్యక్రమం ద్వారా వారి సామాజిక భద్రతకై త్రిఫ్ట్‌లో వారు ఒక రూపాయి వేసుకుంటే మనం రెండు రూపాయలు, పవర్‌లూమ్ కార్మికులు ఒక రూపాయి వేసుకుంటే ప్రభుత్వం కూడా ఒక రూపాయి వేస్తూ 8 శాతం వారు పెట్టుకుంటే 16 శాతం ప్రభుత్వం వాటా చెల్లిస్తూ వారి భవిష్యత్తుకు ఢోకా లేకుండా ఆత్మస్థైర్యం కలిగిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ అని గౌరవ మిత్రులకు తెలియజేస్తున్నాను.

మాకు ప్రతి పక్షం, స్వపక్షం అనే తేడా లేదు. దేశ వ్యాప్తంగా గద్వాల చీరలు ప్రసిద్ధి చెందాయి. ప్రసిద్ధి గాంచిన గద్వాల చేనేత కళాకారులను ఆదుకునేందుకై 15 కోట్ల రూపాయలతో గద్వాల ప్రాంతంలో చేనేత పార్కుకి మంత్రులు లక్ష్మారెడ్డి గారు, జూపల్లి గారు, నేను శంఖుస్థాపన చేశాము. సిద్ధిపేట గొల్లబామ చీరలు, దుబ్బాక నేతన్న, జిమ్మికుంట, కులాపూర్, నారాయణపేట, నల్లగొండ, రాష్ట్ర వ్యాప్తంగా ఉండే నేతన్నలందరికి అండగా ఉండాలనే ఉద్దేశంతో మర మగ్గాలను ఆధునికీకరణ చేయడం, కామన్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడం, వర్కర్స్‌ని ఓనర్స్‌గా తీర్చిదిద్దే బృహత్తరమైన కార్యక్రమం, అపరెల్ పార్కును ఏర్పాటు చేయడమనేవి మామూలు విషయాలు కావు. రంజాన్, క్రిస్టమస్ పండుగులను ఎంకరేజ్ చేస్తున్నారు. దసరా సంగతి చెప్పండని బి.జె.పి. సభ్యులు అప్పడప్పుడు కామెంట్ చేస్తుంటారు.

(సభ్యులు శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి గారి నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఆ విషయమై మా ముఖ్యమంత్రి గారు ఆలోచించి రంజాన్‌కు పేద ముస్లిమ్స్‌కి, క్రిస్టమస్‌కి పేద క్రైస్తవులకు బట్టలు ఇచ్చిన విధంగానే ..

(సభ్యులు శ్రీ చింతల రామ చంద్రా రెడ్డి గారి నుంచి అంతరాయం)

అధ్యక్షా, పేదలకు కులం కానీ, మతం కానీ లేదు. క్రిస్టమస్ సందర్భంగా క్రైస్తవులకు, రంజాన్‌సందర్భంగా ముస్లింలకు, బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా హిందువులు అందరూ సగర్వంగా, ఆనందంగా పండుగ జరుపుకోవాలని, అదేవిధంగా ఆ బట్టల ఆర్డరుని కూడా మన నేతన్నలకు ఇచ్చి వారికి కూడా ఉపాధి కల్పించాలనే ద్విముఖ వ్యూహంతో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల నేతన్నలకు నెలకు రూ.15,000–20,000 వరకు ఆదాయం పెరిగిందని సంతోషంగా మనవి చేస్తున్నాను. ఈ విధంగా ముందుకు పోతున్న ప్రభుత్వానికి సహకరించాలని సభ్యులని కోరుతున్నాను.

సభ్యులు వువ్వాడ అజయ్ గారు మాట్లాడుతూ, టైర్–2 సిటీల్లో ఐటిని వేగవంతం చేయాలని చెప్పిన విధంగా తప్పకుండా ఐటిని వేగవంతం చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు వెంకట వీరయ్య గారు సిరిపూర్ పేపర్ మిల్ రివైవల్, భీమా సిమెంట్స్ గురించి అడిగిన వాటికి నేను సమాధానం అందించాను. అదే విధంగా బిల్ట్ గురించి తప్పకుండా తదుపరి టార్గెట్ పెడుతామని చెప్పిన సందర్భంలో సభలో మీరు లేరని అనుకుంటాను. మీ ప్రాంతంలోని బుర్గంపాడు గురించి కూడా చెప్పాను. గ్రానైట్ చాలా ప్రాంతాల్లో, చాలా జిల్లాలో ఉన్నందున గ్రానైట్ హబ్‌ని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయాన్ని తప్పకుండా నిర్ణయిస్తాము. ఖమ్మం జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమల వారు కూడా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పగా వారికికూడా రాయితీలు ఇస్తున్నాము. ఈ విషయం గురించి ఖమ్మంలో ఎవరిని అడిగినా కూడా మీకు తెలియజేస్తారు. ఈ విధంగా దేశంలోని ఏ రాష్ట్రం కూడా రాయితీలు ఇవ్వడం లేదని సభ్యులందరికి తెలియజేస్తున్నాను. ఖమ్మంలో కొత్త ఇండస్ట్రియల్ ఎస్టేట్ పెట్టాలని మీరు, మీ లోకల్ మంత్రి గారు చెబుతున్నారు. ఖమ్మం ఊరి మధ్యలో ఉన్న ఇండస్ట్రియల్ స్థలాన్ని వేరే మంచి కార్యక్రమాలకు ఉపయోగించుకుని శివారు ప్రాంతాల్లో వేరే భూమిని సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించి త్వరలోనే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

ఐటి కంపెనీల ద్వారా ఎన్ని ఉద్యోగాలు వచ్చాయని సభ్యులు శ్రీ చింతల రామచంద్రా రెడ్డి గారు తెలియజేయాలని కోరిన విషయంలో తము కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, ఐటిఐఆర్ విషయంలో కేంద్రం ఒక్కపైసా కూడా ఇవ్వకపోయినా, వెంకట వీరయ్య గారు మీరు చెప్పినట్లు కేంద్రం 3650 కోట్ల రూపాయలకు 3650 పైసలు ఇవ్వకపోయినా హైదరాబాదులో ఐటి విస్తరణ శరవేగంగా జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత జాతీయ సగటు 9 శాతం ఉండగా తెలంగాణలో 14 శాతం చొప్పున జాతీయ ఐటి అభివృద్ధి జరుగుతోంది. 1.25 లక్షల కొత్త ఉద్యోగాలు వచ్చాయి. అధ్యక్షా, 200 కంపెనీల వివరాలను తమరి ద్వారా సభ్యులకు అందిస్తాను దానిని వారు కానీ, వారి పార్టీ వారు చదువుకోవచ్చు.

పారిశ్రామిక బకాయిల విషయంలో కొంత జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమే. మిగతా అన్ని విషయాల్లో తెలంగాణకు మంచి పేరు ఉన్నది. కానీ, ఇండస్ట్రియల్ ఇన్‌సెంటీవ్స్ రిలీజెస్ విషయంలో తెలంగాణకు చెడ్డపేరు రాకూడదని బకాయిలన్ని ఈ సంవత్సరం క్లియర్ చేస్తామని ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు రూ. 150 కోట్ల రాయితీలను అందించబోతున్నాము. తప్పకుండా మిగతా రాయితీలను అందించి బకాయిలన్నింటిని ఏ ఇబ్బందులు లేకుండా క్లియర్ చేస్తామని మనవి చేస్తున్నాను. కావున, గౌరవ సభ్యులు ఇచ్చిన కట్‌మోషన్స్‌ని ఉపసంహరించుకుని ప్రభుత్వం సాధిస్తున్న పురోగతిని అర్థం చేసుకుని, వారి మనోభావాలను మార్చుకుని, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కల్పనకు, పారిశ్రామికీకరణకు వారు కూడా సహకరిస్తూ ఈ పద్దులని ఆమోదించాలని కోరుతున్నాను.

**శ్రీ అజ్మీరా చందూలాల్(పర్యాటక శాఖ మంత్రి)ఃఃః

ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉన్నాయి. 2017వ సంవత్సరంలో 8,52,62,596 విదేశి పర్యాటకులను, 2,51, 846 మంది అంతర్జాతీయ పర్యాటకులని ఆకర్షించడం జరిగింది. ట్రావెల్ లీడ్ మ్యాగజైన్ తెలంగాణలో హైదరాబాదుని గొప్ప పర్యాటకకేంద్రంగా గుర్తించడం జరిగింది. గోల్కొండ కోట, చార్మినార్, వేయి స్తంభాల గుడి, రామప్ప, వరంగల్ కోటను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను రాష్ట్రస్థాయి పండుగగా నిర్వహిస్తున్నాము. ఇటీవల మూడు రోజుల పాటు నిర్వహించిన పతంగుల పండుగతోబాటు అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్‌ని ఘనంగా నిర్వహించాము. మహబూబ్‌నగర్ జిల్లాలో స్వదేశీ దర్శన్ పేరుతో ఎకో-టూరిజమ్ సర్క్యూట్‌ని 91.62 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాము. ఈ నిధులతో సోమశిల, సంగోటి, అక్కమాంబ గుహలను, కడలి వనం, ఈగపెంట, సైదాబాద్, మల్లేపల్లి, ఉమామహేశ్వరం ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది.

4.10 సా. వరంగల్ జిల్లా స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా గిరిజన సర్క్యూట్‌ను రూ. 84 కోట్ల 40 లక్షలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ నిధులతో గట్టన్న గుడి, లక్నవరం, మేడారం, తాడ్వాయ్, దామర్వాయ్, ములుగు, మొగదజలపాతాలను అభివృద్ధి చేయనున్నాము. హైదరాబాదు నగరంలో స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా, హెరిటేజ్ సర్క్యూట్‌ను రూ. 99 కోట్ల 42 లక్షలతో హెరిటేజ్ పార్కులను, సమాధులను, మసీదులను, అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. సిద్ధిపేట జిల్లాలోని గజ్వేల్ మల్టిపర్పస్ ఆడిటోరియమ్ పనులు రూ. 15 కోట్ల 67 లక్షలతో వేగంగా జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లా, ఎల్.ఎమ్.డి.లోని టీం పార్కును రూ. 15 కోట్ల 57 లక్షలతో పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా అధికార యంత్రాంగం అనువైన స్థలాన్ని సేకరించే ప్రయత్నం చేస్తోంది. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాల్లో కిన్నెరసాని వన్యప్రాణ సంరక్షణ కోసం కేంద్రం రూ. 10 కోట్ల 77 లక్షలతో చేపట్టిన ఇకో టూరిజం ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం పట్టణ కేంద్రంలో రూ. 12 కోట్ల 36 లక్షలతో చేపట్టిన బడ్జెట్ హోటల్ నిర్మాణపు పనులు కొనసాగుతున్నాయి. రామప్ప దేవాలయంలోని సమీప ఆధ్యాత్మిక కేంద్రంలోని ధ్యాన కేంద్రాన్ని రూ. 3 కోట్ల 26 లక్షలతో నిర్మాణం జరుగుతోంది. నాగార్జునసాగర్ జెట్టి మరియు లాంచ్ స్టేషన్ పనులు రూ.7 కోట్ల 20 లక్షలతో చేపట్టబడుతుంది. నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావించి 25కోట్ల రూపాయల పనులను చేపడుతున్నాము. సిద్ధిపేట జిల్లాలోని కేంద్రంలో కోమటి చెరువు వద్ద టూరిజం పార్కును రూ.2కోట్లతో ఏర్పాటు చేసే పనులు పూర్తయ్యే స్థితిలో ఉన్నాయి. సిద్ధిపేటలోని రూ.14కోట్లతో బడ్జెట్ హోటల్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు వద్ద రూ.8.75కోట్లతో పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనగాం జిల్లాలోని కిలాసాపూర్ కోటను రూ.2కోట్ల 50లక్షలతో అభివృద్ధి చేయబోతున్నాము. సిద్ధిపేట జిల్లాలోని గజ్వేల్ పాండవుల చెరువును రూ.2కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించాము. పోరాడి సాధించుకున్న తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాము. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత విస్తరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకట్టుకోవడంతో స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. మేము చేస్తున్న అభివృద్ధికి మరింత సహకరించాలని పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ పద్దును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): میڈم ڈپٹی اسپیکر! Clarifications میں وزیر سیاحت سے چند سوالات ہیں۔ تلنگانہ ٹورازم ڈیولپمنٹ کارپوریشن میں 2001 سے 261 کنٹراکٹ ملازمین کام کر رہے تھے۔ ان میں 22 کو ڈکریوں سے ہٹا دیا گیا۔ میں آپ کے توسط سے منسٹر صاحب سے یہ مطالبہ کرتا ہوں کہ ان 22 ملازمین کو دوبارہ خدمات پر رجوع بحال کر لیں۔ 261 ملازمین 16 سال سے محکمہ میں خدمات انجام دے رہے ہیں، ان کی خدمات کو مستقل کیجئے۔ دوسری چیز، ہوم ڈپارٹمنٹ کے تحت میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ درخواست کرتا ہوں کہ تلنگانہ کی جیلوں میں 20-15 سالوں سے محروس عمر رسیدہ قیدیوں کو رہا کیجئے تا کہ وہ اپنی آگے کی زندگی اچھی طرح گزار سکیں۔ تیسری چیز، محکمہ جنگلات کے تحت زو پارک میرے حلقہ اسمبلی میں شامل ہے۔ اس علاقہ میں کافی ترقیاتی کام ہو رہے ہیں، ان سے خود منسٹر صاحب کو بھی دلچسپی ہے، اور ہم بھی جتنا ممکن ہو سکے، سیاحت کے فروغ اور زو کی ترقی کے لئے کام کر رہے ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ summer vacation شروع ہو رہا ہے، زو پارک کو آنے والے سیاحوں کی تعداد میں کافی اضافہ ہوتا ہے، ایک دن میں قریب پچاس ہزار سے زیادہ tourists آتے ہیں، ان میں خاندانی ارکان کے ساتھ مل کر آنے والوں کی تعداد بھی کافی ہوتی ہے۔ وہاں کے ڈائرکٹر صاحب نے ایک نیا رول نکالا ہے کہ زو میں باہر کا کھانا لا کر اندر نہیں کھا سکتے۔ زو میں دکانیں لگائی گئی ہیں۔ دس بارہ، پندرہ ارکان پر مشتمل خاندان کے افراد کس طرح اتنا کھانے کا بوجھ برداشت کریں گے؟ پچھلے چالیس، پچاس سال سے ایسی روایت چلی آ رہی ہے کہ جب بھی بڑے بڑے خاندان وہاں جاتے ہیں تو سب مل کر اپنا کھانا ساتھ لے جا کر اندر کھاتے ہیں، تو میں منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ اس نئے رول کو نکال کر تمام سیاحوں کو سہولت پہنچائیں۔ شکریہ۔

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, కానిస్టేబుల్‌గా రిక్రూట్ అయి కానిస్టేబుల్‌గానే రిటైర్ అవుతున్నారు. సర్వీసు పూర్తవుతున్నా పోలీసు కానిస్టేబుళ్లకు ప్రమోషన్లు రావడంలేదు. ఉదాహరణకు కె.శ్రీనివాస్ అనే పోలీసు కానిస్టేబుల్, పి.సి.844, కొడుకు అయిన కె.సూర్య కృష్ణ, పి.సి.3452, ఇద్దరు ఒకే పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నారు. తండ్రి పోలీసు కానిస్టేబుల్‌గా రిక్రూట్ అయిన తరువాత పెళ్లి అయ్యింది, తరువాత కొడుకు పుట్టాడు, అదే పోలీసు స్టేషన్లో కొడుకుకు ఉద్యోగం వచ్చింది. కానీ, తండ్రికి మాత్రం ఇప్పటి వరకు ప్రమోషన్ రాలేదు. ఏకీకృత విధానం, పోలీసు విధానం తెస్తామని నాలుగేళ్లుగా చెప్తున్నాము. ఆ విధానాన్ని తీసుకొచ్చినట్లైతే, పోలీసు కానిస్టేబుళ్లకు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

కాబట్టి, ఈ విషయం ఆలోచించాల్సిందిగా మనవి చేస్తున్నాను. శారీరకంగా, మానసికంగా పోలీసు కానిస్టేబుళ్లు ఇబ్బంది పడుతున్నారు. సంక్రాంతి, వినాయక చవితి, దసరా, రంజాన్ పండుగలు వచ్చినా, లేక ఏ రకమైన రాజకీయ ఊరేగింపులు జరిగినా, ఉగ్రవాద సంఘటనలు జరిగినా, ప్రముఖుల ఇంట్లో ఫంక్షన్లు జరిగినా వాళ్లే ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, పోలీసు వ్యవస్థలో ఉన్న వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవసరం ఉంది. పోలీసు వ్యవస్థలో ఉన్న వారికి ప్రమోషన్లు ఉండవు, వీక్లీ ఆఫ్ ఉండదు, రెస్ట్ ఉండదు, పండుగలు ఉండవు, కాబట్టి, వారు మానసిక వేదనతో ఉన్నారు. నిన్న సూర్యపేటలో దామోదర రెడ్డి అనే హెడ్ కానిస్టేబుల్ సుసైడ్ అటెంప్ట్ చేసుకున్నాడు. ఈరోజు పేపర్లో అంతా అదే వార్తలు ఉన్నాయి. ఒక ఎస్.ఐ. కొట్టడం వలన దామోదర రెడ్డి సూసైడ్ అటెంప్ట్ చేసుకున్న తరువాత అతనిని సూర్యాపేట నుండి నల్గొండ ఆసుపత్రికి, నల్గొండ ఆసుపత్రి నుండి హైదరాబాదు ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది.

ఈ కేసు విషయంలో న్యాయం చేయాలని డి.జి.పి.ని, అందరిని కలిసిన తరువాత కూడా న్యాయం జరగకపోవడం వలన, తీవ్రమైన మనస్థాపంతో చివరికి నిన్న సూసైడ్ చేసుకోవడం జరిగింది. ఆయన పెట్టుకున్న దరఖాస్తులన్నీ తమరి ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. చాలా కష్టపడి పని చేస్తున్న పోలీసులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోలీసు కానిస్టేబుళ్లకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర పోలీసు వ్యవస్థలో సమగ్రమైన ప్రమోషన్ పాలసీని ఏర్పాటు చేయాల్సిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హైదరాబాదులో మందకృష్ణ మాదిగ తన మీద హత్యా ప్రయత్నం జరుగుతోందని, (ఫోటోను చూపిస్తూ) హోం మంత్రి గారిని కలిసి ఒక మెమోరండమ్ ఇచ్చాడు. మంత్రి గారు స్పందించి వెంటనే ఎస్.పి. తో కూడా మాట్లాడారు. వాళ్లందరు ధన్యవాదాలు కూడా తెలియజేశారు.

4.20 సా. జులై, 13వ తేదీనాడు హోం మినిస్టర్‌ను, ఆగస్టు 24తేదీ నాడు డి.జి.పి. అనురాగ్‌శర్మగారిని కలిశారు. టిఎస్ 29, 4878 వాహనంలో ఉన్న ఆయనను వెంటాడి హత్యా ప్రయత్నం చేయబోతున్నారని కాజీపేట పోలీసు స్టేషన్లలో, తిరుమల గిరి పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఇంకా ఆయనను వెంటాడుతున్నారనే అనుమానం ఆయనకు ఉన్నది. ఒక ఉద్యమ నాయకుడు బడుగు,బలహీనవర్గాల కోసం గత 23సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న వ్యక్తి కాబట్టి ఖచ్చితంగా మంద కృష్ణగారిని ఎవరు వెంటాడుతున్నారనే విషయాన్ని స్పష్టం చేసి ఆయనకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నది. ఆయన హోం మంత్రిగారితో దిగిన పోటోలను, సంబంధిత సమాచారాన్ని మీ ద్వారా గౌరవ హోంమంత్రిగారికి మరొక్కసారి పంపిస్తున్నాను.

హైదరాబాద్ నగరంలో ఇల్లీగల్ స్లాటర్ హౌజెస్ చాలా పెద్దఎత్తున నడుస్తున్నాయి. నేను గత శాసనసభ సమావేశాల్లో కూడా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను. ఇల్లీగల్ స్లాటర్ హౌజెస్ ఎక్కడెక్కడ ఉన్నాయో వాటన్నింటికి సంబంధించి అడ్రస్సులతో సహా లిస్టులను గౌరవ హోమ్ మంత్రిగారికి పంపిస్తున్నాను. ఇల్లీగల్‌గా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేయడంతో స్థానికంగా కన్‌జ్యూమ్ చేసే వాళ్లకు విపరీతంగా ధరలు పెరిగి ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ ఇల్లీగల్ స్లాటర్ హౌజెస్ విషయంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకమైన సెల్ ఏర్పాటు చేసి ఇల్లీగల్ స్లాటర్ హౌజెస్‌ను పూర్తిగా అరికట్టాల్సిందిగా కోరుతున్నాను. జంతువుల ఎముకల నుంచి నూనె తయారుచేసి ఇల్లీగల్‌గా అమ్ముతున్నారు. ఆ లిస్టులను కూడా నేను అడ్రస్సులతో సహా హోంమంత్రికి ఇస్తున్నాను. హైదరాబాద్ ప్రజలను రక్షించాలి. చాలాపెద్దఎత్తున ఇల్లీగల్ కోల్డ్ స్టోరేజెస్ నడుస్తున్నాయి. మీట్ కోల్డ్ స్టోరేజెస్ భవనాల్లో చాలా పెద్దఎత్తున పెద్ద కాంపౌండ్ వాల్స్ పెట్టి, లోపలికి ఎవ్వరిని పోనివ్వకుండా ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్‌ల నుంచి వచ్చిన మాఫీయాలు హైదరాబాద్‌లో ఉంటూ ఆ స్లాటర్ హౌజెస్‌లు నడుపుతూ, కోల్డ్‌స్టోరేజీలను నడుపుతూ, జంతువులకు సంబంధించిన నూనెను ఇల్లీగల్‌గా తయారు చేస్తూ ఉంటే మనం ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నాము. ఆ అడ్రస్సులను కూడా మీ ద్వారా ఈ ప్రభుత్వానికి ఇస్తున్నాను. హైదరాబాద్ నగరంలో సుమారు 37–38ఇల్లీగల్ కోల్డ్ స్టోరేజీలు నడుస్తున్నాయి. వీటిని కూడా ప్రభుత్వం అరికట్టాలి. ఖచ్చితంగా అరికడతారని ఆశిస్తూ నేను సానుకూలమైన దృక్పథంతో మీ ద్వారా సంబంధిత సమాచారాన్ని ప్రభుత్వానికి పంపిస్తున్నాను.

హైదరాబాద్‌లో ఫేక్ ట్రావెల్ ఏజెన్సీలు ఉన్నాయి. వారిని అరికట్టాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి ఉత్తరం రాసింది.

తెలంగాణ జిల్లాల నుంచి దుబాయ్, అరబ్ కంట్రీలకు పంపిస్తామని ఇల్లీగల్ ట్రావెల్ ఏజెన్సీలు మోసం చేసి, దొంగ పాస్‌పోర్టుల మీద ఉద్యోగం ఇస్తామని చెప్పి, అమ్మాయిలను, కార్మికులను తీసుకెళ్లి మోసం చేస్తున్నారు. మీ జిల్లా నుంచి కూడా వెళుతున్నారు. దానికి కారణం హైదరాబాద్‌లో ఉన్న ఇల్లీగల్ ట్రావెల్ ఏజెన్సీలే. వీరిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి లెటర్ పంపించిందని మీకు ఇప్పుడు మనవి చేశాను. నేను ఆ ఉత్తరం కూడా మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నాను. దానిమీద చర్యలు తీసుకోవాలి.

కార్మిక విభాగానికి సంబంధించి, చాలా ప్రైవేటు సెక్టార్లల్లో, ప్రభుత్వ సెక్టార్లలో పనిచేస్తున్న నిమ్స్ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి, ఫీవర్ ఆసుపత్రులతోపాటు, తెలంగాణలో ఉన్న అన్ని ఆసుపత్రుల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం ఉండడం లేదు. ఉన్నా కూడా వాళ్ల అకౌంట్లు వాళ్లకు ఇవ్వరు. డబ్బులు మాత్రం కట్ చేసుకుంటారు. కాంట్రాక్టర్లు, మధ్యదళారీలు దోపిడీ చేస్తున్నారు. కాబట్టి, కాంట్రాక్టర్ల విషయంలో .....

శ్రీ కె.తారకరామారావు :- క్లారిఫికేషన్లు అడగండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:-ఇంతకు ముందు వీటి గురించి అడిగాము. మంత్రిగారు, సమాధానం చెప్పలేదు. అందుకే ఆ ప్రశ్నలనే అడుగుతున్నాను. మీరు చాలా మాట్లాడవచ్చు, మేము మాట్లాడితే మీకు ఇబ్బంది అవుతుంది. ఇదేంపద్ధతి? మీరు ఇంతకు ముందు ఏమన్నారు? ఏ విషయం గురించి అయినా మాట్లాడండి, ఎంతరాత్రి అయినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేటీఆర్‌గారూ, మీరు ఈరకంగా మాట్లాడితే ఎలా? ఇది న్యాయం కాదండీ. మేము ప్రభుత్వం పొరపాట్లు ఎత్తి చూపిస్తున్నాము తప్ప విమర్శించడం లేదు. ఒక్కమాటైనా పొరపాటు మాట్లాడానా? మేము సిటీ ఎమ్మెల్యేలము కాబట్టి, గాంధీ ఆసుపత్రి గేటువద్దకు మేము వెళ్లగానే కార్మికులు మమ్మల్ని పట్టుకుంటున్నారు. హోం మంత్రిగారికి కూడా ఈ విషయంలో అనుభవం ఉన్నది. కార్మికులకు పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యం లేదనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- కిషన్‌రెడ్డిగారు, స్పీచ్‌లోకి పోకుండా క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి :-మేడమ్, స్పీచ్ ఇవ్వడం లేదు. కాగితాలను ఇస్తున్నాను. నిమ్స్ ఆసుపత్రిలో ఉన్న కార్మికుల గురించి మాట్లాడుతున్నాను. రాజకీయాలు మాట్లాడడం లేదు.

(అంతరాయం)

(కొంత మంది బి.జె.పి. పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- రామచంద్రారెడ్డిగారు, బయటకు వెళ్లి ఉపన్యాసం ఇవ్వండి, మీరు మాట్లాడేది పద్ధతి కాదు.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:- అనేకమైన సెక్టార్లలో జీతాలు పెంచాలని 70 ప్రతిపాదనలను రాష్ట్రప్రభుత్వానికివేజ్ బోర్డు పంపించింది. గౌరవ కార్మికశాఖ మంత్రికి కూడా ఆ విషయం తెలుసు. సంవత్సరాల తరబడి వేజ్‌బోర్డుకు సంబంధించిన జీ.ఓ.లు ఇంత వరకు రాలేదు. వేజ్‌బోర్డు పంపించిన 70ప్రపోజల్స్ స్టేట్‌గవర్నమెంట్ ముందు ఉన్నాయి. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని ముఖ్యంగా కార్మికశాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. వేజ్‌బోర్డు పంపించినటువంటి శాలరీలకు సంబంధించిన రివిజన్స్‌కు ఆమోద ముద్ర తెలియజేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కేటీఆర్‌గారి ఉపన్యాసం విన్న తర్వాతనాకు అనిపించిందేమంటే, ఈ రాష్ట్రంలో ఇంతకుముందు రోడ్లు లేవు, ఐ.టి.లేదు, ఫార్మాఇండస్ట్రీ లేదు, బల్క్‌డ్రగ్స్ లేవు. అవన్నీ కేటీఆర్‌గారు మంత్రి అయిన తర్వాతనే వచ్చినట్లు వారు మాట్లాడారు. ఇది న్యాయం కాదు. ఈ రాష్ట్రంలో, దేశంలో వడ్డించిన విస్తరి ముందు మీరు కూర్చున్నారు. కేటీఆర్‌గారు మీరు మమ్మల్నికాదు అనాల్సింది. ఇక్కడ మేము.....

(కొంత మంది టి.ఆర్.ఎస్.పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్:-కిషన్‌రెడ్డిగారూ, క్లారిఫికేషన్లు అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:-మమ్మల్ని మాట్లాడనివ్వండి. మమ్మల్ని ఆయన ఏ రకంగా మాట్లాడారు. మేము ఒక్కమాట మాట్లాడితే చాలు మేము ఇక్కడ అధికారంలో ఉన్నట్లు, కేటీఆర్‌గారు ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడారు. కేటీఆర్‌గారూ, మీ ఎడమప్రక్కన, మీ కుడిప్రక్కన, మీ వెనుక , మీ ముందు, గతంలో ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవాళ్లు ఇప్పుడు మీ ప్రక్కనే కూర్చున్నారు. మేము కాదు. మేము ఎప్పుడూ ఈ రాష్ట్రంలో అధికారంలో లేము. మీరు, మీ ప్రక్కన ఉన్న వాళ్లే అధికారంలో ఉన్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- కిషన్‌రెడ్డిగారూ, క్లారిఫికేషన్లు అడగండి. మీకు ప్రభుత్వపరంగా ఎటువంటి సమాధానం రావాలి. ఏమి ప్రశ్నలు అడగాలి. అది అడగండి తప్ప మీరు వెనుక ప్రక్క... ముందు ప్రక్క అనుకుంటూ ఉంటుంటే బాగుండదు కదా.....

శ్రీ జి.కిషన్‌రెడ్డి:- మేడమ్, ఏమి మాట్లాడాలో రాసివ్వండి, వారికి రాసివ్వాలి, మాకు రాసివ్వాలి,,.....

మేడమ్ డెప్యూటీ స్పీకర్:-క్లారిఫికేషన్లు అడగండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:- ఈ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉన్నట్లు, భారతీయ జనతాపార్టీ ఈ రాష్ట్రంలో ఏమీ చేయనట్లుకేటీఆర్‌గారు మాట్లాడారు. మేము అధికారంలో ఎప్పుడూ

లేము, ఎప్పుడు రాలేదు. భవిష్యత్‌లో వస్తాము. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ప్రతిపక్షనాయకుడుగా ప్రతిపక్షంలో కూర్చొని మాట్లాడమనండీ.

(కొంత మంది టి.ఆర్.ఎస్.పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్:– కిషన్‌రెడ్డిగారూ, మంత్రులు రిప్లై ఇచ్చారు. ఆ రిప్లైలో మీకు ఎటువంటి క్లారిఫికేషన్లు కావాలో అడగాలి కాని వ్యక్తిగత విమర్శలు మీరు చేయవద్దు, వారు చేయవద్దు. మీరు క్లారిఫికేషన్ అడగండి.

(కొంత మంది బి.జె.పి.పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రామచంద్రారెడ్డిగారు, మీరు కూర్చొండి. కిషన్‌రెడ్డిగారికి మైకు ఇస్తాను, మీ సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు మీరే అంతరాయం కలిగిస్తే ఎలా?

4.30 సా. **శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, మంత్రిగారు అడిగిన దానికి జవాబు చెబుతున్నాను. మా పార్టీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల గురించి మాట్లాడలేదు. గౌరవ మంత్రిగారే 22 రాష్ట్రాల గురించి మాట్లాడారు.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి:– అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు అంత రెచ్చిపోయి మాట్లాడే అవసరం లేదు. ఆయన క్లారిఫికేషన్ అడగాలి. సభ్యులు రామచంద్రారెడ్డి గారు బిల్లును అపోజ్ చేసినందున మంత్రి కేటీఆర్ గారు మాట్లాడారు తప్ప, బీజేపీ అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో కూడా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని చెప్పలేదు. సభ్యులు ఇంత రెచ్చిపోయి మాట్లాడాల్సిన అవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, మేము ఎవరి గురించి కూడా మాట్లాడలేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:– కిషన్‌రెడ్డి గారూ, రామచంద్రా రెడ్డి గారిని కూర్చోమనండి. మీరు మాట్లాడేటప్పుడు మీ సభ్యుడు రామచంద్రారెడ్డిగారు ఆ విధంగా డిస్టర్బ్ చేయడం కరెక్ట్ కాదు. కాబట్టి మీరు మాట్లాడటానికి సమయమిస్తాను. మధ్యలో రామచంద్రారెడ్డి గారు లేచి మిమ్మల్ని మాట్లాడనివ్వకుండా, మైకు వినబడనీయకుండా వారే మాట్లాడుతుంటే కరెక్టు కాదు. లేదంటే మీరు కూర్చోండి, వారినే మాట్లాడమనండి వారికేమైకు ఇస్తాను. కాబట్టి ఎవరు మాట్లాడాలనేది మీరే నిర్ణయించుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే ట్రెజరీ బెంచ్ సభ్యులు కూడా ఎంతో మంది డిస్టర్బ్ చేస్తున్నారు. వారిని కూడా మాట్లాడకూడదని చెప్పండి. మా సభ్యుడు మాట్లాడితేనే మీరు మధ్యలో ఇంటర్‌ఫియర్ కావద్దని చెప్పమని నాకు చెబుతున్నారు. మంత్రులు మాట్లాడుతుంటే మీరు ఏమీ మాట్లాడకుండా మాకే చెబుతున్నారు. వారికి కూడా చెప్పాలి. మేము ఒక్కరమే కనిపిస్తామా? మీకు మా గొంతు మాత్రమే వినిపిస్తుందా?

మేడమ్ డెప్యూటీ స్పీకర్:– కిషన్ రెడ్డి గారూ, మీరు చైర్‌ను అడ్రస్ చేసి మాట్లాడండి.

(ట్రెజరీ చెంచీల నుండి అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, కిషన్‌రెడ్డి గారు, లక్ష్మణ్ రెడ్డి గారు అని మమ్మల్ని టార్గెట్ చేస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మా పార్టీ అధికారంలో లేదు. ప్రజలు మా పార్టీని ప్రతిపక్షంలో కూర్చోపెట్టారు. ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లుంటే, ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే, ఇక్కడ వినిపించాలని మమ్మల్ని పంపించారు. మేము ఐదుగురు సభ్యులమే ఉన్నాము. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మాకూ ఆ సమయం వస్తుందని తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

అధ్యక్షా, మేం అధికారంలోకివచ్చిన తరువాత మాట్లాడమనండి అప్పుడు మేము సమధానం చెబుతాము. ఇప్పుడు మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి కేవలం ప్రతిపక్ష పాత్ర మాత్రమే పోషించాలి. ప్రజల గురించి మాట్లాడటానికి భారతీయ జనతా పార్టీగా తప్పకుండా తెలంగాణ ప్రజల గొంతుకై ఈ శాసనసభలో ఉంది. ప్రతిపక్షంలో ఉన్నన్ని రోజులు మేము మాట్లాడతాము. ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వెళ్లిన తరువాత ఖచ్చితంగా జవాబు చెబుతాము.

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి సంబంధించి మనం ప్లాన్ చేసుకుంటున్నాము. మన రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులను మనం రూపొందించుకుంటున్నాము కాబట్టి మనం అమలు చేసుకోవాలి. కేంద్ర అనేది చాలా పెద్దది. మన రాష్ట్రం కంటే అనేక వెనకబడిన జిల్లాలు, రాష్ట్రాలు చాలా ఉన్నాయి. మౌలిక వసతుల్లో, లిట్రసీలో, ఇండస్ట్రీలో అనేక రకాలుగా వెనకబడిన రాష్ట్రాలున్నాయి. టీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కేటీఆర్ గారు అమెరికాలో చదువుతున్నప్పుడే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు చాలా మెరుగ్గా ఉన్నాయి. కాబట్టి కేంద్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ప్రేయారిటి ఉంటుంది. మన రాష్ట్రం మిగులు బడ్జెట్ ఉన్న ధనిక రాష్ట్రం. కాబట్టి మన రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి విషయంలో దోషిగా చూపించడానికి ప్రయత్నం చేయకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏదైనా సందర్భం వస్తే తెలంగాణ అభివృద్ధి విషయంలో భారతీయ జనతా పార్టీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ కమిట్‌మెంట్‌తో ఉన్నది.

ఈ ప్రభుత్వానికి కేంద్రంలో ఏదైనా సహాయం కావాలంటే మాకు చెబితే ట్రాన్స్‌పోర్టు చార్జీ పెట్టుకుని ఢిల్లీకి వస్తాము తప్ప, ప్రభుత్వ ట్రాన్స్‌పోర్టు ఛార్జీ, మెస్ చార్జీలు మాకు అవసరం లేదు.

మా ఖర్చులు మేమే పెట్టుకుని వచ్చి తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన ప్రతి విషయంలో సహకరిస్తాము. తెలంగాణ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాము. ఫార్మాసిటీ అని ఎందుకు అన్నామంటే, అనేక రకాల అనుభవాలు ఉన్నాయి. నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు మా పార్టీ తరఫున పటాన్ చెరులో పోలీసులకు వ్యతిరేకంగా రోజుల తరబడి అక్కడ పోరాటం చేశాను. జీడిమెట్ల వంటి అనేక ప్రాంతాల్లో వివిధ కంపెనీల వల్ల పొల్యూషన్ వచ్చింది. పచ్చని ప్రాంతంలో అక్కడ ఉండే ప్రజల భయాలను, ఆందోళనను మా సభ్యుడు వ్యక్తపరచడం జరిగింది తప్ప, ఇండస్ట్రీలను వద్దనడమో, ప్రభుత్వ అభివృద్ధిని ఆపుతున్నామని కాదు. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఉన్నది. సాయంకాలం సమయంలో ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుండి పొల్యూషన్ వస్తున్నందున ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల వెంట్రుకలు తెల్లగా అవుతున్నాయనే ఉద్దేశంతో నేను అనేకసార్లు వాటర్ సీవరేజ్‌కు సంబంధించిన ఎం.డి. గారికి రెప్రజంటేషన్ ఇచ్చాను తప్ప, మీరు అభివృద్ధి వరచడం లేదనే ఉద్దేశంతో చెప్పలేదు. భారతీయ జనతా పార్టీ వారు అభివృద్ధిని అడ్డుకోరు, అభివృద్ధి జరగాలని కోరుకుంటారు. ఈ దేశంలో అభివృద్ధి నిరోధకులు చాలామంది ఉన్నారు. అనేక మందితో పోరాటం చేసి అనేక రకాల అభ్యుదయ భావాలతో ఉన్న వ్యక్తులందరినీ కలిసేటట్లుగా ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం, భారతదేశంలో ఒక టీమ్ ఇండియాగా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాను.

కేంద్రంలో డబ్బులుండి కూడా రాష్ట్రానికి ఇవ్వకపోతే అర్థం చేసుకోవచ్చు కానీ, అక్కడ కూడా అనేక రకాల ఆర్థిక సమస్యలున్నాయి. అనేక రాష్ట్రాల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం మనందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వం దుబార ఖర్చు చేస్తే అడగాలి. కానీ ఎక్కడా అటువంటి పరిస్థితి లేదు. మోదీగారు ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత కనీసం ఇంట్లో కర్టన్స్ కూడా మార్చలేదు. వంట మనిషిని తప్ప పాత స్టాఫ్‌ను పెట్టుకుని ప్రధానమంత్రిగారు నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలనను చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అనేక రకాలైన ఆర్థిక సమస్యలున్నాయి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- కిషన్‌రెడ్డి గారూ, ఇది కారిఫికేషన్ కాదు కదా! మీకు ప్రభుత్వం మీద ఎటువంటి అనుమానాలున్నాయో వాటిని నివృత్తి చేసుకోండి. అంతే తప్ప మీరు వేరే సబ్జెక్ట్ మాట్లాడితే ఎలా? సభకు సంబంధం లేనిది మాట్లాడితే ఎలా? మీ ప్రసంగాన్ని త్వరగా ముగించండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, మేము రాష్ట్రంలో అధికారంలో లేము, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఓట్లు వేసి అధికారంలో కూర్చోబెట్టారు. మీరు అధికారంలో కూర్చోని కేంద్ర ప్రభుత్వాన్ని ఆడిపోసుకోకండి. ఖచ్చితంగా ఏమైనా సమస్యలుంటే తప్పకుండా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు తెచ్చుకుందాము. కానీ, కేంద్ర ప్రభుత్వ పరిస్థితి కూడా అర్థం చేసుకోవాలి.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, హోంమంత్రి గారు రెండు విషయాలకు సంబంధించి వివరణ ఇవ్వాల్సిందిగా కోరినప్పటికీ, వాటికి సమాధానం చెప్పలేదు. ఖమ్మం జిల్లాలో 900 మంది హోంగార్డులంటే 85 మందికి డ్యూటీలు ఇవ్వడం లేదు. నల్గొండ జిల్లాలో వెయ్యి మంది ఉంటే 800 మందికి ఇవ్వడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 900 మంది ఉంటే, 90 మందికి ఇవ్వడం లేదు. అదే విధంగా హైదరాబాదు నగరంలో మొత్తం 505 మంది హోంగార్డులకు టెలికాం డిపార్ట్‌మెంట్‌కు, కేటీపీఎస్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో డెప్యూటేషన్ మీద వెళ్లి తరువాత వెనక్కి వచ్చినప్పుడు వీరి దగ్గర పని చేసిన వాళ్లకే డ్యూటీలు ఇస్తున్నారు తప్ప, వారికి ఇవ్వడంలేదనేది ప్రధానంగా మా ఖమ్మం జిల్లాలో రోజూ అడుగుతున్నారు. దాని మీద గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా, వరంగల్ రేంజ్‌లో ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న కానిస్టేబుల్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వలేదు. ఇంతకుముందే ఒక ప్రధానమైన అంశాన్ని కూడా మాట్లాడడం జరిగింది. వి.ఐ.పి. కల్చర్‌కి వ్యతిరేకంగా ఒకవద్ధతి, ఒకసిస్టమ్‌ను జీఓనెం.41, 540లను ఇదివరకే ఇచ్చి ఎవరికి ఏ విధంగా ప్రోటోకాల్ ఉండాలనే విధి, విధానాలకు అనుగుణంగా మెహికిల్స్‌ను రాష్ట్రప్రభుత్వం ఇవ్వడం జరిగింది తప్ప, దానికి భిన్నంగా నేను మెహికిల్స్ ఎక్కువ ఇచ్చానని చెప్పడం లేదు. కేవలం వాటిని వేరే రకంగా వాడుకుంటే మంచి పద్ధతి కాదని మాత్రమే ప్రభుత్వానికి సూచన చేయడం జరిగింది.

4.40 సా. అదేవిధంగా బయ్యారానికి సంబంధించి, మన తెలంగాణకి విభజన చట్టంలో పెట్టినదాన్ని, అల్‌రెడీ కేంద్ర ప్రభుత్వమే అక్కడున్న ఖనిజ శాతం ఎంత ఉందనేది చూసినా కూడా మన తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదు. హామీలను నేరవేర్చేందుకు ఖమ్మం జిల్లా ఉమ్మడిగా ఉన్నప్పుడు చాలా ఆందోళనలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణాకు చేస్తున్న అన్యాయంపై అన్ని పక్షాలు వారు ప్రయత్నం చేసి, బయ్యారం ఉక్కును తెలంగాణ హక్కుగా సాధించేందుకు కృషిచేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మా పార్టీ సభ్యులు క్రిష్ణయ్య గారికి రెండు పాయింట్లు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఈ రోజు హోం మినిస్టర్‌గారు, ఆటవీ శాఖ మంత్రిగారు, మున్సిపల్ ఆడ్మినిస్టేషన్ మంత్రిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ రోజు హోం మినిస్టర్ గారు ఖైదీలకు సంబంధించి మంచి వివరణ ఇచ్చారు. ఖైదీలకు కొన్ని

రాయితీలు ఇస్తున్నారు, పెట్రోల్ బంకుల్లో పెడుతున్నారు. సంతోషం కానీ, వారు తప్పు జరిగిందని అలోచించి మరోసారి తప్పులు చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండి సమాజంలో కలిసిపోయేవాళ్లను పదిలిపెట్టండి.

హోం గార్డ్స్ కి 20,000/– రూపాయల జీతం ఇస్తున్నందుకు ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. వారు అభద్రతా భావంతో ఉన్నారు కాబట్టి వారికి పని గంటలు, ఉద్యోగ భద్రతా మరియు వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ, మొన్ననే వారు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిశారు.

ప్రధానంగా శాంతి భద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం బాగా పని చేస్తోందన్నారు. ఉద్యమాలు చేస్తున్న మాలాంటి కమ్యూనిస్టు పార్టీలు విధ్వంసం చేసేవాళ్లం కాదు. ప్రజా ఉద్యమాలు, ప్రజా సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే విధంగా ఉద్యమాలు చేస్తున్నాము. ఈ రోజు ప్రభుత్వం ఉద్యమాలు చేసే వారిపై తీవ్రమైన నిర్భందాన్ని కొనసాగిస్తోంది. ఇది ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్య దేశంలో అటువంటిది లేకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఫారెస్టు మినిస్టర్ గారు చాలా వివరాలు చెప్పారు. పర్యావరణం పచ్చగా ఉండాలనే కోరుకుంటాము. కాబట్టి హరితాహార కార్యక్రమాన్ని అందరు స్వాగతిస్తారు. హరితాహారం పేరుతో ఆదివాసుల్ని ఆ భూముల నుంచి వెళ్లగొట్టే ప్రక్రియ తీవ్రంగా జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు 2006 సంవత్సరం నుండి ఉన్న వారికి కొత్త పోడును నరకవద్దు, ప్రొటెక్షన్ ఇస్తాము అన్నారు. కొత్త పోడుని ఎక్కడా నరకలేదు, పాత వ్యవసాయాన్నే చేస్తున్నారు. స్పీకర్‌గారి జిల్లా భూపాలపల్లి కొప్పుసరణీ విలేజ్‌లో ఉన్న రైతులు చంద్రాపూర్ జిల్లాకు చెందినవారు. భద్రాది, కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాలు తీవ్రమైన నిర్భందంలో ఉన్నాయి. వారికిపట్టాలిచ్చి రక్షణ కల్పించండి.

పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో హోంగార్డులు పని చేస్తున్న విధంగానే సుమారు 1200 మంది గిరిజన పిల్లలు చెక్‌పోస్టుల్లో హెల్పర్స్‌గా పనిచేస్తున్నప్పటికీ వారికినరైన వేతనం, రక్షణ, పని భద్రత, పే ఫిక్సేషన్, లేదు. వీరందరికి తునికాకు జీవనాధారంగా ఉన్నదనే విషయం మన వాళ్లందరికి తెలుసు. భద్రాద్రి, కొత్త గూడెం జిల్లాకు 2012వ సంవత్సరం నుంచి నేటివరకు దాదాపు 20 కోట్ల రూపాయల బోనస్ పెండింగ్ ఉండగా నా నియోజకవర్గంలో దాదాపు 8 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉంది. పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే విడుదల చేసి, కేసులు లేకుండా చూడాలని హోం మంత్రి గార్ని కోరుతున్నాను.

1996 కేంద్ర చట్టం క్రింద 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. వారికి సంక్షేమ పథకాలు, పింఛన్లు అమలు జరగడం లేదు. దాన్ని అమలు జరపాలని కోరుతున్నాను. అలాగే చాలా మంది గౌరవసభ్యులు చెప్పినట్లుగా కాంట్రాక్ట్, ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఒక్కొక్కరు 25 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వాళ్లను పర్మినెంట్ చేస్తారా, లేదా? వేతనాలు పెంచుతారా, లేదా? స్కిల్డ్ వర్కర్లు 3 లక్షలకు పైగా ఉన్నారు. మధ్యాహ్న భోజనం, 108, 104 క్రింద పని చేసే కార్మికులకు ఉద్యోగ భద్రతా మరియు సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా నెలకు రూ.18,000 ఇస్తారా, లేదా? తెలియజేయాలని కోరుతున్నాను.

టూరిజం చాలా ముఖ్యమని మా గిరిజన శాఖ మంత్రి గారు చెప్పారు. గిరిజన ప్రాంతంలో ఉన్న భద్రాచలం అయెధ్య రామునికి వంద కోట్ల రూపాయలు ఇచ్చినందుకు సంతోషం. కానీ, పర్ణశాల లాంటి చోట థీమ్ పార్కు కోసం 50 నుంచి 60 కోట్ల రూపాయల ప్రతిపాదన ఉంది. అదీ రాలేదు. మంత్రిగారి నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న వాజేడు మండలంలో బొగత జలపాతం ఉన్నది. అది చాలా పెద్ద టూరిస్టు ప్రదేశం, వర్షాకాలం వస్తే వందల, వేల మంది యువతీ, యువకులు దేశ, విదేశాల నుంచి వస్తారు. అలాగేసమక్క సారక్కకు అనుగుణంగా లోట్టపిట్ట గండి దగ్గర బీరుమై అనే ఒక గిరిజన జాతర జరుగుతుంది. ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలనుంచి ఏప్రిల్ ఆఖరులో అక్కడ జరిగే జాతరకు లక్షలమంది ప్రజలు వస్తారు. దానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని, అలాగే గిరిజన ప్రాంతాల్లో ఉన్న టూరిస్టు ప్లేస్‌ని కూడా డెవలప్ చేయాలి. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఆర్. క్రిష్టయ్య:– అధ్యక్షా, ముఖ్యంగా పారిశ్రామిక విధానం చూసినట్లైతే, పరిశ్రమలలో దళితులకు డిక్కి ప్రవేశట్టిన తరువాత కాస్తో, కూస్తో ఆ రంగంలో వారు రాణించారు. కానీ, పారిశ్రామిక పాలసీలో బి.సి.లకు కూడా కోటా కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో చెప్పారు. దాన్ని ఒకసారి పరిశీలించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కాలుష్యం వెదజల్లుతున్న బయోలాజికల్ పరిశ్రమల వంటివి సిటీలో కొన్ని అక్కడక్కడ ఉన్నాయి. వాటిని తొలగించే కార్యక్రమం విషయమై ప్రభుత్వం ఏ విధంగా ఆలోచిస్తుందనే విషయాన్ని తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

హోం శాఖలో ఐ.పి.ఎస్‌ల కొరత పెద్ద ఎత్తున ఉందని ముఖ్యమంత్రి గారు కేంద్రానికి ఎన్నో సందర్భాల్లో లేఖలు రాయడం జరిగింది. అక్కడ వారు సరైన విధంగా స్పందించడం లేదు. ఆ కోటా ఇవ్వడం ఇబ్బందిగా ఉంది. కనుక, మనం గ్రూప్–1 ద్వారా డిఎస్పీ పోస్టులను ఎక్కువ సంఖ్యలో రిక్రూట్ చేసుకున్నట్లైతే కొంత ఊరట కల్గుతుంది. కాబట్టి ప్రభుత్వం ఈ విధంగా ఆలోచించాలని తెలియజేస్తున్నాను. కానిస్టేబుళ్లకు, ఎస్.ఐ ప్రమోషన్స్‌లో కోటా చాలా తక్కువగా ఉన్నందున, కోటా పెంచాలని సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పారు. కాబట్టి ఎస్.ఐ ప్రమోషన్‌లలో కానిస్టేబుల్ యొక్క రికార్డు,

సర్వీసు, ఇన్సెంటివ్స్ వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని, ప్రమోషన్లు ఇస్తే వాళ్లు కుడా ఉత్సాహంగా పని చేసే అవకాశం ఉంటుంది. సబ్ జైళ్లను అక్కడక్కడ మూసివేస్తున్నారన్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. జైళ్లను మూసివేయడం కంటే, తాత్కాలికంగా ఇంకా కొన్ని రోజులు వాటి పొటెన్షియాల్టీని చూసి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇందిరా పార్క్ దగ్గర ధర్నా చౌక్‌ను బంద్ చేశారు. వేరే చోట ఎక్కడా కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు. ధర్నాలు, సభలు అనేవి రాజ్యంగ బద్ధమైన హక్కు కాబట్టి, ప్రజల యొక్క అభిప్రాయాలను స్వేచ్ఛగా, స్వతంత్రంగా వినగల్గినప్పుడు మాత్రమే మనం అన్ని సర్దుకునే అవకాశం వుంటుంది. ప్రభుత్వం ధర్నాలకు ఇందిరా పార్కు దగ్గర అవకాశం ఇస్తే పోయేది ఏమి లేదు. కావునా, ఆ విషయాన్ని కూడా పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దేవాలయాల మీద చాలా శ్రద్ధ తీసుకున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వుంటుంది. చాలా గుడులన్నీ కూడా పాత బడ్డాయి. ఎప్పుడు కూలిపోతాయనే విధంగా వివిధ రకరకాలుగా కొన్ని చెట్ల క్రింద ఉన్నాయి. ఆంజనేయస్వామి పాత గుళ్లను ఎండోమెంట్ శాఖ ద్వారా కట్టిస్తూ, అసలు గుడి లేని దగ్గర కొత్తవి కట్టివ్వడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వాని కోరుతున్నాను.

అలాగే హరితాహారం కార్యక్రమంలో చెట్లని నాటేటప్పుడు చాలా వరకు చెట్లు గాలి వస్తే విరిగిపోయేవిగా ఉంటున్నాయి.

4.50 సా. రావి, వేప, నేరేడు, మామిడి వంటి నాలుగు చెట్లకు కాల పరిమితి ఎక్కువ ఉంటుంది అలాగే వాటి వల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. కాబట్టి హరితహారం కింద ఆ చెట్లను నాటడానికి ఎక్కువ ప్రాధన్యత ఇవ్వాలి.

లేబర్ డిపార్ట్‌మెంట్ వారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల విషయంలో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు, కొందరు అధికారులు కుమ్మక్కై బోగస్ పేర్లు పెట్టి జీతాలు డ్రా చేస్తున్నారు. దాన్ని అరికట్టడానికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారానే వారిని స్పాన్సర్ చేసినట్లయితే అవకతవకలను అరికట్టడానికి వీలవుతుందని సూచిస్తున్నాను. ప్రభుత్వ శాఖల్లో బాండెడ్ లేబర్ సిస్టమ్ ఉన్నది. బయట కార్యాలయాల్లో తక్కువ జీతాలిస్తే, వారి జీతాలు పెంచే విధంగా చూడడం లేబర్ డిపార్ట్‌మెంట్ యొక్క పని. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా జీతాలు ఇవ్వడంలో వ్యత్యాసం ఉన్నది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు కనుక, ప్రభుత్వ శాఖల మీద వారు చర్య తీసుకునే విధంగా చూడలని నేను కోరుకుంటున్నాను.

టూరిజం శాఖలో చాలా రోజుల నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్నారు. వార్ని పర్మినెంట్ చేయమని ఉద్యమాలు, ధర్నాలు చేస్తున్నారు. టూరిజం శాఖతో పాటు అన్ని శాఖల్లో కూడా తాత్కాలిక ఉద్యోగులు చాలా మంది ఉన్నారు కాబట్టి ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాడానికి అసెంబ్లీలో తమిళనాడు ప్రభుత్వం చేసిన విధంగా న్యాయపరమైన అవరోధాలు రాకుండా ఒక చట్టం తెస్తే ఎన్నికల వాగ్దానం నేరవేరడంతోబాటు లక్షలాదివంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తృప్తి చెందుతారని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, రెండు అంశాల మీద క్లారిఫికేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో కొత్తగా రఘునాథపాలెం మండలాన్ని ఏర్పాటు చేసి, కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. అయితే అది తాత్కాలిక బిల్డింగ్‌లోనే కొనసాగుతోంది. దానికి శాశ్వత బిల్డింగ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికివిన్నవించాను. ఈ పోలీస్ స్టేషన్‌లో సి.ఐ కానీ, ఎస్.హెచ్.ఓ క్రింద కాకుండా వేరే నియోజకవర్గ పరిధిలో, వేరే నియోజకవర్గ ఏ.సి.పి క్రింద కూడా ఉన్నందున పరిపాలన సౌలభ్యంగా లేదు. కుకుక దీన్ని ఖానాపురం హవేలీ ఎస్.హెచ్.ఓ క్రింద, ఏ.సి.పి ఖమ్మం టౌన్ క్రిందకి మార్చమని డి.జి.పి గారికి, హోంమంత్రిత్వశాఖకి గతంలో విన్నవించాను. దయచేసి మంత్రి వర్యులు ఈ అంశం మీద చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

భవన నిర్మాణ కార్మికులకు ఉన్న లేబర్ వెల్ఫేర్ బోర్డును వేలాది మెకానిక్ సోదరులు, కార్మికులకు కూడా వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖామాత్యులుగా ఉన్నవారికి గతంలో ఇదే శాసనసభలో విన్నవించి, అఫిషియల్‌గా ఆన్ రికార్డుగా కూడా రిక్వెస్ట్ చేయడం జరిగింది.

ఐ.టి శాఖ మంత్రి కే.టీ.ఆర్ గారి ఆధ్వర్యంలో ఉన్న గ్రానైట్ ఇండస్ట్రీకి, వారికిచ్చిన రాయితీలు గానీ, ఇతర ప్రోత్సాహకాలను గానీ మర్చిపోరని తెలియజేస్తున్నాను. సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు అడిగినట్లుగా, ఖమ్మంలో ఉన్న ఇండస్ట్రీయల్ ఏరియాలో చాలా విలువైన భూమి ఉన్నది. అది కేటాయించిన వారికే కాకుండా, చేతులు మారి బినామీల చేతుల్లో ఉన్నది. దాన్ని వేరే ప్రయోజనానికి వాడుతామని మంత్రిగారు చెప్పారు. తప్పకుండా దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రానైట్ ఇండస్ట్రీకి చేసిన మేలు ఏదైతే ఉందో, దాని ముసుగులో కొన్ని గ్రానైట్ ఇండస్ట్రీస్ వారు వందలాది ఎకరాలు లీజుకి తీసుకొని వాటిని క్వారీయింగ్ చేయటం లేదు. క్వారీలు చేయని లీజులు ఏవైతే ఉన్నాయో వాటి లీజులను క్యాన్సిల్ చేస్తామని మంత్రివర్యులు ఒక రెవ్యూలో చెప్పారు. అటువంటి వాటి

మీద చర్యలు తీసుకోవాలని, వాటికి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డిః– అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు తీవ్ర కంఠంతో మాట్లాడుతూ, వారి ఆవేదన వ్యకపరుస్తున్నారు. మన గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు, క్రిష్ణయ్య గారు పోలీస్ కానిస్టేబుల్ ప్రమోషన్స్ గురించి అడిగారు. మహేందర్ రెడ్డి గారు డి.జి.పిగా బాధ్యతలు తీసుకున్న తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర ఈ ప్రస్తావన తీసుకురావడం జరిగింది. పోలీస్ కానిస్టేబుల్స్‌కి చాలా రోజుల నుంచి ప్రమోషన్స్ ఇవ్వకపోవడం వల్ల నిరాశ చెందుతున్నారు. వాళ్లకు ప్రమోషన్స్ ఇచ్చి కానిస్టేబుల్‌ను హెడ్ కానిస్టేబుల్‌గా, హెడ్ కానిస్టేబుల్‌కు పోలీస్ స్టేషన్ బాధ్యత, లేదా ఇతర పనేదైనా ఇచ్చే విధంగా చూడాలని ప్రస్థావించారు. వారు ప్రయత్నించి చేయాలనుకుంటే కొంత మంది హైకోర్టు కెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. హైకోర్టు స్టే వెకేట్‌ైన తరువాత తప్పకుండా సానుభూతితో పరిశీలించి, పోలీస్ శాఖ వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. కిషన్ రెడ్డిగారు కొంతమంది అక్రుంగా ఆయిల్ తీస్తున్నారని, అక్రుంగా స్లాటర్ హౌజెస్‌ను నడుపుతున్నారని కూడా అన్నారు. వీటి పై మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి తప్పకుండా వారి పై చర్యలు తీసుకుంటాము. వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదు. మేము కొన్ని స్లాటర్ హౌజెస్ కట్టాము కాబట్టి వారు అందులోనే పని చేయాలి. అక్రుంగా ఆయిల్ తీసే వారిని వదిలే ప్రసక్తే లేదు. వీటి అన్నిటి మీద ఎంక్వైరీ చేయించి తప్పకుండా వారి పై చర్యలు తీసుకుంటాము.

అదే విధంగా సూర్యపేట్‌లో ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. అక్కడ ఉన్న సబ్‌ఇన్స్‌పెక్టర్‌కు మెమో చార్జ్ ఇచ్చి, ఎస్.పి గారు వారిని విధుల నుంచి తొలగించడం జరిగింది. 500 మంది హోమ్‌గార్డ్స్ వెయిటింగ్‌లో ఉన్నారని చెప్పారు. వాళ్ల జీతాలు పెంచడం వల్ల టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌లో గానీ, ఆర్.టి.సిలో గానీ, మరే ఇతర శాఖలో గానీ రూ.12,000 జీతం ఉన్నప్పుడు పని చేయించుకున్నారు. వారి జీతాలు రూ.20,000 అయిన తరువాత మేము భరించలేము, మాకు వద్దని వాపస్ పంపించారు. కాబట్టి వాళ్లను వెయిటింగ్ లిస్టులో పెట్టాము. ప్రభుత్వం 18,000 మంది హోమ్‌గార్డులకు న్యాయం చేసినప్పుడు 250 మందిని అన్యాయం చేసే ప్రసక్తేలేదు. తప్పకుండా అన్ని విధాల వారికిన్యాయం జరిగేటట్లు చూస్తామని తెలియజేస్తున్నాను.

సభ్యులు సున్నం రాజయ్య గారు ప్రస్థావించినట్లు భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆర్థిక సహాయం మూడు రెట్లు పెంచాము. యాక్సిడెంట్ జరిగి మరణించిన వారికి రెండు లక్షల రూపాయలుంటే ఆరు లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగిన వారికి ఐదు లక్షల రూపాయలు, చిన్న, చిన్న ప్రమాదాలు జరిగిన వారికి నాలుగు లక్షల రూపాయలు అందజేస్తోంది. ఈ భవన నిర్మాణ కార్మికులను సుప్రీమ్ కోర్టు మానిటరింగ్ చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా, ఒక పైసా కూడా మిస్‌యూజ్ కాకుండా దాన్ని కాపాడి వారికి పూర్తి న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రాజయ్య గారు బాధపడాల్సిన అవసరం లేదు, వారికి తప్పకుండా న్యాయం చేస్తాం, దయచేసి సభ్యులు చెప్పిన అభ్యంతరాలను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

5.00 సా. అదే విధంగా ప్రైవేట్ రంగానికి చెందిన ఆసుపత్రులలో పనిచేసే వారికి ఈఎస్ఐ, పీఎఫ్ బెనిఫిట్స్ రావడం లేదని కిషన్ రెడ్డి గారు అన్నారు. అటువంటిది ఏమైనా ఉంటే ఒక కంప్లెయింట్ ఇవ్వండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. ఈఎస్ఐ కట్ అయ్యే విధంగా చూస్తాము, కార్మికులకు న్యాయం జరిగేవిధంగా చూస్తాము. చట్టాలను ఎవరు ఉల్లంఘించినా వదిలిపెట్టే పరిస్థితి లేదు. నేను తెలంగాణ గొంతుకై మాట్లాడతానని చాలా కోపంతో కిషన్ రెడ్డి గారు అన్నారు. మీరు అమెరికాలో చదువుతున్నప్పుడు, ఇక్కడ ప్రభుత్వం నడిచిందని కిషన్ రెడ్డి గారు అన్నారు. ఇప్పుడు కాదు, తెలంగాణ ఉద్యమం అప్పుడు గొంతుక అవ్వాలి అధ్యక్షా. ఎంఎల్ఏలందరూ రాజీనామా చేసినప్పుడు తమరు ఎందుకు చేయలేదు? మీ పార్టీకి చెందిన నిజమాబాద్ జిల్లా ఎంఎల్ఏ అప్పుడు రాజీనామా చేశారు. మీరు చేయలేదు. ఆ రోజు గొంతుక్వాలి. తెలంగాణ వచ్చినతరువాత ఎవరైనా గొంతుకపుతారు. కాబట్టి మీరు ఎంత లొల్లి చేసినా అయిదు స్థానాల కంటే ఎక్కువ గెలవరు. అవి కూడా గెలవడం కష్టం. మీరు అధికారంలోకి వచ్చే సమస్య లేదు. ఎందుకు కలలు కంటారు? దయచేసి కలలు కనకండి.

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అజయ్‌కుమార్ గారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని పారిశ్రామిక వాడకు సంబంధించిన స్థలం ఏదైతే ఉందో, అందులో అన్‌యుటిలైజ్డ్ ల్యాండ్ ఉంటే దాన్ని స్వాధీనం చేసుకొని ఇతర అవసరాల కోసం వినియోగించమని చెప్పారు. పారిశ్రామిక పార్కుని ఖమ్మం పట్టణం వెలుపలకి తీసుకెళ్లాలని సండ్ర వెంకట వీరయ్య గారు చెప్పారు, అజయకుమార్ గారు కూడా చెప్పారు. ఆ కార్యక్రమాన్ని తప్పకుండా చేస్తాము. గ్రానైట్ పరిశ్రమకు సంబంధించిన రాయితీల గురించి మళ్లీ ప్రస్తావించారు. తప్పకుండా వాటిని కొనసాగిస్తాము. 477 నాన్ వర్కింగ్ లీజులు రద్దు చేసాము. ఇంకా ఏమైనా ఉంటే, రద్దు చేయడానికి ప్రభుత్వం వెనుకాడదు అధ్యక్షా. మా హోం మంత్రి గారు చెప్పినట్లు కిషన్ రెడ్డి గారు, రామచంద్రారెడ్డి గారు అనవసరంగా ఆవేశపడకండి. వద్దుల మీద ఈ రోజు చర్చ జరిగిన దానికి ప్రభుత్వం

సావధానంగా సమాధానం చెప్పింది. వారు కూడా సహకరిస్తామన్నారు, చాలా సంతోషం. సొంతంగా విమానం టికెట్లు కూడా వారే పెట్టుకుంటామన్నారు. చాలా సంతోషం. అదే చేత్తో మీ పలుకుబడిని ఉపయోగించండి. జాతీయ స్థాయిలో యువమోర్చా అధ్యక్షునిగా కిషన్‌రెడ్డి గారు పనిచేశారు. వారికి చాలా పలుకుబడి ఉంది. వారు నరేంద్రమోడీ గారితో కలసి పనిచేశారు. మాకు తెలుసు. వారికి విన్నవించేది ఒకటే. రాష్ట్రప్రయోజనాల విషయంలో రాజీ లేకుండా పోరాటం చేద్దాము. తదనంతరం ఏదైనా జరగవచ్చు. దేశంలో చాలా జరిగాయి. ఇద్దరు పార్లమెంట్ సభ్యులున్న పార్టీ ఈ రోజు అధికారంలో ఉంది. తరువాత అధికారం పోవచ్చు, దేశంలో కూడా ఏదైనా జరగవచ్చు. మేము కాదనడం లేదు. ప్రజలు ఆ విధంగా తీర్పు ఇస్తే మాకేమి అభ్యంతరం లేదు. అందుకు ఇంకా ఒక సంవత్సరం టైమ్ ఉంది. ఈలోపు దయచేసి కిషన్ రెడ్డి గారిని, వారి పార్టీని కోరుతున్నాము. కేంద్రంలో మీరు అధికారంలో ఉన్నారు, రాష్ట్రంలో ఎప్పుడూ అధికారంలో లేరు, అది వాస్తవం. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీకి సంబంధించి మీరు మాట ఇచ్చారు. అదే రకంగా ట్యాక్స్ ఇన్సెంటీవ్స్ ఇస్తామన్నారు. పునర్విభజన చట్టంలో ఇటు తెలంగాణకి, అటు ఆంధ్రాకి ఇరు రాష్ట్రాలకి పారిశ్రామికీకరణ కోసం ట్యాక్స్ ఇన్సెంటీవ్స్ ఇస్తామని చెప్పారు, అది రాలేదు, హైకోర్టు ఇస్తాన్నారు, అదీ రాలేదు. ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మీ పలుకుబడిని, పరపతిని ఉపయోగించాలి. అధ్యక్షా, సభ్యులు లేవనెత్తిన అన్ని అంశాలకి సవివరంగా సమాధానం ఇచ్చాము కాబట్టి వారిచ్చిన కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న:- అధ్యక్షా, ఎంఐఎం పార్టీకి చెందిన శాసనసభ్యులు మోజం ఖాన్ గారు జూపార్కు గురించి అడిగారు. జూపార్కులోకి, బయట నుండి భోజనం తీసుకెళ్లనివ్వడం లేదన్నారు. అటువంటి కండీషన్ ఏమీ లేదు. అక్కడ క్యాంటీన్స్ ఏర్పాటు చేశాము. బయట నుండి కూడా భోజనం లోపలకి తీసుకెళ్లవచ్చు. భూపాల్‌పల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పోడు భూములను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పోడు వ్యవసాయం చేసుకునే భూములని ఎక్కడా తీసుకోవడం లేదు. హరితహారం కార్యక్రమం చేస్తున్నప్పుడు, బౌండరీస్ ఫిక్స్ చేసుకొని, ఖాళీగా ఉన్న ఫారెస్ట్‌లో ప్లాంటేషన్ చేస్తున్నాము. పోడు భూములను లాక్కుంటున్నారు, పోడు భూముల్లో చెట్లు పెడుతున్నారని సభ్యులు ఏదైతే మాట్లాడారో అది వాస్తవం కాదు. అటువంటివి ఏమైనా ఉంటే, మాకు స్పెసిఫిక్‌గా ఇస్తే బాగుంటుందని సభ్యులకు తెలియజేస్తున్నాను. 2012-13, 2013-14 రెండు సంవత్సరాలకు సంబంధించి, బీడి ఆకులకు సంబంధించిన బోనస్ డబ్బులు రిలీజ్ చేశాము. 2015కు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చాము. 15 రోజులలో ఆ చెల్లింపులు కూడా జరుగుతాయని మనవి చేస్తున్నాను. కృష్ణయ్య గారు చెప్పారు. స్థానికంగా చెట్లను పెంచితే బాగుంటుందని చెప్పారు. 2018-19 కార్యాచరణ ప్రణాళికలో చెట్లను పెంచడానికిగాను మేము ఆల్‌రెడీ సర్వేలో ఆ మొక్కలను పెంచడం జరుగుతోంది. తప్పకుండా ఈ సంవత్సరం చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అందరూ అడిగిన అన్ని విషయాలపై స్పష్టంగా సమాధానం ఇచ్చాము కాబట్టి సభ్యులు కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని పర్యావరణం, అడవులు, సాంకేతికశాఖకు సంబంధించిన 29 పద్దును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ హోం మినిస్టర్ గారు నన్ను ఒక మాట అన్నారు. వారు ఇక్కడే అన్నారు. ఈ సభలో నేను కూడా ఉన్నాను కాబట్టి నేను చెప్పుకోకపోతే ఎట్లా మేడమ్? మాది ఒక జాతీయ పార్టీ మేడమ్. మా సభ్యుడు రాజీనామా చేసినప్పుడు నేను పర్యటనలో ఉన్నాను. స్టేట్ ప్రెసిడెంట్‌గా నేను ఉన్నప్పుడు, మా జాతీయ పార్టీ అధ్యక్షుడు ఫోన్ చేసి, గల్లీ నుండి ఢిల్లీ వరకూ తెలంగాణ ఏర్పాటు కావాలనే వాదనకు మనం కట్టుబడి ఉన్నాము, మన పార్టీ రాజీనామా చేయవలసిన అవసరం లేదు అని అన్నారు. అప్పుడు టీఆర్ఎస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీ. మాదీ నేషనల్ పార్టీ. నేను అంతకు ముందు రాజీనామా చేశాను. ఆల్ ఇండియా పార్టీ యొక్క డైరెక్షన్ ప్రకారం నేను రాజీనామా చేయలేదు తప్ప మరొకటి కాదు. నేను తెలంగాణ ఉద్యమంలో ఊరూరు తిరిగి పోరాటం చేస్తే ఇక్కడ ఉన్నటువంటి సగం మంది సభ్యులు నాతోపాటు ఉద్యమంలో పాల్గొన్న వాళ్లు ఇక్కడున్నారు. టీఆర్ఎస్‌లో కూడా ఉన్నారు. వాళ్లతో కలసి నేను కూడా ఉద్యమంలో పాల్గొన్నాను. ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో నేను పాల్గొన్నందుకు సంబంధించిన కేసులో విప్ గారు కూడా ఉన్నారు. నా కేసులు ఇంకా పూర్తి కాలేదు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రైల్వే కేసులు ఇంకా ఉన్నాయి. మొన్న కూడా వెళ్లి వచ్చాను. మా యాదగిరిగుట్ట ఎంఎల్ఏ గారు కూడా నాతో వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ఎవరెవరు పాల్గొన్నారో, ఎంతమేరకు పాల్గొన్నారో అందరికీ తెలుసు. భారతీయ జనతా పార్టీ ఆ రోజు గల్లీ నుండి ఢిల్లీ వరకూ పోరాటం చేసింది. పార్లమెంట్ ముందు ధర్నా చేస్తే నా కన్ను దెబ్బ తిన్నది. ఇంకా నా కన్ను బాగవ్వలేదు. ఆ రకంగా ఢిల్లీ .....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

2018–2019 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

(ఆమోదించబడినవి)

MADAM DEPUTY SPEAKER:- The question is:

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం, వాజేడు రెండు మండలాలకు అందుబాటులో ఉండడానికి వెంకటాపురం కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్ని పర్యాయాలు కోరినా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో గృహ హింసను అరికట్టేందుకు ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, BC, MBC, మైనారిటీ ఇతర సామాజిక పేద వర్గాలపై దాడులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వేతనాలు పెంచిన Home Guards కు వేతనాలతో పాటు, ఉద్యోగ భద్రత, పనిగంటల నిర్ణయం, వైద్య సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 4 సంవత్సరాల కాలంలో సత్–ప్రవర్తన కలిగిన, శిక్షా కాలం పూర్తి అయిన ఖైదీలను క్షమాభిక్ష పై విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ స్టేషన్ లలో, కోర్టులలో ధీర్ఘకాలంగా నడుస్తూ పెండింగులో ఉన్న మహిళా నేరాల కేసులను నిర్దిష్ట కాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.5790,34,92,000/- for Home Administration Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో ధర్నా చౌక్ ను ఎత్తివేసి ప్రజాస్వామ్యం గొంతునొక్కి, ధర్నాలు, ర్యాలీలు నిషేధించినందుకు – గృహ నిర్బంధం, పార్టీ కార్యాలయాల దిగ్బంధం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు 1996 కేంద్ర చట్టంలోని స్కీములన్నింటిని అమలు చేయాలని, సంక్షేమ బోర్డు నిధులు సక్రమంగా వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని, ఇసుక మాఫియా అరికట్టాలని, రాష్ట్రప్రభుత్వ స్కీములు వర్తింపజేయాలని, పెన్షన్, పనిలేని రోజుల్లో భృతి తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో స్కీం వర్కర్లకు వేతనాలు నిర్ణయించి 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు యిచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో వున్న అసంఘటిత రంగ కార్మికులకు పనిగంటలు, పని భద్రత, కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, Pension, ESI, PF వంటి ఇతర కార్మికహక్కులు వర్తింపజేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలో 1 కోటిమంది అసంఘటిత రంగ కార్మికులు అత్యంత దుర్భర జీవితాలను గడుపుతున్నారు. వీరికి కనీస వేతనం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

ప్రభుత్వ శాఖలు, కార్పోరేషన్లు, స్థానిక సంస్థలు, సొసైటీ, యూనివర్సిటీలు మరియు కేంద్ర, రాష్ట్ర స్కీములలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని, తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు అనే పదం వినపడకూడదని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలో కాలపరిమితి ముగిసిన జీవోలను సవరించి పెరుగుతున్న ధరలు, జీవన ప్రమాణాలకనుగుణంగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సవరించి 1 కోటి అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

రాష్ట్రంలో వివిధ పథకాలలో పని చేస్తున్న స్కీం వర్కర్లకు సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం 18 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని కోరుతున్నా, పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.596,32,67,000/- for Labour and Employment Rs.100/-

TRS ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అనేపదం రాష్ట్రంలో వినపడకూడదని, వీరందరినీ క్రుబద్ధీకరిస్తామన్న హామీ నేటికి అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.349,54,68,000/- for Forest, Science, Technology & Environment. Rs.100/-

అటవీ శాఖ తునికాకు బోనస్ బకాయిలు సుమారు 6 కోట్లు యివ్వకుండా కార్మికులను యిబ్బంది పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.349,54,68,000/- for Forest, Science, Technology & Environment. Rs.100/-

భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వ అధికారులు అతిక్రమించి పోడు సాగుదారులకు దౌర్జన్యంగా భూముల నుండి పారద్రోలుతున్నారు. కేసులు, దాడులకు పాల్పడి గిరిజనులపై నిర్బంధం విధిస్తున్నారు. ఫారెస్టు, పోలీసు అధికారులను ఉపయోగించి ప్రభుత్వం చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా.

To reduce the allotment of Rs.349,54,68,000/- for Forest, Science, Technology & Environment. Rs.100/-

ఫారెస్టు డిపార్టుమెంటులో అటవీ రక్షణలో Helpers గా పనిచేస్తున్న గిరిజన యువకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నా, చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.1285,72,03,000/- for Indutries and Commerce Rs.100/-

ఆసియాలో అతిపెద్దదిగా పేరుగాంచిన నిజాం చక్కెర కర్మాగారాన్ని అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పునఃప్రారంభిస్తుందని హామీ ఇచ్చి, పట్టించుకోక రైతులను నష్టపరిచినందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Madam, I beg ton move:

To reduce the allotment of Rs.1285,72,03,000/- for Indutries and Commerce Rs.100/-

రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలను వెంటనే తెరిపించాలని, కార్మికులకు యివ్వాల్సిన బకాయిలు ఇవ్వాలని, కొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1285,72,03,000/- for Indutries and Commerce Rs.100/-

తెలంగాణ రాష్ట్రంలో లభ్యమౌతున్న ముడిసరుకునాధారంగా కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs.1,59,42,000/- for Public Enterprises Rs.100/-

కేంద్రం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిరుపేదల సొంతింటి కల నిజం చేయడానికి కోట్లాది రూపాయలు మంజూరు చేసినా, రాష్ట్రప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణం పేరిట పేదలను మోసం చేస్తున్నందుకు నిరసనగా.

(Pause)

The Motion was negatived and the cut Motions were lost **(అనుబంధం-4)**

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 5790,34,92,000/- under Demand No.X (10) – Home Administration".

"That the Government be granted a sum not exceeding Rs.596,32,67,000/- under Demand No.XX (20) – Labour and Employment".

"That the Government be granted a sum not exceeding Rs. 159,29,38,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments".

"That the Government be granted a sum not exceeding Rs. 349,54,68,000/- under Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment".

"That the Government be grated a sum not exceeding RS. 1285,72,03,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce".

"That the Government be granted a sum not exceeding Rs. 107,46,01,000/- under Demand No. XXXVII (37) – Tourism, Art and Culture".

"That the Government be granted a sum not exceeding RS. 289,20,16,000/- under Demand No. XXXIX (39) –Information Technology and Communications".

"That the Government be granted a sum not exceeding Rs.1,59,42,000/- under Demand No. XL (40) – Public Enterprises

(Pause)

The Motion was adopted and the Demands were granted.

ప్రభుత్వ బిల్లులు

తెలంగాణ అసైను చేయబడిన భూముల (అంతరణల నిషేధ) (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ. బిల్లు నెం.1/2018) (ఆమోదించబడినది)

SRI MOHAMMED MAHAMOOD ALI (DEPUTY CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved.

I request the Deputy Chief Minister to explain about the salient features of the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI:- Madam Deputy Speaker, the Telangana Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 (Act No. 9 of 1977) was enacted with effect from 29.01.1977 to check illegal and unauthorized transfer of assigned lands.

However, as the landless poor persons who have purchased the assigned lands for valuable consideration and in good faith will loose the lands and become landless if the provisions of the Act are strictly implemented, earlier, Government having examined the issue on humanitarian grounds, amended the Act so as to regularize the purchases made by the landless poor in good faith by reassigning the lands to him/her with usual terms and conditions of assignment, in respect of purchases made on or before 29.01.2007.

During the Land Records Updation Programme as it has been noticed that considerable extent of Government land assigned to landless poor persons is in possession of third party. Government is of the view that it would be appropriate to undertake reassignment of assigned lands (other than those lands/areas as may be notified by the Government from time to time in public interest and for public purpose), in favour of third party eligible occupants ie., who purchased the land in good faith and for valuable consideration on or before 31.12.2017 subject to the condition that he/she is landless poor person and is in occupation of the land by using the said land for agriculture or house site, as on the date of taking possession by eviction, so that eligible occupants get ownership rights, by extending the cut-off date from 29.01.2007 as stipulated under section 4(1)(b) of the Act to 31.12.2017.

To achieve the above object, Government have decided to amend section 4 of the Telangana Assigned Lands (Prohibition of Transfers) Act, 1977 suitably.

This Bill seeks to give effect to the above decision.

5.10 సా. **శ్రీ జి. కిషన్ రెడ్డిః–** అధ్యక్షా, 1977వ సంవత్సరంలో చేసిన చట్టం ప్రకారం 2007 వరకు అసైన్డ్ భూములలో ఎవరైనా పేదవారు కబ్జాలో ఉన్నట్లైతే వారికి ఆ భూమిని రెగ్యులరైజ్ చేసే విధంగా గతంలో చట్టం ఉండేది. కానీ 2007 నుంచి 2017 వరకు అసైన్డ్ భూములలో కొత్తగా కబ్జా చేసిన వారందరికీ రెగ్యులరైజ్ చేయాలనే ప్రతిపాదన ఉన్నది. నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే కొత్తగా భూ రికార్డుల ప్రక్షాళన చేస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి వచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు ఎంత అసైన్డ్ భూమి ఉన్నది? 1977లో చేసిన చట్టం ప్రకారం ఎంత భూమిని మార్పు చేయడం జరిగింది? ఇప్పటివరకు ఎంత భూమి అన్యాక్రాంతమైంది? ఇంకా ఎంత భూమి రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నది?

అదే విధంగా పెద్ద పెద్ద భూస్వాములు, పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన వ్యాపారస్తుల దగ్గర కూడా అసైన్డ్ భూమి ఉండిపోయింది. ఇలాంటి భూమిని తిరిగి లబ్ధిదారులకు ఇస్తారా లేదంటే ప్రభుత్వం తీసుకుంటుందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. అసైన్డ్ భూమిని బాగా ధనవంతులు కొనుగోలు చేస్తే వారిని రెగ్యులరైజ్ చేస్తున్నారా, లేదంటే కేవలం ఎస్.సి, ఎస్.టిలకు మాత్రమే ఇస్తున్నారా? ఈ భూమిని దళితులు సాదా బైనామా కింద మార్పు చేసుకుంటే అటువంటి దానిని రెగ్యులరైజ్ చేస్తారా? ఎవరైనా దళితేతరులకు కూడా ఈ భూమిని రెగ్యులరైజ్ చేస్తారా అనేది చెప్పాలి. ముఖ్యంగా ఈ చట్టం వల్ల ఎంత భూమి బదలాయింపు జరగడానికి అవకాశమున్నదనేది ప్రభుత్వం దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం చెబితే ఇంకా కొంచెం ఆలోచన చేయడానికి అవకాశముంటుంది. ఈ అసైండ్ భూమి అమ్మిన వారికి ఉపయోగపడుతుందా లేదంటే కొన్న వారికి

ఉపయోగపడుతుందా అనే దానికి సంబంధించి ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారమేమిటని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం కూడా దళితులకు మూడెకరాల భూ పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టింది. ఇలాంటి సందర్భంలో అసైండ్ భూములను రెగ్యులరైజ్ చేస్తుంటే రాష్ట్రంలో భూమిలేని నిరుపేదల సంఖ్య పెరుగుతుంది. కాబట్టి ఈ చట్టానికి కటాఫ్ డేట్ పెట్టుకుంటారా? భూమిలేని నిరుపేదలకు ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూమి కొనుగోలుచేసి దళితులకు ఒక్కొక్క కుటుంబానికి మూడెకరాల చొప్పున భూమి ఇవ్వాలని అనుకున్నప్పుడు అసైన్డ్ భూములకు సంబంధించి ఈ రకంగా బదలాయింపులు చేసుకుంటే ఏమవుతుందనేది కూడా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది.

శ్రీ సండ్ర వెంకట వీరయ్యఃఁ అధ్యక్షా, 1977 యాక్టుకు సంబంధించి 2007 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు సవరణలు తీసుకొచ్చారు. అప్పుడు బొజ్జా తారకం గారు హైకోర్టులో కేసువేసి ఈ చట్టాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరగా వారికి అనుగుణంగా హైకోర్టు నిలుపుదల ఉత్తర్వులను జారీ చేసింది. 2007 నుంచి ఈ చట్టం అమలు కాలేదు. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములలో ఎస్.సిలు ఉంటే ఎస్.సిలకు రెగ్యులరైజ్ లేదంటే ఎస్.టిలు ఉంటే ఎస్.టిలకు రెగ్యులరైజ్ చేస్తారా అనేది స్పష్టత లేదు. POT యాక్టు వచ్చిన తరువాత హైదరాబాదు పక్కన ఉండే 130 మండలాలలో ఈ అసైన్డ్ భూముల మీద అమ్మకాల నిషేధం ఉన్నది. ఆ భూములను ఏం చేస్తారనేది చెప్పలేదు. ఎందుకంటే హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో ఉన్న భూములు చాలా విలువైనవి. సేద్యానికి ఉపయోగపడే భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేయడానికి చాలా రకాల ప్రయత్నాలు జరుగుతున్న క్రమంలో ఇంత ఆకస్మికంగా ఈ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది? గతంలో కాంగ్రెస్ పార్టీ ఇదే బిల్లును ప్రవేశపెడితే ఇదే టీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం చట్టం విధి విధానాలను చెప్పకుండా బిల్లును తీసుకొచ్చింది. ఒకవేళ నిజంగా నిరుపేదలను అభివృద్ధిలోకి తీసుకరావాలని అనుకుంటే ఎవరి చేతిలోనైతే కబ్జాలో ఎస్.సిలు ఉన్నారో అటువంటి వాటిని పాత అసైన్డ్ దారులకివ్వాలి. కానీ ఈ విధంగా కాకుండా ఎవరికి పడితే వారికి అసైన్డ్ భూమిని రెగ్యులరైజ్ చేస్తామన్నట్లుగా ఈ చట్టం ఉన్నది తప్ప స్పష్టత లేదు. ఈ చట్టం చాలామంది పెద్దవాళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, జిల్లా కేంద్రాల సరిహద్దుల దగ్గర ఉన్న నిరుపేదల దగ్గర కొట్టేసిన భూములు, మండల కేంద్రాలలో కొట్టేసిన భూములను వాళ్లకు రెగ్యులరైజ్ చేసే విధంగా ఉన్నందున నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.

5.20 సా. దళిత శాసనసభ్యుడిగా ఇది ప్రమాదకరమైన బిల్లు అని తెలియజేస్తున్నాను. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణలోనే సుమారు 20 లక్షల ఎకరాలకు పైగా అసైన్‌మెంట్ భూములు ఉన్నాయని చాలా మంది చెబుతున్నారు. భారతదేశంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి అత్యధికంగా 60 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు ఇచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా మన తెలంగాణలోనే 25 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు ఉన్నట్లుగా తెలుస్తోంది.

భూప్రక్షాళన సందర్భంగా కూడా ఒరిజినల్ అసైన్‌మెంట్ దారుల దగ్గర ఎంత భూమి ఉందనే, చేతి మార్పిడి విధానంలో ఎంత భూమి మార్పిడి జరిగిందనే వివరాలు లేవు. కొన్ని ప్రాంతాల్లో ప్రొహిబిషన్ పెట్టారు. ఆ ప్రాంతాల్లో మీరు ఏమి చేస్తున్నారనే విషయాలను కూడా చెప్పడం లేదు. ఈ అంశాలపై స్టడీ చేసిన దళిత మేధావులు మనకు చాలా అన్యాయం జరుగుతోందని చెబుతున్నారు. దళితులకు మూడెకరాల భూమి అందించే పథకంలో భాగంగా 12వేల ఎకరాల భూమినే అందించినట్లుగా గవర్నరు గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఎకరా భూమి ఉన్న వాళ్లకి మరో రెండెకరాలు, రెండెకరాల భూమి ఉన్నవాళ్లకి మరో ఎకరం భూమి ఇస్తామని చెప్పారు. ఆ విధంగా దళితులకు న్యాయం చేయాలని అనుకున్నప్పుడు ఈ అసైన్‌మెంట్ దారులకి మొదటగా న్యాయం చేసుకుంటూ పోవాలి. కానీ, ఈ విధంగా చేసుకుంటూ పోతున్నట్లైతే భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు ఈ చట్టానికి మరో సవరణ తీసుకువస్తే, దీని మూల ఉద్దేశం దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఈ బిల్లును నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ప్రభుత్వం ఏ ఉద్దేశం మేరకు బిల్లుని తీసుకువస్తుందనే విషయాన్ని తెలియజేసిన తదుపరి నా అభిప్రాయాన్ని తెలియజేసే అవకాశం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! آج ڈپٹی سی ایم صاحب کی جانب سے Assigned Lands کا بل پیش کیا گیا ہے، ہماری پارٹی کی جانب سے ہم اس بل کی مکمل تائید کرتے ہیں۔

శ్రీ వి. నరేష్ కుమార్ఃఁ అధ్యక్షా, తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) బిల్లు గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. నిరుపేదలకు ప్రభుత్వం అసైన్ చేసిన భూమిని థర్డ్ పార్టీ తీసుకోవడం జరిగింది. ఆ థర్డ్ పార్టీ వారు నిజంగా పేదవారై, ఆ వర్గానికే సంబంధించిన వారైతే, వారికి తిరిగి ఇవ్వడానికి, ఆవిధంగా అలాంటి వారు లేనట్లైతే ప్రభుత్వం ఆ భూమిని తిరిగి ఎవాక్యువేట్ చేయడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లుని బలపరుస్తూ, ఈ చట్టాన్ని తీసురావాలని కోరుతున్నాను.

جناب محمد محمود علی(Janab Mohammed Mahmood Ali): ڈپٹی اسپیکر صاحب! ہمارے کشن ریڈی صاحب نے پوچھا کہ total assigned land کتنی ہے؟ اور کتنی لینڈ litigation میں ہے۔ Total land 20,13,863 acres ہے، اور اس میں 2,41,127 ایکڑ litigation میں ہے۔ یہ assigned lands صرف ایس سیز، ایس ٹیز اور بہت زیادہ غریب کسانوں کے لئے ہیں، اور یہ assigned زمینات assigned ہی رہتی ہیں۔ ان زمینات کو پٹہ بنا کر assigned patta دیا جاتا ہے، ان کے پاس پٹہ بیچنے کا حق نہیں رہتا۔ چونکہ کافی زمانہ سے کئی pending cases ہیں، Purification and Updation of Land Records میں ہمارے کلکٹرس نے جب پوری ریاست کے زمینات کا سروے کیا تو یہ پتہ چلا کہ بہت سے لوگ بیس تیس، چالیس سال سے زراعت کر رہے ہیں لیکن ان کے نام پر assigned patta نہیں ہے، وہ land litigation ختم کرنے کے لئے دیا جا رہا ہے، اور صرف ان غریب لوگوں کو اور ایس سیز اور ایس ٹیز کو دیا جا رہا ہے، نہ کہ کسی پیسے والے کو۔ اگر کوئی پیسے والا زمین خرید لیتا ہے تو ضرور حکومت اس سے وہ واپس لے گی، حکومت بہت ساری زمینات واپس لے بھی چکی ہے۔ اگر کوئی سرمایہ دار assigned lands خریدا ہے تو حکومت فوری اس سے recover کر رہی ہے۔ جہاں بھی ایسا ہوگا ضرور اس سے recover کیا جائے گا۔ جہاں تک ایسی زمینات کی تقسیم کا معاملہ ہے اس کی حد 2.5 ایکڑ تری زمین ہے، اور خشکی زمین پانچ ایکڑ تک ہی ہے، اس کی کوئی حد نہیں ہے، اگر کوئی دس بیس ایکڑ لیتا ہے تو اس میں کوئی قباحت بھی نہیں ہے، البتہ تری کی زمین کا جہاں تک معاملہ ہے صرف 2.5 ایکڑ ہی زمین دی جا سکتی ہے جس کی ایک حد بھی مقرر ہے۔ اور سندر راو سنکھا ویریا صاحب نے جو بتایا ہے، کورٹ کے فی الوقت مقدمات زیر دوران نہیں ہیں۔ نعیم راجیو صاحب نے پرسوں بھی ایک مسئلہ اٹھایا تھا کہ غریب کسان اور تانڈوں میں رہنے والے زراعت پیشہ غریب لوگ بیس تیس سال سے آباد میں زمینات کی معاملت کر لیتے ہیں، ایسی صورت میں ہم ان ہی لوگوں کو یہ زمین assign کر رہے ہیں۔ یہاں یہ بھی واضح کر رہا ہوں کہ HMDA کے حدود میں اسائنڈ لینڈ کے قانون پر عمل آوری نہیں کی جا سکتی البتہ اس کے دائرہ کے باہر کی جو زمینات ہوں گی، ان کے خریداروں کے ساتھ انصاف کیا جائے گا۔ اور کافی زمانہ سے ہمارے بہت سے ساتھیوں کا سب سے اہم مطالبہ تھا کہ اس کو پورا کیا جائے۔ سروے کے اندر جو پتہ چلا، اس سلسلہ میں سی ایم صاحب نے بہت اچھا قدم اٹھایا ہے۔ اس سے غریب ایس سیز اور ایس ٹیز کو اطمینان ہوگا کہ پٹہ ان کے پاس ہے۔ یہ assigned land فروخت نہیں کی جا سکتی کیونکہ اس کے اختیارات نہیں ہیں۔ اگر غلطی سے ایسا کچھ ہوا ہے تو حکومت اسے حاصل کر رہی ہے۔ جعفر حسین صاحب کا میں دل کی گہرائیوں سے شکریہ ادا کرتا ہوں اور ستیش مار صاحب کا بھی شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఎన్. వెంకట వీరయ్యఃఁ అధ్యక్షా, ప్రధానంగా పెడ్యూల్డు ఏరియాలో ఎల్.టి.ఆర్. చట్టం ఉంది. అక్కడ ఉన్న భూమిని ఇతరులు కొనుగోలు చేసినట్లైతే ఎటువంటి చర్యలు చేపడుతారు.

శ్రీ ఎమ్.డి. మహమూద్ అలీఃఁ అధ్యక్షా, పెడ్యూల్డు ఏరియాలో ఇతరులు భూమిని కోనుగోలు చేసినట్లైతే వారికి అసైన్డ్ ల్యాండ్ పట్టా ఇస్తాము.

శ్రీ ఎన్. వెంకట వీరయ్యఃఁ అధ్యక్షా, ఎమ్మెల్యేల అధ్యక్షతన నిర్వహించే అసైన్‌మెంట్ కమిటీలు గత నాలుగు సంవత్సరాలుగా పని చేయడం లేదు. నా నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో అసైన్‌మెంట్‌కాని 150 ఎకరాల భూమి, కుల్లూరు మండలం చందుపట్ల గ్రామంలో అసైన్డ్‌కానటువంటి 170 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం అసైన్‌మెంట్ కమిటీలు పని చేయడం లేదు. తమకు న్యాయం జరగాలని అనేకమంది దళిత మేధావులు హైకోర్టుకు వెళ్లారు. గతంలో ఇదే శాసనసభలో టి.ఆర్.ఎస్ పార్టీ దీన్ని వ్యతిరేకించింది. మీరు చేయడానికి ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులని కలిసి ఒక లిస్ట్ ఇవ్వాలని కోరుతున్నాను. అసైన్‌మెంట్ అధికారాలను కలెక్టర్లకి ఇచ్చారు. కానీ, అసైన్‌మెంట్‌కమిటీలకు అధికారం ఇచ్చినప్పటికీ కూడా ఎటువంటి నష్టం ఉండదు. దీనిని రాజకీయాల కోసము చేయడం లేదు. మీరు చెప్పిన విధంగా 2.5 ఎకరాల తరి, 5 ఎకరాల మెట్టను దళితులది దళితులకు ఇస్తే తప్పేమి లేదు. జిల్లా, మండల కేంద్రాల్లో, హైదరాబాదు చుట్టు ప్రక్కల, తెలంగాణాలోని 130 మండలాల్లో ఈ బదలాయింపుని నిషేధాన్ని మనమే తీసుకు వచ్చినప్పుడు దీనిలో అసైన్‌మెంట్ కమిటీలు ఉన్నట్లైతే నష్టం ఏముంటుంది అని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈ విధంగా చేస్తున్నప్పుడు ఆ లిస్ట్‌ని ఎమ్మెల్యేలకు ఇచ్చినట్లైతే మేము పరిశీలించే అవకాశం ఉంటుంది. అయినప్పటికీ ఆ అవకాశం ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

1977వ సంవత్సరంలో తీసుకు వచ్చిన ఈ చట్టాన్ని రాజశేఖర్ రెడ్డి గారు అమలు చేయాలని చూసినప్పటికీ ఏ అధికారి అమలు చేయలేదు. బొజ్జ తారకం గారు కోర్టుకి పోతే ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేసినప్పటికి 2007 సవరణను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా మనం అమలు చేయలేదు. మీరు సర్క్యులర్స్, విధివిధానాలను మాకు ఇవ్వకుండా కలెక్టర్లే పనులు చేస్తారని అనడం మంచి పద్ధతి కాదు. ఇప్పటికే అసైన్‌మెంట్ కమిటీలు ఉన్నందున విధివిధానాలను, సర్క్యులర్స్‌ని ఎమ్మెల్యేలకు ఇచ్చినట్లైతే తప్పేముంటుంది? అని ప్రశ్నిస్తున్నాను. మేము ఈ పద్ధతిని ఏమీ వ్యతిరేకించము. ఈ విధంగా మూడెకరాల భూమిని ఇవ్వకుండా ఉన్న అసైన్‌మెంటీకి అవకాశం కల్పించకుండా చేస్తున్నారు. ఉదాహరణకి నా భూమిని తీసుకున్న రియల్ ఎస్టేట్ వారు ఎవరో ఎస్సీ పేరో పెట్టవచ్చు. ఈ బిల్లు చాలా ప్రమాదకరంగా ఉన్నందున దీనిని హడావుడిగా కాకుండా పరిశీలించి ఎమ్మెల్యేలకు విధివిధానాలను, సర్క్యులర్, లిస్ట్‌ని ఇచ్చి చర్చిస్తే ప్రభుత్వానికి వచ్చే ప్రమాదం ఏముంది? అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

جناب محمد محمود علی(Janab Mohammed Mahmood Ali): میڈم! سندر راو سنکھا ویریا صاحب نے جو کہا، this assignment will not cover for LTR violation cases. بے فکر رہئے۔ اور دوسری چیز کام کی تیز تر تکمیل کے لئے کلکٹرس کو اختیارات دئے گئے ہیں، مگر جہاں ضرورت پڑے گی، ہم ضرور ایم ایل ایز سے بھی رابطہ کریں گے۔ ایسی کوئی بات نہیں ہے۔

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 (L.A. Bill No.1 of 2018) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MADAM DEPUTY SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI MOHAMMED MAHAMOOD ALI (DEPUTY CHIEF MINSITER):- Sir, I beg to move:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 (L.A. Bill No.1 of 2018) be passed."

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2018 (L.A. Bill No.1 of 2018) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

తెలంగాణ పోలీసు (పోలీసు డైరెక్టరు జనరలు (పోలీసు బలగం అధిపతి) ఎంపిక మరియు నియామకముల) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.5/2018) (ఆమోదించబడినది)

MADAM DEPUTY SPEAKER:- I request the Chief Minister to move the Motion for taking into consideration of the Telangana Police (Selection and Appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 (LA. Bill No. 5 of 2018).

SRI T. HARISH RAO (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Telangana Police (Selection and Appointment of Director General of Police (Head of Police Force) Bill, 2018 (LA. Bill No. 5 of 2018) be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved.

Now, I request the Minister to explain the salient features of the Bill.

SRI T. HARISH RAO :- Madam, this Bill is simple.

5.30 సా. భారత దేశంలో అన్ని రాష్ట్రాలు ఈ చట్టాన్ని రూపొందించు కున్నాయి. మన దేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పుటి నుండి 2006 సంవత్సరం వరకు ఆయా రాష్ట్రాల డి.జి.పి.లను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే ఎంపిక చేసుకునే అవకాశం ఉండేది. 2006వ సంవత్సరంలో ప్రకాష్ సింగ్ అనే వ్యక్తి డి.జి.పిల ఎంపికకు సంబంధించిన విధి విదానాలు రూపొందించాలని సుప్రీంకోర్టులో కేసు వేసినప్పుడు, సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్‌లో ఏముందంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సొంత చట్టాలు చేసుకునే వరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా డి.జి.పి ఎంపిక జరగాలని సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇవ్వడం వలన దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఇది జరుగుతూ వచ్చింది. మొన్ననే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాష్ట్ర పరిధిలో డి.జి.పి. ఎంపిక చట్టం చేసుకుని అమలు చేస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు చట్టాన్ని తీసుకొచ్చాయి. బహుశా మనది చివరి రాష్ట్రం అనుకుంటాను. మన రాష్ట్రంలో కూడా ఈ చట్టాన్ని తీసుకొస్తున్నాము. దీని ద్వారా డి.జి.పి. గారి ఎంపిక మన రాష్ట్ర పరిధిలో జరిగే వెసులుబాటు కలుగుతుంది. ఈ చట్టాన్ని సభ్యులందరు ఆమోదించి పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! آج DGP صاحب کے انتخاب اور تقرر کا جو بل introduce کیا گیا ہے، یہ اس لئے بے انتہا ضروری تھا کیونکہ یہ ہمارے اسٹیٹ کے rights ہیں۔ ہمارے آفیسر کو select اور appoint کرنے کا حق ہم کو ہے، ہم سے بہتر کوئی اور نہیں ہوسکتا، جبکہ پہلے UPSC کو اس کا اختیار دیا گیا تھا۔ چونکہ مجھے بھی اس میں تھوڑا بہت علم ہے، اس لئے اسپیکر صاحب کی اجازت سے میں نے مانگ لیا ہے، تو میں اس بل کی مکمل تائید کرتا ہوں کہ ہمارے آفیسر کو جس کا cadre allotment ہوتا، ہم سے بہتر کوئی نہیں جان سکتا۔ اسی لئے ہماری پارٹی کی جانب سے ہم اس بل کی مکمل تائید کرتے ہیں اور امید کرتے ہیں کہ وہ بہت اچھا کام کریں گے۔ Thank you so much Madam.

శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ)ః– అధ్యక్షా, రాష్ట్ర డి.జి.పి. ఎంపిక, నియామకం విషయానికి సంబంధించిన ఈ బిల్లు చాలా అవసరమని నా అభిప్రాయం. ఇప్పుడు ఉన్న పద్ధతిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ షార్ట్ లిస్టాట్ చేసిన పేర్లలోనే డి.జి.పి.ని ఎంపిక చేయాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ అంశం పూర్తిగా రాష్ట్రానికి సంబంధించింది కాబట్టి, కేంద్రం గుప్పిట్లో ఈ అంశం ఉండడం మంచి పద్ధతి కాదు. మన దేశంలో కో–ఆపరేటివ్ ఫెడరల్ సిస్టమ్ ఉన్నది. ఈ అంశం కేంద్ర గుప్పిట్లో ఉంచడం మూలంగా భారత దేశంలో కో–ఆపరేటివ్ ఫెడరల్ సిస్టమ్‌కు రిస్పెక్ట్ కాదు. ఇప్పటికే చాలా విషయాల్లో చాలా రాష్ట్రాలు కేంద్రం అవలంబిస్తున్న విదానాలను వ్యతిరేకిస్తున్నాయి.

నిధుల కేటాయింపులో కావచ్చు, రిజర్వేషన్లకు సంబంధించి కూడా మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్.పి.లందరూ కేంద్రంలో

పోరాడుతున్నారు. ఏ రాష్ట్రానికిసంబంధించిన అంశాలు ఆ రాష్ట్రంలో ఉంటాయి. కాబట్టి, తెలంగాణ రాష్ట్రం కూడా కె.సి.ఆర్.గారి నాయకత్వంలో పోరాడిసాధించుకున్న రాష్ట్రం. కొత్తరాష్ట్రంలో నాయిని నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో అనేకసంస్కరణలు తీసుకురావడం జరుగుతోంది. ఆ సంస్కరణల ఫలితాలు కూడా బ్రహ్మాండంగా గ్రౌండ్‌లో వెళుతున్నాయి. మన రాష్ట్రానికి మంచి పెట్టుబడులు వస్తున్నాయి. మన రాష్ట్రంలోని శాంతి భద్రతలు బాగున్నాయి. మంచి మంచి ఐ.టి. కంపెనీలు వస్తున్నాయి. ఇటువంటి తరుణంలో డి.జి.పి. అనేది చాలా కీలకమైన పోస్టు. కాబట్టి, డి.జి.పి.ని ఎంపిక చేసుకునే అవకాశం రాష్ట్రప్రభుత్వాలకే ఉండాలనేది నా ఖచ్చితమైన అభిప్రాయం. ఈ బిల్లుకు నా సంపూర్ణమైన మద్ధతు తెలుపుతున్నాను.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana Police (Selection and Appointment of Director-General of Police) (Head of Police Force) Bill, 2018 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Title were added to the Bill.

SRI T. HARISH RAO (ON BEHALF OF CHIEF MINISTER):- Madam, I beg to move:

"That the Telangana Police (Selection and Appointment of Director-General of Police) (Head of Police Force) Bill, 2018 be passed."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Police (Selection and Appointment of Director-General of Police) (Head of Police Force) Bill, 2018 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

తెలంగాణ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రీకరణ (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.2/2018) (ఆమోదించబడినది)

The Telangana Medical Practitioners' Registration (Amendment) Bill, 2018

Dr. C. LAXMA REDDY:- Madam, I beg to move:

"That the Telangana Medical Practitioners' Registration (Amendment) Bill, 2018 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. Minister garu, please explain the salient features of the Bill.

డా. సి. లక్ష్మారెడ్డి (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి):– అధ్యక్షా, తెలంగాణ వైద్య వృత్తిదారుల చట్టం 1968 సంవత్సర నిబంధనల ప్రకారం ఎమ్.బి.బి.ఎస్., పి.జి. సూపర్ స్పెషాలిటి వైద్యులను రిజిస్ట్రేషన్ చేస్తారు. గతంలో సకాలంలో డాక్టర్ల రిక్రూట్‌మెంటు చేయకపోవడం వలన స్పెషలిస్టు డాక్టర్ల కొరత ఏర్పడినందువల్ల 2013 సంవత్సరంలో చట్ట సవరణ చేశారు. దీని ద్వారా ఒక సంవత్సరం నిర్భంద ప్రభుత్వ సేవలు అందించాలనే నిబంధన పొందుపరచారు. పైన పేర్కొన్న నిబంధన కారణంగా ప్రతి సంవత్సరం 1400 మంది పి.జి. డాక్టర్లు నిర్భంద ప్రభుత్వ సేవలను వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వినియోగించడం జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బోధన మరియు బోధనేతర ఆసుపత్రుల్లో అన్ని స్పెషలైజేషన్లకు సంబంధించి 2,673 మంది డాక్టర్లను డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా నియమించుకోడానికి అనుమతులు ఇచ్చాము. భర్తీ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. పైన పేర్కొన్న కొత్త పోస్టుల వల్ల స్పెషలిస్టు డాక్టర్ల కొరత తీరుతుంది. అందుకోసం ఈ నిబంధనను సవరించడానికి ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాము.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావడాన్ని పూర్తిగా స్వాగతిస్తూ, మద్దతిస్తూ, తెలంగాణ వైద్య వృత్తిదారుల రిజిస్ట్రేషన్ చట్టం 1968 ప్రకారం ఎవరైనా ఎమ్.బి.బి.ఎస్., పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన తర్వాత మెడికల్ ప్రాక్టీసు కోసం రిజిస్ట్రేషన్‌కు అప్లై చేసేవారు. గత ప్రభుత్వంలో మేము అనేక అబ్జెక్షన్స్ చెప్పినా, ఇది రాబోయే రోజుల్లో సాధ్యం కాదు, విఫలమౌతుంది, ఎమ్.బి.బి.ఎస్., పోస్ట్ గ్రాడ్యుయేట్లను నిర్భందంగా ఒక సంవత్సరం పాటు, ఎక్కడో ఒక చోట పని చేయమని చెప్పడం తప్ప, దానిని వాళ్లు సీరియస్‌గా తీసుకోలేదు. అవసరమున్న చోట అవసరమైన డాక్టర్లను పర్మినెంట్ ప్రాతిపదిక మీద నియమించుకోవాలి. టెంపరరీ అరేంజ్‌మెంట్ల వల్ల ప్రభుత్వానికి నష్టం తప్ప లాభం లేదని అప్పట్లో చెప్పాము. అయినప్పటికీ, ప్రభుత్వాలు

వినకుండా గుడ్డిగా ముందుకు వెళ్లాయి.

భారత దేశంలో ఏ, ఏ ప్రభుత్వాలు ముందుకు వెళ్లాయో, అన్ని ప్రభుత్వాలు ఈ విధానాన్ని వెనుకకు తీసుకున్నాయి అని చెప్పినా ఆరోజు వినలేదు. 6 సంవత్సరాల పాటు, అనేక మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్ అయిన తర్వాత ఎక్కడో ఒకచోట రిజస్టర్ చేసుకోవడం, సరిగ్గా పని చేయకపోవడం, లేదా ప్రజాప్రతినిధుల మీద వత్తిడి తీసుకొచ్చి మేము జిల్లాలకు వెళ్లమని, ఏరియా ఆసుపత్రులకు వెళ్లమని చెప్పి, వారికి కావాల్సిన చోటే ఉంటామని పైరవీలు చేసేవారు. అసలు ఈ పోస్టు గ్రాడ్యుయేట్లకు ఏ నిబంధన పెట్టి గ్రామీణ వైద్య సేవలు చేయాలన్నారో, అది డీవియేట్ అయ్యింది. భారత వైద్య మండలి తీసుకున్న విధాన పరమైన నిర్ణయాల వలన వందలాది పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు వచ్చాయి. మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక ప్రొఫెసర్‌కు 3 పోస్టు గ్రాడ్యుయేట్లు వచ్చిన దరిమిలా ఇప్పుడు పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన డాక్టర్లు కూడా చాలా మంది ఉన్నారు. వీళ్లకు సరైన జీతాలు ఇస్తే, స్పెషలిస్టులు మనకు అందుబాటులోకి వస్తారు.

5.40 సా. గైనకాలజిస్టులు, ఆర్థోపెడీషియన్లు, పిడియాట్రిక్స్, జనరల్ సర్జన్ వంటి వారికి జీతాలను పెంచాలి. రూ.82కోట్ల భారీ వ్యయాన్ని దాదాపు 6,7సంవత్సరాలుగా ప్రభుత్వం మోస్తూ, ఎక్కడా కూడా ఒక పర్మనెంట్ డాక్టర్‌ను నియమించుకోలేకపోయారు. గత 6,7 సంవత్సరాల్లో ఖర్చు చేసిన డబ్బును వాళ్ల జీతాలను పెంచడంలో ఉపయోగించి ఉండి ఉంటే ప్రభుత్వ రంగంలో డాక్టర్లను అట్రాక్ట్ చేయగలిగేవారు. ఏరియా, పి.హెచ్.సి ఆసుపత్రుల్లో రేడియాలజిస్టును, గైనకాలజిస్టును నియమించేవారు. అక్కడ ఫెసిలిటీలు ఉండకపోవడం వల్ల వాళ్లు పని చేయడానికి పనీ ఉండేది కాదు. కేవలం ఒక సంవత్సరం వాళ్లు స్టైఫండ్ తీసుకొని ఆ తర్వాత రిలీవై రిజిస్ట్రేషన్ చేసుకొని వెళ్లిపోయేవాళ్లు. సూపర్ స్పెషలిస్టులు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు పర్మనెంట్ బేసిస్‌లో లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉన్నది. 30.4.2016న జి.ఓ.ఎం.ఎస్.నెం.28ద్వారా నిర్భంద విద్యను ఎం.బి.బి.ఎస్.లో కూడా తొలగించడం జరిగింది. ఇప్పుడు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కూడా నిర్భంద విద్యని తొలగించడం వల్ల వారు కూడా ఆనందపడుతారు. ఎవరైతే ప్రభుత్వ సెక్టారులో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పర్మనెంట్ బేసిస్ మీద వచ్చి పనిచేయదలచుకున్నారో, వాళ్లు పని చేస్తారు. కానీ నారిక్వెస్ట్ ఏమంటే, స్పెషలిస్టులు రూరల్ ఏరియాల్లో, డిస్ట్రిక్ ఆసుపత్రులో పని చేయాలంటే, వాళ్లకు సరైన జీతాన్ని ఇస్తే తప్పకుండా పనిచేస్తారు. ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తూ నాకిచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! آج وزیر صحت کی جانب سے متعارف کردہ بل بہت اچھا ہے، جس کی ایک عرصہ سے ضرورت محسوس کی جارہی تھی۔ خصوصاً جو پی جی طلبہ ہوتے ہیں جن کو rural posting کے لئے کہا جاتا تھا، شہر والوں کو اضلاع میں اور اضلاع والوں کو شہر میں پوسٹنگ دی جاتی تھی جس سے ان کو آمد رفت کی مشکلات برداشت کرنی پڑتی تھی۔ ایک اور چیز یہ کہ ایک ڈاکٹر تعلیم مکمل کرنے کے بعد فیلڈ میں جانا چاہتا تو اس کو ایک سال کی rural posting دی جاتی تھی۔ اگر کسی کے گھر میں پریشانی ہوتی تو بڑی تکلیف ہوتی تھی۔ یہ بل بہت اچھا ہے، اس بل کی ہم مکمل تائید کرتے ہیں اور یہ جو step اٹھایا گیا ہے، یہ بہت اچھا step ہے، ہماری پارٹی کی جانب سے ہم اس بل کی مکمل تائید کرتے ہیں۔

బిల్లును చేయడం జరిగింది. ఆ చట్టం చేసినప్పుడు నేను కూడా ఉన్నాను. గతంలో గ్రామాలకు డాక్టర్లు ఎవరూ వెళ్లేవారు కాదు. డాక్టర్లందరూ పట్టణ ప్రాంతాల్లో, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండేవారు. ముఖ్యంగా ఏజన్సీ ఏరియాల్లో విషజ్వరాలు సోకినప్పుడు అక్కడ డాక్టర్లు అందుబాటులో లేని కారణంగా నాటు వైద్యుల బారిన పడి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. కాబట్టి, ఎం.బి.బి.యస్ డాక్టర్ సేవలు ఖచ్చితంగా గ్రామీణ ప్రాంతాలకు అందే విధంగా చూడాలి. అందరు పట్టణ ప్రాంతాలకే పరిమితమవుతున్నారనే సదుద్దేశంతో ఆ రోజు చట్టం చేయడం జరిగింది. గ్రామాల్లో అకామిడేషన్ లేదని, ఇతరత్రా సౌకర్యాలు లేవని డాక్టర్లు అక్కడకు వెళ్లడం లేదు. అందుకోసం, గ్రామాల్లో డ్యూటీ చేసే డాక్టర్ల జీతాలు పెంచే ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాలకు డాక్టర్లను పంపడం వల్ల అక్కడ ఏ రకమైన జబ్బులు ఉన్నాయి, ప్రజలు ఏ రకంగా ఉంటారనే విషయాలు తెలుస్తాయి. పబ్లిక్ స్కూల్ నుంచి నారాయణ స్కూల్‌కు, నారాయణ స్కూల్ నుంచి గాంధీ మెడికల్ కాలేజీకి, గాంధీ మెడికల్ కాలేజీ నుండి డాక్టర్ అయిపోతారు. వాళ్లకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఇబ్బందులు తెలియవు, తెలుసుకోవాలని సిలబస్‌లో ఒక పార్ట్‌గా ఆ రోజు నిబంధనను పెట్టడం జరిగింది. ఆ రకంగా పెట్టడం నేరం కాదు, తప్పూ కాదు. ఇప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం చట్టం చేసుకుంటున్నాము. నేను కోరేది ఏమంటే, సుమారు 2 వేల పైచిలుకు డాక్టర్ల పోస్టులను మంజూరు చేశారని చెబుతున్నారు. పంజాగుట్టా నిమ్స్ ఆసుపత్రిలో 1500 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వాళ్లు అక్కడ సమ్మెలు చేస్తున్నారు. ఆ రకంగా అన్ని ఆసుపత్రుల్లో కూడా చాలా మంది టెక్నికల్ స్టాఫ్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉన్నారు. వాళ్లను రెగ్యులర్ బేసిస్ మీద రిక్రూట్ చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా? డాక్టర్లను మాత్రమే రెక్రూట్ చేస్తారా? ఈ విషయాన్ని తెలపాలి.

తెలంగాణ ఫార్మసి కౌన్సిల్ లేనందున, మన రాష్ట్రంలో మెడికల్

షాపు పెట్టాలంటే, ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు కట్టి వస్తున్నారు. ఫార్మసి కౌన్సిల్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారో ప్రభుత్వం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఈ రెండు, మూడు సంవత్సరాల్లో సుమారు రూ.50 లక్షలు ఆంధ్ర ప్రభుత్వానికి వెళ్లాయి. మరొక్కసారి డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌తోపాటు, మిగతా సిబ్బంది రిక్రూట్‌మెంట్ ఏమైనా చేస్తున్నారా అనే విషయం కూడా చెప్పాలి. ఈ బిల్లు విషయంలో మా పార్టీకి ఏటువంటి అభ్యంతరం లేదు. ఒక సదుద్దేశంతో పెట్టిందనే విషయాన్ని ఈ సందర్భంగా అర్థం చేసుకోవాలి. అది పెట్టడం నేరం క్రింద అనుకోకూడదు, అది మా పార్టీ పెట్టింది కాదు, ఏ పార్టీ పెట్టినప్పటికీ కూడా ఒక సదుద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో, ట్రైబల్ ఏరియాల్లో, ఏజెన్సీ ఏరియాల్లో డాక్టర్లు వెళ్లాలి, వాళ్లకు అనుభవం రావాలనే సదుద్దేశంతోనే ఆ రోజు చట్టం చేశారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య:- అధ్యక్షా, గతంలో గ్రామీణ ప్రాంతంలోని ఆహార అలవాట్లను బట్టి జబ్బులు వచ్చేవి . గతంలో ఏజెన్సీ ఏరియాల్లో విషజ్వరాలు వస్తే, జిల్లా కేంద్రాల నుంచి డాక్టర్లను రెండు మూడు నెలలు వంపేవారు. ఆ రోజు ఉన్న పరిస్థితిల్లో తప్పనిసరిగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయాలనే చట్టం తీసుకొచ్చారు. ఆ విషయాన్ని తప్పపట్టాల్సిన పని లేదు. కేసీఆర్ కిట్స్ పథకం పెట్టారు కానీ, 50 పడకల ఆసుపత్రి ఉన్న చోట చిల్డ్రన్ స్పెషలిస్టులు, అనెస్తిషియా డాక్టర్లను నియమించలేదు. డాక్టర్ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులను నింపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్ లెవల్ నుంచి సబ్‌సెంటర్ వరకు, ఎన్ని డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి? ఇప్పటివరకు అనుమతించిన డాక్టర్ పోస్టులు ఎన్ని? ఎన్ని నింపుతున్నారు? వైద్య విధాన పరిషత్‌లో నిర్భంద విద్య విషయంలో సడలింపు చేయడం వల్ల, భవిష్యత్‌లో జిల్లా కేంద్ర ఆసుపత్రిలోనే డాక్టర్లు పనిచేస్తారు, కానీ, నియోజకవర్గ స్థాయి ఆసుపత్రికిరాకుండా ఉండేవరిస్థితి ఏర్పడుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో, నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఆసుపత్రిల్లో పని చేసే డాక్టర్లకు పెద్దఎత్తున జీతాలు పెంచాలి. జీతాలు పెంచకుంటే గ్రామీణ పాంతాల్లోకి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోకి డాక్టర్లు రారు కాబట్టి, దాని ద్వారా ప్రజల రక్షణ దెబ్బతినే ప్రమాదం ఉన్నది. ఏజెన్సీ ఏరియల్లో చాలా సార్లు మనము చూస్తున్నాము. పట్టణ ప్రాంతాల్లోని, జిల్లా ఆసుపత్రుల నుంచి డెప్యుటేషన్ మీద డాక్టర్లను పంపిస్తే తప్ప అక్కడ వ్యాధులు నియంత్రణకు వచ్చే పరిస్థితి లేదు. ఈ డాక్టర్ల పోస్టులను నింపాలి. గ్రామీణ ప్రాంతాలకు రావడానికి ఇష్టపడని డాక్టర్లను ఏమి చేస్తారని ప్రభుత్వ యంత్రాగం ఆలోచించాలి. ప్రభుత్వం నియామకం చేసుకున్నప్పుడే పీజీ, ఎంబిబియస్ డాక్టర్లను సంప్రదింపులు చేసి, వారి సౌకర్యాల నిమిత్తం ఒకమెకానిజాన్ని ఏర్పాటు చేసి, ఈ లోటును అధిగమించే విధంగా, అక్కడున్న వైద్యం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఈ బిల్లును మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్నారు కానీ, ఇందులో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎందుకంటే, పీజీలు చేసిన డాక్టర్లు ఏజెన్సీ ప్రాంతంలో, మారు మూల కొండ ప్రాంతాల్లో ఉన్నారు. కొంతమందికి ఇబ్బంది అయ్యే పరిస్థితి కూడా వచ్చింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్వయంగా ఏజెన్సీ అంతా తిరిగి చూసినా, అక్కడ డాక్టర్లు లేనందున ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సుమారు పది, పదిహేను గ్రామాలకు వైద్యం అందక ఆఖరి దశలో చావు బ్రతుకుల మధ్య ఉన్నప్పుడు వచ్చి ఆసుపత్రిలో జాయిన్ అవుతున్నారు. అటువంటివి లేకుండా చూడండి. డాక్టర్లు, సిబ్బంది పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. మారు మూల ప్రాంతాల్లో పి.హెచ్.సిల్లో, సివిల్ ఆసుపత్రిలో, జిల్లా ఆసుపత్రిలో, ఇబ్బడిముబ్బడిగా వందల వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 300, 400 డాక్టర్ పోస్టులను భర్తీ చేస్తున్నారు మంచిదే, కానీ, మిగతా పోస్టులను నియమించకుండా ఉంటే కష్టమవుతుంది. నాలుగైదు సంవత్సరాలు పీజీ చేసిన డాక్టర్లకు రూ.43,000 జీతం రావాల్సి ఉంటే, రూ.40,000లు చేతికి వస్తున్నాయి, మిగతా రూ.3,000 ఇవ్వడం లేదు, నేను ఏ ఆసుపత్రికి పోయినా వాళ్లు నాకు ఈ విషయం గురించి ఫిర్యాదు చేస్తున్నారు. భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రి భారతదేశంలోనే నెం.1గా ఉన్నది. ఎందుకంటే అక్కడ నెలకు సుమారు 450 డెలివరీలు చేస్తున్నారు. ఉత్తమ వైద్యం కూడా ఆ ఆసుపత్రిలో అందుతోంది. 5,6 సంవత్సరాల నుంచి అక్కడున్న డాక్టర్లు నాకు తెలుసు.

5.50 సా. అధ్యక్షా, మాకు రూ.43,000 జీతంలో రూ.3,000 జీతం తగ్గుతోందని, ఏ విధంగా మూడు వేల రూపాయలు తగ్గుతున్నాయని అంటున్నారు. వారికి పూర్తిగా భరోసా ఇచ్చిన తరువాతనే భర్తీ చేసి, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు మళ్లీ మూఢనమ్మకాల వైపు వెళ్లకుండా వారికి మంచి వైద్యం అందే విధంగా చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంలో కొందరు దీనిని పూర్తిగా నపోర్టు చేస్తే, కొందరు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కిషన్‌రెడ్డి గారు మాట్లాడినట్లుగా ఈ వ్యవస్థను తీసుకువచ్చిన సమయంలో ఉన్న పరిస్థితుల ప్రకారం అది సరియైనదే కానీ, అప్పటికీ, ఇప్పటికీ చాలా మార్పులు రావడం జరిగింది. అజయ్‌గారు చెప్పినట్లు ప్రాక్టికల్‌గా విజయవంతం కాలేదు. మనం అనుకున్న ఫలితాలు రాలేదు, ఎటువంటి లాభం కూడా జరగలేదు కాబట్టి అన్ని రకాలగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం

జరిగింది. ఇప్పటికే 13వేల 7 వందల పోస్టులను రిక్రూట్ చేసేందుకు అప్రూవల్ ఇవ్వడం జరిగింది. దానిలో 5 వేల డాక్టర్ పోస్టులు, ఇతర సిబ్బంది పోస్టులున్నాయి. అవి రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఉన్నాయి. దానితోపాటు పీజీ సీట్లు కూడా పెంచడం జరిగింది. అలాగే అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డిఎన్‌బి కోర్సులను మొదలు పెడుతున్నాము. దానితోబాటు జిల్లా ఆసుపత్రులకు, చుట్టు ప్రక్కల ప్రాంతాలకు కూడా డాక్టర్లు రావాడానికి అవకాశం ఉన్నది.

అలాగే, రెగ్యులర్ బేసిస్ మీద ఎస్ఆర్‌లను రిక్రూట్ చేసుకుని అన్ని ప్రాంతాలకు పంపించడానికి అవకాశం ఏర్పడుతోంది. సున్నం రాజయ్య గారు ఏజెన్సీ ప్రాంతాలకు వైద్యుల గురించి అడిగారు. గ్రామీణ ప్రాంతాలకు, ఏజెన్సీ ప్రాంతాలకు వైద్యం అందించే వైద్యులకు నీట్ మార్కుల ఆధారంగా దాదాపు 30 మార్కులు అదనంగా ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి ఆ వైద్యులు రావడానికి అవకాశం ఉంటుంది. ఈ మధ్యనే ఎంసిఐ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం కావాలంటే తప్పకుండా ఒక సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో పాటు సర్వీస్ చేయాలనే నిబంధనను పెట్టింది. కాబట్టి దాని ద్వారా కొంతమంది డాక్టర్లు రావడానికి అవకాశముంటుంది. ఏ విధంగా చూసినా ఇబ్బందులు రావు. లాభం తప్ప, నష్టం ఉండదు కాబట్టి, ఈ బిల్లును మీరందరూ ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana Medical Practitioners' Registration (Amendment) Bill, 2018 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

Dr. C. LAXMA REDDY:- Madam, I beg to move:

"That the Telangana Medical Practitioners' Registration (Amendment) Bill, 2018 be passed."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Medical Practitioners' Registration (Amendment) Bill, 2018 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

తెలంగాణ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.3/2018) (ఆమోదించబడినది)

The Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018

SRI A. INDRAKARAN REDDY:- Madam, I beg to move:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. Please explain the salient features of the Bill.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (న్యాయ శాఖ మంత్రి):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల గుమస్తాలు ఉద్యోగ విరమణ చేసిన పిమ్మట ఒక నిర్ధారిత మొత్తమును జీవిత బీమా, గ్రూప్ పాలసీలు, భవిష్య నిధి, వైద్య సౌకర్యములు చెల్లించడం మరియు న్యాయవాదుల గుమస్తాలు మరణించినప్పుడు వారికి సహాయం చేసే కార్యక్రమం కూడా దీనిలో ఉంటుంది. ఇది 1987వ చట్టం క్రింద ఇప్పటివరకు కొనసాగుతూ వస్తోంది. 1998వ సంవత్సరంలో ఎనిమిది నుంచి పన్నెండు రూపాయల వరకు పెంచడం జరిగింది. దానిలో న్యాయవాదులకు పది రూపాయలు, గుమస్తాలకు రెండు రూపాయలు నిర్ధారణ చేయడం జరిగింది. 2003వ సంవత్సరంలో కూడా పన్నెండు రూపాయల నుంచి ఇరవై రూపాయల వరకు పెంచడం జరిగింది. 2006వ సంవత్సరంలో ఇరవైరూపాయల నుంచి ముప్పై రూపాయల వరకు, 2011వ సంవత్సరంలో ముప్పై రూపాయల నుంచి యాభై రూపాయల వరకు పెంచడం జరిగింది. ఇప్పుడు ఈ సవరణల ప్రకారం యాభై రూపాయల నుంచి వంద రూపాయల వరకు చేయాలని, వంద రూపాయలలో రూ.86 అడ్వకేట్లకుంటే, గుమస్తాలకు రూ.14 రావడం జరుగుతుంది. వెల్ఫేర్ స్కీమ్స్ కింద అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ అని డెత్ బెనిఫిట్ పర్ పర్సన్ రూ.2 లక్షలు అదే విధంగా రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ అనేది సంవత్సరానికి రూ.3 వేలు, ఫైనాన్సియల్ అసిస్టెన్స్ క్రింద ముప్పై వేల రూపాయలని, చనిపోయినప్పుడు పదివేల రూపాయలని నిర్ధారణ చేసి, ఆదాయం ఎక్కువ వచ్చినప్పుడు వివిధ రకాల సహాయాలు చేయడానికి ఈ బిల్లును మీ ముందు ఉంచడం జరిగింది.

శ్రీ జి. విఠల్ రెడ్డి (ముధోల్):- అధ్యక్షా, 1992వ

సంవత్సరంలో అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. 25 సంవత్సరాలు పూర్తైనా కూడా అమెండ్ చేయలేదు. కానీ, గౌరవ ముఖ్యమంత్రిగారు, లా మినిస్టర్‌గారు సహృదయంతో అడ్వకేట్‌క్లర్క్స్‌కు ఎటువంటి ఉద్యోగగ్యారంటీ గానీ, ఇనకమ్ గ్యారంటీ గానీ, లేని కారణంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. వారికి డెత్ బెన్‌ఫిట్ రెండు లక్షలు, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ సంవత్సరానికి మూడు వేలు, ఫైనాన్సియల్ అసిస్టెన్స్ బెన్‌ఫిట్ 30 వేలు, ఫ్యునరల్ ఎక్స్‌పెన్సెస్ 10 వేలకు చేయడం జరిగింది. ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అడ్వకేట్స్‌కు ఎంతో ఉపయోగపడుతుంది. అడ్వకేట్స్ కోర్టు కేసును ఫైల్ చేసినప్పుడు కోర్టుఫీజుతోబాటు, అడ్వకేట్‌వెల్ఫేర్ ఫండ్‌కూడా ఉంటుంది. ఇంతకు ముందు తక్కువగా ఉండేది. దీనిని పెంచినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, లా మినిస్టర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా మంచి బిల్లు. దీనిని భారతీయ జనతా పార్టీ తరఫున పూర్తిగా సమర్థిస్తున్నాము. దీనితోపాటు బడుగు బలహీన వర్గాల కుటుంబంలోని పిల్లలు లా పూర్తి చేసుకుని ప్రాక్టీస్ చేయడానికి వస్తున్నప్పుడు రెండు, మూడు సంవత్సరాల వరకు వారికి ఎటువంటి ఆదాయం ఉండదు. వారికి ఏదైనా ఆనరోరియం అందిస్తే బాగుంటుంది. లైబ్రరీ బుక్స్ కొనుక్కోవడానికి కూడా వడ్డీ లేనటువంటి అప్పు ఇచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుందని తమరి ద్వారా సూచిస్తున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! آج Advocates' Clerks' Welfare Fund کا جو بل پیش کیا گیا ہے، ہماری پارٹی کی جانب سے ہم اس کی تائید کرتے ہیں۔

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, కషన రడ్డగారు చెప్పినట్లుగా స్టాంప్ డ్యూటీ పెంచడంతోపాటుగా, నిరుపేద కుటుంబాల నుండి వస్తున్న వారి కేసులు వచ్చినప్పుడు వాదించడానికి కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోంది. కనుక ప్రభుత్వం సంక్షేమ నిధికి కొంత ఎక్కువ మొత్తంలో ఇచ్చి వారిని ఆదుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన వారు ఏవరైతే నూతనంగా లా ప్రాక్టీస్‌కు వస్తున్నారో, వారు జూనియర్స్ కనుక ఎక్కువ కేసులు రావు. సీనియర్ లాయర్స్ దగ్గరికే కేసులు ఎక్కువగా పోతాయి, కాబట్టి వెల్ఫేర్ ఫండ్‌లో స్టైఫండ్ మినిమమ్ 5 వేలు ఉండే విధంగా చేస్తే బాగుంటుంది. స్టాంప్ డ్యూటీని పెంచడం తోపాటు ప్రభుత్వ సంక్షేమ నిధికి ఇచ్చి వారికి 5 సంవత్సరాల వరకు స్టైఫండ్ ఇచ్చి ప్రోత్సహం అందించే విధంగా చూడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, ఈ బిల్లు లాయర్స్‌కు సంబంధించి అత్యంత ఆవశ్యకత కలిగింది. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఈనాడు న్యాయవాద వృత్తి మీద ఎంతో నమ్మకంతో చదువుకుంటున్నారు. కుటుంబం గడవటమే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి, వారి కాళ్ల మీద వారు నిలబడే వరకు రూ.10,000 ఇచ్చి వారిని ప్రోత్సహిస్తే బాగుంటుందనేది నా యొక్క అభిప్రాయం.

6.00 సా.

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడ్వకేట్స్‌కు లైబ్రరి సహాయం చేయాలని చెప్పిన విషయంలో, అడ్వకేట్ బిల్లులో ఉంది. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అడ్వకేట్స్‌కు వెల్ఫేర్ ఫండ్ క్రింద ఇవ్వడం జరిగింది. ఆ వంద కోట్ల రూపాయలతో వచ్చే వడ్డీతో వెల్ఫేర్ మెజర్స్ తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అడ్వకేట్ జనరల్ గారు, లా సెక్రటరీ గారు అందరి సమక్షంలో కమిటి వేసి వచ్చే వడ్డీతో విధి విధానాలు రూపొందించి జూనియర్ అడ్వకేట్స్‌కు, ప్రాక్టీస్ లేని అడ్వకేట్స్‌కు ఏ విధంగా సహాయం చేయలా అని విషయంపై ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. తొందర్లోనే చేయడానికి అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాల వారికి అడ్వకేట్స్ స్కాలర్ షిప్ ఇస్తున్నారు కాబట్టి, తెలంగాణ న్యాయవాదుల ట్రస్ట్ తరుఫునా అర్థిక సహాయం అందించడానికి పథకాలు రూపొందించడం జరుగుతుంది.

MADAM DEPUTY SPEAKER:- The question is :

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title

MADAM DEPUTY SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

MADAM DEPUTY SPEAKER:- I shall now request the Minister for Housing, Law and Endowments to move motion for passing the Bill.

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS):- Madam I beg to move "That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be passed"

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The Question is :

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2018 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2018 (ఎల్.ఎ.బిల్లు నెం.4/2018) (ఆమోదించబడినది)

The Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 (L.A.Bill No.4 of 2018)

MADAM DEPUTY SPEAKER: I request the Minister for Housing, Law and Endowments to move motion for taking into consideration the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 (L.A. Bill No.4 of 2018)

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS): Madam Deputy Speaker, I beg to move

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration."

MADAM DEPUTY SPEAKER: Motion moved.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– అధ్యక్షా, అడ్వకేట్స్ వెల్ఫేర్ కోసమే బిల్లు పెట్టడం చాలా సంతోషము. ఉదాహరణకు నాంపల్లిసిటిసివిల్‌కోర్టులో కనీసం స్కూటర్ కూడా పెట్టుకోవడానికి స్థలం లేక అడ్వకేట్స్ చాలా ఇబ్బందులకు గురౌవుతున్నారు. ప్రక్కన ఉన్న అగ్రికల్చర్ బిల్డింగ్ ఇవ్వాలని చాలా రోజుల నుంచి అడ్వకేట్స్ రిక్వెస్ట్ చేస్తున్నారు. లేకపోతే మలక్‌పేటలో ఓల్డ్ ప్రింటింగ్ ప్రెస్‌లోనైనా కట్టుకుంటామని అడుగుతున్నారు. అడ్వకేట్స్ వెల్ఫేర్ గురించి ఆలోచన చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అడ్వకేట్స్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆనాడు ఏ విధంగా సమ్మె చేశారో మనము చూశాము. కాబట్టి ఖచ్చితంగా ఈ సందర్భంగా నాంపల్లి కోర్టుకు సంబంధించి వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం సానుకులంగా ఆలోచన చేయాల్సిందిగా కోరుతు ఈ బిల్లుకు భారతీయ జనతా పార్టీ తరఫున సమర్థిస్తున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! ہم ہماری پارٹی کی جانب سے اس بل کی مکمل تائید کرتے ہیں۔

శ్రీ ఎ. ఇంద్ర కరణ్ రెడ్డి:– అధ్యక్షా, అడ్వకేట్ ట్రస్ట్‌కు, అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌లో చిన్న వ్యత్యాసం ఉంది. దీనిలో ప్రతి మనిషికి డెత్ బెనిఫిట్స్ మూడు లక్షల రూపాయలు ఉంది. అదేవిధంగా ఫ్యునరల్ ఎక్స్‌పెన్స్‌స్ పదివేల రూపాయలు ఉంది. ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌కు నలభై వేల రూపాయలు, ఎక్స్‌పాన్షన్ ఆఫ్ ప్రాక్టీస్‌లో ప్రతి సంవత్సరానికి మూడు వేల రూపాయలు, లైబ్రరీ లోను నిమిత్తం పదివేల రూపాయలు పెట్టడం జరిగింది. అదేవిధంగా వీరికి వచ్చే ప్రతి వంద రూపాయల్లో రూ.86లు అడ్వకేట్స్‌కు రూ.14లు వారి గుమస్తాలకుగా నిర్ధారణ చేయడం జరిగింది.

MADAM DEPUTY SPEAKER:- The question is :

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title

MADAM DEPUTY SPEAKER:- I shall now put clauses to vote. There are no amendaments to Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title and they are before the House.

The question is:

"That Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clause 3, Clause 2, Clause 1, Enacting Formula and Title were added to the Bill.

MADAM DEPUTY SPEAKER:- I shall now request the Minister for Housing, Law, and Endowments to move motion for passing the Bill.

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS):- Madam Deputy Speaker, I beg to move:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be passed."

MADAM DEPUTY SPEAKER:- The question is :

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2018 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

తెలంగాణ (పాఠశాలల్లో తెలుగుభాష బోధన మరియు అధ్యయనమును నిర్బంధన చేయు) బిల్లు 2018 (ఎల్.ఎ. బిల్లు నెం.6/2018) (ఆమోదించబడినది)

The Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018

MADAM DEPUTY SPEAKER:- I request the Deputy Chief Minister to move the motion for leave to introduce the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018".

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER, EDUCATION):- Madam Deputy Speaker, I beg to move:

" That leave be granted to introduce the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is :

"That leave be granted to introduce the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER, EDUCATION):- Madam Deputy Speaker, I beg to move:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97, 98 and 99 may be suspended in their application to the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018 listed in the Supplementary Agenda for today, the 24th March, 2018 for its consideration and passing".

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That under Rule 358 of the Assembly Rules, Rules 97, 98 and 99 may be suspended in their application to the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018 listed in the Supplementary Agenda for today, the 24th March, 2018 for its consideration and passing."

(Pause)

The Motion was adopted and Rules 97, 98 and 99 were suspended.

MADAM DEPUTY SPEAKER:- I request the Deputy Chief Minister to move the motion for taking into consideration the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER, EDUCATION):- Madam Deputy Speaker, I beg to move:

" That the Telangana Compulsory Teaching and Learning of Telugu in Schools Bill, 2018 be taken consideration".

MADAM DEPUTY SPEAKER:- Motion moved. I request the Minister to explain the salient features of the Bill.

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, తెలుగు బాషకు తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకురావాలనీ, ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతసంస్కృతిని, భాషను నిర్లక్ష్యం చేసినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు భాషకు పట్టం కట్టాలనే అలోచనలో భాగంగా, ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. తెలంగాణలో పుట్టిన విద్యార్థులకు లేదా తెలంగాణలో చదువుకుంటున్న విద్యార్థులు తెలుగు భాషను నేర్చుకోవడానికి, చదువడానికి ఎక్కువ ఆసక్తి చూపడం లేదు. ఇతర భాషలను నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు భాషను మర్చిపోయే పరిస్థితి వచ్చింది. తద్వారా తెలుగు సంస్కృతిని కూడా మర్చిపోయే పరిస్థితి వచ్చింది. తెలుగు బాషకు పూర్వవైభవం తీసుకురావలనే అలోచనలో భాగంగా ...

6.10 సా. మన ముఖ్యమంత్రి గారు తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రపంచ తెలుగు మహాసభలను హైదరాబాదు మహానగరంలో నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు కూడా ఆ తెలుగు మహాసభల్లో పాల్గొన్నారు. తద్వారా తెలుగు భాషను మనం ప్రపంచానికి పరిచయం చేయడమే గాక, భాషలోని గొప్పతనాన్ని, తియ్యదనాన్ని, కమ్మదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగింది. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థి తప్పకుండా తెలుగు నేర్చుకోవాలి, చదవాలనే ఆలోచనతో మన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు తెలుగును ఒక కంపల్సరీ సబ్జెక్ట్‌గా చేయాలనే ఆలోచనతో, మాతృభాషను కంపల్సరీ సబ్జెక్ట్‌గా ప్రవేశపెట్టే సమయంలో తమిళనాడు, కర్ణాటక, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో ఏ రకంగా అమలు చేస్తున్నారో అధ్యయనం చేయాలని ప్రత్యేకంగా మన రాష్ట్రానికి సంబంధించిన సాహితి ఆకాడమీ ఛైర్మన్ శ్రీ నందిని సిద్ధారెడ్డి నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని తమిళనాడుకు పంపించి అక్కడ

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కేంద్రీయ విద్యాలయాల్లో ఏ విధంగా తమిళం అమలవుతున్నదో చూసి, తమిళనాడు లాగా మన రాష్ట్రంలో అమలు చేయాలనే ఆలోచనతో తెలుగు భాషను తెలంగాణలోని ప్రతి ఒక్క విద్యార్థి చదివి నేర్చుకోవాలనే సంకల్పంతో, తెలుగు భాషకు పట్టం కట్టాలన్న ఆలోచనతో, ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిలో ప్రత్యేకంగా ప్రధానమైన అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా ఒకటవ తరగతి నుండి 5 వ తరగతి వరకు తెలుగు మీడియంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు గవర్నమెంట్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు 1వ లాంగ్వేజ్ క్రింద తెలుగు , 2వ లాంగ్వేజ్ క్రింద ఇంగ్లీష్ చదువుకుంటున్నారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో గవర్నమెంట్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కడైతే స్టేట్ సిలబస్‌ను అనుసరిస్తున్నారో వాళ్లు కూడా 1వ లాంగ్వేజ్ క్రింద తెలుగు, 2వ లాంగ్వేజ్ క్రింద ఇంగ్లీష్ చదువుకుంటున్నారు. ఇంగ్లీష్ మీడియంలో నడుస్తున్న ప్రైవేట్, సెంట్రల్ స్కూల్స్, ICSE, CBSE, IB లాంటి స్కూల్స్‌లో ఇంగ్లీష్ మరియు వారి మాతృభాషను నేర్చుకుంటున్నారు. అలాంటి స్కూల్స్‌లో 1వ తరగతి నుంచి తెలుగు పరిచయం చేస్తున్నాము. తెలుగు, ఇంగ్లీష్‌ఖచ్చితమైన సబ్జెక్ట్‌గా 3వ లాంగ్వేజ్‌గా (హిందీ, ఉర్దు, సంస్కృతం మొదలైనవి) వాళ్లు చదువుకోవటానికి అవకాశం కల్పిస్తున్నాము.

సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో, ఇంగ్లీష్‌మీడియంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో, ఈ విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతిలో మాత్రమే తెలుగు వాచకాన్ని ప్రవేశ పెడుతున్నాం. ప్రతి సంవత్సరం 2,3,4వ తరగతులకు పెంచుకుంటూ పోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక హైదరాబాదు నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఇతర మీడియం స్కూల్స్ కూడా ఉన్నాయి. ప్రధానంగా ఉర్దూ, మరాఠి, బెంగాలీ, మళయాళం, తమిళ మీడియంకు సంబంధించిన స్కూల్స్ ఉన్నాయి. ఈ స్కూల్స్‌లో కూడా 1వ లాంగ్వేజ్ తెలుగు, 2వ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 3వ లాంగ్వేజ్ క్రింద వారి యొక్కమాతృభాషను నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం. అంటే ఎక్కడా కూడా వాళ్ల మాతృభాషను నేర్చుకోవద్దనే ఆలోచన చేయకుండా, తెలంగాణలో మాతృభాషగా ఉన్న తెలుగు భాషతో పాటు ఇంగ్లీష్ మరియు వాళ్ల మాతృభాషను కూడా 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునే అవకాశం ఈ బిల్లులో కల్పించావని చెప్పి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హైస్కూల్ లెవల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న గవర్నమెంట్, ఏయిడెడ్, ప్రైవేట్ తెలుగు మీడియం పాఠశాలల్లో ఇప్పటికే మనం ''3 లాంగ్వేజ్ '' ఫార్ములా అమలు చేస్తున్నాం. దాని ప్రకారం 1వ లాంగ్వేజ్ తెలుగు, 2వ ల్యాంగ్వేజ్ హిందీ, ఉర్దు ఏదైనా నేర్చుకోవచ్చు. 3వ లాంగేజ్ ఇంగ్లీష్‌గా ఉంటుంది. గవర్నమెంట్, ఏయిడెడ్, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఏవైతే స్టేట్ సిలబస్‌తో ఉన్నాయో, అక్కడ కూడా 3వ లాంగ్వేజ్ ఫార్ములా ఉన్నది. 1వ లాంగ్వేజ్ తెలుగు, 2వ లాంగ్వేజ్ హిందీ, ఉర్దు ఏదైనా నేర్చుకోవచ్చు, 3వ లాంగ్వేజ్ ఇంగ్లీష్‌ఉంటుంది. ఇంగ్లీష్ మీడియంలో నడుస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ICSE, CBSE, IB లాంటి సిలబస్‌తో ఉన్న సూల్స్‌లో మాత్రం మనం తెలుగు 1వ లాంగ్వేజ్, ఇంగ్లీష్‌2వ లాంగ్వేజ్‌గా, 3వ లాంగ్వేజ్‌గా బోర్డు సూచించిన లాంగ్వేజ్‌ని చదువుకునే వెసులు బాటు ఈ బిల్లులో కల్పించడం జరుగుతుంది. హిందీ, ఉర్దు, తమిళ్, మళయాళం, కన్నడ, బెంగాలీ వంటి వేరే మీడియం హైస్కూల్స్‌లో మనం 1వ లాంగ్వేజ్ తెలుగు, 2వ లాంగ్వేజ్‌వాళ్లమాతృభాష, 3వ లాంగ్వేజ్ క్రింద ఇంగ్లీష్‌పెట్టాము. వేరే మీడియంకు సంబంధించి హైస్కూల్స్‌లో చదువుతున్న పిల్లల కోసం 2018-19 విద్యాసంవత్సరంలో 6వ తరగతిలో తెలుగు మొదలు పెడతాం. 7,8,9 లో ఇంట్రడ్యూస్ చేయం. కారణం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు వారి యొక్కమాతృభాష (ఉర్దూ, తమిళ్, మళయాళం, కన్నడ, బెంగాలీ) లో చదువుకున్న విద్యార్థి ఒకేసారి ఆ స్టాండర్డ్ అందుకోలేడు. కాబట్టి, 6వ తరగతిలో మొదట తెలుగు వాచకాన్ని ఇంట్రడ్యూస్ చేస్తాం. తెలుగు మీడియం 1వ తరగతి స్టాండర్డ్‌కు సరిపోయే విధంగా ఉంటుంది. ఆ రకంగా 6వ తరగతిలో ఇంట్రడ్యూస్ చేసి 10వ తరగతి వరకు ఇది తీసుకువెళ్లడం జరుగుతుంది. ప్రధానంగా మన రాష్ట్రంలో ఉన్న డిఫరెంట్ మేనేజ్‌మెంట్ స్కూల్స్ గవర్నమెంట్, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూల్స్ లేదా సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన జవహర్ నవోదయ లేదా కేంద్రీయ విద్యాలయం, మరేదైనా కావచ్చు అన్ని మీడియం స్కూల్స్‌లో స్టేట్ మరియు సెంట్రల్ సిలబస్ స్కూల్స్‌లో ఈ విద్యా సంవత్సరం 2018-19 నుంచి తెలుగును ఒక కంపల్సరి సబ్జెక్టుగా ప్రారంభిస్తున్నాం. ఎక్కడైతే సెంట్రల్ సిలబస్, వేరే మీడియం స్కూల్స్ ఉన్నాయో అక్కడ ప్రైమరీ స్కూల్స్‌లో 1వ తరగతి నుంచి తెలుగు ప్రారంభిస్తున్నాం. హైస్కూల్‌లో 6వ తరగతి నుంచి తెలుగును ప్రారంభించి దశలవారీగా దీన్ని 10వ తరగతి వరకు తీసుకెళ్తామని చెప్పి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కమ్మనైన తెలుగు భాషను కాపాడుకొని, పూర్వ వైభవం తేవాలని, అమ్మ పలుకుల తెలుగును బడి పలుకుల తెలుగుగా మార్చాలనే ఆలోచనతో ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

6.20 సా.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر! میں میری پارٹی کی جانب سے اس بل کا welcome کرتا ہوں کیونکہ تلگو ہماری پہلی سرکاری زبان ہے جس کے ساتھ انصاف ہونا بہت ضروری ہے، اور آج آپ کی حکومت انصاف کرنے کے لئے آگے بڑھ کر آئی ہے۔ میں سی ایم صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ انہوں نے اردو کو ریاست کی دوسری سرکاری زبان کا درجہ دیا ہے۔ یہ بہت اچھی بات ہے، مگر میں منسٹر صاحب سے ایک گزارش یہ کرنا چاہتا ہوں کہ اگر اس بل میں ایک چھوٹا سا amendment کیا تو بڑا اچھا رہے گا۔ فرض کیجئے کہ پہلی زبان تلگو ہے اور دوسری زبان اردو ہے، اگر کوئی طالب علم اردو اسکول میں داخلہ لیتا ہے، اور وہاں ایک یا دو ہی طلبہ زیر تعلیم ہوں تو اسکول انتظامیہ ٹیچر کا انتظام نہیں کرتے البتہ گھروں میں پڑھ لینے کا مشورہ دیتے ہیں، جبکہ سی ایم صاحب یہ چاہتے ہیں کہ تلگو کے ساتھ ساتھ اردو کو بھی زندہ رکھا جائے کیونکہ اردو ہماری اپنی زبان ہے۔ میں یہی کہوں گا کہ یہ بہت اچھا اقدام ہے۔ اب ہم نے اچانک تلگو کا introduction کر دیا ہے، بہت اچھی بات ہے، جو Central syllabus ہے، اس میں آہستہ آہستہ ایک ایک سال ہوگا۔ میرا یہ کہنا ہے کہ تلگو پاسنگ مارکس 20 ہیں تو اردو پاسنگ مارکس بھی اتنے ہی رکھیں کیونکہ دسویں جماعت کا اگر کوئی ایک طالب علم ایک دو مارکس سے آگے پیچھے رہتا ہے تو اس پر نظر ثانی کرنا چاہئے۔ ایک اور اہم بات یہ ہے کہ تلگو مادری زبان کے حامل طالب علم کو اچھے نمبرات ملتے ہیں، مگر جس کی مادری زبان تلگو نہیں ہے، اس کو کم نمبرات حاصل ہوتے ہیں۔ تو اس کا جو گریڈ یا رینک ہوتا ہے، اس میں تلگو کے مارکس کو count نہ کریں تو بہتر ہوگا، یہ میری تجویز ہے۔ میں آخر میں آپ سے گزارش کرنا چاہتا ہوں کہ اگر official amendment کے لئے کچھ problem ہے تو جب آپ رولس فریم کر رہے ہیں، ان میں 20 مارکس کے مسئلہ کو بھی include کیجئے، اور اسکولس میں ٹیچرس کو compulsory رکھئے۔ ایک اور پوائنٹ، یہ جو میں نے آپ سے کہا ہے کہ تلگو کے جو مارکس ہیں، اگر طالب علم کے رینک میں یا گریڈ میں ان کو شمار نہ کریں تو زیادہ بہتر رہے گا۔ اگر کوئی طالب علم ہر سبجیکٹ میں 98% لے کر آیا اور تلگو میں صرف 25-20 مارکس لے کر آیا تو اس کا رینک اور اس کا گریڈ نیچے ہو جاتا ہے۔ ہم اس بل کی برابر تائید کرتے ہیں اور آپ سے گزارش کرتے ہیں کہ رولس فریم کرتے وقت آپ ان چیزوں کو ان میں ضرور شامل کیجئے۔ شکریہ۔

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్ష, ఇది ఒక మంచి బిల్లు. దీనిని బీజేపి సమర్థిస్తోంది. అయితే ఈ బిల్లుతో తెలుగు భాషకి మేలు జరగదు. తెలుగు భాషను రక్షించుకోవాలంటే, దీనితోపాటు ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చెయ్యాలి. ఇప్పుడే బిల్ పాస్ చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు బిల్ ఇచ్చారు, కాబట్టి కొంచెం మాకు చదువుకునేటైం ఇస్తే బాగుండేది. రేపు బిల్‌ను పాస్ చేసుకుంటే బాగుంటుంది. ఇది ముఖ్యమైన బిల్, మంచి బిల్. మాకు సమయం ఇస్తే, చదువుకునే వాళ్లం. దీని మీద మన యొక్కసిన్సియారిటీ అర్థం అవుతోంది. నేను ఎందుకు చెబుతున్నానంటే, తెలుగు భాష బాగుపడాలంటే, తెలుగు భాషను ప్రోత్సహించాలంటే అనేక రకాల కార్యక్రమాలను చేపట్టాలి. ముందు మన అసెంబ్లీలో ప్రొసీడింగ్స్‌ని తెలుగులో చేయాలి. ఇంగ్లీషులో బెగ్ అంటున్నారు, ఏమిటి, ఎవరిని బెగ్ చేస్తున్నాము? మంత్రి I beg అని అంటారు. కాబట్టి ఇవన్నీ మారాలి. అసెంబ్లీ ప్రొసీడింగ్స్ మారాలి. అదే విధంగా గవర్నమెంట్ జీఓలు తెలుగులో ఉండాలి. ప్రభుత్వ పరంగా తెలుగులో ఉత్తరప్రత్యుత్తరాలు జరగాలి. అన్నింటికంటే ముఖ్యంగా, మన వ్యవస్థలో ఉన్న యంత్రాంగం, అంటే టీచర్లు తదితరులు అంకితభావంతో పనిచేయాలి. కాబట్టి, దీనికి స్కూల్స్ మేనేజ్‌మెంట్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. ప్రత్యేకంగా సమావేశాలు పెట్టాలి. మన గవర్నమెంట్ టీచర్స్‌తో సమావేశాలు పెట్టాలి. పేరెంట్స్‌ని కౌన్సిలింగ్ చెయ్యాలి. ఎంతో పని ఉంటుంది మేడమ్. చట్టం చేస్తే సరిపోదు. కాబట్టి ఇవన్నీ చెయ్యాలి. ఇది ఒక ఉద్యమం లాగ జరగాలి. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చెయ్యాలి. ఈ బిల్లులోనే ఉంది. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీకు తెలిస్తే నాకు చెప్పండి. "సంగ్రహనామము" అంటే ఏమిటి? ఇవన్నీ అమ్మ భాషలో ఉండాలి. అంటే, వాడుక భాషలో ఉండాలి. కాబట్టి చాలా మార్పులు రావాల్సిన అవసరం ఉంది. "అదిసూచన" అంటేఏమిటి? ఇవన్నీ మాకు తెలియదు. మేము గ్రామీణ ప్రాంతాలలో చదువుకుని వచ్చాము. ప్రతి ఒక్కవిషయంలో మార్పు రావాలి. తెలుగు ఈ విధంగా ఉంటుందని ఎవరూ భయపడకూడదు. కాబట్టి బిల్లులో మార్పులు రావాలి. గవర్నమెంట్ జీఓలు తెలుగులో ఉండడం లేదు. ఈ విషయం గురించి అనేక సంవత్సరాలుగా ఇదే శాసనసభలో అడుగుతున్నాము. గవర్నమెంట్ జీఓలన్నీ తెలుగులో ఉండాలి. ఈరోజు ఎక్కడైతే చట్టం చేస్తున్నామో, ఈ శాసనసభ నుండే తెలుగు ఉద్యమం ప్రారంభం కావాలి. దానికి మీరు చొరవ తీసుకొని, ఇక్కడ ఉన్నటువంటి సిబ్బందికి శిక్షణ ఇచ్చి, తెలుగును ప్రోత్సహించాలి. అర్థమయ్యే తెలుగులో ఈ చట్టాలుండాలి. అర్థం కాని భాషలో చట్టాలుంటే లాభం లేదు. కాబట్టి అన్ని రకాలుగా మార్పులు జరగాలని. నేను మంత్రి గారిని కోరుతున్నాను. మీరు ఇప్పుడు బిల్లును డిస్కషన్‌కి పెట్టారు. రేపు ఈ బిల్లును పాస్ చేసుకోండి. రేపు కూడా అసెంబ్లీ ఉంది. 27 వతేదీ దాకా అసెంబ్లీ ఉంది. అప్పుడు పాస్ చేసుకుంటే బాగుంటుంది. కాబట్టి మేము చదువుకొని, నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది తప్ప ఈ బిల్లుని వ్యతిరేకించడానికి కాదు. రేపైనా మాకు సమయం ఇస్తే, ఈ బిల్లును చదివి, దీనికి సంబంధించిన సూచనలు చెయ్యడానికి అవకాశం ఉంటుంది కాబట్టి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రేపు అసెంబ్లీ ఉంది. రేపు ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను. మార్నింగ్ టైమ్ పాస్ చేసుకోండి, తప్పు ఏమీ లేదు. కాబట్టి అప్పుడు పాస్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య:- అధ్యక్షా, ఈ బిల్లు చాలా విప్లవాత్మకమైన బిల్లు. తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇతర భాషల వ్యామోహంలో పడి ప్రైవేట్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, రకరకాల స్కూల్స్ అన్నీ మాతృభాష అంటే అమ్మభాషనే మరచిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిని కంపల్సరీ చేస్తూ చట్టం తీసుకురావడం అనేది మంచి ఆలోచన. తెలుగు భాష అంటే

అమ్మ భాష, శ్రీకృష్ణదేవరాయులు "దేశ భాషలందు తెలుగు లెస్స" అని అన్నారని మనం మనం పుస్తకాలలో చదువుకున్నాము. ఈ భాషను కాపాడుకోవాలి. భాష, సంస్కృతి, నాగరికత అనే అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ముందు నుండీ తెలుగు భాషలో చదవడం వల్ల మనలో ఉన్నటువంటి సృజనాత్మకత, పరిశోధనాత్మక శక్తి, విశ్లేషణాత్మక శక్తిని విద్యార్థి దశ నుండే బయట పెట్టగలుగుతాము. ఇంగ్లీష్ మరియు ఇతర భాషలలో అయితే భాష మీద పట్టు కోసం జ్ఞానం అంతా పోతుంది, మెమరీ అంతా పోతుంది తప్ప, వాళ్లలో ఉన్న జిజ్ఞాస, తృష్ణపక్కదారి పడతాయి. మనం తెలుగు తప్పనిసరిగా ఎప్పుడైతే పెడతామో, అప్పటి నుండీ విద్యార్థిలో ఉన్న సృజనాత్మకత శక్తిని, లోతైన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకొచ్చిన వారమవుతాము. భావ వ్యక్తీకరణ స్పష్టంగా జరుగుతుంది. దీనికి సంబంధించి కొన్ని సూచనలు చేస్తాను. ఎందుకంటే, ఇదేదో నామినల్‌గా పెట్టడం కాకుండా, దీనికి సంబంధించి ర్యాంకింగ్ కూడా పెట్టాలి. ఒక సబ్జెక్ట్ మాత్రమే కంపల్సరీగా ఉంది కాబట్టి మనం ఈ విధంగా పెట్టాలి. 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య గారు ఉన్నప్పుడు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో తెలుగు లాంగ్వేజ్ ఉండాలి, తెలుగులో రాసిన వారికి అయిదు మార్కులను అదనంగా ఇవ్వాలని అప్పుడు పోరాడి ఆ విధంగా పెట్టించాము. గ్రూప్ 1 నుండి IV కి సంబంధించి ఏ ఉద్యోగ పోటీ పరీక్షలకైనా వాటికి వెయిటేజ్ మార్కులిచ్చే విధంగా పెట్టాము. కాబట్టి ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించవలసిన అవసరం ఉంది. ఇది అమ్మ భాష. దీనికి పూర్తి మద్దతు ఇస్తున్నాను. ప్రైవేట్ స్కూల్స్‌లో కొద్దిగా ఇబ్బంది వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసే విధంగా విద్యాశాఖ ద్వారా మైనారిటీ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యంతో మాట్లాడి పకడ్బందీగా అమలుజరిగే విధంగా చేయాలి. నామినల్‌గా, తెలుగు సబ్జెక్ట్ అని పెట్టడం కాదు. మన నాగరికత, సంస్కృతి, తెలుగు వైభవం, చరిత్ర అన్ని అంశాలను పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థికి సంపూర్ణ జ్ఞానాన్ని, పఠనాశక్తిని, సబ్జెక్ట్ మీద అవగాహన పెంచే విధంగా చెయ్యాలి. టీచర్లకు ఓరియంటేషన్ క్లాసులు పెట్టాలి. నామినల్‌గా పెట్టి చేతులు దులుపుకోవడం కాదు.

6.30 సా. కాబట్టి అక్కడ కూడా మనం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే తమిళనాడు, కర్నాటక మరియు ఇతర రాష్ట్రాలలో కూడా వాళ్ల మాతృ భాషమీద వారికెంత అభిమానమంటే తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో వారి మాతృభాష గురించి ఉద్యమాలు చేశారు. వారి బస్సుల మీద బోర్డులు కూడా వారి మాతృ భాషలోనే ఉంటాయి. మనం కూడా మన తెలుగు భాషను అన్ని రకాలుగా ఇతర రంగాలకు కూడా విస్తరింపజేయాల్సిన అవసరమున్నది. అవసరమైతే కోర్టులలో కూడా కేసులు తెలుగు భాషలోనే వాదించి తీర్పును కూడా తెలుగులో ఇచ్చే విధంగా విస్తరింపజేస్తే ఇంకా బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తూ, ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నున్నం రాజయ్యః– అధ్యక్షా, మాతృభాష చాలా గొప్పది. ఎందుకంటే తెలుగు భాషను మనం తప్పనిసరి సబ్జెక్టుగా చేసుకోవాల్సిన అవసరమున్నది. ఇప్పుడు పుట్టిన పిల్లలు కూడా అమ్మ, నాన్న అనకుండా మమ్మీ, డాడీ అంటున్నారు. కాబట్టి ఈ చట్టం ద్వారా శాసనసభ నుంచి కిందిస్థాయి వరకు అన్ని సంస్థలలో, అన్ని కార్యాలయాల్లో తెలుగులోనే బోర్డులు ఉండే విధంగా చూడాలి. నిన్నటి వరకు సిపిఎం అధికారంలో ఉన్న త్రిపుర రాష్ట్రంలో గిరిజనులు అత్యధిక శాతం ఉన్నారు. అక్కడ కోక్‌బరాక్ అనే కోయ భాషను మాతృభాషగా తీసుకున్నారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా తెలుగు భాషను పకడ్బందీగా అమలు చేయడానికి కృషిచేస్తుందని భావించి ఈ బిల్లుకు సిపిఎం పార్టీ తరఫున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః– అధ్యక్షా, జాఫర్ హుస్సేన్ గారు మాట్లాడుతూ, వేరే మీడియం పిల్లలకు తెలుగులో తక్కువ మార్కులు వస్తాయి, వాళ్ల గ్రేడింగ్ పడిపోతుందనే మాట చెప్పారు. కానీ ఇప్పటికే అమలులో ఉన్న మన విద్యా విధానంలో మనకు 9వ తరగతి వరకు ఏ మీడియంలో కూడా పరీక్షలు లేవు. 10వ తరగతిలోనే పరీక్షలు ఉన్నాయి. అదర్ మీడియం పిల్లలు ఎవరైతే తెలుగు పరీక్ష రాస్తారో అలాంటి వారికి మినిమం పాస్ మార్కులు 20. ఇప్పుడు ఈ బిల్లు పాస్ చేసుకున్న తరువాత దానిని మనం రూల్స్‌లో పెట్టుకుంటాము. రెండవది ఏ పాఠశాలలోనైనా ఒకరు లేదా ఇద్దరు పిల్లలు ఉన్నప్పుడు అక్కడ ఆ పర్టిక్యులర్ లాంగ్వేజీకి సంబంధించిన టీచర్‌ను నియమించుకోవడం ఇబ్బంది అవుతుందనే మాట కూడా చెప్పారు. దీనికి కూడా మన రూల్స్‌లో ఎగ్జెంప్షన్ ఇచ్చే వెసులుబాటు ఇస్తున్నాము. సభ్యులు కిషన్‌రెడ్డి గారు ఈ బిల్లు గురించి చర్చించడానికి కొంత సమయం కావాలని అడిగారు. వాస్తవంగా ఈ బిల్లు ప్రతులను నిన్ననే ఇష్యూ చేయాల్సి ఉన్నప్పటికీ, కొంత ఆలస్యమైంది. కాబట్టి రూల్స్‌ను ఫ్రేమ్ చేసుకొనేటప్పుడు గౌరవ సభ్యులు సూచనలు ఇస్తే అవి తెలుగు భాష అభివృద్ధికి, ప్రతి ఒక్కరూ తెలుగు భాషను నెర్చుకోవడానికి దోహదపడే విధంగా ఉంటే వారి సూచనలను తప్పనిసరిగా రూల్స్‌లో పెడతాం. కాబట్టి వారు ఈ బిల్లు పాస్ కావడానికి సహకరించాలని కోరుతున్నాను.

సభ్యులు ఆర్.క్రిష్ణయ్య గారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఇంప్లిమెంటేషన్ చేసే సందర్భంలో సూపర్‌విజన్ గానీ, మానిటరింగ్ గానీ సరిగా ఉండాలి, తెలుగు టీచర్లను కూడా నియమించుకోవాలి. అని అన్నారు. దానిపైన పర్యవేక్షణ సరిగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకుంటాము. తెలుగు అంటే తెలుగు భాషను ఒకటే నేర్చుకోవడం కాదు దానికి సంబంధించిన భాష, తెలంగాణకు సంబంధించిన సంస్కృతి, ఇతర విషయాలు కూడా నేర్చుకునే విధంగా ఉండాలని అన్నారు. దానికి సాహిత్య అకాడమీ, తెలుగు యూనివర్సిటీకే పాఠ్యాంశాలను తయారుచేసే బాధ్యతను పెట్టాము. తెలుగు మీడియంలో చదివే పిల్లలకు 1వ తరగతిలో తెలుగువాచకం ఏ రకంగా ఉండాలి, అదే విధంగా 6వ తరగతిలో ఈ సంవత్సరం తెలుగును ప్రవేశపెట్టేటప్పుడు దాని స్టాండర్డ్స్ ఏ రకంగా ఉండాలి అనేది ఆలోచించి చేస్తున్నాము. తెలుగు మీడియం నుంచి 6వ తరగతి చదివే పిల్లవాడి తెలుగువాచకం వేరుగా ఉంటుంది. ఈ సంవత్సరమే 6వ తరగతిలో తెలుగు నేర్చుకునే పిల్లవాడి తెలుగువాచకం వేరే రకంగా ఉంటుంది. ఈ జాగ్రత్తలు మేం తీసుకుంటున్నాము. ఎందుకంటే సిమిలర్‌గా ఒకే స్టాండర్డ్స్‌లో వాళ్లు చదువుకోలేదు కాబట్టి ఆ జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నాము. అదే విధంగా సున్నం రాజయ్య గారు కూడా ఈ బిల్లును స్వాగతించారు. ఇక్కడ గానీ బయట గానీ మాట్లాడిన వక్తలందరూ తెలుగు భాషను తప్పనిసరిగా పెట్టి అమలుచేయడం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం యొక్క సంకల్పం కూడా అదే. " అమ్మ ఒడి పలుకులు బడి పలుకులు " కావాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం. తెలుగు భాషను మనం నేర్చుకోవాలి, ప్రేమించాలి, గౌరవించాలి, ఔన్నత్యాన్ని పెంచాలనే ఉద్ధేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగినందున బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

MADAM DEPUTY SPEAKER:- The question is:

"That Clauses 2 to 15, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 15, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER EDUCATION):- Madam, I beg to move:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be passed."

MADAM DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana (Compulsory Teaching and Learning of Telugu in Schools) Bill, 2018 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MADAM DEPUTY SPEAKER:- Now, the House is adjourned to meet again at 10-00 a.m. tomorrow.

(The House then adjourned at 6-37 p.m., to meet again at 10.00 a.m., on Sunday, the 25th March, 2018.)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”